ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM,VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
25-12-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 325, పేజీలు : 16 వెల : 6.50

రెజ్లింగ్ సమాఖ్య కొత్త కమిటీ రద్దు
5లో
ఉగ్ర కాల్పుల్లో విశ్రాంత పోలీసు అధికారి మృతి

# ప్రణాళికబద్ధంగా ప్రజా సంక్షేమం




ఆదివారం సింహాద్రిపురంలో ఎంపిడిఒ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న సిఎం వైఎస్ జగన్

### ప్రజల సంపూర్ణ సహకారంతోనే ప్రభుత్వ ఆశయాల అమలు
### పులివెందుల, సింహాద్రిపురం మండలాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన సిఎం జగన్
### ప్రజల కష్టసుఖాలు అడిగి తెలుసుకున్న సిఎం

**పులివెందుల, డిసెంబరు 24, ప్రభాతవార్త :** ప్రజల సంపూర్ణ సహకారంతోనే ప్రభుత్వ ఆశయాల ఆచరణకు సాధ్యమవుతోందని రాష్ట్ర వ్యాప్తంగా అవినీతికి, ఆశ్రిత పక్షపాతానికి తావులేకుండా అభివృద్ధిని చేస్తున్నామని ఒక ప్రణాళిక ప్రకారమే ప్రజల్లోకి సంక్షేమ పథకాలను తీసుకువెళ్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. మూడు రోజుల జిల్లా పర్యటనలో భాగంగా రెండో రోజు ఆదివారం ఇడుపులపాయలోని ఎస్టేట్‌లో పులివెందుల మండల ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చాలారోజుల తరువాత మీతో కలవడం, ఆత్మీయులను కలిసి కష్టసుఖాలు పంచుకుంటున్నందుకు సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రణాళిక ప్రకారం అభివృద్ధి సంక్షేమ పథకాలను అన్నివర్గాల ప్రజల సమ్మతి, సహకారంతో ముందుకు తీసుకువెళ్తున్నానని, అందుకు ప్రజలందరు సహకరించడం సంతృప్తికరంగా ఉందన్నారు.

ఎక్కడా వివక్షతకు తావివ్వకుండా పరిపాలన పారదర్శకంగాచేస్తూ ప్రజావ్యవస్థ పటిష్టంగా సాగించడమే ప్రభుత్వ సిద్ధాంతంఅన్నారు. ప్రజల అవసరాలను తీర్చే పథకాలతో ప్రభుత్వంపై ప్రజల నమ్మకాన్ని రెట్టింపు చేసేలా భవిష్యత్తులో సుపరిపాలన కొనసాగిస్తామన్నారు. జిల్లా కలెక్టరు విజయరామ రాజు పులివెందుల మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి పిబిసి, సిబిఆర్ మైక్రో ఇరిగేషన్‌ల ద్వారా 14వేల ఎకరాలకు పైగా వ్యవసాయ ఉద్యాన పంటల సాగులోకి తీసుకురావడం జరిగిందని సిఎంకు వివరించారు. అనంతరం పాడా ఓఎస్డీ అనీల్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ రూరల్ మండల పరిధిలో రూ.44.40కోట్లతో మంజూరైన అభివృద్ధి పనులలో రూ.31.08కోట్లతో పనులు పూర్తి చేశామని, మరికొన్ని పురోగతిలో ఉన్నాయన్నారు. నాడు-నేడు, వివిధ ప్రభుత్వ శాఖల సహకారంతో రూ.135.49కోట్లు అభివృద్ధి పనులు మంజూరు కాగా, ఇప్పటికే రూ.58.85కోట్లు ఖర్చు చేయడం జరిగిందని, మిగిలిన పనులు కూడా వేగవంతంగా పురోగతిలో ఉన్నాయని, పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా సిఎంకు క్లుప్తంగా వివరించారు. అనంతరం పులివెందుల రూరల్ మండలానికి చెందిన పలువురు నాయకులు పులివెందుల ప్రాంతంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై వినతిపత్రాలు అందించారు. వీటిని పరిశీలించిన ముఖ్యమంత్రి ఈ పనుల ≫2



# కోవిడ్‌పై హై అలర్ట్

### ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు అధికారులు సిద్ధం కావాలి
### మాస్కులు, శానిటైజేషన్‌పై ప్రజలకు మార్గదర్శనం చేయాలి: సిఎం జగన్

**విజయవాడ, డిసెంబరు24, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని కోవిడ్ కొత్త వేరియంట్ పరిస్థితులను ఎదుర్కొనేందుకు వైద్య,ఆరోగ్యరంగంలో పాటు అన్ని విభాగాల అధికార యంత్రాంగం సన్నద్ధంగా ఉండాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశించారు.వైద్య,ఆరోగ్య సిబ్బంది అత్యంత బాధ్యతయుతంగా ప్రతి వ్యక్తిని పరిశీలించాలన్నారు.కోవిడ్‌కు సంబంధించి ఎటువంటి అనుమానం వచ్చినా, సమాచారం వచ్చినా ఆరోగ్య సిబ్బంది వెంటనే వైద్య సహాయక చర్యలు చేపట్టాలన్నారు.మాస్కులు ధరించడం, శానిటేషన్ అంశాలపై మార్గదర్శనం చేయాలన్నారు. విధిగా ఈ అంశాల్లో పౌరులను బాధ్యత వ్యవహరించే ప్రయత్నం చేయాలన్నారు.గతంలో కోవిడ్ పరిస్థితులను ఎదుర్కొన్నట్లే ఇప్పుడు వ్యవహరించాలన్నారు.ఆస్పత్రుల్లో ప్రత్యేక విభాగాలను సిద్ధం చేసుకోవాలన్నారు. వైద్యసహాయక చర్యలకు అవసరమైన మందులు అందు బాటులో ఉండాలన్నారు. ఆక్సిజన్ నిల్వలు చూసుకో ≫2

# నాయకుడికి ప్రజల్లో విశ్వసనీయత ఉండాలి

### జగన్ సినిమా అయిపోయింది..
### పలువురు నేతలు టిడిపిలో చేరిక
### ఇసుక మాఫియాను ప్రశ్నిస్తే అట్రాసిటీ కేసులా?: మాజీ సిఎం చంద్రబాబు

**అమరావతి, డిసెంబరు 24, ప్రభాతవార్త ప్రతినిధి:** 'రాష్ట్రంలో రాజకీయ వలసలు ప్రారంభమయ్యాయి... ఇక జగన్ సినిమా అయిపోయింది ..' అంటూ టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు అన్నారు.. 3నెలల్లో ఇంటికి పోతూ, ఇపుడు విశాఖ పోతాను అని అంటున్నారని చంద్రబాబు ఎద్దేవా చేశారు. ఆదివారం పార్టీ జాతీయ కార్యాలయంలో పెదకూరపాడు, తణుకు, అమలాపురం,గజపతి నగరం నియోజకవర్గాలకు సంబంధించి పలువురు నేతలు చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరారు.. ఈ ందర్భంగా వారికి చంద్రబాబాబు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అసంతరం చంద్రబాబు మాట్లాడారు. రాష్ట్రంలో ఇసుక మాఫియాకు అడ్డేలేకుండా పోయిందని విమర్శించారు. కృష్ణా నదికి అడ్డుగా కట్టవేసి ఇసుకను దోచేశారని అన్నారు. పెదకూరపాడు ఎమ్మెల్యే రెండు జల్లాల్లో ఇసుక మాఫియాకు ≫2



ఆదివారం టిడిపి జాతీయ కార్యాలయంలో మాట్లాడుతున్న చంద్రబాబు నాయుడు



# 'బిసిలకు విజయవాడ పార్లమెంటు సీటివ్వాలి'

**విజయవాడ, డిసెంబర్ 24, ప్రభాతవార్త :**విజయవాడ ఎంపి సీట్‌ను బిసిలకే ఇవ్వాలంటూ ఎపి బిసి సంఘం డిమాండ్ చేసింది. సంఘం నేతృత్వంలో ఆదివారం నిర్వహించిన మైలవరంలో బిసి ఐక్యతార్యాలిలో సంఘ అధ్యక్షుడు డా ఎన్ మారేష్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ బిసిలకే విజయవాడ ఎంపి సీటివ్వాలనే డిమాండ్‌తో ఎంపి సీట్ పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఐక్యతార్యాలీలు నిర్వహిస్తున్నామన్నారు. 16లక్షల మంది విజయవాడ జనాభాలో 8లక్షల మేర వున్న బిసిలకు 1952 నుండి జరిగిన 17 ఎన్నికల్లో ఇప్పటివరకు సీట్ కేటాయించకపోవడం దురదృష్టకరమన్నారు. ఎన్‌టిఆర్ జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో రెండు ఎస్సీ రిజర్వుడు కాగా మిగిలిన 5లో ఒక్క బిసికూడా లేకపోవడం దురదృష్టకరమన్నారు. అన్ని జిల్లా ≫2

# ఆక్వా అభివృద్ధికి చర్యలు

### రాష్ట్రంలో 70 ఆక్వాహబ్‌లు, 14వేల స్పోక్స్ ఏర్పాటు
### తద్వారా 40వేల మందికి ప్రత్యక్ష ఉపాధి
### రైతులకు అదనపు ఆదాయమే లక్ష్యం: సిఎం జగన్

**విజయవాడ,డిసెంబరు24,ప్రభాతవార్తప్రతినిధి:** ఆక్వారంగంలో మౌలిక సదుపాయాలను మెరుగుపర్చేదిశలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పూర్తి స్థాయి కార్యచరణను చేపట్టింది.ఆక్వారంగాల్లో రాష్ట్ర ఆర్థికంగా పరిపుష్టమయ్యే రీతిలో ఈ ప్రణాళిక సిద్ధమగుతుంది. ఆక్వారంగంపై సిఎం జగన్ ఎప్పటికప్పుడు అధికారులనుంచి కీలక సమాచారాన్ని తీసుకుంటూ,పలు మార్గదర్శకాలను జారీ చేస్తున్నారు. ఈ సందర్భంలోనే వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించడంతో పాటుగా, మంచి గిట్టుబాటు ధరలు అందేవిధంగా అధికారులు దృష్టి పెట్టాలని ఆదేశించారు తద్వారా రైతులకు అదనపు ఆదాయాలు లభించాలన్నారు. ఆక్వారంగానికి సాయం చేస్తుందన్నారు.బోర్లు కింద వరిని సాగుచేసే చోట చిరుధాన్యాలతో పాటుగా, ఇతర ప్రత్యామ్నయ పంటలను వేసేందుకు ప్రోత్సహం ఇవ్వాలన్నారు.రాష్ట్రంలో 8 ఫిషింగ్ హార్బర్లు, 5 ఫిష్ ల్యాండ్ సెంటర్లలో పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. ఫిషింగ్ హార్బర్లు, 1 ఫిష్ ల్యాండ్ సెంటర్‌లో పనులు ప్రారంభమయ్యాయన్న అధికారులు మిగిలిన చోట్ల కూడా పనులు ప్రారంభించాలని సిఎం ఆదేశించారు.

వచ్చే ఏడాది జూన్-జూలై నాటికి నాలుగు హర్బర్లు ప్రారంభిస్తామన్నారు,రైతులకు పంటలకు మంచి ధర రప్పించాలన్నదే ప్రభుత్వ సంకల్పం అన్నారు. రైతులకు ధరల విషయంలో ఎక్కడ నిరాశ జనక పరిస్థితులు ఉన్నా అధికారయంత్రాంగం కచ్చితంగా మార్కెట్లో జోక్యం చేసుకోవాలన్నారు. ధరల స్థిరీకరణ నిధి ద్వారా రైతులను ఆదుకునే చర్యలు దూకుడుగా ఉండాలన్నారు.మనం మంచి ఉద్దేశంతో రైతు భరోసా కేంద్రాల వ్యవస్థను అందుబాటులో తెచ్చామన్నారు. ఈ వ్యవస్థకు దేశ వాప్తంగా ప్రశంసలు లభిస్తున్నాయన్నారు. ఈ కేంద్రాల ద్వారా నాణ్యతఉన్న ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు రైతులకు మంచి ధరలకు లభిస్తున్నాయన్నారు. బయట మార్కెట్లో డీలరు అమ్మే ధరల కన్నా తక్కువ రేట్లకే లభిస్తున్నాయన్నారు. రేట్లలో మోసం లేదన్నారు. క్వాలిటీలో మోసం ఉండదన్నారు. దేశంలో పరిస్థితులు ఎలా ≫2



# టిక్కెట్ ఉంటుందా! ఊడుతుందా?

**విజయవాడ,డిసెంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో శాసనసభ్యుల నుంచి మంత్రులు వరకు హైటెన్షన్ కొనసాగుతుంది. వచ్చే ఎన్నికల్లో టిక్కెట్టు వస్తుందా? లేదా! అనే కలవరం ప్రతి ఒక్కరిలో ఉంది.అధికారి పార్టీ వచ్చే ఎన్నికల్లో అత్యధిక అసెంబ్లీ, పార్లమెంటు సీట్లు సాధించే దిశలో అడుగులు వేస్తోంది. గత వారం,పది రోజులుగా సిఎం జగన్ ఆయా నియోజకవర్గాల ఎంఎల్ఎలను పిలిపించి, వారికి టిక్కెట్టు ఇచ్చేది లేనిది స్పష్టం చేస్తున్నారు.కొందరిని ఎన్నికల నాటికి పనితీరు మార్చుకుని ముందుకు అడుగులు వేయాలని ఆదేశిస్తున్నారు.ఈ పరిణామానికి ముందే సిఎం జగన్ మంత్రులు ఆదిమూలపు సురేష్, మెరుగ నాగార్జున, విడదల రజనీల నియోజకవర్గాలను మార్పు చేసారు.పలువురు నియోజకవర్గాల ఇన్‌చార్జీలు,ఎంఎల్ఏ విషయంలో సిఎం ఇదే విధంగా నిర్ణయం తీసుకున్నారు.ఏకంగా 11 మందిలో ఆయన ఇంత సీరియస్ యాక్షన్‌ను తీసుకోవడంతో వైఎస్సార్సీనేతలను టికెట్ భయం వెంటాడుతోంది. ఆయా నియోజకవర్గాల నుంచి సిఎం జగన్ ఆయన పార్టీ అనుకూల సర్వేసంస్థలు, ఇంటిజెన్స్,కౌంటరు ఇంటిలిజెన్స్‌ల ద్వారా ప్రత్యేక బృందంతో సర్వేలు నిర్వహించి,ఆ నివేదికల ఆధారంగా స్పందిస్తున్నారన్నది సమాచారం.ఈ క్రమంలో ఆయా నియోజకవర్గాల్లో ప్రజావ్యతిరేకత స్పష్టంగా గమనించిన సిఎం జగన్ పలువురికి టికెట్లు ఇవ్వకపోవచ్చని పార్టీలో ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం ముగ్గురు మంత్రులను నియోజకవర్గాలు మార్చగా, మరికొందరిని వేరే నియోజకవర్గాలకు పంపుతారని కీలక సమాచారం. కొంతమందికి టిక్కెట్టు కూడా ఇచ్చే అవకాశం లేదంటున్నారు. ప్రభుత్వ విధానాలు, పరిపాలనా అమలుకు రాష్ట్ర మంత్రివర్గమే బాధ్యత తీసుకుంటుంది. 2019లో వైసీపీ తరపున 151 మంది శాసనసభ్యులు గెలిచారు. రెండు దఫాలుగా కేబినెట్ కూర్పు జరిగింది.

### వైఎస్సార్సీ ప్రజాప్రతినిధుల్లో హైటెన్షన్
### 5 నుంచి 11 మందికే సీట్లలో మార్పులు!

తొలి దఫా మంత్రి వర్గంలోని వారిలో కొందరు మాజీలయ్యారు. మాజీలూ, ప్రస్తుత మంత్రుల్లో కొందరికి టికెట్ ఇవ్వకపోవచ్చనే ప్రచారం జరుగుతోంది, మరికొందరిని ఇతర నియోజకవర్గాలకు పంపుతారని తెలుస్తోంది.

ఇప్పటికే మంత్రులు మేరుగ నాగర్జున, విడుదల రజని, అదిమూలపు సురేశ్‌లకు ప్రస్తుతం ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాలను మార్చేశారు. అలాగే మంత్రులు చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, గుమ్మనూరు జయరాం, ఉషశ్రీచరణ్, గుడివాడ అమర్నాథ్, జోగి రమేష్, అంబటి రాంబాబు,రోజా, తానేటి వనిత స్థానాలనూ మార్చే యోచనలో ఉన్నారని వైసీపీ ముఖ్యనేతలు చెబుతున్నారు. మాజీ మంత్రులు పలువురిని పక్కకు పెట్టే ప్రయత్నం జరుగుతున్నట్టు సమాచారం.ఇదే సందర్భంలో ఆయన 35 నుంచి 52 మంది వరకు ఎంఎల్ఎలకు స్థానం కల్పించడం,టిక్కెట్టు నిలిపివేయడం జరుగుతుందని ఇప్పటికే విపక్షాలు ప్రచారం ప్రారంభించాయి.అయితే సీఎం జగన్ మాత్రం 5 నుంచి 11 మందికి మాత్రమే వచ్చే ఎన్నికల్లో సీటు ఇవ్వరంటున్నారు.వారికి మరో ప్రత్యామ్నయం చూపిస్తారంటున్నారు.



ఆదివారం వినియోగదారుల దినోత్సవం సందర్భంగా మేలుకొలుపు మాసపత్రికను ఆవిష్కరిస్తున్న మంత్రి కారుమూరి నాగేశ్వరరావు

# వినియోగదారుల హక్కుల పరిరక్షణే లక్ష్యం

### - మంత్రి కారుమూరి నాగేశ్వరరావు
### రూ.5 లక్షల వరకు నష్టపోయిన వస్తువు మీద చేసే ఫిర్యాదులు ఉచితం
### పాఠశాలలు, కళాశాలల్లో వినియోగదారుల క్లబ్‌లు ఏర్పాటు
### ఫిర్యాదుల కోసం1967 టోల్ ఫ్రీ నంబర్

**విజయవాడ,డిసెంబరు24,ప్రభాతవార్తప్రతినిధి:** వినియోగదారుల హక్కుల పరిరక్షణే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర వినియోగదారుల వ్యవహారాలు ఆహార మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి డా. కారుమూరి వెంకట నాగేశ్వరరావు పేర్కొన్నారు. జాతీయ వినియోగదారుల దినోత్సవం 2023 (ఇతివృత్తం:- ఈ-కామర్స్ మరియు డిజిటల్ వరనతక శకంలో వినియోగదారుల రక్షణ) సందర్భంగా ఆదివారం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం వినియోగదారులకు కల్పిస్తున్న హక్కులు రక్షణ గురించి శాఖలు, సంఘాల ద్వారా అందిస్తున్న సేవల గూర్చి వివరించారు. ప్రతి ఏటా డిసెంబర్ 24న జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని పండుగలా జరుపుకోవడం ఆనందంగా ఉందని మంత్రి అన్నారు. సమాజంలో ప్రతి వ్యక్తి వినియోగదారుడేనని, నాణ్యమైన సరైన పరిమాణంలో సరసమైన ధరలకు వస్తువులు పొందే హక్కు వినియోగ దారునికి ఉందన్నారు. వినియోగదా ≫2

వేదికపైనే గుండెపోటుతో కుప్పకూలిన ఐఐటి ప్రొఫెసర్
5లో
దేశంలో కరోనా తాజా కేసులు-656 మరొకరు మృతి

# నైపుణ్యంతోనే కలల కొలువులు

### ప్రభుత్వ సలహాదారు గాది శ్రీధర్ రెడ్డి

**విశాఖపట్నం, డిసెంబర్ 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నిరుద్యోగ యువతకి కావాల్సింది నిరుద్యోగ భృతికాదు వారి అర్హత తగ్గ ఉద్యోగం కావాలనే విషయాన్ని గట్టిగా నమ్మిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆ దిశగా వారికి ఉద్యోగ కల్పనపై ప్రత్యేక దృష్టి సారించారని రాష్ట్ర ప్రభుత్వం సలహాదారుడు గాది శ్రీధర్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ తాను భాధ్యతలు తీసుకున్న ఏడాది కాలంలో నైపుణ్య శిక్షణలో ఎన్నో సవాళ్ళు, ఆటంకాలు వచ్చినప్పటికి వాటన్నింటిని ఎదుర్కొని ఉన్నతాధికారుల సహకారంతో డిపార్డుమెంట్‌ని ప్రధమ స్థానంలో నిలిపాము. ఈ నేపథ్యంలోనే ఇటీవల విశాఖలో శిక్షణ పొంది బహుళ జాతీయకంపెనీల్లో అత్యున్నతమైన ఉద్యోగాలు పొందిన యువతతో విశాఖలో గురువారం పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం నిర్వహించి మా డిపార్ట్‌మెంట్ ద్వారా శిక్షణతో ఉద్యోగాలు ఎలా పొందారో ఎఎ మల్టీ నేషనల్ కంపెనీల్లో స్థిరపడ్డారో వారి మాటల్లో తీసుకున్నామని వివరించారు.వాస్తవానికి స్కిల్ అనేది ఒక వ్యక్తిలో దాగిఉన్న టాలెంట్ బయటికి వస్తే తప్ప తాన ప్రావీణ్యం మనకు ఎవరికి తెలియదు. అలాంటి ప్రక్రియకు మెరుగులు దిద్ది గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి స్కిల్ డెవలప్‌మెంట్ శాఖపై దృష్టి పెట్టి లక్షల మంది ఉద్యోగాలు పొందేలా చేయాలని మాకు చెప్పేవారు అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా స్కిల్ ≫6

25-12Pg2exHMNWJQE:Layout 1 1/1/02 7:01 AM Page 1





ఆదివారం సింహాద్రిపురంలో పోలీసు స్టేషన్ ప్రారంభించిన అనంతరం అధికారులతో సిఎం జగన్

# ప్రణాళికబద్ధంగా ప్రజా సంక్షేమం

≫ న్నింటినీ కూడా త్వరితగతిన ప్రణాళికలలో చేర్చుతామని తెలిపారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి సహకారంతో మండలంలోని సమస్యలన్నీ పరిష్కారమైనందుకు సంతోషంగా ఉందని ప్రజాప్రతినిధులు సిఎంకు తెలిపారు. అలాగే నల్లపురెడ్డిపల్లెకు చెందిన వైఎస్సార్సీ నాయకుడు బలరామిరెడ్డి మాట్లాడుతూ సిబిఆర్-యర్రబల్లె నూతన పైపులైను పరిధిలో మోట్నూతలపల్లె స్టోరేజి పాయింట్‌ను ఏర్పాటు చేస్తే కొన్ని వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని తెలిపారు. అలాగే గవేశ్వరస్వామి ఆలయాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలని సిఎంను కోరగా అందుకు సానుకూలంగా స్పందించారు. పులివెందుల మండలం పచ్చదనంతో కళకళలాడుతోందంటే ప్రభుత్వం చేపట్టిన ఇరిగేషన్ ప్రాజెక్టుల వల్లనే సాధ్యమైందని, అందుకు సిఎంకు కృతజ్ఞతలు తెలిపారు. రైతులకు ఏవైనా సమస్యలు ఉన్నా వాటిని పూర్తి వివరాలతో అందజేస్తే సంబంధిత అధికారులతో త్వరితగతిన పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటానని ప్రజలకు సిఎం హామీఇచ్చారు. అనంతరం వైఎస్ఆర్ ఘాట్ వద్ద వైఎస్ఆర్ సమాధికి సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం హెలికాప్టర్ ద్వారా సిఎం మధ్యాహ్నం సింహాద్రిపురం చేరుకున్నారు. సింహాద్రిపురంలో స్థానిక నాయకులు సిఎంకు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్థానిక నాయకులతో ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను విన్నారు. సింహాద్రిపురం మండల కేంద్రంలో రూ.11.60కోట్ల నిధులతో నూతనంగా సుందరీకరణ చేసిన ఫోర్‌లైన్ సిసిరోడ్డు, బిటిరోడ్లను, కూడలిని ముఖ్యమంత్రి ప్రారంభించారు. అనంతరం 1.50 ఎకరాలలో రూ.5.50కోట్లతో సుందరంగా ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ మెమోరియల్ పార్కును ప్రారంభించారు. రూ.3.19కోట్ల పాడా నిధులతో నిర్మించిన నూతన తహసీల్దారు కార్యాలయాన్ని, రూ.2కోట్ల నిధులతో నిర్మించిన నూతన పోలీసుస్టేషన్‌ను, రూ.3.16కోట్ల నిధులతో నిర్మించిన నూతన మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని కాలినడకన వెళ్తూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించారు. సీఎం కాలినడకన వెళ్లే సమయంలో దారిపొడవునా నమస్కరిస్తున్న ప్రజలకు సిఎం జగన్ అభివాదం చేస్తూ, తెలిసిన వారిని ముందుకు పిలిపించుకుంటూ, వారి సమస్యలను తెలుసుకుంటూ ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. పోలీసుస్టేషన్ నందు విజిటర్స్ రిజిష్టరులో సిఎం సంతకం చేశారు. ప్రారంభించిన సంబంధిత కార్యాలయాల అధికారులతో సిఎం జగన్‌మోహన్ రెడ్డి మాటామంతి కలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆదిమూలపు సురేష్, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, కలెక్టరు విజయరామరాజు, జేసీ గణేష్‌కుమార్, పాడా ఓఎస్డీ అనీల్‌కుమార్‌రెడ్డి, ఆర్డీవో వెంకటేశం, సింహాద్రిపురం వైఎస్ఆర్‌సీపీ మండలాధ్యక్షుడు దేవిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, తహసీల్దారు మహబూబ్‌బాషా, ఎంపీడీవో క్రిష్ణమూర్తి, పోలీసు అధికారులు, స్థానిక వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. సోమవారం క్రిస్మస్ పండుగ సందర్భంగా పులివెందులలోని సీఎస్ఐ చర్చిలో కుటుంబ సభ్యులతో కలిసి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొననున్నారు.

# ఆక్వా అభివృద్ధికి చర్యలు

≫ ఉన్నప్పటికి రాష్ట్రంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుం టున్నామన్నారు. రైతు భరోసా కేంద్రాల్లో ఆర్డర్లుప్లేస్ చేయగానే వాటిని అందించేందుకు వీలుగా కీలక చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా వ్యవసాయ తరుణాల్లో రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. దీంట్లో భాగంగానే పోటాష్‌ను కుడా తెప్పించుకున్నామన్నారు. ఆర్బీకెలపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారు. వారికి ఈ కేంద్రాల ద్వారా ఎమ్మార్పీ ధరలకే నాణ్యమైన సీడ్, ఫీడ్, ఎరువులు రైతులకు అందుబాటులోకి రావడం వారికి ఇష్టం లేనట్లు కన్పిస్తోందన్నారు.

అధిక ధరల్లో రైతులు చిక్కుకోవాలని, ఎరువులు, పురుగుమందులు, విత్తనాల కోసం వారు అప్పులు చేసి వడ్డీలు చెల్లించే పరిస్థితులే కొనసాగాలన్నదే వారి ఉద్దేశంగా కన్పిస్తోందన్నారు. ఇటువంటి కుట్ర శక్తులు విస్తుపోయే విధంగా, వాటికి అడ్డకట్టవేస్తూ రైతుభరోసా కేంద్రాలను తీసుకుని రావడం జరిగిందన్నారు. వాటి ద్వారా రైతుల ముంగిటకే సేవలు అందించడం వారికి నచ్చడం లేదన్నారు. వరి అధికంగా సాగవుతున్న ప్రాంతాల్లో కమ్యూనిటి హైరింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. బోర్ల కింద వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించే దిశలో చిరుధాన్యాలు (మిల్లెట్స్) సాగును ప్రోత్సహించాలన్నారు. ఇందు కోసం అవసరమైతే రాయితీలు ఇవ్వాలన్నారు. ఇటువంటి చోట్ల ప్రాసెసింగ్ ప్లాంట్లు కుడా పెట్టాలన్నారు. తద్వారా రైతులకు అండగా నిలబడతామన్నారు.

33 చోట్ల సీడ్ కమ్ మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. త్వరలో 20 యూనిట్లు అందుబాటులోకి వస్తాయని అధికారులు సిఎం జగన్మోహనరెడ్డికి తెలిపారు. మిగిలిన 13 యూనిట్లు మరో మూడు నెలల కాలంలో పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు, వచ్చే ఖరీఫ్ తరుణానికి అనుకున్నట్లు మొత్తం మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తామన్నాం. మౌలిక సదుపాయాల కల్పనలో విప్లవాత్మకచర్యలు, డ్రైస్టోరేజీ, డ్రైయింగ్ ప్లాట్‌ఫామ్స్, గిడ్డంగులు, రైతు భరోసా కేంద్రాలు, అనుబంధ సేద్యపు వసతులు, జగనన్న పాలవెల్లువ, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, ఆక్వారంగం ఫిషింగ్ హార్బర్లపైన ఆయన అధికారులనుంచి ఈ సమావేశంలో ఫీడ్‌బ్యాక్ తీసుకున్నారు, వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు లభించే విధంగా కార్యచరణ ప్రణాళికను అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.

జగనన్న పాలవెల్లువ కార్యక్రమంపైన విపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయన్నారు, అమూల్ అనేది ప్రైవేటు సంస్థ కాదన్నారు. అది పెద్ద సహకార ఉద్యమం అన్నారు, పాలు పోసే రైతులే ఈ సంస్థకు యాజమానులు రైతులేనన్నారు. లాభాలన్ని తిరిగి రైతులకే అందుతాయన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో వున్న సందర్భంలో సహకార రంగంలో వున్న డెయిరీలను స్వప్రయోజనాలకు మళ్లించారని వివరించారు. డెయిరీలను ప్రైవేటు సంస్థలుగా మార్చుకున్నారన్నారు. గత ప్రభుత్వహయంలో. సహకార రంగాన్ని వారు వ్యవస్థీకృతంగా ధ్వంసం చేసారన్నారు. గత ప్రభుత్వం హెరిటేజ్‌కు మేలు చేయడానికి ఏ సహకార సంస్థను సరిగ్గా నడవనీయని పరిస్థితులను సృష్టించారన్నారు.

రాష్ట్రంలో అమూల్ ప్రవేశించిన తరువాత పరిస్థితుల్లో అనుహ్యంగా మార్పులు వచ్చాయన్నారు. అమూల్ వ్యవసాయరంగానికి అనుబంధంగా పాడిపరిశ్రమను ప్రభుత్వం అభివృద్ధి చేస్తోందన్నారు.. ఆరోగ్యవంతమైన పశుసంపదను మనం వృద్ధి సుకోవాలన్నారు. ఇంటిగ్రేటెడ్ ఆక్వాల్యాబ్స్ మీద బాగా ప్రచారం చేయాలి, వాటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలి, సీడ్, ఫీడ్ విషయంలో ఎక్కడా కల్తీ లేకుండా ఉండాలి. ఆక్వా రంగానికి సంబంధించి క్వాలిటీ చెకింగ్స్ ఎలా చేయించుకోవాలన్న దానిపై అందరికీ సమాచారం తెలియాలి.

# కోవిడ్‌పై హై అలర్ట్

≫ వాలన్నారు. ప్రతి అంశంపై తీవ్రంగా స్పందించాలన్నారు. కోవిడ్ కొత్త వేరియంట్ వచ్చిందన్న సమాచారంపై ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ నేపథ్యంలో కడప పర్యటనలో ఉన్నప్పటికి సిఎం జగన్ వర్చువల్‌గా వైద్య, ఆరోగ్య అధికార యంత్రాంగంతో సమీక్షను నిర్వహించి, పలు ఆదేశాలు ఇచ్చారు.

వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడుదల రజని, సీఎస్ జవహర్‌రెడ్డి, వైద్య, ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కృష్ణబాబు ఇతర అధికారులు హాజరయ్యారు,.

**ప్రజలకు సిఎం జగన్ క్రిస్మస్ శుభాకాంక్షలు**

రాష్ట్ర ప్రజలకు సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. శాంతి, సమాధానం, కరుణతత్వాలను ప్రభు క్రీస్తు ప్రబోధించారన్నారు. ఆ మేరకు ప్రజలందరు కలసి, మెలసి ఉండాలన్నారు. సంఘీభావంతో ప్రజలంతా ముందుకు నడవాలన్నారు.

పరుల కోసం పాటు పడటంలో గొప్ప తనం క్రీస్తు చెప్పారన్నారు. సర్వమానవావళి కోసం ఆయన శిలువపై తన ప్రాణాలను బలిదానం చేసారు. ప్రతి ఒక్కరు సంతోషంతో ఉండాలన్న క్రీస్తు ఉద్భోదలు అందరికి మార్గదర్శనీయం కావాల న్నారు. ప్రతి ఒక్కరు క్షమించడం అనే గొప్ప గుణాన్ని కలిగి ఉండాలన్నారు.



తందై పెరియార్ వర్థంతి సందర్భంగా ఆదివారం చెన్నైలో ఆయన చిత్రం పటం వద్ద నివాళులర్పిస్తున్న తమిళనాడు సిఎం స్టాలిన్ తదితరులు

# పరిరక్షణే లక్ష్యం

≫ రులు తమ హక్కులపై అవగాహన కలిగి ఉంటే నష్టపోకుండా ముందస్తుగా జాగ్రతనత పడవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా వినియోగదారులకు తమ హక్కులు, బాధ్యతలు, చట్టాలపై అవగాహన కల్పించేందుకు విస్తృత స్థాయిలో ప్రచారం నిర్వహిస్తున్నామన్నారు. 6,000 పాఠశాలలు, 500 ఇంటర్మీడియట్ కళాశాలలు, 175 డిగ్రీ కాలేజీల్లో వినియోదారుల క్లబ్‌లు ఏర్పాటు చేశామన్నారు. వినియోగదారులు కొన్న ప్రతి వస్తువు నాణ్యతను పరిశీలించాలని, మోసపూరిత ప్రకటనలకు ఆకర్షితలు కావొద్దని, కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకు, పొందిన సేవలకు తప్పనిసరి బిల్లులు పొందాలని మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు సూచించారు. డిజిటల్ యుగంలో వినియోగదార్ల విస్తృత ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం అనేక సవరణలతో వినియోగదారుల పరిరక్షణ కోసం 2019 తీసుకొచ్చిందన్నారు. వినియోదారులు ఏదైనా వస్తువును ఏ ప్రాంతంలో కోనుగోలు చేసినా స్థానిక జిల్లా కమిషన్‌లోనే ఫిర్యాదు చేసుకునే వెసుటుబాటుతో పాటు విచారణ కోసం నేరుగా వినియోదారుల కమిషన్‌లకు రాలేని ఫిర్యాదుదారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారణలో పాల్గొనే సౌలభ్యాన్ని కల్పించేలా చట్ట సవరణ చేశామన్నారు. వస్తువు నాణ్యతలో, పరిమాణంలో తేడాలుంటే ఇంటి నుండే ఆన్ లైన్ ద్వారా కేసు వేసేందుకు అవకాశం కల్పించామన్నారు. తద్వారా వినియోగదారులకు దూరాభార ప్రయాణాలు చేయాల్సిన అవసరం లేదన్నారు. కాలం వృధా కాదని తెలిపారు. డిజిటల్ యుగంలో చాలా మోసాలు జరుగుతున్నా యని మంత్రి చెబుతూ పెట్రోల్ బంక్‌లు, మాల్స్, వేబ్రిడ్జి, ఎరువుల షాపులు, స్వీట్ షాపులు, బంగారం కొట్లు, గ్యాస్ గోడౌన్‌లు తదితర వాటిల్లో జరుగుతున్న మోసాలు తమ దృష్టికి వచ్చాయన్నారు.

వెంటనే వాటిపై నిఘా ఉంచి అక్రమాలను వెలికితీసి 4 కోట్ల 52 లక్షల జరిమానా విధించి సంబంధిత బాధితులకు అందజేశామన్నారు. పలు సంస్థలు, వ్యక్తులపై రాజీలేకుండా కేసులు నమోదు చేశామన్నారు. ఫోన్‌లకు వచ్చే ఓటీపీని ఎవరితోనూ పంచుకోవద్దని చెప్పిన మంత్రి ఓటిపి చోరీ చేసే ముఠాపై నిఘాపెట్టామన్నారు.

ఇప్పటికే చాలా కేసుల్లో పులవురిని అరెస్ట్ చేశామని తెలిపారు. ఈ సందర్భంగా తణుకులో పదకొండున్నర కేజీల బంగారం చోరీ అంశాన్ని ప్రస్తావిస్తూ మహారాష్ట్రకు చెందిన ఓ గ్యాంగ్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీసులు సినీ ఫక్కీలో చాకచక్యంగా పట్టుకొని రికవరీ చేసిన విధానాన్ని వివరించారు. రాష్ట్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార మరియు పౌర సరఫరాల శాఖను బలోపేతం చేశామని మంత్రి తెలిపారు.

# పార్లమెంటు సీటివ్వాలి'

≫ ల్లోనూ జిల్లానొక యూనిట్‌గా తీసుకుంటూ కనీసం రెండు అసెంబ్లీ టికెట్లు బిసిలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. సర్పంచ్ నుండి రాజ్యసభతో పాటు మంత్రివర్గం, నామినేటెడ్ పదవులన్నింటిలోనూ బిసిలకు 65శాతం వాటా కేటాయించి బిసిల ఆత్మగౌరవాన్ని గౌరవించిన వ్యక్తి ప్రస్తుత ఏపి సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. విజయవాడ ఎంపి స్థానానికి వైసిపి, టిడిపి, జనసేన, బిజెపి, కాంగ్రెస్‌లతో పాటు అన్ని పార్టీలు బిసిలకే కేటాయించాలని డిమాండ్ చేశారు. అదేరీతిలో కులగణన ప్రకారం బిసిల జనాభా దామాషా వెల్లడించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

కార్యక్రమంలో రాష్ట్ర మహిళాధ్యక్షురాలు వేముల బేబీ రాణి, ఉపాధ్యక్షులు ఈతాకులు జగదీష్‌లతో పాటు రాజులపాటి కళ్యాణి, రామాంజనేయులు, దేరంగుల నాని, వేములకొండ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 25-12-2023, సోమవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మార్గశిర మాసం, దక్షిణాయనం
హేమంత ఋతువు, శుక్లపక్షం
చతుర్దశి తె.5.47, రోహిణి రా.9.39,
వ.మ.1.32-3.09, 2), రా.3.24-5.03,
దు.మ.12.29-1.14, 2) మ.2.42-3.27
శుభసమయం ఉ.9.30-9.50, మూల కార్తె
రాహుకాలం ఉ.7.30-9.00 వరకు

## వారఫలం

**మేషం:** తనశాంతమే తనకు రక్షయన్న నానుడిని పాటించండి. ముందుచూపుతో మెలుగుతారు.

**వృషభం:** పట్టుదల, ఓర్పుతో ఎంతటి కార్యాన్నైనా సాధిస్తారు. అరుదైన అహ్వానాలను అందు కుంటారు.

**మిథునం:** వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. నూతన వస్తు, వస్త్రాలను కొనుగోలు చేస్తారు.

**కర్కాటకం:** పారిశ్రామిక, రాజకీయ వైద్యరంగంలోని వారికి అనుకూలంగా ఉంటుంది.

**సింహం:** గృహం కొనుగోలు అంశాలు సానుకూల పడతాయి. ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి.

**కన్య:** సంఘసేవా కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటారు. ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా ఉంటుంది.

**తుల:** వృత్తి, ఉద్యోగాల పరంగా సంతృప్తికరమైన ఫలితాలు సంప్రాప్తిస్తాయి. స్వల్ప ధనలాభం.

**వృశ్చికం:** ప్రతి విషయాన్నీ భూతద్దంలో చూస్తారు. ఇందువలన మానసిక అసంతృప్తి ఏర్పడుతుంది.

**ధనుస్సు:** వ్యాపార పురోగతికిగాను నూతనమైన ప్రణాళికలను అవలంబిస్తారు. విజయం సాధిస్తారు

**మకరం:** ఉపయుక్తంలేని అదనపు బాధ్యతలను నిర్వహించవలసి వస్తుంది. దైవదర్శం చేసుకుంటారు

**కుంభం:** ఆర్థిక వనరులను పెంపొందించుకునే విషయం పైనే ఎక్కువగా దృష్టిని కేంద్రీకరిస్తారు.

**మీనం:** క్రయవిక్రయాలలో స్వల్పమైన లాభాలను అందుకుంటారు. వస్తు కొనుగోలు

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# విశ్వసనీయత ఉండాలి

≫ నేతృత్వం వహిస్తున్నారన్నారు. ఇసుక దోపిడీపై ప్రశ్నిస్తున్న వారిపై అట్రాసిటీ కేసులు పెడుతున్నారని, పిడి యాక్టు పెట్టి జైలులో పెట్టారన్నారు. ఇసుక దోపిడీపై ఎవరూ ప్రశ్నించకుండా కేసులు పెట్టారని దుయ్యబట్టారు. ఇలాంటి సిఎం మనకు అవసరమా? అని అడుగుతున్నానని అన్నారు.. రాష్ట్రంలో రాజకీయ వలసలు ప్రారంభం అయ్యాయని, జగన్‌ను ఇంటికి పంపాలని జనం చూస్తున్నారని చెప్పారు.. తన సినిమా అయిపోయిందని జగన్‌కు అర్థం అయ్యిందన్నారు. జగన్‌కు తన సంగతి తెలిసిపోయిందని, అందుకే 92 మంది ఎమ్మెల్యేలను మారుస్తున్నారట అని అన్నారు. ఎమ్మెల్యేలనుకాదు.. జగన్నే మార్చాలన్నారు. రాష్ట్రంలోఒక్కవర్గం కూడ సంతోషంగా లేరని, అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. ఆక్వా రైతులు కూడ పూర్తిగా దెబ్బతిన్నారని చెప్పారు. హార్టికల్చర్ రైతులు నాశం అయ్యారని అన్నారు. ఒక వ్యక్తి విధానాల వల్ల వ్యవస్థలు నాశనం అయితే జీవితాలు నాశనం అవుతాయని అన్నారు.

ఈ ఐదేళ్లలో ఇదే జరిగిందని పేర్కొన్నారు. తాను ఈమూడు రోజులు రెండుయాగాలు చేశానని, రాష్ట్ర ప్రజల కోసం ఈ యాగం చేశానని చంద్రబాబు తెలిపారు.. సుదర్శన నారసింహ యాగం, చండీ యాగం చేశానని తెలిపారు. తనకు పదవులు కొత్త కాదని, నా రికార్డు ఎవరూ బద్దలు కట్టలేరన్నారు.. నా ఆలోచన అంతా తెలుగు ప్రజల గురించే అని చెప్పారు. నేడు రాష్ట్రంలో జరిగే పరిణామాలను చూస్తే బాధ కలుగుతోందని అన్నారు.. ఆవేదన కలుగుతోందని తెలిపారు.. ఒక్క ఛాన్స్ సాకుతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని , ప్రజల్లో నిస్సహాయతలో ఉన్నారని తెలిపారు.. మన రాత తిరిగిరాసే శక్తి మనచేతుల్లోనే ఉందన్నారు. ఒక రైతు, ఒక ఆటోడ్రైవర్, ఒక నిరుద్యోగిని అడుగుతున్నానని, ఒక్కసారికి అయినా ఈ ప్రభుత్వంలో లాభం కలిగిందా? అని ప్రశ్నించారు. తుఫాన్ వంటి విపత్తులు వచ్చినపుడు ప్రభుత్వ సాయంతో కష్టం తగ్గించవచ్చని, కానీ మొన్న తుఫాన్ వస్తే ప్రభుత్వం కనీసం స్పందించలేదన్నారు. పంట కాలువల నిర్వహణ కూడ చేపట్టలేదన్నారు. ఇది ప్రభుత్వ వైఫల్యం కాదా? అని ప్రశ్నించారు. ఏటా జగన్ జాబ్ క్యాలెండర్ అన్నారని, ఇచ్చారా? అని ప్రశ్నించారు.. ఒక్కపరిశ్రమ తెచ్చారా? అన్నారు. తాను పత్రికల్లో చదివానని, గాదిరాజు ప్యాలెస్‌పై జగనరెడ్డి కన్నుపడిందన్నారు. దీంతో ఆ ఇల్లు కావాలని ఆయనపై ఒత్తిడి తెచ్చారన్నారు. ఇంటి యజమాని ఇల్లు ఇవ్వటానికి నిరాకరించారని, దీంతో ఆయన ఆస్తి 22 ఏలో ఉందని అధికారులు నోటీసులు ఇచ్చారన్నారు.. 1994లో ఆ స్థలం కొనుగోలు చేసిన యజమాని అక్కడ ప్యాలెస్ కట్టుకున్నారని, ఇపుడు అది 22ఏలో ఉందని నోటీసు ఇచ్చారన్నారు.. విషయం మీడియాలో రావటంతో ఇపుడు ఆయన్ని బెదిరించి తనను ఎవరూ ఇబ్బంది పెట్టలేదని చెప్పించారని అన్నారు. గుంటూరు శంకర్ విలాస్ యజమాని రంగనాయకమ్మనుకూడ ఇలాగే బెదిరించారని, ప్రభుత్వంపై ఆమె ఒక పోస్ట్ పెట్టిందని, వ్యాపారం దెబ్బతీశారని, వేధించారని అన్నారు. దీంతో ఆమె రాష్ట్రం వదిలి వెళ్లిపోయిందన్నారు.

నాయకుడు అనే వ్యక్తికి విశ్వసనీయత ఉండాలని, మద్యపాన నిషేధం చేయకపోతే ఓటు అడగను అన్న వ్యక్తి.. ఇపుడు మద్యంపై అప్పుతెచ్చారన్నారు. ఇదీ ఆయన విశ్వసనీయత అని పేర్కొన్నారు. మొన్న జగన్ బర్త్‌డే జరిగిందని, నేను ఒక ట్వీట్ పెట్టి శుభాకాంక్షలు తెలిపానని వెల్లడించారు. తాను వ్యక్తులపై యుద్ధం చేయను అని, సిద్ధాంతాల కోసం పోరాటం చేస్తానని అన్నారు. జగన్ పుట్టినరోజు ఘనంగా చేసుకుంటే తప్పులేదు.. కానీ ఆయన పుట్టినరోజు కోసం ఏకంగా 100 కోట్లు పెట్టి ఆయన పత్రికకు ప్రకటనలు ఇప్పించుకున్నారన్నారు.. ప్రభుత్వ శాఖలతో ప్రకటనలు ఇప్పించటం ఏంటో అర్థంకావటం లేదన్నారు. నేను అద్దెఇంట్లో ఉంటే దానిపైనా అనేక దాడులు చేశారన్నారు.. కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, వివిధ జిల్లాల నుంచి వచ్చిన నేతలు కడియాల సూర్యనారాయణ (తణుకు), అరిమిల్లి రాధాకృష్ణ, అమలాపురం ఇన్‌చార్జి అయితాబత్తుల ఆనందరావు, గజపతినగరం టిడిపి ఇన్‌చార్జి కొండవల్లి అప్పనాయుడు, కొండపల్లి కొండలరావు (గజపతినగరం), కొమ్మాలపాటి శ్రీధర్, ఎంవివిఎస్ వరప్రసాద్ (పెదకూరపాడు) తదితరులు ప్రసంగించారు.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:24/12/23

DAY - SINGAM SERIES Dr No:218
1st Prize Rs.100000/- 354183
2nd Prize Rs.7000/- 24433
3rd Prize Rs.3500/-
04167 08499 22216 43606 51303
66446 68602 72394 88197 88642
4th Prize Rs.200/-
0205 1679 2361 3483 4294 5195 6569
7178 9661 9769
5th Prize Rs.100/-
0442 2332 3714 4608 6019 7147 7597
8052 8246 9187
6th Prize Rs.50/-
0087 1495 2464 4373 6261 8018 9194
0270 1604 2779 4575 6343 8061 9197
0394 1646 2923 4613 6590 8083 9268
0462 1676 2925 4615 6934 8110 9273
0612 1774 3121 4711 6960 8141 9410
0621 1816 3147 4785 7101 8190 9453
0706 1913 3802 4965 7300 8382 9504
0849 1951 3811 5030 7302 8469 9512
0931 2195 3864 5052 7404 8524 9540
0963 2313 3956 5526 7459 8548 9977
1009 2382 3979 5578 7503 8575
1019 2409 4106 5673 7724 8777
1159 2411 4110 5797 7743 8886
1344 2416 4194 5807 7782 9115
1450 2440 4262 6075 7865 9170

DAY - KUIL SERIES Dr No:218
1st Prize Rs.100000/- 739302
2nd Prize Rs.7000/- 59772
3rd Prize Rs.3500/-
01191 17548 46613 55161 65746
76086 81340 83044 86624 87885
4th Prize Rs.200/-
3726 4614 4851 4998 5751 5816 5971
7104 7181 7640
5th Prize Rs.100/-
1929 3180 3184 3976 4346 6583 7645
8571 9421 9967
6th Prize Rs.50/-
0251 2177 3267 4950 6067 7457 9178
0259 2284 3618 4974 6181 7507 9329
0327 2377 3634 4999 6222 7527 9372
0412 2460 3709 5031 6238 7627 9413
0452 2543 3939 5106 6358 7928 9422
0787 2556 3982 5126 6591 8005 9475
0903 2579 4286 5160 6751 8394 9621
1129 2702 4502 5488 6885 8572 9630
1283 2801 4543 5626 6929 8635 9713
1446 2859 4582 5639 6938 8671 9839
1708 2894 4627 5652 6947 8766
1734 2960 4780 5716 7068 8928
1890 2975 4785 5800 7298 8965
2020 3090 4860 6004 7377 9012
2087 3109 4905 6043 7452 9025

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:24/12/23

DAY - ROSA SERIES Dr No:218
1st Prize Rs.100000/- 281564
2nd Prize Rs.7000/- 19322
3rd Prize Rs.3500/-
03980 07250 08647 25074 27017
32030 37916 44269 74372 95974
4th Prize Rs.200/-
1294 3061 3141 3525 4075 4396 4817
5533 7140 8043
5th Prize Rs.100/-
1176 1533 4407 5449 6592 6595 6704
7291 7971 8320
6th Prize Rs.50/-
0034 1919 3342 5178 6027 7294 8343
0081 1937 3418 5221 6076 7343 8696
0148 2012 3526 5382 6175 7413 8807
0151 2227 3656 5429 6255 7657 9114
0194 2663 3672 5608 6306 7766 9184
0198 2671 3871 5726 6371 7769 9264
0456 2690 3906 5779 6383 7865 9398
0698 2790 3954 5785 6480 7877 9452
0868 2832 3957 5813 6659 7947 9670
0875 2943 4070 5844 6674 8006 9860
0940 2965 4126 5849 7078 8040
1151 2970 4616 5855 7122 8041
1642 3003 4811 5906 7160 8099
1649 3305 4868 6009 7187 8106
1834 3313 5081 6016 7271 8188

DAY - DEAR SERIES Dr No:218
1st Prize Rs.100000/- 447491
2nd Prize Rs.7000/- 84576
3rd Prize Rs.3500/-
05379 12648 32583 36445 37242
42706 44060 45073 48109 78582
4th Prize Rs.200/-
2490 2903 3994 5197 5970 6786 7510
8796 9022 9582
5th Prize Rs.100/-
0364 2581 4007 5014 5485 7072 7886
8160 9206 9439
6th Prize Rs.50/-
0070 1248 2969 4413 6358 7615 9091
0215 1249 3060 4434 6379 7699 9146
0435 1612 3144 4535 6499 7754 9284
0449 1791 3223 4692 6537 8005 9438
0456 1942 3239 4735 6604 8279 9475
0604 2121 3277 4865 6735 8322 9574
0886 2264 3527 5103 6929 8421 9670
0898 2386 3597 5148 7064 8467 9692
0904 2426 3631 5311 7100 8531 9807
0934 2475 3755 5429 7210 8592 9968
1021 2663 3961 5700 7275 8690
1118 2722 4022 5843 7420 8747
1200 2771 4088 5943 7468 8793
1231 2818 4280 6146 7553 8814
1239 2922 4284 6266 7560 9067

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:24/12/23

DAY - THANGAM SERIES Dr No:218
1st Prize Rs.100000/- 112324
2nd Prize Rs.7000/- 40560
3rd Prize Rs.3500/-
22247 22918 23519 27406 32717
40464 41648 43430 48744 56614
4th Prize Rs.200/-
2075 3226 3325 3928 4437 5242 5737
5956 7198 8447
5th Prize Rs.100/-
0006 1042 2190 3597 4799 6835 7219
7616 9262 9750
6th Prize Rs.50/-
0021 1046 2653 4228 5856 7439 8952
0123 1047 2672 4586 5987 7483 9201
0169 1076 2675 4635 6262 7484 9216
0290 1206 2889 5177 6281 7641 9391
0357 1560 3341 5244 6324 7767 9626
0392 1561 3532 5271 6438 7994 9738
0530 1571 3591 5365 6469 8163 9784
0573 1795 3805 5467 6807 8212 9893
0700 1872 3806 5509 6861 8275 9937
0745 1968 3811 5571 6918 8415 9947
0778 2074 3820 5652 7088 8623
0785 2259 3977 5673 7175 8684
0938 2352 4096 5679 7309 8802
0981 2468 4212 5759 7379 8805
1012 2637 4225 5825 7399 8831

DAY - VAIRAM SERIES Dr No:77
1st Prize Rs.50000/- 262318
2nd Prize Rs.7000/- 79737
3rd Prize Rs.3500/-
11742 37364 39647 58267 60440
60558 63660 73870 80364 88314
4th Prize Rs.200/-
0291 0844 3226 4684 4718 6353 7017
8290 9231 9253
5th Prize Rs.100/-
0413 0735 3393 4189 6266 7588 7921
7978 8228 9757
6th Prize Rs.50/-
0042 2257 3211 4933 6198 7446 9226
0593 2259 3342 4934 6254 7643 9262
0672 2314 3370 5108 6310 7713 9311
0778 2440 3422 5132 6503 7891 9380
0873 2448 3478 5149 6576 7906 9532
0987 2496 3549 5169 6664 7936 9580
1040 2550 3616 5349 6697 8118 9603
1091 2583 3820 5360 6721 8127 9818
1496 2598 3895 5627 6857 8139 9821
1582 2599 4392 5885 7152 8259 9936
1618 2638 4617 6030 7179 8316
1730 2776 4644 6057 7201 8701
1731 2927 4665 6085 7202 8767
1855 3061 4672 6086 7376 8777
2186 3080 4689 6133 7392 9208

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:24/12/23

DAY - NALLANERAM SERIES Dr No:218
1st Prize Rs.50000/- 621299
2nd Prize Rs.7000/- 05648
3rd Prize Rs.3500/-
10387 10761 15668 23673 42743
45845 51848 58038 65421 91279
4th Prize Rs.200/-
0816 1674 1769 2763 3060 3445 3878
7383 7717 9600
5th Prize Rs.100/-
0123 0404 1772 3095 3741 5609 7330
8184 9671 9929
6th Prize Rs.50/-
0041 1510 3052 4736 6640 8034 8911
0242 1558 3289 4870 6737 8239 9005
0302 1584 3325 5011 6809 8253 9034
0527 1778 3414 5060 6823 8260 9057
0646 1859 3517 5066 7065 8281 9104
0693 1935 3791 5213 7139 8309 9184
0802 2000 3796 5368 7361 8401 9468
1000 2049 3821 5545 7367 8438 9561
1023 2191 3841 5625 7458 8484 9845
1051 2487 3934 5691 7503 8499 9856
1147 2718 4023 5717 7527 8547
1232 2807 4041 6186 7846 8626
1415 2826 4178 6412 7915 8728
1441 2838 4410 6536 7973 8824
1488 2855 4462 6589 8008 8891

DAY - MANI SERIES Dr No:77
1st Prize Rs.50000/- 816714
2nd Prize Rs.7000/- 69140
3rd Prize Rs.3500/-
00098 00335 08360 13256 36572
40177 44434 51511 52326 96790
4th Prize Rs.200/-
0977 2066 3702 4478 4734 5016 5708
6943 7011 9478
5th Prize Rs.100/-
0033 1195 4021 5204 5457 6417 6502
6831 6864 7614
6th Prize Rs.50/-
0028 1512 3039 4872 6075 7916 9232
0035 1515 3047 4954 6203 7920 9239
0125 1966 3187 4987 6462 8112 9284
0224 2024 3233 5085 6597 8168 9386
0234 2028 3313 5103 7184 8170 9455
0285 2213 3315 5250 7233 8302 9577
0400 2251 3692 5254 7286 8350 9644
0501 2252 3952 5262 7510 8384 9683
0514 2280 4318 5308 7673 8438 9719
0792 2359 4373 5398 7704 8478 9722
0821 2526 4466 5475 7729 8750
1019 2581 4627 5577 7761 8907
1205 2730 4628 5652 7802 8955
1339 2753 4664 5954 7823 8996
1385 3027 4770 5989 7861 9023

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:24/12/23

DAY - KUMARAN SERIES Dr No:218
1st Prize Rs.50000/- 924996
2nd Prize Rs.7000/- 53741
3rd Prize Rs.3500/-
05544 43491 48533 49453 71010
73019 75336 76792 89789 89887
4th Prize Rs.200/-
2144 4056 5063 6153 6768 7173 7194
8455 8918 9481
5th Prize Rs.100/-
2705 2760 2981 3222 3363 3466 4404
7260 8061 9027
6th Prize Rs.50/-
0134 1022 2167 3726 4880 7191 8666
0137 1050 2220 3838 4954 7471 8717
0158 1092 2273 3899 5296 7679 8755
0278 1120 2355 3962 5453 7694 8812
0375 1158 2373 4138 5679 7849 8989
0559 1554 2423 4210 5754 8108 9197
0604 1556 2713 4337 5763 8151 9321
0607 1651 2734 4460 5811 8176 9383
0628 1674 2761 4488 5818 8235 9413
0657 1684 2964 4507 5909 8281 9524
0705 1736 3196 4596 6396 8302
0717 1807 3364 4666 6430 8325
0781 1827 3365 4695 6806 8352
0803 1997 3516 4752 7027 8405
0888 2075 3549 4766 7049 8510

DAY - VISHNU SERIES Dr No:218
1st Prize Rs.50000/- 336964
2nd Prize Rs.7000/- 56123
3rd Prize Rs.3500/-
02920 03411 33165 33176 33941
36701 53039 66911 84353 84886
4th Prize Rs.200/-
0168 0318 1013 1419 3068 3378 3945
5483 7393 9600
5th Prize Rs.100/-
1501 2033 2371 2395 2624 4679 6768
6944 8767 9195
6th Prize Rs.50/-
0004 1487 2949 4279 5810 7152 9191
0153 1543 3149 4442 5978 7303 9209
0245 1648 3408 4486 6113 7360 9381
0458 1811 3450 4558 6217 7606 9396
0564 1866 3557 4561 6303 7891 9509
0711 1944 3672 4711 6339 8120 9573
0725 2088 3675 5054 6426 8168 9679
0794 2200 3749 5134 6689 8187 9811
0841 2435 3762 5196 6700 8211 9908
0907 2544 3771 5286 6762 8310 9963
0957 2555 3943 5380 6767 8402
1202 2562 3956 5457 6866 8523
1322 2620 3964 5631 6933 8776
1351 2629 4243 5650 6968 8986
1406 2699 4268 5748 6989 9011

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:24/12/23

SWARNALAXMI SERIES Dr No:218
1st Prize Rs.50000/- 574798
2nd Prize Rs.7000/- 28510
3rd Prize Rs.3500/-
17819 39103 41311 41891 52452
63348 74421 85440 85970 96147
4th Prize Rs.200/-
0227 3283 3362 4080 4595 4891 5735
6573 7021 7450
5th Prize Rs.100/-
0493 1156 3648 4237 5968 6390 7144
8096 8971 9119
6th Prize Rs.50/-
0120 1884 3427 4451 5888 7277 8781
0204 1954 3429 4500 5903 7326 8883
0219 2092 3517 4516 5914 7345 8992
0282 2294 3558 4527 5921 7352 9208
0317 2306 3608 4852 5951 7583 9352
0469 2374 3770 4950 6035 7588 9503
0479 2483 3777 5083 6094 7690 9541
0949 2538 3815 5170 6138 7758 9806
1075 2660 3852 5214 6171 7965 9930
1438 3055 3908 5309 6199 7979 9977
1652 3070 3960 5437 6381 8035
1682 3173 3982 5445 6624 8071
1693 3252 4171 5588 6712 8357
1741 3284 4422 5636 6844 8386
1807 3383 4442 5718 7187 8665

DAY - LION SERIES Dr No:77
1st Prize Rs.50000/- 351914
2nd Prize Rs.7000/- 16873
3rd Prize Rs.3500/-
16239 27585 38691 49211 51577
62855 73805 84814 95650 95831
4th Prize Rs.200/-
0991 1057 2095 2927 3420 5284 6825
8432 8631 8719
5th Prize Rs.100/-
1226 1479 2101 5405 5488 5969 7327
7385 7822 9956
6th Prize Rs.50/-
0029 1573 2294 3641 4679 7323 8659
0038 1636 2298 3747 4834 7360 8678
0047 1653 2311 3838 4975 7518 8960
0191 1732 2319 3841 4981 7526 9060
0225 1751 2405 3868 5077 7638 9282
0425 1789 2445 3931 5113 7652 9393
0472 1798 2651 3953 5279 7664 9463
0622 1800 2657 4034 5288 7812 9519
0779 1856 2978 4164 5299 7855 9944
0930 1893 2997 4181 5825 7882 9947
1019 2051 3140 4218 6051 8167
1089 2217 3337 4283 6057 8225
1115 2244 3440 4354 6482 8421
1204 2254 3503 4520 6819 8446
1250 2258 3627 4598 6838 8584

# క్రిస్మస్ శాంతి సౌభ్రాతృత్వాలకు ప్రతీక: గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్



**విజయవాడ,డిసెంబరు24,ప్రభాతవార్తప్రతినిధి:** శాంతి, సమా ధానం,సంఘీభావం ప్రతీకంగా క్రిస్మస్ పర్వదినాన్ని ప్రపంచ మంతటా జరుపుకుంటున్నారని ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ అన్నారు.ప్రజలంతా క్రీస్తు ప్రబో ధించిన శాంతి సందేశాన్ని అనుసరించాలన్నారు. ప్రజల నడుమ సంఘ టిత,శాంతి,సమాధానం కోరకు ఆయన చేసిన త్యాగం,వారి పాప విమోచన కోరకు శిలువ మరణాన్ని స్వీకరించడం మరువలేనిదన్నారు.క్రీస్తు శాంతి ప్రబోధాలను ప్రతి ఒక్కరు ఆచరించాలన్నారు. విశ్వాసం, సౌభ్రాతృత్వం సామాజిక అవసరమన్నారు. పొరుగువారిని ప్రేమించమన్న క్రీస్తు పరస్పర సహోదరభావనంతో కలిసి మెలిసి జీవించడం లోని ఔన్నత్యాన్ని వివరించారు.తన క్రైస్తవ సహోదరి, సహోదరులతో కలిసి తాను ప్రపం చశాంతి కోసం ప్రార్థిస్తానన్నారు. క్రిస్మస్ అందరి జీవితాల్లో శాంతి సమాధానం ఇవ్వాలని ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఆకాంక్షించారు. ప్రజలంతా సంఘటితంగా క్రీస్తును ఆదేశాలకను గుణంగా జీవించాలన్నారు. రాజ్‌భవన్ నుంచి విడుదల చేసిన ప్రకటనలో ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ రాష్ట్ర ప్రజలందరికి, ముఖ్యంగా క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

## క్రీస్తు ఆశించిన శాంతియుత సమాజ స్థాపనకు కృషిచేద్దాం: చంద్రబాబు

**అమరావతి, డిసెంబర్ 24, ప్రభాతవార్త ప్రతినిధి:** క్రిస్మస్‌పర్వదినాన్ని ఆనందోత్సాహాలతో జరుపుకుం టున్న క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు అని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు పేర్కొన్నారు.. సమాజంలోని బాధితుల పక్షాన నిలబడి ప్రేమను పంచడం, అందరినీ సమదృష్టితో చూడటం ద్వారా క్రీస్తు ఆశించిన శాంతియుత సమాజ స్థాపనకు కృషిచేద్దాం అంటూ చంద్రబాబు ట్వీట్ చేశారు.

## క్రీస్తు శాంతి సందేశం సమాజానికి పంచి ప్రపంచ శాంతికి దోహదపడాలి: లోకేష్

**అమరావతి, డిసెంబర్ 24, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభువైన ఏసుక్రీస్తు ఆచరించిన ప్రేమ, కరుణ, సహనం ప్రతి ఒక్కరిలో పెంపొందాలని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొ న్నారు. క్రిస్మస్ వేడుక సందర్భంగా క్రైస్తవులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. కరుణామయుడైన క్రీస్తు, మనకు అందించిన శాంతి సందేశం సమాజానికి పంచి ప్రపంచ శాంతికి దోహదపడాలని పేర్కొ న్నారు. క్రీస్తుచూపిన మార్గమైన దయ, త్యాగ గుణం ప్రతిఒక్కరూ అలవర్చుకున్నపుడే జీవితం సంతోషమయం అవుతుందన్నారు. క్రిస్మస్ సంద ర్భంగా క్రైస్తవులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. దయామయుడు లోకానికి వచ్చిన పర్వదినమైన క్రిస్మస్ పండగను ఆనందోత్సాహాలతో జరుపుకోవా లని ఆకాంక్షిస్తున్నానని లోకేష్ ప్రకటన చేశారు.

## ఏసు మార్గంలో నడిచిన నాడు ప్రతిరోజూ క్రిస్మస్ పండుగే: బాలకృష్ణ

**అమరావతి, డిసెంబర్ 24, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రేమ, కరుణ, సేవలతో కూడిన శాంతియుత జీవన మార్గాన్ని ప్రపంచానికి అందించిన ఏసుక్రీస్తు జన్మదినం సందర్భంగా ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తెలిపారు..ఏసు చూపించిన సేవామార్గంలోనడిచిన నాడు ప్రతిరోజూ ఒక వేడుకే అన్నారు. కరుణామయుడు ఏసు మార్గంలో నడుస్తూ ప్రజలందరిపట్లా కరుణ, ప్రేమతో మెలుగుదామని అన్నారు... క్రిస్మస్ వేడుకను ప్రజలంతా కలిసికట్టుగా జరుపుకోవాలని, అందరి జీవితాల్లో సంతోషాలు నింపాలని బాలకృష్ణ తన సందేశంలో పేర్కొన్నారు.

# టిడిపి దొంగ ఓట్లు చేర్పించాలనుకుంటే భంగపాటు తప్పదు

## మాజీ మంత్రి పేర్ని నాని



**విజయవాడ,డిసెంబరు24,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఓటర్ల జాబితాలో భారీ ఎత్తున తెలుగుదేశం పార్టీఅవ కతవకలు పాల్పడు తోందని మాజీ మంత్రి పేర్ని నాని ఆరోపించారు.చేసిన అక్రమాలు గుర్తించకుండా ఎన్నికల సంఘాన్ని తప్పుద్రోవ పట్టించాలని నానా పాట్లు పడు తుందన్నారు.వచ్చే ఎన్నికల్లో ఆ పార్టీ తీవ్ర భంగపాటుకు గురికావడం ఖాయమన్నారు. ప్రశాంత్‌కుమార్ అనే వ్యూహకర్తను ఎప్పుడో తమ పార్టీ వదిలిపెట్టిందన్నారు.ప్రజాబలం ఉన్న జగన్‌కు వ్యూహకర్తలతో పనిలేదన్నారు.గత ఎన్నికల్లో ప్రశాంత్‌కుమార్ తమ పార్టీకి ఉపయోగపడింది తక్కువన్నారు. పేర్ని నాని మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు విధానాలపై వ్యతిరేకత్తోను,సీఎం జగన్‌పై నమ్మకమే తమ పార్టీని ఘనవిజయం ఇచ్చిందన్నారు.టీడీపీ రోజుకో నాటకం ఆడుతుందన్నారు.అందుకే ఓట్లుల్లో ఏదో జరిగిందంటూ మాట్లాడుతుందన్నారు. దొంగ ఓట్లు చేర్పించడంలో టీడీపీ,చంద్ర బాబు సిద్ధహస్తులన్నారు.ఈ వ్యవహారంపై తాము కేంద్ర ఎన్నికల సంఘం (సీఈసీ) అధికారుల బృందానికి ఫిర్యాదు చేసినట్లు వివరిం చారు. మైపార్టీ డ్యాష్ బోర్డు కామ్ వెబ్‌సైట్ ద్వారా ఓటర్ల వ్యక్తిగత వివరాలను టీడీపీ అక్రమంగా సేకరిస్తోందన్నారు. ఆ పార్టీకిమద్దతు తెలపని ఓటర్లను జాబితా నుంచి తొలగించేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ఇందుకోసం తప్పుడు సమాచారంతో భారీ ఎత్తున ఫామ్-7లను ఎన్నికల సంఘానికిసమర్పిస్తోందన్నారు. దొంగే దొంగ అన్నట్లు టీడీపీ నేతలే ఓటర్ల జాబితాలో అక్రమాలకు పాల్పడుతూ తమపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. సీఈసీ బృందాన్ని మంత్రులు జోగి రమేష్, మేరుగు నాగార్జున, ఎమ్మెల్యేలు పేర్ని నాని, కొఠారు అబ్బయ్య చౌదరి, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, ఫైబర్ నెట్ చైర్మన్ గౌతం రెడ్డి, నవరత్న పథకాల అమలు వైస్ చైర్మన్ నారాయణ మూర్తి లతో కూడిన వైఎస్సార్‌సీపీ బృందం కలిసింది. ఈ సందర్భంగా ఢిల్లీలో ఈ నెల 14న సీఈసీకి చేసిన ఫిర్యాదులను మరోసారి వైఎస్సార్‌సీపీ నేతలు సీఈసీ బృందం దృష్టికి తీసుకెళ్ళిందని వివరించారు. ఓటర్ల జాబితాలో టీడీపీ అక్రమాలపై ఆధారాలతో సహా ఫిర్యాదు చేశామని చెప్పారు. తెలంగాణలో ఓట్లు ఉన్న వారిని రాష్ట్రంలోనూ ఓటర్లుగా చేర్పించడానికి టీడీపీ ఆ రాష్ట్రంలో భారీ ఎత్తున శిబిరాలు నిర్వహి స్తోంది. ఇప్పటికే తెలంగాణలో ఒక ఓటు. రాష్ట్రంలో మరో ఓటు ఉన్నవారు రాష్ట్రంలో 4.30 లక్షల మంది ఉన్నారు. వారి ఓట్లను తొలగించాలని కేంద్ర ఎన్నికల సంఘానికి విజ్ఞప్తి చేశాం. ఓటర్ల జాబితా నుంచి పేర్లు తొలగించాలని తప్పుడు సమాచారంతో పది లక్షలకుపైగా ఫామ్-7లను దాఖలు చేసిన టీడీపీ ఎన్నికల సెల్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ కోనేరు సురేశ్‌పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవా లని కోరాం. మేనిఫెస్టో పేరుతో వచ్చే ఐదేళ్లలో ఒక్కో కుటుంబానికి ఏ మేరకు లబ్ధిచేకూరుతుందో వివరిస్తూ బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ పేరుతో ప్రమాణపత్రీలను ఓటర్లకు ఇవ్వడంపై అభ్యంతరా లు వ్యక్తం చేశాం. గతంలో సేవా మిత్ర యాప్ తరహాలోనే ఇప్పుడు మై పార్టీ డ్యాష్ బోర్డ్ కామ్ అనే వెబ్‌సైట్ ద్వారా ఓటర్ల వ్యక్తిగత సమాచారాన్ని టీడీపీ అక్రమంగా సేకరిస్తోంది. టీడీపీ జనసేన చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నాయి. మేనిఫెస్టో రూపంలో కాకుండా వ్యక్తిగతంగా ఇంటింటికీ వెళ్లి టెక్నాలజీని ఉపయోగించి ప్రలోభాలకు గురిచేస్తున్నాయని ఎన్నికల అధికారుల బృందానికి వివ రించాం. వైఎస్సార్ సీపీ ఓటర్లను గుర్తించి వారి ఓట్లను తొలగించడానికి టీడీపీ నేతలు దరఖాస్తు చేస్తున్నారు. తెలంగాణలో ఓట్లు ఉన్నవారిని సోషల్ మీడియా ద్వారా హోటల్స్‌కి పిలిపించుకుని రాష్ట్రంలో ఓట్లు ఎలా నమోదు చేసుకోవాలో చెటుతున్నారు. దీనిపై చర్యలు తీసుకోవాలని సీఈసీ బృందానికి ఫిర్యాదు చేశామన్నారు.

# ధార్మిక క్షేత్రం మత సామరస్యానికి ప్రతీక లూథరన్ చర్చి

## నేడు క్రిస్మస్

**తొట్టంబేడు,డిసెంబర్ 24 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి ప్రముఖ దివ్యక్షేత్రంగాను ధార్మిక కేంద్రంగా విరాజిల్లుతుంది. ఇక్కడ కులాలు,మతాలకు అతీతంగా ప్రజలు జీవనం గడుపుతున్నారు. దేశంలో మరే ప్రాంతాల్లోని స్నేహభావం, సుహృద్భావం,సమ్మైత కనబడుతుంది. ఒకరి బాధల్ని మరొకరు పంచుకుంటారు. సంతోష సమయాల్ని పం డగల్ని కలసి జరుపుకుంటారు. ఇలాంటి వాతావరణం మరే ప్రాంతాల్లో ఉండదంటే అతిశయోక్తి కాదేమో! ఇక్కడ కులాలు, మతాలకు అతీతంగా బావా, మావా, బామర్ది అంటూ సంబోధించుకుంటుంటారు. ఒకరి ప్రార్థనాలయాలకు మరొకరు వెళ్ళటం వారితో కలసి సంబరాలు జరుపుకోవటం ఆనవాయితి.



లూథరన్‌చర్చిలో ప్రార్థనలు చేస్తున్న దృశ్యం

**150 సంవత్సరాల నాటి లూథరన్ చర్చి:** కాసాగార్డెన్‌సమీపంలో ఉన్న క్రీస్తు లూథరన్ చర్చి ఎంతో ప్రాచీనమైనచరిత్రను కలిగి ఉంది. 150 సంవత్సరాలకు మునుపు ఇక్కడ చర్చిని ఏర్పాటుచేశారు. మతసా మర్యానికి ప్రతీక ఇది. క్రీస్తు లూథరన్ సంఘం హెర్మాన్స్‌బర్గ్ మిషనరీలు మరియు అమెరికన్ మిషనరీల ఆధ్వర్యంలో 1873వ సంవత్సరంలో స్థాపించబడి ఆత్మీయ రీతిగా అభివృద్ధి పొందింది. శ్రీకాళహస్తి పట్టణంలో గురుమ ండలం 1869వ సంవత్సరంలో ప్రారంభించబడింది. 1873 సంవత్సరం జూలై 27న జె.వర్లెస్ వలన తొలి బాప్తిస్మము ఇచ్చుటతో చర్చి కార్యకలాపాలు కొనసాగించారు. 1873 నుంచి 1945 సంవత్సరం వరకు ఈగురుమండలం మిషన్ కాన్ఫరెన్స్ వారి పాలనతో ఉండి 962 వరకు మిషన్ స్టేషన్‌గా పరిగణించబడింది. ఆతర్వాత 1962 నుంచి ఈస్టేషన్‌ను నాలుగు గురుమండలాలుగా విభజించారు. వీటిలో క్రైస్తవ మిట్ట, కనమనంబేడు, లొక్కి, శ్రీకాళహస్తి. సమారు 300గ్రామాల్లో సువార్తసేన కొనసాగించారు. ఇక్కడ మొదట రెవ. ఆగష్టుమిలియస్. రెవ.థామస్ పీటర్‌సన్ నాయుడుపేట నుంచివచ్చి సువార్తసేనను కొనసా గించారు. మిషన్‌స్టేషన్ కొరకు స్థలం చేకూర్చుటకు అప్పటి కలెక్టర్‌గా ఉన్న హైడ్‌సైడ్ వీరికి సహాయం చేసినా అనుకూలంగా లేదు. పట్టణంలో పరిపాలిస్తున్న రాజుల వారి ఆస్థాన పండితులు కాలయాపన చేశారు. ఈసమయంలో ఆగష్టుమిలియస్ ఎండలో మోకాళ్లమీద రాజనగరి ఆస్థానం ఎదుట సత్యాగ్రహం చేసి స్థలాన్ని సంపాదించారు. తర్వాత రెవ.జె.వర్లిన్ శ్రీకాళహస్తి బాప్తీస్మము ఇచ్చి తొలి సంఘం స్థాపిం చబడింది. చర్చి కొంత అభివృద్ధిలోకి రాగానే పనిచేస్తున్న రెవ.సి.స్క్రీభా వలన 1880లో దేవాలయాన్ని నిర్మించారు. రెవ. షట్టన్ 1878 సంవత్సరం ప్రారంభించిన ఈదేవాలయం రెవ.స్క్రీభా పూర్తిచేశారు. దీన్ని 1921 సంవత్సరంలో రెవ.డబు య్.విల్స్ దొర మరమ్మత్తుచేశారు. తర్వాత అప్పటి పిసిసి సహకారంతో కీ.శే.షోడవరం విజయరత్నం కుటుంబసభ్యులు సహకారంతో సంఘం విశాల పరచబడింది. ప్రారంభంలో 1921వ సంతవ్సరం పెరిందేశం అభివృద్ధి అయ్యింది. 1927వ సంవత్సరం క్రైస్తవమిట్టలో కీ.శే.రెవ.హెచ్.డబ్యు.మేయర్ సార ధ్యంలో ప్రార్థనాస్థలాన్ని నిర్మించారు.

మొట్టమొదటగా శ్రీకాళహస్తి కాంపౌండ్‌లోని ప్రథమపాఠశాల ప్రారం భించబడింది. అనంతరం వీఎంపల్లిలో క్రైస్తవసోదరులు వృద్ధి చెందగా ఇక్కడ ఉన్న పాఠశాల అచ్చటికి తరలించారు. అనంతరం పాఠశాలను 1959లోప్రభుత్వానికి అప్పగించారు. శ్రీకాళహస్తి ప్రాంతంలో 28 గ్రామాల్లో క్రైస్తవసోదరులు ఉండేవారు. దీన్ని 9కేంద్రాలుగా విభజించబడి ఆప్రాంతంలో 1940 సంవత్సరం నాటికి 5 ప్రాథమిక పాఠశాలలు కొనసాగించబడి తదుపరి 1959లో ప్రభుత్వంకు అప్పగించబడ్డాయి.

ప్రస్తుతం ప్రతి ఏడాది డిసెంబర్ 25న ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే క్రిస్‌మస్ పండుగను ఎంతో అంగరంగ వైభవంగా జరుపుకుంటున్నారు. చర్చి అభివృద్ధికే కాకుండా నిరుపేదల కోసం చర్చి ప్రాంగణంలో కొత్తగా నూతన పాఠశాలను నిర్మించి వారికి విద్యాబుద్ధులు నేర్పుతున్నారు. దీంతో నిరుపేదలు విద్యావంతులుగా మారుతున్నారు. అంతేకాకుండా ప్రతి ఆదివారం చర్చిలో యువకుల కోసం ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు. నేడు జరిగే క్రిస్‌మస్ వేడుకలకు చర్చి అధ్యక్షులు మార్టిన్ ఆధ్వర్యంలో నిర్వాహకులు ఏర్పాట్లు ముమ్మరం చేశారు.

# సాగునీటి ప్రాజెక్టులకు ప్రత్యేక నిధులు

## వాలగల మంద మరమ్మతులు

### తొండమనాడు చెరువుకు రూ.3కోట్లు మంజూరు

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 24 ప్రభాతవార్త:** తిరుపతిజిల్లాలోని తూర్పు మండలాలు వ్యవసాయప్రధాన ప్రాంతాలు. ఇక్కడ సుమారు 32వేల హెక్టార్లలో వ్యవసాయం సాగిస్తున్నారు.వరి,వేరుశెనగ పంటలను పండిస్తున్నారు.ఈ ప్రాంతంలో భారీ సాగునీటి ప్రాజెక్టుల్లేవు. కానీ నాడు రాజులు నిర్మించిన చెరువుల మీద, వర్షాధారంపై ఆధారపడి వ్యవసాయం సాగుతుంది.ఈ నేపధ్యంలో ప్రస్తుత శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ఉన్న ప్రాజెక్టులపై దృష్టి సారించారు. ముఖ్యంగా స్వర్ణముః,కాళంగి మధ్యతరహా ప్రాజెక్టులపై దృష్టి సారించారు.ఈ నేపధ్యంలో ప్రభుత్వంతో చర్చించిన మీదట పలు ప్రాజెక్టులకు నిధులు సాధించారు. ముఖ్యంగా తొట్టంబేడు మండలాన్ని సస్యశ్యామలం చేసే వాలగల మంద ప్రాజెక్టు ఆనకట్ట వద్ద లాగుల మరమ్మత్తులు, పది చెరువులకు లింక్‌గా ఉన్న శ్రీకాళహస్తి మండలంలోని తొండమనాడు చెరువు మరమ్మత్తులకు నిధులు మంజూరు చేసారు. ఇక ఇటీవల సంభవించిన మించెన్ తుఫానుతో దెబ్బతిన్న సాగునీటి ప్రాజెక్టుల తాత్కాలిక మరమ్మత్తలకు ప్రభుత్వంనుంచి నిధులు సాధించటంలో ఎంఎల్‌ఏ కృతకృత్యుల య్యారని చెప్పవచ్చు.దాంతో సాగునీటి చెరువులను మరమ్మత్తులు చేయటానికి ఇరిగేషన్ అధికారులు ముందడుగు వేసారు.

**వాలగల మంద మరమ్మతులు:** శ్రీకాళహస్తి మండలంలోని అక్కూర్తి నుంచి సుమారు 9కిలో మీటర్లు వాలగల మంద కాలువ ఉంది. ఈ కాలువ నుంచి తొట్టంబేడు మండలంలోని 10 సిస్టం చెరువులకు



వాలగల మంద ప్రాజెక్టు దృశ్యం

సాగునీటిని అందిస్తున్నారు.ఈ చెరువులు 3.5కిలో మీటర్ల దూరంలోనే ఉన్నాయి.ప్రస్తుతం రెండు రీచ్‌లుగా మరమ్మత్తులు చేపట్టారు. డీసిల్టింగ్‌కు రూ.13లక్షలు ఎంబ్యాక్‌మెంట్‌కు రూ.25లక్షల తో పనులు చేపట్టారు. ప్రస్తుతం చేమూరు వరకు ఉన్నచెరువులకు సాగునీటిని అందించుటకు ఇరిగేషన్ అధికారులు చొరవ చూపారు. ఈ ప్రాజెక్టును 1992లో అప్పటి ముఖ్యమంత్రి నేదురుమల్లి జనా ర్థన్‌రెడ్డి రూపకల్పన చేసి అమలు చేసారు. అయితే ఈ ప్రాజెక్టు అతి పురాతనమైనది. సుమారు 60 సంవత్సరాల నుంచి ఈ ప్రాజెక్టు ద్వారా సాగునీరందటం లేదని ప్రస్తుతం శాసన సభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి చొరవతో నిధులు సాధనతో సాగునీరందుతుందని రైతులు చెబుతున్నారు. కాగా రూ.1.50కోట్లతో ఆనకట్ట వద్ద 55షట ర్లను మరమ్మతులకు నిధులుమం జూరు కాగా వర్షాకాలం తరువాత పనులు చేపట్టుటకు చర్యలు తీసుకుంటున్నట్లు ఇరిగేషన్ ఇఇ మదన గోపాల్ వివరించారు.

**తుపాను మరమ్మత్తులకు రూ.2.13కోట్లు మంజూరు:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో మూడు రోజులపాటు మించెన్ తుఫాను ముంచె త్తింది. పురాతన కాలం నాటి చెరువులను బాగా దెబ్బ తీసింది. దాంతో ఇరిగేషన్ అధికారులు అంచనాలు తయారు చేయటంలో తలమున ˆకలయ్యారు. ప్రస్తుతం దెబ్బతిన్న 163 చెరువుల మరమ్మతు లకు రూ.2.13కోట్లు మంజూరు అయ్యాయి. ఇందులో ఇప్పటికే పనులు చేపట్టినట్లు ఇఇ మదన గోపాల్ వివరించారు. శాశ్వత మరమ్మత్తులకు సుమారు రూ.90 కోట్లు కావాలని అంచనా ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు.ఇక శ్రీకాళహస్తి మండలంలోని పది చెరువులకు లింక్ చెరువుగా ఉన్న తొండమనాడు చెరువు మరమ్మతు లకు ప్రభుత్వం రూ.3.5 కోట్లు మంజూరు చేయగా పనులు చేపట్టామని ఇరిగేషన్ అధికారులు వివరించారు.



ఆదివారం ఉండవల్లిలో నివాసంలో చండీయాగం, సుదర్శన నారసింహా హోమం కార్యక్రమంలో చంద్రబాబు, భువనేశ్వరి దపంతులు ,హాజరైన టిడిపి నాయకులు

# చంద్రబాబు నివాసంలో ముగిసిన చండీయాగం, సుదర్శన నారసింహా హోమం

## 3రోజులపాటు సాగిన పూజలు, హాజరైన పార్టీ నేతలు

**అమరావతి, డిసెంబర్ 24, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు నివాసంలో మూడు రోజుల పాటు జరిగిన చండీయాగం, సుదర్శన నారసింహా హోమం ఆదివా రంతో ముగిశాయి. శుక్రవారం నుంచి ఆదివారం వరకు మూడు రోజులపాటు శతచండీ, పారాయణ ఏకోత్తర వృద్ధి మహాచండీ యాగం, సుదర్శన నారసింహా హోమంలో భాగంగా పలు యజ్ఞ క్రతువులు నిర్వహించారు. ఆదివారం మధానయహననం పూర్వాహుతి కార్యక్రమంతో యాగం ముగిసింది... రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, రాష్ట్ర ప్రజలకు అందరికీ మేలు జరగాలని చంద్రబాబు నాయుడు ఆకాంక్షించారు. గుంటూరుకు చెందిన వేద పండితులు పి.శ్రీనివా సాచార్యులు పర్యవేక్షణలో 40 మంది రిత్వికులు అత్యంత వైభవంగా యాగం నిర్వహించారు. రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు తోపాటు ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాలకు చెందిన పార్టీ నేతలు కుటుంబ సభ్యులతో కలిసి యాగంలో పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## పుష్కరిణిలో వైకుంఠద్వాదశి చక్రస్నానం



### పుణ్యస్నానాలాచరించిన భక్తులు

**తిరుమల, డిసెంబర్ 24 ప్రభాతవార్తప్రతినిధి:** పవి త్రమైన ధనుర్మాసంలో కలియుగవైకుంఠం తిరుమల కొండపై దేవదేవుని పుష్కరిణిలో చక్రత్తాళ్వార్‌కు ఆది వారం ఉదయం శాస్త్రోక్తంగా చక్రస్నాన మహోత్సవం జరిగింది. వైకుంఠ ద్వాదశి పర్వదినం పురస్కరించు కుని శనివారం ఉదయం 4.30గంటల నుండి 5.30 గంటల మధ్య స్వామివారి ఆలయం నుండి చక్రత్తా ళ్వార్‌ను పల్లకిలో ఊరేగింపుగా పుష్కరిణి వద్దకు తీసు కువచ్చారు. ఇక్కడ జీయంగార్లు, ఆలయ అర్చకులు శ్రీదేవిభూదేవి సమేత శ్రీమలయప్పస్వామికి, శ్రీసు దర్శన చక్రత్తాళ్వారుకు పాలు,తేనె, కొబ్బరినీళ్లు ,ప సుపు,గంధంతో విశేష స్నపనతిరుమంజనం వైభవంగా నిర్వహించారు.చక్రస్నానసమయంలో అర్చకులు కర్పూ రహారతులిచ్చారు.అదేసమయంలో 66కోట్ల పుణ్యతీర్థ స్నానఫలం దక్కుతుందని భక్తులు పుష్కరిణిలో గోవిం దనామాలతో పుణ్యస్నానాలాచరించారు. కార్యక్ర మం లో పెద్దజీయం,చిన్నజీయం, టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, సివిఎస్ఒ నరసింహకిశోర్,పాలకమండలిసభ్యులు,ఆలయ డిప్యూ టీ ఇఒ లోకనాథం, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.



## ప్రశాంతంగా సామాన్య భక్తులు ముక్తిమార్గ ప్రవేశం

**తిరుమల,డిసెంబర్ 24ప్రభాతవార్తప్రతినిధి:** ధను ర్మాసంలో పవిత్రమైన వైకుంఠద్వారంలో రెండవరోజు వైకుంఠ ద్వాదశి పర్వదినాన ఆదివారం సామాన్య భక్తులు ప్రశాంతంగా దర్శనం చేసుకున్నారు. మోక్ష మార్గంలో సామాన్యభక్తులు ఆన్‌లైన్‌లో ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్లు కలిగినవాళ్ళు, ఆఫ్‌లైన్‌లో సర్వ దర్శన టైమ్‌స్లాట్ టోకెన్లు పొందిన వాళ్ళు తెల్లవా రుజాము నుండి ఆలయంలోనికి చేరుకుని పవిత్రమైన వైకుంఠద్వారంలో ఏడుకొండల వేంకటేశ్వరుని దర్శిం చుకున్నారు. తొలిరోజు వైకుంఠ ఏకాదశి పర్వదినాన కనిపించిన స్పందన,రద్దీ రెండవరోజు ద్వాదశిన కూడా భక్తుల నుండి అనూహ్యరీతిలో వైకుంఠ దర్శనాలకు ఉత్సాహం చూపారు. వైకుంఠ ఏకాదశి పర్వదినాన శనివారం అర్ధరాత్రి వరకు 67,906మంది భక్తులకు మహాలఘులో దర్శనం చేయించారు. స్వామివారి కానుకల ద్వారా 2.50కోట్లు రూపాయలు హుండీ ఆదాయం లభించింది. టిటిడి ఛైర్మన్ భూమన కరు ణాకర్‌రెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ అధికారులు ప్రణాళికాబద్ధంగా ఆలయంలోపల శ్రీవారి దర్శనంతో బాటువైకుంఠద్వార దర్శనంచేయించేలా చూస్తున్నారు. ఆలయంలోపల ఏర్పాట్లు అదరహో అన్నట్లు భక్తులను మరింత ఆధ్యాత్మికంగా ముగ్దుల్ని చేస్తోంది.

## వైకుంఠద్వారంలో ద్వాదశిన విఐపిలు సందడి

**తిరుమల,డిసెంబర్24ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన ధనుర్మాసంలో వైకుంఠ ద్వాదశి ఘడియలు ఆదివారం రోజు పెద్దసంఖ్యలో విఐపిలు వైకుంఠద్వార దర్శనం చేసుకున్నారు. తొలిరోజు ఏకాదశి పర్వదినాన కూడా విఐపిలు భారీగా తిరుమలకు చేరుకుని మోక్షమార్గంలో దేవదేవుడిని దర్శనం చేసుకున్నారు. రెండవరోజు ద్వాదశిన కూడా విఐపిలు తగ్గలేదు. ఆదివారం ఉద యం అసెంబ్లీ స్పీకర్ తమ్మినేని సీతారాం, మంత్రులు సీదిరిఅప్పలరాజు, డిప్యూటీ స్పీకర్ వీరభద్రస్వామి, ఎంపి గోరంట్ల మాధవ్, రఘు వర్మ, తెలంగాణ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హను మంతరావు, రోహిత్, ఆంధ్రప్రదేశ్ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్‌ఛైర్మన్ కేసలి అప్పారావు తదితరులు ఆలయంలోనికి చేరు కున్నారు. తొలుత ధ్వజస్తంభానికి మొక్కిన వీళ్ల ఆనం



దనిలయంలోనికి చేరుకుని హారతి లేని లఘుదర్శ నంలో ఏడుకొండలస్వామిని దర్శించుకుని వైకుంఠ ద్వార దర్శనంపొందారు. అనంతరం రంగ నాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడిఅధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు.



రాహుకేతుదోష నివారణ పూజల కోసం నిరీక్షిస్తున్న భక్తులు

# వారాంతపు రద్దీ: కాలసర్పదోష పూజలకు గిరాకీ

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 24 ప్రభాతవార్త:** దక్షిణ భారత దేశంలో పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తి. ఇక్కడ నిర్వహిస్తున్న కాలసర్పదోష నివారణ పూజలకు ఎనలేని ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ పూజల కోసం దేశ విదేశాల నుంచి భక్తులు తరలి వస్తున్నారు.వారాంతం, వరుస సెలవులు రావటంతో రెండు రోజులుగా భక్తులు సునామిలా కదలివచ్చారు. దాంతో ఇక్కడ దళారులు, మధ్యవర్తులు దొరికి నోళ్ళకు దొరికినంత మహాదేవా అని సంపాదించుకుంటున్నారు. శ్రీకాళహస్తీశ్వరుని దర్శనం కోసం ఇక్కడ నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజల కోసం భక్తులు నిరీక్షించారు. ఇక్కడి రాహుకేతు దోష నివారణపూజల్లో చోటు చేసుకుంటున్న విమర్శలు ఆరోపణలతో ఆలయ ఇఓ కె.యస్ రామారావు, ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీని వాసులు ఉదయం నుంచి ఇక్కడే తిష్టవేసి రాహుకేతు దోష పూజల మండపాలను అలాగే టిక్కెట్ల కౌంటర్లను, అలాగే కంప్యూటర్ గదుల్లో పరిస్థితిని సమీక్షించారు. ఆదివారం ఉదయం శనీశ్వరాలయంలోనూ, సాయంత్రం రాహుకాల సమయంలో ఇసుకేస్తేరాలనంత రద్దీ చోటు చేసుకుంది.

**రాహుకేతు పూజలకు నిరీక్షణ:** శనివారం ఉదయం నుంచి రాహుకాల సమయంలో పూజలు చేయించుకోవటానికి వచ్చిన భక్తులు ఎండలను లెక్కచేయలేదు. ఆది, సోమ వారాల్లో రోజూ 40వేలమంది భక్తులు తగ్గటం లేదు. మిగిలినరోజుల్లో కనీసం 20వేలు తగ్గటం లేదు. దాంతో ఆలయఆదాయం గణనీయంగా పెరుగుతుంది.ఆదివారం ఉదయం నుంచి ఓ వైపు ధనుర్మాస పూజలు మరో వైపు అతిధులతో కిట కిట లాడింది.సుమారు 30వేలకు పైగా స్వామి అమ్మవార్లను దర్శించుకని ఉంటారని అంచనా.

వార్త

మార్పు అంటే ప్రపంచానికి గిట్టదు. కాని మార్పు వల్లనే అభివృద్ధికి అవకాశం కలుగుతుంది.

-జోసెఫ్ కన్రాడ్


# అణుపరీక్షలతో తప్పని ముప్పు!

చొరబాట్లు, సైనికీకరణ చర్యలతో తరచూ ఇతర దేశాలపై కయ్యానికి కాలుదువ్వుతున్న చైనా ఇపుడు అణుపరీక్షలవైపు దృష్టిసారించింది. ఎప్పుడో1964లో పరీక్షలు నిర్వహించిన లాప్‌నూర్ కేంద్రాన్ని అత్యాధునిక మోడరన్ కాంప్లెక్స్‌గా రూపొందించింది. చైనాకు మిత్రదేశంగా కొనసాగుతున్న ఉత్తర కొరియా ఇప్పటికే అణుపరీక్షలతో అటు అమెరికా, ఇటు దక్షిణకొరియా,జపాన్ వంటి దేశాలకు ఆందోళన కలిగిస్తుంటే ఇప్పుడు చైనా నిర్వహించే అణుపరీక్షలవల్ల ఎక్కువగా భారత్‌కే ముప్పు పొంచి ఉంటుందన్నది నిర్వివాదాంశం. అణుసంపద ఉన్నదేశాల్లో చైనా అగ్రరాజ్యంగా కొనసాగుతున్న సంగతి తెలిసిందే. గ్జింజియాన్ స్వయం ప్రతిపత్తి ప్రాంతంలో ఉన్న లాప్‌నూర్ అణుపరీక్షా కేంద్రాన్ని అత్యాధునిక పరీక్షల కాంప్లెక్స్‌గా చైనా మార్చివేసింది. ఈకేంద్రం ఆచరణలోకివస్తే చైనా ఇకపై పూర్తిస్థాయిలో అణుపరీక్షలు నిర్వహించే వీలుంటుంది. సూక్ష్మస్థాయిలో కూడా పరీక్షలు నిర్వహించవచ్చు.రసాయన పేలుళ్లను ఉపయోగించి మరీ పరీక్షలు నిర్వహించే విధంగా ఈ కేంద్రాన్ని ఆధునీకరించిందంటే ప్రపంచానికి ఇచ్చే సంకేతాలు ఏమిటి?ఇతర ప్రపంచదేశాలకు పొంచిఉన్నముప్పు ఏమిటి అన్నది కూడా పరిగణనలోనికి తీసుకోవాలి. ఇప్పుడు అమెరికాకుసైతం ఈ లాప్‌నూర్ పరీక్షా కేంద్రం కలవరపెడుతోంది. అమెరికా చైనా సంబంధాలపై ప్రభావం చూపిస్తుందన్నది నిర్వివాదాంశం. ఐదేళ్లనుంచే చైనా భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని లాప్‌నూర్ కేంద్రాన్ని ఆధునీకరించింది. కొత్త ఎయిర్‌బేస్‌తోపాటు అత్యాధునిక బంకర్లు, టౌన్‌షిప్‌నుకూడా ఏర్పాటుచేసింది. వాస్తవానికి దశాబ్దకాలం క్రితమే చైనా 50 ఖండాంతర క్షిపణులను సాధించుకుంది. చైనాలోని అత్యున్నత ఎయిర్‌బేస్ రాకెట్ ఫోర్స్ మరిన్ని క్షిపణులను తన అమ్ములపొదిలోకి చేరుస్తోంది. ఇపుడున్నవాటికి అదనంగా వెయ్యికిపైగా ఖండాంతర క్షిపణులను వచ్చే దశాబ్దంనాటికి సమీకరించుకోవాలని, వీటిలోకనీసం 500కిపైగా అణుపరీక్షలను ప్రారంభించే సామర్థ్యం ఉన్న లాంచర్లను కూడా ఏర్పాటు చేసుకుంటున్నది. పోఖ్రాన్‌లో 1998లో నిర్వహించిన పరీక్షల తర్వాత ఇప్పుడు చైనా తన పాత లాప్‌నూర్ రేంజ్‌ను పునరుద్ధరిస్తున్నదంటే చైనానుంచి ఎప్పటికయినా శతృదేశాలకు యుద్ధం ముప్పుపొంచి ఉందన్నది తేటతెల్లం అవుతోంది.చైనా దశాబ్దకాలంగా ఐదు అణువిస్ఫోటనాలను నిర్వహించింది. 1974 తర్వాత రెండోసారి కూడా పరీక్షలు నిర్వహించింది. అణుపరీక్షలు నిర్వహించడంలో కేవలం చైనాయేకాదు ఇతర అగ్రరాజ్యాలుకూడా ముందుంటున్నాయి. పాకిస్థాన్ కొన్ని పరీక్షలుమాత్రమే నిర్వహిస్తే అమెరికా 1030 పరీక్షలు నిర్వహించింది. రష్యా 715,ఫ్రాన్స్ 210,చైనా, బ్రిటన్ దేశాలు 45 పరీక్షలు చొప్పుననిర్వహించాయి. ఇప్పుడు ఇదే జాబితాలోకి ఉత్తర కొరియా కూడాప్రవేశించింది. ఇప్పటికే ఆరు పరీక్షలు నిర్వహించిన కిమ్‌జాంగ్ ఉన్ జపాన్, దక్షిణ కొరియా, అమెరికా వంటి దేశాలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు కొత్తగా డ్రాగన్ తన వద్ద ఉన్న పురాతన లాప్‌నూర్ అణుపరీక్షా కేంద్రాన్ని శరవేగంగా పునరుద్ధరించి అత్యాధునిక పరీక్షలు నిర్వహిం చేందుకు సన్నద్ధంచేస్తున్నదంటే తనవద్ద ఉన్న అణుసంప దను బాహ్యప్రపంచానికి తెలియజేయడానికా? లేక శత్రు దేశాలను అంటే భారత్,అమెరికా,తైవాన్ వంటి దేశాలను భయపెట్టడానికా అన్న సందేహాలు వెల్లువెత్తుతున్నాయి. ఓపక్క శరవేగంగా తన అణుకేంద్రాన్ని ఆధునీకరిస్తున్నా పైకి మాత్రం పాత కేంద్రానికి మరమ్మతులు చేస్తున్నట్లు మాత్రమే చైనా పాలకులు బుకాయిస్తున్నారు. అంతర్జాతీయ వేదికలపై ఏ అంశం ప్రస్తావనకు వచ్చినా మోకాలొడ్డే డ్రాగన్ ఇపుడు అణుపరీక్షలు నిర్వహించడం ద్వారా తమకు కొరకరాని కొయ్యలుగా ఉన్న దేశాలను దారికి తెచ్చుకోడానికేనని నిస్సందేహంగా చెప్పవచ్చు. చైనా పోకడలు రానురాను ప్రపంచదేశాలకే ప్రమాదకరంగా మారే పరిస్థితులు అలుముకుంటున్నాయి. ఈ విపరీత ధోరణులకు అగ్రరాజ్యాలు అడ్డుకట్టవేయకపోతే మరింతగా ముప్పు ఎదుర్కొనక తప్పదు. ఇప్పటికే తన మిలిటరీ స్థావరాలను ఆధునీకరించుకుంటున్న చైనా సరిహద్దుల్లో భారీ ఎత్తున స్థావరాలను ఏర్పాటు చేస్తోంది. ప్రత్యేకించి భారత్‌తో ఎక్కువ సరిహద్దు కలిగి ఉన్నందున డోక్లాం ట్రైజంక్షన్, ఉత్తరాఖండ్, నేపాల్ సరిహద్దుల్లో పెద్దఎత్తున గ్రామాలే నిర్మిస్తోంది. ఇందులోనే వాస్తవాధీనరేఖను దాటుకుని వచ్చిన కొన్నిప్రాంతాల్లోను, మరికొన్ని ప్రాంతాల్లో అంతర్జాతీయ సరిహద్దు రేఖవెంబడి సమీపంలోను నిర్మిస్తూ పొరుగుదేశాలకు హెచ్చరికగా నిలుస్తోంది. ఈ పరిణామాలపై అటు నేపాల్, ఇటు భారత్‌లు ఖచ్చితంగా మేలుకోవాల్సిన అవసరం ఏర్పడుతోంది. సరిహద్దుగ్రామాల్లో చైనా భాషను ఎక్కువ అమలుచేస్తోంది. అలాగే సరిహద్దులో వాతావరణాన్ని పసిగట్టేందుకు హిందీ తెలిసినవారిని ఎక్కువగా నియామకాలు చేసుకుంటున్నది. ఇలాంటి క్రమంలో తాజాగా చైనాలోని పాతబడిపోయిన లాప్‌నూర్ అణుపరీక్షా కేంద్రాన్ని యుద్ధప్రాతిపదికన పునరుద్ధరించి ఆచరణలోకి తెస్తున్నదంటే భవిష్యత్తులో ఎలాంటి పరిణామాలను మనం చవిచూస్తామన్నది అంతుబట్టకుండా ఉంది. బాలిస్టిక్ క్షిపణులు, ఇతర ఆధునిక క్షిపణులను లెక్కకుమించి సమకూర్చుకుంటున్న డ్రాగన్ పాలకులు మరింత దూకుడుగా వ్యవహరిస్తున్నట్లు ప్రస్తుత పరిస్థితులు స్పష్టం చేస్తున్నాయి. ఇలాంటి దూకుడు చర్యలకు అంతర్జాతీయ వేదికలపై అంతర్జాతీయ న్యాయసూత్రాలను అమలుచేయాల్సిన అవసరం కూడా ఎంతైనా ఉంది.



డబ్బుతో స్నేహితుల్ని సంపాదించడం సులభమే కాని, డబ్బు లేకుండా వారిని సంపాదించుకోవడమే అసలైన గొప్పతనం.

క్రిస్టఫర్



వివేక శూన్యుడైన మిత్రుడు, వివేకవంతుడైన శత్రువు కంటే ప్రమాదకరం.

షేక్స్పియర్

# ప్రజావాక్కు



### కాలుష్యంతో మానవాళికి ముప్పు

మనిషి జీవన విధానానికి ఆటంకం, ప్రమాదం, ప్రాణాంతకం కలిగిస్తున్న వాటిలో శబ్దకాలుష్యం చాలా తీవ్రమైనది. తట్టుకోలేనంత శబ్దధ్వని మనిషికి,పక్షులకు, జంతువులకు ప్రాణాంతకమైంది. ఒకవైపు ప్రకృతి సృష్టించే ఉరుములు, పిడుగుల శబ్దాలతోపాటు అనేక దేశాలు ప్రయోగిస్తున్న అణుబాంబులు, మరఫిరంగుల శబ్దాలు, వివిధ యంత్రసామాగ్రి ఫ్యాక్టరీలో ఉత్పత్తి తయారీలో వినిపించే ఘోరమైన శబ్దాలు, ఇవన్నీ కాకుండా మనిషి రోడ్డు మీద ప్రయాణించాలంటే వాహనాల సైలెన్సర్లరోద, చాలా ప్రదేశాల్లో ఎయిర్ హారన్ కొట్టకూడదనే నిబంధన ఉన్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. శబ్దకాలుష్యం ప్రజల ప్రాణాలకు ముప్పుతెస్తుంది.

-జి. వేణుగోపాల్, హైదరాబాద్

### పోలీసువ్యవస్థలో మార్పులు తీసుకురావాలి

సమాజంలో అక్రమాలు, అవినీతి వంటి పనులు జరగకుండా చూడాల్సినపోలీసు అధికారులే అక్రమాలకు పాల్పడితే ఇక సమాజంలో ఉంటున్న ప్రజలు వారికి జరుగుతున్న అన్యాయాలను ఎవరితో చెప్పుకోవాలి. పోలీసు వ్యవస్థలో సమూల మార్పులు తీసుకువచ్చి ఎటువంటి ఇబ్బందులు లేకుండా అత్యాధునిక సాంకేతిక సదుపాయాలతో అన్ని పోలీసు స్టేషన్‌లలో సరైన సదుపాయాలు కల్పించింది.కానీ పోలీసు అధికారులు మాత్రం విధి నిర్వహణలో చేతివాటం ప్రదర్శిస్తూ మామూళ్లను తీసుకుంటున్నారు. దీనివల్ల సామాన్య ప్రజలకు న్యాయం జరగడం లేదు.

-కె.శ్రావణ్,హైదరాబాద్

### మహిళలకు ప్రాధాన్యత కల్పించాలి

గత దశాబ్ద కాలానికిపైగా భారతదేశంలో మహిళలకు చట్టసభల్లో 33శాతంరిజర్వేషన్‌లను కల్పించాలని ప్రయత్నాలు చేస్తూ చేసిన పోరాటానికి ఫలితం లభించింది. కానీ రిజర్వేషన్ బిల్లును ఆమోదించినా దానిని అమలు చేయకపోవడం చాలా బాధాకరం. రిజర్వేషన్ అమలులో జాప్యం వహించడం మంచిదికాదు. ఈ బిల్లును వెంటనే అమలు చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం మరోసారి ఆలోచన చేయాలి.మహిళలకు ప్రాధాన్యత కల్పిస్తేనే దేశాభివృద్ధి జరుగుతుంది.

-కె.నాగమణి, కొండాపూర్,జనగామ

### ఆహారోత్పత్తులను పెంచాలి

రెండేళ్లక్రితం వచ్చిన కొవిడ్ మహమ్మారి ప్రపంచాన్ని గడగడలాడించింది.మళ్లీ ఇప్పుడు ప్రారంభమైంది. దీనికంటే భయంకరమైన ఆకలిదారిద్ర్యం పెరుగుతున్న జనాభా,తగ్గుతున్న వ్యవసాయం తదితర కారణాల్లో రోజు రోజుకూ ఆహారపు కొరత పెరుగుతుంది. ప్రపంచంలో ఆకలితో ఉన్నవారిలో 60 శాతం మంది మహిళలే ఉన్నారు. ప్రతిసంవత్సరం దాదాపు 20మిలియన్ల మందిపిల్లలుతక్కువ బరువుతో పుడుతున్నారు ఇందులో కూడా 96.5 శాతం మమంది అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ఉన్నారు.జనాభా2050నాటికి ప్రపంచ జనాభా 9.6బిలియన్లకు చేరుకుంటుందని అంచనా. ఈ పరిస్థితుల్లో ఆహార ఉత్పత్తిని పెంచడం అంటే తక్కువ ప్రాంతంలో ఎక్కువ ఆహారాన్ని ఉత్పిత్తిచేసి కొంతలోకొంత ఆహార సంక్షోభాన్ని నివారించవచ్చు.

-యం.ప్రదీప్, తిరువూరు

### వైద్య సౌకర్యాలు కల్పించాలి

కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజలకు ఉచిత వైద్యం అందించాలనే ఉద్దేశ్యంతో ఆరోగ్యశ్రీ పథకం కింద రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య సేవల పరిమితి మొత్తాన్ని పది లక్షల రూపాయలకు పెంచింది. అయితే రాష్ట్రంలో ఉన్నకొన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో రోగనిర్ధారణ చేసే సిటీ, ఎంఆర్ఐ, ఇతర సౌకర్యాలు అందుబాటులో లేవు. కావునా తెలంగాణలోని అన్ని సర్కారు ఆస్పత్రుల్లో వైద్యానికి అన్ని సౌకర్యాలను కల్పించాలి.

-ఎం.రాజశేఖర్ , నల్గొండ జిల్లా

### సైబర్ నేరాలను అరికట్టాలి

ప్రస్తుతం అత్యధికసంఖ్యలో సైబర్‌నేరాలు జరుగుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొదటిస్థానంలో ఉందని జాతీయ నేరాల నమోదుసంస్థ (ఎన్.సి.ఆర్.బి) తమ నివేదిక లోవెల్లడించింది. దీంతో పాటు ఆర్థిక నేరాల్లోను మన రాష్ట్రం ముందుంది. మహిళలపై జరుగుతున్న నేరాల విషయంలో ఇతర రాష్ట్రాలతో పోలిస్తే మన రాష్ట్రం కొంత మెరుగ్గానే ఉంది. కావునా ఇటువంటి సైబర్‌నేరాలు జరగకుండా సంబంధిత అధికారులు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇప్పుడు అందరికీ స్మార్ట్‌ఫోన్లు అందుబాటులో ఉండడం వలన కొంత మందినకిలీ వార్తలను వ్యాప్తిచేస్తున్నారు. దీనివల్ల చాలా మంది నిష్టపోతున్నారు.ఇటువంటి నేరాలనుకట్టడి చేయలేకపోతే ప్రజలు ఆర్థికంగా చాలానష్టపోయే ప్రమాదంఉంది.

-జి. ప్రియాంక, ములుగు జిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# ప్రతిపక్షం లేని ప్రజాస్వామ్యం నేతిబీరలో నెయ్యివంటిదే!

**చట్టసభల్లో మెజార్టీ సభ్యులు లేని రాజకీయపార్టీలు ప్రతిపక్ష హోదాలో చట్టసభలోపలా,బయటా రాజ్యాంగసంస్థల నియమాలకు లోబడి తమను వారి ప్రతినిధులుగా చట్టసభలకు పంపిన ప్రజలే కేంద్ర బిందువుగా అధికారంలో ఉన్న ప్రభుత్వాలకు సహకరిస్తూ, ప్రభుత్వాలను నిలదీస్తూ, అవ సరమైతే ప్రభుత్వంపై పోరాడుతూ తమను గెలిపించిన ప్రజల సమస్యల పరిష్కారం కోసంపాటుపడాల్సిందే. ప్రజాస్వామ్య ఫలాలు లాభాలనుభోక్తలుగా భావించే ప్రజలకు చేరుకోవాలంటే విధానపరంగా సరైన నిర్ణయాలు తీసుకోవాల్సిన అధికారపక్షం ఎంత అవసరమో అర్హులైన ప్రజలందరికీ ఆ ఫలాలు చేరుకోవాలంటే ఆ విధానాలు నిష్పక్షపాత అమలుకోసం అధికారపక్షంపై ఒత్తిడి చేయగలిగే బలమైన విపక్షంకూడా అంతే అవసరమని చెప్పక తప్పదు.**



డాక్టర్ నీలం సంపత్

భారత రాజ్యాంగ నిబంధనలనను సరించి ప్రజాస్వామ్య ప్రభుత్వాల ఏర్పాటులో భాగంగా యూనిటరీ,ఫెడరల్ స్వభావంతో కొనసాగుతున్న మనదేశంలో కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ ఐదేళ్లకోసారి సార్వత్రిక ఎన్నికలు జరిగే క్రమంలో వయోజనులైన ఈ దేశ ప్రజలు ఓటర్లుగా నమోదు చేసుకొబడి ఎన్నికల యజ్ఞంలో పాలుపంచుకుని తమను పాలించే ప్రజా ప్రతినిధులను ఎన్నుకోవడం బహిరంగ రహస్యమే.ఈక్రమంలో సదరు చట్టసభల్లోమెజార్టీ ప్రతినిధులను కలిగివున్న రాజకీయపార్టీ లేదా వివిధ రాజకీయ పార్టీల సంకీర్ణ సమూహం ప్రభుత్వాలను ఏర్పాటు చేయడం ఎన్నికల కమిషన్ నియమాలననుసరించి అనివార్యంగా జరిగే ఓ రాజ్యాంగ ప్రక్రియగా భావించక తప్పదు. ప్రభుత్వ ఏర్పాటు అనంతరం ఏ రాజకీయ పార్టీయైనా ప్రభుత్వంగా రూపాంతరం చెందిన తర్వాత ఓ రాజకీయ పార్టీగా తమ పార్టీ ప్రయోజనాల పరిరక్షణ కోసం కాకుండా అధికార, విపక్ష పార్టీలనే తేడా లేకుండా రాష్ట్రం లేదా దేశంలోని అన్నిప్రాంతాల ప్రజల అభ్యున్నతి కోసం నిష్పక్షపాతంగా కృషి చేయాల్సిందే.ప్రజాస్వామ్యస్ఫూర్తి తోడుగా చట్టసభల్లో మెజార్టీ సభ్యులు లేని రాజకీయ పార్టీలు ప్రతిపక్ష హోదాలో చట్టసభ లోపలా, బయటా రాజ్యాంగ సంస్థల నియమాలకు లోబడి తమను వారి ప్రతినిధులుగా చట్టసభలకు పంపిన ప్రజలే కేంద్ర బిందువుగా అధికారంలో ఉన్న ప్రభుత్వాలకు సహకరిస్తూ, ప్రభుత్వాలను నిలదీస్తూ, అవసరమైతే ప్రభుత్వంపై పోరాడుతూ తమను గెలిపించిన ప్రజల సమస్యల పరిష్కారం కోసంపాటుపడాల్సిందే. ప్రజాస్వామ్య ఫలాలు లాభాలనుభోక్తలుగా భావించే ప్రజలకు చేరుకోవాలంటే విధానపరంగా సరైన నిర్ణయాలు తీసుకోవాల్సిన అధికార పక్షం ఎంత అవసరమో అర్హులైన ప్రజలందరికీ ఆ ఫలాలు చేరుకోవాలంటే ఆ విధానాలు నిష్పక్షపాత అమలు కోసం అధికారం పక్షంపై ఒత్తిడి చేయగలిగే బలమైన విపక్షం కూడా అంతే అవసరమని చెప్పక తప్పదు. బ్రిటిష్ మాజీ ప్రధాన మంత్రి విన్‌స్టన్ చర్చిల్ గారన్నట్లు ప్రతిపక్షం లేని ప్రజాస్వామ్యం ఆచరణలో నియంతృత్వంగా మారే ప్రమాదముందని చెప్పక తప్పదు.డెబ్బైఐదు సంవత్సరాల స్వతంత్ర భారతంలో కేంద్రంలో సుదీర్ఘకాలంపాటు అధికారంలో కొనసాగిన భారత జాతీయ కాంగ్రెస్ పార్టీతోపాటు జనతా పార్టీగానీ, వివిధ రాజకీయ పార్టీలతో ఏర్పాటైన సంకీర్ణాల సమూహాలైన యూపిఏ, నేషనల్ ఫ్రంట్‌లు అధికారంలో కొనసాగినప్పుడు అధికారంలో,విపక్షంలో విజ్ఞులైన రాజకీయ నాయకులు ఆసీనులై ఎంతో హుందాగా సభా సాంప్రదాయాలను గౌరవిస్తూ ప్రజల సంక్షేమం కోసం అభివృద్ధి కోసం అవసరమైన అనేక చట్టాలను, విధానాలను అత్యంత లోతైన చర్చల ద్వారా రూపొందించి అమలుపరచడానికి కృషి చేసేవారు. ఈ నేపథ్యంలో అత్యంత సంవేదనాశీలమైన విదేశీ వ్యవహారాల నిర్వహణకు సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వం తాము అధికారంలో ఉన్నా అధికార పక్షం,విపక్షమనే బేషజాలకు వెళ్లకుండా రాజనీతికోవిదుడూ, అత్యంత సమర్థుడైన నేత అటల్‌బిహారీ వాజ్‌పేయి గారి లాంటి ప్రతిపక్ష నేత సేవలను ఉపయోగించుకొని గౌరవించిన సందర్భాలూ ఉన్నాయనే సత్యాన్ని జీర్ణించుకోక తప్పదు. గతంలో సభా సాంప్రదాయాలను త్రికరణశుద్ధిగా గౌరవిస్తూ అధికార విపక్షాల మధ్య అర్థవంతమైన ఎత్తిపొడుపులతో, దిమ్మతిరిగే వ్యంగ్యాస్త్రాలతో కొనసాగిన భారత పార్లమెంట్‌లోని ఉభయ సభల నిర్వహణ సరళి ప్రపంచ ప్రజాస్వామ్య చరిత్రలో పలుసందర్భాల్లో అనేక దేశాలకు ఆదర్శంగా కొనసాగిన వైనం బహిరంగ రహస్యమే.శాశ్వత రాజ్యాధికారమే పరమావధిగా కుల,మత, విద్వేషాలను రెచ్చగొడుతూ రాజకీయ వైకుంఠపాళి ఆడుతున్న పాలకులు గత పదేళ్ల కాలం నుండి పార్లమెంట్‌లో తమ పార్టీకున్న బ్రూట్ మెజార్టీతో సభలో ప్రతిపక్ష పార్టీల ప్రతినిధుల గొంతునొక్కుతున్న వైనం విజ్ఞులైన పార్లమెంటేరియన్లకు విస్తుగొలుపుతోంది. దానికితోడు ప్రజాస్వామ్యంలో ప్రజలచే ఎన్నుకోబడిన ప్రభుత్వ పెద్దలు మీ యోగక్షేమాలను కాపాడటానికి సాక్షాత్తూ ఆ దేవుడేనన్ను ప్రత్యేకంగా తయారు చేసి పంపినాడంటూ తనకు తానే చేసుకుంటున్న బహిరంగ వ్యాఖ్యలు వ్యక్తి పూజకు పరాకాష్ఠగా అభివర్ణించకతప్పదు. గత కొన్ని సంవత్సరాలుగా స్టాక్ మార్కెట్ కుంభకోణంతో దేశంలో అదానీ ఆస్తుల అక్రమ పెంపుదలపై ప్రభుత్వాన్ని నిలదీస్తూ వస్తున్న ఓ మహిళా పార్లమెంట్ సభ్యురాలిని ఏ ఆధారాలు లేకుండానే అదానీ అక్రమ ఆస్తుల పెంపుదలపై అతని వ్యాపార శత్రువుల నుండి ప్రశ్నించడానికి ప్రతిఫలం తీసుకుందనే కుట్రపూరిత ఆరోపణలతో ఆమెను పార్లమెంట్ నుండి బహిష్కరించడం,మహిళా రెజ్లర్లపై భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడి లైంగికదాడుల ఆరోపణలు, మణిపూర్ మారణ హోమం, సాక్షాత్తు భారత పార్లమెంట్‌పై గ్యాస్ క్యాన్లతో జరిగిన దాడి కలకలం,అందులో పాలుపంచుకున్న విద్రోహ శక్తులు అధికార పార్టీ పార్లమెంట్ సభ్యుడి కార్యాలయం జారీ చేసిన పాస్‌ల ద్వారానే పార్లమెంట్ ఆవరణలోకి ప్రవేశించడం లాంటి అనేక దురదృష్టకర సంఘటనలపైప్రభుత్వ పెద్దలు ప్రజాస్వామ్య దేవాలయం లాంటి పార్లమెంట్‌లో మౌన మునులుగానే కొనసాగించడం, ఎదురుదాడులకు దిగడంతోపాటు సదరు దురదృష్టకర సంఘటనల నేపథ్యంలో ప్రజాసంక్షేమానికి,భద్రతకే కాదు అంతర్జాతీయ సమాజంలో దేశపరువు ప్రతిష్టలకు భంగంకలిగే ప్రమాదమున్న నేపథ్యంలో ప్రతిపక్ష పార్టీల ప్రతినిధులు సభలో చర్చకోసం పట్టుబడితే వారి మైకులు కట్ చేయడం, సభ నుండి సస్పెండ్ చేయడం, తదనంతరం ఏ చర్చాలేకుండా భారత ప్రజల జీవనాన్ని ప్రభావితం చేసే అనేకచట్టాలను జారీ చేస్తుండం ప్రజాస్వామ్యస్ఫూర్తికే విఘాతం కలిగించే చర్యలుగా భావించక తప్పదని బుద్ధిజీవులనుకుంటున్నారు. డెబ్బైఐదు సంవత్సరాల దేశ పార్లమెంట్ చరిత్రలో నిన్నటికినిన్న 152 మంది పార్లమెంట్ సభ్యులను సభ నుండి బహిష్కరించడం ప్రభుత్వ నియంతృత్వ పోకడకు నిలువెత్తు నిదర్శనమేననే పాలనా నిపుణుల నిశ్చితాభిప్రాయంతో ఏకీభవించక తప్పదు. దేశంలో అత్యున్నత విధాన నిర్ణయాలు తీసుకునే పార్లమెంట్‌లో సభ్యులుగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు అధికార పక్షంలో ఉన్నా,విపక్షంలో ఉన్నా ఈ దేశ ప్రజల సమస్యల పరిష్కారం కోసం చిత్తశుద్ధితో రేయింబవళ్లు రాజ్యాంగ బద్ధమైన, నైతికమైన బాధ్యతను నెరవేర్చాల్సిన వారే. అందులో భాగంగా అనివార్యంగా చట్టసభల్లో అధికార, విపక్షాలు ఎంతో సంయమనంతో ప్రజల సమస్యల పరిష్కారమేకేంద్ర బిందువుగా అర్థవంతమైన చర్యలను కొనసాగించాల్సిందే. నిజానికి పార్లమెంట్ అర్థవంతమైన చర్చలే విశాలమైనప్రజల సంక్షేమం, అభ్యున్నతికవసరమైన పాలనా విధానాల రూపకల్పనకు మూలంగా మారుతాయని చెప్పకతప్పదు. అయితే అలాంటి చర్చలకు ఊపిరులూదే సానుకూల వాతావరణాన్ని పార్లమెంట్‌లో కల్పించాల్సిన బాధ్యత నిస్సందేహంగా అధికార పార్టీదే. ఈ నేపథ్యంలో ఎంతో విలువైన పార్లమెంట్ సమయాన్ని నిరాధారమైన ఆరోపణలతో ప్రతిపక్ష పార్టీలు సైతం వృథాచేయరాదు. ఈ నేపథ్యంలో ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో కొలువుతీరిన కొత్త ప్రభుత్వం నేటివరకు ప్రతిపక్ష పార్టీల ప్రతినిధుల మైకులు కట్ చేయకుండా,చర్చలు ఎంత ఉద్విగ్నభరితమైన వాతావరణంలో జరుగుతున్నా సస్పెన్షన్‌లకు పాల్పడకుండా పూర్తి సంయమనాన్ని పాటిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రజల జీవితాలను ప్రత్యక్షంగా,పరోక్షంగా ప్రభావితం చేసే వివిధ ప్రభుత్వ శాఖల పనితీరుపై శ్వేతపత్రాల విడుదల ద్వారా పారదర్శకతకు ప్రాణం పోస్తున్న వైనాన్ని సదరు శ్వేతపత్రాలపై గత పదేళ్లలో అధికారంలో కొనసాగి నేడు ప్రతిపక్ష బాధ్యతను నిర్వహిస్తున్న ప్రతిపక్ష పార్టీల స్పందనను అసెంబ్లీ వేదికగా ప్రజలు ఆస్వాదిస్తున్నారు. ఒకటి రెండు సందర్భాల్లో చర్చలు వ్యక్తిగత విమర్శలూ, ప్రతివిమర్శలకు దారి తీసినా ఆర్థికాభివృద్ధికి ఆరోప్రాణం లాంటి విద్యుచ్ఛక్తి శాఖపై ప్రభుత్వం విడుదల చేసిన శ్వేత పత్రంలో గతపదేళ్లలో భారీ మొత్తంలో అవినీతి జరిగిందనే ఆరోపణలపై జరిగిన చర్చలో పాల్గొన్న మాజీ విద్యుచ్ఛక్తి శాఖామాత్యులు సదరు ఆరోపణలపై ఎలాంటి న్యాయ విచారణకైనా మేము సిద్ధమే.మీరు సిద్ధమేనా అంటూ ప్రభుత్వానికి సవాల్ విసరడం,ఆ సవాల్‌ను ఎంతో హుందాగా స్వీకరిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి సదరు అవినీతి ఆరోపణలపై సిట్టింగ్ జడ్జితో జుడిషియల్ విచారణకు ఆదేశించడాన్ని స్వాగతించాల్సిందే. రాష్ట్ర ప్రభుత్వంచే ఏర్పాటు చేయబడిన జుడీషియల్ ఎంక్వయిరీ కమిషన్ విద్యుచ్ఛక్తి శాఖలో జరిగిందన్న అవినీతి ఆరోపణల నిజానిజాల నిగ్గుతేలి ఒకవేళ అవినీతి ఆరోపణలు నిజమని తేలితే వేల కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం కాకుండా రాష్ట్ర ప్రజలజీవితాల్లో వెలుగులు నింపడానికవసరమైన మూలధనంగా మారుతుందని చెప్పకతప్పదు.అలాకాదు ఆరోపణలన్నీ ప్రభుత్వ దురుద్దేశపూర్వకంగా చేసినవేనని తేలితే ప్రతిపక్ష పార్టీల ప్రతిష్ఠ పెరిగి ప్రభుత్వం ఆత్మరక్షణలోకి నెట్టి వేయబడుతుందని చెప్పకతప్పదు. ఫలితమేదైనా నేడు మనదేశ పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా ప్రతిపక్ష పార్టీల గొంతుకలను నొక్కుతూ పార్లమెంట్ సమావేశాల నుండి వారిని బహిష్కరిస్తున్న వేళ అధికార, విపక్షాల శాసనసభ సమావేశాల్లో ఓ ఆరోగ్యకరమైన సాంప్రదాయానికి ఊపిరులూదుతున్న తెలంగాణ రాష్ట్ర శాసనసభను అభినందించాల్సిందే. ●

# రాజకీయ వారసత్వానికి చరమగీతం పాడాలి!

బి.మధుపాళి

రాజకీయవారసత్వం అనే ఈ అనాగరిక పోకడకు తక్షణమే చరమగీతంపాడేలా ప్రజలంతా ఉద్యమించాలి.ఎందుకంటే తమ వారసులను పెంచి పోషించడంతోనే, వారికి రాజకీయ తర్ఫీదు ఇవ్వడంలోనే నాయకులకు పుణ్యకాలంకాస్త గడిచిపోతుంది.ఇక వీరికి ప్రజలకు సేవ చేయడానికి టైం ఎక్కడిది, తీరిక ఎక్కడి నుంచి వస్తుంది. కాబట్టి ప్రజలు వారసత్వ రాజకీయాలకు అవకాశం ఇవ్వకుండా వాటిని తిప్పికొట్టాలి. అంటే ఎలక్షన్స్ సందర్భంలో అలా చేసేవారికి ప్రజలు ఎలాంటి పరిస్థితుల్లో ఓటు వేయరాదు. అలాగే వారి వారసత్వాన్ని బలవంతంగా ప్రజలపై రుద్దాలనుకునే వారిని ప్రజలు ప్రశ్నించాలి. నిలదీయాలి. ఎందుకంటే ఇలా దేశవ్యాప్తంగా వారసత్వ రాజకీయాలు మూడుపువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లినంత కాలం ప్రజలకు ఒరిగేదేమి ఉండదు.మన నోట్లో మట్టి కొట్టడంతప్ప అనాదిగా ఇలాంటి అనాగరిక వారసత్వ రాజకీయాల మూలాన ఇప్పటికే భారతదేశం అభివృద్ధికి నోచుకోకుండా సగం భ్రష్టు పట్టిపోయింది. ఉదాహరణకు కాంగ్రెస్ పార్టీయే ఇందుకు ప్రత్యక్ష నిదర్శనం. జవహర్‌లాల్ నెహ్రూ మొదలు ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ, సోనియాగాంధీ, రాహుల్ గాంధీ కూడా ఇలాంటి వారసత్వ రాజకీయ మాయాజాలంలో మన భారతావని ఇరుక్కుపోయింది అనేది జగమెరిగిన సత్యం. వాటి నుంచి నేటికీ మన భారతమాత, ప్రజలు బయటపడలేకపోవడం అనేది ఈ ప్రజాస్వామ్యానికి సంబంధించి ఒక పెద్ద బలహీనతగా మారిపోవడం మన ప్రజలు చేసుకున్న ఓ దౌర్భాగ్యస్థితిగా, ఒక దురదృష్టకరమైన పరిణామంగా చెప్పవచ్చు. కాబట్టి ఇప్పటికైనా మన ప్రజలలో జ్ఞానోదయం కలిగి ఈ రాజకీయ వారసత్వానికి తమ ఓటు ద్వారా చరమగీతం పాడకపోతే మాత్రం మనమంతా ఇంకా, మరింతగా వెసులుబాటుతనానికి గురై ముమ్ముందు భారీ మూల్యం చెల్లించాల్సిన దారుణ పరిస్థితి మనకు ఉత్పన్నం అవ్వడం తథ్యం. కాబట్టి ఆలస్యం అమృతం విషం అంటారే ఆ విధంగా ఇప్పటికైనా అశేష ప్రజానీకం అయిన మనమందరం ఈ నిద్రాణావస్థ నుంచి మేల్కొని ఈ రాజకీయ వారసత్వానికి పాతర వేసేలా, సమాధి చేసేలా మనం చైతన్యమవ్వాలి.లేకపోతే మన పరిస్థితి చేతులు కాలిన తరువాత ఆకులు పట్టుకున్న చందంలా తయారవుతుంది అనడంలో ఏమాత్రం సందేహం లేదు. ఏదిఏమైనా సుదీర్ఘకాలంగా భారతదేశాన్ని పట్టిపీడిస్తున్న ఈ రాజకీయ వారసత్వం అనే మహమ్మారిని రుగ్మతను రూపుమాపకపోతే మాత్రం మన ప్రజానీకానికి ఇక భవిష్యత్ అనేది ఒక శూన్యంగా, ప్రశ్నర్థంగా మారిపోవడం తథ్యం. ఏమైనా అలాంటి దయనీయ పరిస్థితి మన భారతదేశ ప్రజానీకానికి తలెత్తకుండా ఉండాలంటే మాత్రం యావత్ ప్రజానీకం ఒకే తాటిపై నిలిచి ముక్తకంఠంతో ఈ వారసత్వ రాజకీయాల వాసన కూడా మనకు తగలకుండా ప్రతిఘటించాలి. అందుకు మనమంతా చెయ్యి చెయ్యి కలిపి ఈ వారసత్వ రాజకీయాలను తరిమి తరమి కొట్టి కనీసం నామరూపాలు కూడా లేకుండా చూడాల్సిన గురుతర బాధ్యత అందరి భుజస్కంధాలపై ఎంతైనా ఉంది. అప్పుడే ముందుతరాల ప్రజలకు ఒక మంచి భవిష్యత్‌ను ఇచ్చినవారమవుతాము. కాబట్టి ప్రజలంతా ఈ రాజకీయ వారసత్వంపై కన్నెర్ర చేసి మరీ మన ఉనికిని కాపాడుకోవాల్సిన మంచి శుభతరుణం ఇదే. ప్రజాస్వామ్యం వర్ధిల్లాలి. రాజకీయ వారసత్వం అనే అనాగరిక పోకడకు తక్షణమే చరమగీతం పాడేలా ప్రజలంతా యుద్ధప్రాతిపదికన ఉద్యమించాలి. ●

# ఆకలి,ఆర్తనాదాలతో వణుకుతున్న గాజా

డిజె మోహనరావు

గాజా ఆస్పత్రులలో రోగులు నొప్పితో కేకలు పెడుతూ మాకు తాగడానికి కనీసం మంచి నీరు అయినా ఇవ్వండి అని రోధిస్తున్నారంటే అక్కడి పరిస్థితి ఎంత దయనీయంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇక్కడ వైద్య సిబ్బందికీ ఆహారం,నీరు, వాహనాలకు ఇంధనం లేదు. గాజాకు ఉత్తరాన ఒక్క ఆస్పత్రి కూడా రోగులకు వైద్యం అందించే స్థితిలో లేని కారణంగా గాయపడిన వారు, శస్త్ర చికిత్స అవసరం అయ్యేవారు, చావుకు దగ్గరలో ఉన్నారని, గాజాలోని 36 ఆస్పత్రులలో కేవలం తొమ్మిది మాత్రమే పాక్షికంగా పనిచేస్తున్నాయని ఐక్యరాజ్యసమితికి చెందిన ప్రపంచ ఆరోగ్యసంస్థ బృందం డిసెంబర్ 20న వెల్లడించింది.అవి కూడా దక్షిణాన ఉన్నాయి. ఉత్తర గాజాకు ఇప్పుడు అత్యవసరమైన మందులు, ఇంట్రావీనస్ ద్రవాలు, శస్త్ర చికిత్సకు, గాయపడినవారికి చికిత్స చేయడానికి, ప్రసవించే స్త్రీలకు సహాయపడే పరికరాలు అధికంగా కావాలని తెలిపింది. ఆస్పత్రులలో శరీరంలోని చాలా అవయవాలను కోల్పోయిన వారి పరిస్థితి చూసి వైద్యులు యేమీ చేయలేక నిస్సహాయస్థితిలో దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారు.ఇదిఇప్పుడు ఆస్పత్రి కంటే ధర్మశాల (అవసానదశలోనున్న రోగులను ఉంచే నిలయం)లా కనిపిస్తుంది. ప్రస్తుతం ఇవి ప్రజలు చనిపోవడానికి వేచిఉన్న ప్రదేశం. మేము వారిని సురక్షితమైన ప్రదేశానికి తరలించగలిగితే తప్పవారు సంరక్షణ పొందలేరు అని డబ్ల్యుహెచ్ఓ ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆక్రమిత పాలస్తీనా భూభాగంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతినిధి,ఇప్పుడు అక్కడ పనిచేస్తున్న యుఎన్ మానవతా కోఆర్డినేటర్ డాక్టర్ రిచర్డ్ పీపర్‌కార్న్ జెరూసలేంనుండి మాట్లాడుతూ ఇక్కడ శస్త్రవైద్యులు, ఇతర నిపుణులతోసహా ఇంధనం, విద్యుత్,వైద్యసామాగ్రి, ఆరోగ్య కార్యకర్తల కొరత కారణంగా ఇప్పుడు ఆపరేటింగ్ థియేటర్లు ఉత్తరాన మూసివేయబడ్డాయని అన్నారు. అల్‌అహ్లీ అరబ్ హాస్పిటల్‌లో జూనియర్ డాక్టర్లు, నర్సులు కలిపి దాదాపు 10 మంది సిబ్బంది హాస్పిటల్ గ్రౌండ్‌లోని చర్చిలో ఆశ్రయం పొందుతున్న దాదాపు 80మంది రోగులకు ప్రథమ చికిత్స అందిన్నారు. వారిలో కొందరు తీవ్రంగా గాయపడినవారు, రెండు వారాలుగా శస్త్రచికిత్స కోసం వేచి ఉన్నవారు, ఆపరేషన్ చేయబడ్డవారు ఉన్నారు. వారికి ఆపరేషన్ తర్వాత ఇన్ఫెక్షన్ వచ్చే ప్రమాదం ఉంది. ఈ రోగులందరూ కదలలేరు. బతికే అవకాశం కోసం వారికి ఇప్పుడు అర్జెంటుగా యాంటీబయాటిక్స్, ఇతర ఔషధాలు అవసరం ఉంది. నేటికీ గాజాలో 19,667 మంది పాలస్తీనియన్లు



మరణించారని వీరిలో 70శాతం మంది మహిళలు, పిల్లలు ఉన్నట్లు 52,586 మందికిపైగా గాయపడ్డారని ఇంకాచాలా మంది తప్పిపోయారని లేదా శిథిలాల కింద ఖననం చేయబడి ఉండవచ్చని గాజా ఆరోగ్య అధికారులు తెలిపినట్లు యుఎన్ఓసిహెచ్ఎ (మానవతా వ్యవహారాల సమన్వయం కోసం ఐక్యరాజ్యసమితి కార్యాలయం) తెలిపింది. తీవ్రమైన పోరాటం, విద్యుత్ కొరత,పరిమిత ఇంధనం, అంతరాయం కలిగించిన టెలికమ్యూనికేషన్‌లు గాజాలోని ప్రజలకు ప్రాణాలను రక్షించేసహాయాన్ని అందించడానికి యుఎన్ సంఘటిత ప్రయత్నాలను తీవ్రంగా నిరోధించాయి. పెద్దఎత్తున మానవతా కార్యకలాపాలకు అనుమతించే పరిస్థితులు తక్షణమే పునఃస్థాపించబడాలి అని యుఎన్ సెక్రటరీ జనరల్ ఆంటోనియా గుటెర్రెస్ తెలిపారు.యుఎన్ వరల్డ్ ఫుడ్ ప్రోగ్రాంతో సహా మనవతావాదులు ప్రచురించిన కొత్తఆహార భద్రతా నివేదిక ప్రకారం గాజాలోని నాలుగు కుటుంబాలలో ఒకటి కంటే ఎక్కువమంది ఆకలిని విపత్తును అనుభవిస్తున్నారని తెలిపింది. సమీకృత ఆహార భద్రత దశవర్గీకరణ (ఐపిసి) నివేదిక నుండి వచ్చిన డేటా ప్రకారం విధ్వంసానికి గురైన ఎన్‌క్లేవ్‌లో తగినంత ఆహారం, పరిశుభ్రమైన నీరు, ఆరోగ్యం, పారిశుధ్య సేవలను పునరుద్ధరించకపోతే కరవు వచ్చే ప్రమాదం ఉందని యుఎన్ వరల్డ్ ఫుడ్ ప్రోగ్రాం నిర్ధారించింది. అంతర్జాతీయంగా గుర్తించబడిన శాస్త్రీయ ప్రమాణాల ప్రకారం ఆకలిసంక్షోభాల తీవ్రత పరిమాణాన్ని నిర్ణయించడానికి ఐపిసి ప్లాట్‌ఫారమ్ డేటాను విశ్లేషిస్తుంది.గాజా మొత్తం జనాభాలో దాదాపు 2.2మిలియన్ల ప్రజలు సంక్షోభంతో లేదా తీవ్రమైన ఆహార అభద్రతతో జీవిస్తున్నారని ఈ గణాంకాలు చూపిస్తున్నాయి.గాజాలో కేవలం పావు వంతు (26శాతం)మంది (576,600మంది) తమసామాగ్రి, జీవించే సామర్థ్యాలను కోల్పోయారని, ఇప్పుడు విపత్తు ఆకలి (ఐపిసిఫేజ్5) ఆకలిని ఎదుర్కొంటున్నారని ఇది హైలైట్ చేస్తుంది.వారు కోరుతున్న సురక్షితమైన, స్థిరమైన అందుబాటు లేకుండా ఉంటే పరిస్థితి నిరాశాజనకంగా మారుతుందని, గాజాలో ఎవరూ ఆకలి నుండి సురక్షితంగా ఉండలేరు అని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సిండి మెక్‌కెయిన్ అన్నారు.ఇవి కేవలం సంఖ్యలు మాత్రమే కాదు ఈ భయంకరమైన గణాంకాల వెనుకపిల్లలు, మహిళలు, పురుషులు ఉన్నారు అని డబ్ల్యుఎఫ్‌పి చీఫ్ ఎకనామిస్ట్ ఆరిఫ్‌హుస్సేన్ అన్నారు.ఈ సంక్షోభం సంక్లిష్టత, పరిమాణం, వేగంతో కూడుకున్నది.ఎడ్యుకేషన్ కెనాట్ వెయిట్ అనేది శరణార్థులు, అంతర్గతంగా స్థానభ్రంశం చెందిన, సంక్షోభ ప్రభావిత పిల్లలకు 'సంపూర్ణ అభ్యాస ఫలితాల'కు మద్దతు ఇచ్చేగ్లోబల్ బిలియన్ డాలర్ ఫండ్. ఎడ్యుకేషన్ అబౌ ఆల్ ఫౌండేషన్ బలహీనమైన, అట్టడుగు వర్గాలకు, ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాలలో, సంఘర్షణలలో సమ్మిళిత, సమానమైన నాణ్యమైన విద్యను అందించడానికి పనిచేస్తుంది. ●

25-12Pg5:Layout 1 1/1/02 6:47 AM Page 1



# రెజ్లింగ్ సమాఖ్య కొత్తకమిటీ రద్దు



## ఒలింపిక్ సంఘం ఆధ్వర్యంలో తాత్కాలిక ప్యానెల్

## కేంద్ర క్రీడాశాఖ ఉత్తర్వులు జారీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 24:** భారత రెజ్లింగ్ సమాఖ్యకు కొత్తగా ఎన్నికయిన కార్యవర్గాన్ని కేంద్రం రద్దుచేస్తున్నటు ప్రకటించింది. అంతేకా కుండా రెజ్లింగ్ సమాఖ్య ప్యానెల్ అన్ని కార్యకలా పాలను తదుపరి ఉత్తర్వులు వెలువడేంతవరకూ సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించింది. కొత్తగా ఎన్నికయిన కార్యవర్గం అంతకుముందున్న కమిటీ నియంత్రణలోనే కొనసాగుతుందన్న అనుమానాలు వ్యక్తంచేసింది. ఈ విధానం క్రీడా స్ఫూతికి వ్యతిరేక మని భావించిన క్రీడాశాఖ కొత్తకార్యవర్గం రద్దు చేస్తున్నట్లుప్రకటించింది. పాతకార్యవర్గం అదుపు లోనే కొత్తకమిటీ కొనసాగడం, అందులోనై ఎక్కడ యితే తాము లైంగిక వేధింపులకు గురయ్యామని చెప్పారో అక్కడే ఈ కొత్త కమిటీ కూడా పనిచేయాల్సి రావడంవల్ల విధిగా ఈ కార్యవర్గం రద్దుచేసి కొతనత ప్యానెల్‌ను ఏర్పాటుచేయడం మంచి విధానమనం కేంద్ర క్రీడాశాఖ భావించింది. దీనిపై కొత్త ఛైర్మన్ సంజయ్‌సింగ్ మాట్లాడుతూ తమకు ఇంతవరకూ లిఖితపూర్వక లేఖలు రాలే దన్నారు. ప్రస్తుతం తాను విమానంలో ఉన్నానని, నాకేమీ అందలేదని, లేఖ అందితేనే తాను మాట్లాడగలనని స్పష్టంచేసారు. ఆరుపర్యాయాలు ఎంపిగా కొనసాగుతున్న బ్రిజ్‌భూషణ్‌శరణ్‌సింగ్‌పై లైంగిక అభియోగాలు వెల్లువెత్తడంతో ఆయన పదవినుంచి తప్పుకోవాల్సి వచ్చింది. రెజ్లర్లు సుదీర్ఘకాలం నిర్వహించిన ఆందోళనకు తోడు క్రీడాకారులు తమకు ప్రభుత్వనుంచి వచ్చిన పద్మశ్రీ పురస్కారాలను తిరిగి ఇచ్చివేయడం వంటి నిర్ణయాలతో ప్రభుత్వం తీవ్రంగాపరిగణించింది. ముందు కొత్త కార్యవర్గం సస్పెండ్‌చేసి ప్యానెల్‌ను ఏర్పాటుచేసి జూనియర్ రెజ్లింగ్ సెలక్షన్లను కొనసాగించాలని నిర్ణయించింది.

తాజాగా భారతప్రభుత్వం ఒక తాత్కాలిక ప్యానె ల్‌ను ఏర్పాటుచేసి సమాఖ్యను కొనసాగించాలని, కొత్త మేనేజ్‌మెంట్‌ను సస్పెండ్‌చేస్తున్నట్లు భారత ఒలింపిక్ సంఘాన్ని కోరింది. ఒలింపిక్ సంఘం చీఫ్‌కు క్రీడాశాఖ లేఖలు రాసింది. క్రీడాకారుల ఎంపికకోసం ఈ తాత్కాలిక ప్యానెల్‌ను నియమిం చాలనిసూచించింది. కేంద్ర క్రీడాశాఖ అండర్ కార్య దర్శి తరుణ్ పరీఖ్ సంతకంతో కూడిన ఈ లేఖలో ఇలాంట 'పరిణామాలు రెజ్లింగ్ సమాఖ్య సుపరి పాలన, సమైక్యతకు భంగం తెస్తాయని పేర్కొ న్నారు. వెంటనే తక్షణ కార్యాచరణ అవసరమని ఇందుకోసమే దేశవ్యాప్తంగా ఉన్న క్రీడాసంఘాల్లో క్రీడా స్ఫూర్తిని మరింతగా పెంచాలనిసూచించారు. రెజ్లర్ సాక్షి మాలిక్ రానున్న జూనియర్ నేషనల్ పోటీలకు అథ్లెట్లఎంపికపట్ల ఆందోళన వ్యక్తం చేసారు.

కొత్త కార్యవర్గం ఎలాంటి కార్యకలాపాలు ప్రారంభించకూడదని ఆదేశాలు జారీచేసారు. జూనియర్ నేషనల్ పోటీలను హడావిడిగా ప్రకటించడంపైనా కేంద్రం సీరియస్‌గా ఉంది. తదుపరి ఉత్తర్వులు వచ్చేంతవరకూ కొత్తకమిటీ ఎలాంటి విధులు చేపట్టకూడదని ఆదేశాలు జారీచేసింది.

కొత్త కమిటీ ఎన్నికకావడం సంజయ్‌సింగ్ ఛీఫ్‌గా రావడంపై రెజ్లర్లుతీవ్రంగా స్పందించారు. ఉన్నత స్థాయి రెజ్లర్లు బజరంగ్‌పూనియా, సాక్షిమాలిక్, వినేష్ పొగట్, వంటి వారంతా తమకు లభించిన పతకాలు, అవార్డులను వెనక్కి ఇచ్చేస్తున్నట్లు ప్రకటించారు. బ్రిజ్‌భూషణ్ మిత్రులు, సన్నిహి తులు, అనుయాయులు కానీ ఎవ్వరూ ఎన్నికల్లో పోటీచేయకూడదన్న నిబంధన ఉన్నప్పటికీ బ్రిజ్‌భూషణ్‌కు అత్యంత సన్నిహితు డయిన సంజయ్‌సింగ్ పేరును ప్రకటించడంపై తీవ్ర నిరసన వ్యక్తం అవుతోంది.





# నికెల్ తయారీ ఫ్యాక్టరీలో భారీ పేలుడు 13 మందిమృతి

**జకార్తా, డిసెంబరు 24:** ఇండోనేసియాలోని చైనాకు చెందిన నికెల్ తయారీ ఫ్యాక్టరీలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో 13 మంది కార్మికులు మృతిచెందారు. భారత కాలమానం ప్రకారం ఆదివారం ఉదయం ఈ ఘటన జరిగింది. సులవేసి ద్వీపంలోని మొరోవాలి ఇండస్ట్రియల్‌పార్కులో ఈ ఘటన జరిగింది. నికెల్ తయారీ యూనట్‌లో పనిజరుగుతుండగా ఒక్కసారిగా భారీపేలుడు సంభవించింది. ఈ ప్రమా దంలో కనీసం 13 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. 38 మందికి తీవ్ర గాయాల య్యాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సహాయక చర్యలుప్రారంభించింది. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించింది. మృతుల్లో ఎనిమిది మంది ఇండోనేసియాకు చెందినవారుకాగా ఐదుగురు చైనాకు చెందిన కార్మికులుగా గుర్తిం చారు. భారీ పేలుళ్లకారణంగా పెద్ద ఎత్తున దట్ట మైన పొగలు అలుముకున్నాయి. కొలిమికి మర మ్మతులు నిర్వహించే సమయంలో ఈపేలుడు సంభవించినట్లు తెలుస్తోంది. అక్కడే ఆక్సిజన్ సిలిండర్స్ కూడా ఉండటంతో మరికొన్ని పేలుళ్లు సంభవించాయమని పార్క్ ప్రతినిధి ఒకరు వెల్లడిం చారు. ఈ నికెల్ తయారీ యూనిట్ ఇండోనేసియా టింగ్‌షాన్ స్టెయిన్‌లెస్ స్టీల్ యాజమాన్యంలో కొన సాగుతోంది. ప్రపంచంలోనే అతిపెద్ద నికెల్ ఎగుమ తిదారు ఇండోనేసియా అన్న సంగతి తెలిసిందే.



## వేదికపైనే గుండెపోటుతో కుప్పకూలిన ఐఐటి ప్రొఫెసర్

**కాన్పూర్, డిసెంబరు 24:** ఐఐటి కాన్పూర్‌లో ఒక విషాదకర సంఘటన జరిగింది. ఒక సమావేశంలో విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తున్న ఒక ప్రొఫెసర్ గుండెపోటుకు గురయి అక్కడికక్కడే మృతి చెందారు. రెండురోజులక్రితం జరిగిన ఈ సంఘ టనపై అధికారులు స్పందించారు. సమీర్ ఖండేకర్ (53) ఐఐటి కాన్పూర్‌లోసీనియర్‌ప్రొఫెసర్. ఆయన విద్యార్థి వ్యవహారాల విభాగం డీన్‌గా, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతిగా బాధ్యతలునిర్వహి స్తున్నారు. శుక్రవారం ఏర్పాటుచేసిన పూర్వ విద్యా ర్థుల సమావేశంలో సమీర్ పాల్గొన్నారు. ఆయన వేదికపై ప్రసంగిస్తుండగా ఒక్కసారిగా ఛాతిలోనొప్పి మొదలయింది ఒళ్లంతా చెమటలు పట్టి అస్వస్థతకు గురయ్యారు. ఏంజరుగుతుందో అర్థమయ్యేలోపు నిలుచున్న చోటే కుప్పకూలిపోయారు. దీనితో అక్క డున్నవారంతా షాక్ అయ్యారు. సమీర్‌ను వెంటనే ఆసుపత్రికి తరలించారు. కానీ అప్పటికే ఆయన మరణించినట్లు వైద్యులు ధృవీకరించారు. ఆయన మృతిపట్ల సహ ప్రొఫెసర్లు దిగ్భ్రాంతి వ్యక్తం చేసారు. ప్రస్తుతం మృతదేహాన్ని ఐఐటి కాన్పూర్ లోని ఆరోగ్యకేంద్రంలో భద్రపరిచినట్లు అధికారులు తెలిపారు.

## ఎమ్మెల్యే సభ్యత్వాన్ని కోల్పోయిన మహారాష్ట్ర కాంగ్రెస్ మాజీ మంత్రి సునీల్ కేదార్

**నాగ్‌పూర్, డిసెంబరు 24:** మహారాష్ట్రలోని నాగ పూర్ జిల్లా సెంట్రల్ కోఆపరేటివ్ బ్యాంకు (ఎన్‌డి సిసిబి)లో నిధుల దుర్వినియోగానికి పాల్పడిన కేసులో దోషిగా నిర్ధారణ కావడంతో కాంగ్రెస్ సీనియర్ నేత, మహారాష్ట్ర మాజీ మంత్రి సునీల్ కేదార్ మహారాష్ట్ర అసెంబ్లీ నుంచి అనర్హతకు గుర య్యారు. రాష్ట్ర లెజిస్లేటివ్ సెక్రటేరియట్ ఈ మేరకు గెజిట్ ఉత్తర్వు జారీ చేసింది. రాజ్యాం గంలోని 19(1) అధికరణ, ప్రజాప్రాతినిధ్య చట్టం, 1951 కింద. ఎమ్మెల్యేను దోషిగా నిర్ధారించిన డిసెంబరు 22 నుంచి ఆయన సభ్యత్వంపై అనర్హత వేటు అమలులోకి వచ్చినట్లు తెలిపింది.

# జెఎన్-1 కోవిడ్‌కు వ్యాక్సిన్ అదనపు డోస్ అవసరంలేదు



## ఇన్‌సాకాగ్ చీఫ్ డాక్టర్ ఎన్‌కె అరోరా

**న్యూఢిల్లీ, డిసెంబరు 24:** దేశంలో వెలుగు చూసిన కొవిడ్ కొత్త ఉపరకం జెఎన్-1 కోసం అదనపు డోస్ వ్యాక్సిన్ అవసరం లేదని సార్స్-కోవ్-2 జీనో మిక్స్ కన్సార్టియం (ఇన్‌సాకాగ్) చీఫ్ డాక్టర్ ఎన్‌కె అరోరా తెలిపారు. అయితే, ఈ ఉపరకం వ్యాపించకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆయన శనివారం మీడియాతో మాట్లాడుతూ.. గతంలో వెలుగుచూసిన ఉపరకానికి, దీనికి వ్యాధి లక్షణాల్లో పెద్దగా వ్యత్యాసం లేదన్నారు.

'60 యేళ్లు, ఆపై వయసు వారితోపాటు కేన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులకు చికిత్స తీసుకుంటున్న వారు, ఒకటి కంటే ఎక్కువ వ్యాధులతో బాధపడుతున్న వారు ఆ ఉపరకంతో అప్రమత్తంగా ఉండాలి. ఇప్పటివరకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోకుంటే.. ఇకపై తీసుకోవడం మేలు. దీనికి అదనపు డోస్ వ్యాక్సిన్ అవసరం లేదు. ప్రతివారం దేశంలో కొత్త ఉపరకం వస్తుందనే వార్తలు వింటూనే ఉన్నాం. ఇప్పటి వరకు సుమారు 400కుపైగా ఉపరకాలను గుర్తించాం. ఇవి మార్పు చెందుతూనే ఉన్నాయి. ఒమిక్రాన్ రకం వల్ల కలిగే జ్వరం, జలుబు, దగ్గు, గొంతు మంటతోపాటు వాంతులు, తీవ్రమైన ఒంటి నొప్పులు వంటి లక్షణాలు ఉంటాయి. వీటి నుంచి రెండు లేదా ఐదు రోజుల్లో కోలుకోవచ్చు. దేశవ్యాప్తంగా కొత్త వేరియంట్‌కు సంబంధించి 22 కేసులు వెలుగు చూడటంతో పలు రాష్ట్రాల్లో కొవిడ్ పరీక్షలను పెంచారు. కానీ, వీటిలో ఎక్కువగా ఆస్పత్రిలో చేరాల్సిన అవసరం రాలేదు. కాబట్టి, ఈ ఉపరకం గురించి ప్రజలు ఆందోళన చెందకుండా.. అప్రమత్తంగా ఉండే దీని వ్యాప్తిని తేలిగ్గా అడ్డుకోవచ్చు' అని అరోరా తెలిపారు.

జెన్-1 ఉపరకంపై సీనియర్ పల్మనాలజిస్ట్, ఎయిమ్స్ ఢిల్లీ మాజీ డైరెక్టర్ రణదీప్ గులేరియా సైతం ఇలాంటి అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. 'ఈ ఉపరకం వేగంగా వ్యాప్తి చెందుతున్నప్పటికీ.. మనిషి శరీరంపై పెనుప్రభావాన్ని చూపడం లేదు. తరచుగా చేతులు శుభ్రం చేసుకోవడం, దగ్గు వచ్చినప్పుడు చేతులను అడ్డుగా పెట్టుకోవడం, మాస్క్ ధరించడం వంటి జాగ్రత్తలు పాటించాలి. జలుబు, దగ్గు వంటి లక్షణాలు ఉంటే రద్దీగా ఉండే ప్రాంతాలకు వెళ్లొద్దు' అని గులేరియా సూచించారు. దేశవ్యాప్తంగా గడిచిన 24 గంటల్లో కొత్తగా 752 కేసులు నమోదు కాగా.. నలుగురు మృతి చెందారని శనివారం కేంద్ర ఆరోగ్య శాఖ తెలిపింది. ఈస్థాయిలో కేసులు పెరగడం.. మే 21 తర్వాత ఇదే తొలిసారి.

# ఉగ్ర కాల్పుల్లో విశ్రాంత పోలీస్ అధికారి మృతి



**శ్రీనగర్, డిసెంబరు 24:** జమ్ముకాశ్మీర్‌లో ఉగ్రవాదులు మరోసారి కాల్పులకు తెగబడ్డారు. ఒకమసీదులో ప్రార్థన చేసుకుంటున్న విశ్రాంత పోలీస్ అధికారిని దారుణంగా హత్యచేసారు. ఈ ఘటన బారాముల్లా జిల్లాలో ఆదివారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం మహనమద్‌షఫీ మీర్ విశ్రాంతసీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఆయన నేటి ఉదయం స్థానిక మసీదులో ప్రార్థనచేస్తుండగా అక్కడికి చేరుకున్న కొందరు ఉగ్రవాదులు కాల్పులుజరిపారు. ఈప్రమాదంలో మహ్మద్ అక్కడికక్కడే మృతిచెందాడు. దీనితో అప్రమత్తమైన భద్రతా బలగాలు ఆప్రాంతాన్ని అధీనంలోకి తీసుకున్నాయి.

పోలీసులు కేసునమోదుచేసి ఈఘటనపై దర్యాప్తుచేపట్టారు. గతనెల శ్రీనగర్‌లో ఒకపోలీస్ ఇన్‌స్పెక్టర్‌పై ఉగ్రవాదులు కాల్పులుజరిపారు. ఈ ఘటనలో ఆయన తీవ్రంగా గాయపడ్డారు. ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ఇదిలా ఉండగా పూంచ్ జిల్లాలోజవాన్లను తరలిస్తున్న సైనిక వాహనాలపై పక్కాప్రణాళికతో ఉగ్రవాదులు కాల్పులకు తెగబడిన సంగతి తెలిసిందే.

ఈ దాడికి పాల్పడిన ముష్కరులకోసం భద్రతా దళాలు ముమ్మరవేట సాగిస్తున్నాయి.మరోవైపు పూంచ్‌సెక్టార్‌లో దాదాపు 25నుంచి 30 మంది పాకిస్థానీ ఉగ్రవాదులు నక్కినట్లు భారత సైన్యం అంచనావేస్తోంది. రెండురోజులక్రితమే నలుగురు ఉగ్రవాదులు భారీ ఆయుధాలతో అంతర్జాతీయ సరిహద్దును దాటేందుకు యత్నించారు. వీరిని గుర్తించిన భద్రతా సిబ్బంది అప్రమత్తం అయి కౌంటర్ ఆపరేషన్‌చేపట్టడంతో ఒక ఉగ్రవాది మరణించాడు.

## ప్రాణాలకు తెగించి బిడ్డలను రక్షించుకున్న మాతృమూర్తి

**పాట్నా, డిసెంబరు 24:** తన ఇద్దరు బిడ్డలను రక్షించుకునేందుకు ఓ తల్లి తన ప్రాణాలనుసైతం పణంగాపెట్టి కాపాడుకుంది. రైల్వేఫ్లాట్‌ఫాంనుంచి రైలు పట్టాలపై పడిపోయిన ఇద్దరుపిల్లలతోకలిసి ఒక తల్లిపడిపోయింది. అప్పుడే రైలు కదలడంతో ఇద్దరు పిల్లలను పట్టాలమధ్యలోపెట్టి వారిపై ప డుకుంది. వెంట్రుక వాసిలో ప్రాణాలనుంచి పిల్లలను రక్షించింది. ఈ ఘటన బీహార్‌లోని బార్హ్ స్టేషన్‌లో జరిగింది. ఈ తల్లిచేసిన సాహసాన్ని విడియోతీసిన నెటిజన్లు నెట్‌లో అప్‌లోడ్ చేయ డంతో వైరల్ అవుతోంది.

బార్హ్ రల్వైేస్టేషన్‌లో విక్రమశిలా ఎక్స్‌ప్రెస్‌కోసం వేచి ఉంది. తీరా రైలు వచ్చినతర్వాత రైలు ఎక్కేం దుకు ప్లాట్‌ఫామ్‌పై ఉన్నప్రయాణీకులు ఎగబడ్డారు. దీనితో ఆమహిళ తన ఇద్దరుపిల్లలతో సహా ఆ గుంపులో ఇరుక్కునిపోయి అక్కడినుంచి జారీ పట్టాలపై పడిపోయింది. అప్పుడే రైలు కూడా కదలడం ప్రారంభించడంతో ఆందోళనతో తన బిడ్డలను పట్టాలమధ్యలోకి నెట్టివేసి తానుకూడా వారిద్దరపైనా పడుకుండిపోయింది. రైలు వారిపై నుంచి పూర్తిగా వెళ్లిపోయేంతవరకూ అలాగే ఉండిపోయింది. రైలు వెళ్లిపోయాకా తోటిప్రయాణీ కులు ఆమహిళ ఆమె ఇద్దరు పిల్లలను సురక్షితంగా ప్లాట్ ఫామ్‌పైకి తీసుకువచ్చారు. ఈ దృశ్యాలు ఇపుడు నెట్‌లో వైరల్ అవుతున్నాయి.



## మానవ అక్రమ రవాణా అనుమానంతో

# ఫ్రాన్స్‌లో విమానం నిలిపివేత

## న్యాయమూర్తి ముందుకు ప్రయాణికులు!

**పారిస్, డిసెంబరు 24:** మానవ అక్రమ రవాణా జరుగుతుందనే అనుమానంతో పారిస్ అధికారులు అదుపులోకి తీసుకున్న 303 మంది ప్రయాణి కులను ఆదివారం స్థానిక న్యాయమూర్తి ఎదుట హాజరుపర్చనున్నారు. ఈ మేరకు విమానాశ్రయం లోనే న్యాయవిచారణకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు. స్థానిక కాలమానం ప్రకారం ఆదివారం ఉదయం 9 గంటల నుంచి సోమవారం వరకు ప్రయాణికులను న్యాయమూర్తి విచారించను న్నారు. ఫ్రాన్స్ చట్టాల ప్రకారం.. విదేశీయులను ఫ్రెంచ్ సరిహద్దు పోలీసులు నాలుగు నుంచి ఎని మిది రోజుల వరకు తమ ఆధీనంలో ఉంచుకో వచ్చు. తప్పనసరి పరిస్థితుల్లో గరిష్ఠంగా 26 రోజులకు మించి విదేశీయులను తమ అదుపులో ఉంచుకోకూడదు. ఈ నేపథ్యంలో వారిని గమ్యస్థా నాలకు పంపాలా? తిరిగి వెనక్కి పంపేయాలా అనేది న్యాయమూర్తి నిర్ణయిస్తారని స్థానిక వార్తా సంస్థలు తెలిపాయి. 'గతంలో ఫ్రాన్స్‌లో ఇలా జరిగిందో లేదే నాకు తెలియదు. కానీ, ఇది త్వరగా పరిష్కరించాలల్సిన సమస్య. ఎందుకంటే తగిన ధ్రువపత్రాలు లేకుండా విదేశీయులను ఎక్కువ రోజులు అదుపులో ఉంచేందుకు ఫ్రాన్స్ చట్టాలు అనుమతించవు. ఇక వారి భవితవ్యం న్యాయమూర్తి తీర్పుపై ఆధారపడి ఉంటుంది' అని ఫ్రాంకోయిస్ ప్రొక్యూర్ అనే న్యాయవాది తెలిపారు. మరోవైపు వీరిలో కొద్ది మంది ప్రయాణికులు శరణార్థులుగా ఆశ్రయం పొందేందుకు దరఖాస్తు చేకున్నట్లు సమాచారం.

రొమేనియాకు చెందిన లెజెండ్ ఎయిర్‌లైన్స్ విమానం గురువారం దుబాయి నుంచి నికరా గువాకు వెళుతూ ఇంధనం కోసం పారిస్‌కు 150 కిమీ దూరంలో ఉన్న వాట్రీ విమానాశ్రయంలో ఆగింది. మానవ అక్రమ రవాణా జరుగుతోందని సమాచారం అందడంతో ఫ్రాన్స్ అధికారులు ఆ విమానాన్ని తమ అధీనంలోకి తీసుకున్నారు. విమానంలోని 303 మంది ప్రయాణికుల్లో భారతీయులే అత్యధికం. వారిలో 13 మంది మైనర్లు అని స్థానిక పత్రిక వెల్లడించింది.

అమెరికా లేదా కెనడాలోకి అక్రమంగా ప్రవేశించేం దుకుగాను సెంట్రల్ అమెరికాకు చేరుకునే ప్రణా ళికలో భాగంగా వీరంతా నికరాగువాకు వెళ్తున్నట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ఈ నేపథ్యంలో న్యాయ విచారణ తర్వాత ప్రయాణికుల భవితవ్యం తేలనున్నది.

## భద్రతా లోపం సంఘటనపై తొలిసారి స్పందించిన ఎంపి ప్రతాప్‌సింహా



**మైసూరు, డిసెంబరు 24:** పార్లమెంటులోకి చొరబడిన ఇద్దరు ఆగంతకులకు పాస్‌లు జారీచేసిన లోక్‌సభ సభ్యుడు మైసూరు ఎంపి ప్రతాప్‌సింహా ఈ ఘటనపై తొలిసారి స్పందించారు. తాను దేశభక్తుడినా లేక దేశద్రోహినా అనేది 2024 లోక్‌సభ ఎన్నికల్లోప్రజలే నిర్ణయిస్తారన్నాడు. ఆదివారం మైసూరులో మీడియాతో మాట్లాడిన ఎంపి తనపై వచ్చిన ఆరోపణలపై నిర్ణయాధికారి దేవుడికి, తన రచనలు చదివే పాఠకులకే వదిలివే స్తున్నట్లు తెలిపారు. ప్రతాప్‌సింహా దేశద్రోహా, దేశభక్తుడా అనేది మైసూరు కొండల్లో వెలిసిన చాముండేశ్వరి మాతకు, బ్రహ్మగిరిలో వెలిసిన కావేరి మాతకు, గత 20 ఏళ్లుగా కన్నడనాట నా రచనలు చదివే పాఠకులకు మైసూరు ప్రజలకు తెలుసు. జాతీయ వాదం విషయంలో నా వైఖరిపై 2024 లోక్‌సభ ఎన్నికల్లోనే ప్రజలు తీర్పు ఇస్తార న్నారు. ఈ విషయంలో ఇంతకుమించి ఏమీ మాట్లాడాలనుకోవడంలేదని అన్నాడు. మరోవైపు ఈకేసులో బిజెపి ఎంపి సింహా వాదనను పోలీ సులు రికార్డుచేసినట్లు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్‌జోషి శుక్రవారం వెల్లడించారు. ఈనెల 13వ తేదీ ఇద్దరు ఆగంతకులు లోక్‌సభ గ్యాలరీనుంచి వెల్‌లోకిదూకి పొగబాంబులను విడుదల చేసారు. ఆ ఇద్దరికీ బిజెపి ఎంపి ప్రతాప్ సింహా పేరుతోజారీచేసిన పాస్‌లతోనే సభలోకి ప్రవేశించినట్లు గుర్తించారు. దీనితో ఆయన్ను కూడా విచారించాలని ప్రతిపక్షాలు డిమాండ్‌చేసాయి. ఈ క్రమంలో దాడిజరిగిన రోజే ఆయన లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను కలిసి తన వాదనను వినిపించారు. దర్యాప్తు బృందానికి పూర్తి సహకారం అందిస్తానని తెలిపారు. ఈకేసులో ఇప్పటివరకూ ఏడుగురు నిందితులను ఢిల్లీపోలీసులు అరెస్టుచేసారు. వీరిలో పార్లమెంటులోకి వచ్చిన మనోరంజన్, సాగర్‌శరన్ లతో పాటు వెలుపల అలజడి సృష్టించిన అమోల్ ధన్‌రాజ్‌శిండే, నీలమ్‌దేవిలను పటియాలా హౌస్‌కోర్టు జనవరి 5వరకూ పోలీసుల కస్టడీకి ఇచినచంది. ప్రధాన సూత్రధారిగా అనుమానించిన లలిత్‌ఝా ధ్వంసంచేసిన ఆధారాలను కూడా పోలీసులు సేకరించారు.

# ఎర్ర సముద్రంలో మరిన్ని నౌకలపై డ్రోన్ దాడులు



**వాషింగ్టన్, డిసెంబరు 24:** లైబీరియా పతాకంతో భారత్‌కు వస్తున్న నౌకపై జరిగిన దాడికి కారణమైన డ్రోన్ ఇరాన్ భూభాగం నుంచి బయలుదేరిందని అమెరికా రక్షణ కార్యాలయం పెంటగాన్ తెలిపింది. ఇటీవల ఎర్ర సముద్రంలో ఇరాన్ మద్దతున్న యెమెన్‌లోని హౌతీ రెబెల్స్.. వాణిజ్య నౌకలపై తరచూ దాడులు చేస్తున్న విషయం విదితమే. అయితే, శనివారం జరిగిన దాడి మాత్రం గుజరాత్ తీరానికి సమీపంలోని అరేబియా సముద్రంలో జరగడం గమనార్హం. ఈ నేపథ్యంలో వాణిజ్య నౌకలపై జరుగుతున్న దాడుల పరిధి ఎర్ర సముద్రాన్ని దాటినట్టయిందని పెంటగాన్ పేర్కొంది.

గుజరాత్‌లోని వెరావల్ తీరానికి 200 నాటికల్ మైళ్ల దూరంలో అరేబియా సముద్రంలో ప్రయా ణిస్తున్న వాణిజ్య నౌక ఎంవి కెమ్ ప్లూటోపై శనివారం డ్రోన్ దాడి జరిగిన విషయం తెలిసిందే. వెంటనే భారత కోస్ట్‌గార్డుకు చెందిన గస్తీ నౌక ఐసిజిఎస్ విక్రమ్, పి-81 మారిటైమ్ పెట్రోలింగ్ విమానం ఘటనా స్థలానికి వెళ్లాయి. వాణిజ్య నౌకలో మంటలను ఆర్పివేశాయి. ఈ ప్రమాదం నుంచి నౌకలోని 21 మంది భారతీయులతోపాటు మొత్తం 22 మంది సిబ్బంది సురక్షితంగా బయటపడ్డారు.

హమాస్‌పై ఇజ్రాయెల్ యుద్ధం ప్రారంభమైన తర్వాత ఇరాన్ నేరుగా నౌకలను లక్ష్యంగా చేసుకుం టోందని పెంటగాన్ బహిరంగంగా ఆరోపించడం ఇదే తొలిసారి. తాజాగా దాడికి గురైన నౌక లైబీరియన్ జెండాతో వస్తోందని తెలిపింది. ఇది డచ్ సంస్థకుచెందినదని పేర్కొంది. కానీ, ప్రస్తుతం అది జపాన్‌కు చెందిన ఓ కంపెనీ నిర్వహణలో ఉన్నట్లు వెల్లడించింది. అయితే, ఈ నౌకకు ఇజ్రాయెల్‌తో సంబంధం ఉందని.. రసాయనాలు, దానికి సంబంధించిన ఉత్పత్తులతో కూడిన ట్యాంకర్లను తీసుకెళ్తోందని మారిటైమ్ సెక్యూరిటీ సంస్థ ఆంబ్రే పేర్కొంది. మరోవైపు ఎంవి కెమ్ ప్లూటో.. ఇజ్రాయెల్ వ్యాపారవేత్త ఇడన్ ఓఫర్‌కు చెందినదని వాల్‌స్ట్రీట్ జర్నల్ పేర్కొంది. కానీ, ఇప్పటి వరకు నౌకపై దాడికి బాధ్యత వహిస్తూ ఎవరూ ఎలాంటి ప్రకటనలు చేయలేదు.

**మరో రెండు వాణిజ్య నౌకలపైనా దాడి..**

మరోవైపు ఎర్ర సముద్రంలో మరో రెండు వాణిజ్య నౌకలపై కూడా డ్రోన్ దాడి జరిగింది. అందులో గాబన్ జెండాతో వస్తోన్న నౌక ఒకటి ఉంది. ఎంవి సాయిబాబా పేరిట భారత్‌లోనూ ఈ నౌక రిజిస్టర్ అయింది. అయితే, ఇది భారత జెండాతో వస్తున్నట్లు మొదట అమెరికా సైన్యం పొరబడి ప్రకటన చేసింది. యెమెన్‌లోని హౌతీ రెబెల్స్ నియంత్రణలోని భూభాగం నుంచి వచ్చిన డ్రోన్‌లే ఈ దాడికి కారణమని తెలిపింది.

అయితే ఈ దాడిలో ఎవరూ గాయపడలేదని పేర్కొంది. మరోవైపు నార్వే జెండాతో ఉన్న ఎంవి బ్లామనెన్‌పై కూడా హౌతీలు దాడి చేసినట్లు అమెరికా తెలిపింది. అలాగే, అమెరికా యుద్ధ నౌక యుఎస్‌ఎస్ లబూన్‌పై కూడా కొన్ని డ్రోన్‌లు దాడికి యత్నించాయి. కానీ, వాటిని ఆ యుద్ధనౌక కూల్చి వేసింది. ఈ విషయాన్ని అమెరికా సెంట్‌కామ్ వెల్లడించింది. దీంతో అక్టోబరు 17 తర్వాత వాణిజ్య నౌకలపై జరిగిన దాడుల సంఖ్య 15కు చేరినట్లు పేర్కొంది.

# దేశంలో కరోనా తాజా కేసులు-656

## మరొకరు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 24:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 656 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా ఒకరు మరణించారు. దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,08,620కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,71,545మంది కోలుకోగా 3742మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందు తున్నారు. ఇప్పటివరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,333కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.

# వైఎస్‌పై ఆయన కుటుంబానికి ప్రేమ, గౌరవం, మర్యాద లేదు



## ఎన్టీఆర్ కుటుంబాన్ని చూసి నేర్చుకోండి
## జగన్, షర్మిలపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తిన టిడిపి అధికార ప్రతినిధి ఆనం వెంకటరమణారెడ్డి

**నెల్లూరు, డిసెంబర్ 24, ప్రభాతవార్త-వైద్యం:** వైఎస్‌పై ఆయన కుటుంబానికి ప్రేమ, గౌరవం, మర్యాద లేదని అదంతా ఒక నటనేనని, ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, వైఎస్ షర్మి లపై టీడీపీ అధికార ప్రతినిధి ఆనం వెంకట రమణారెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. నగరంలోని మినీ బైపాస్ రోడ్డులో ఉన్న జిల్లా తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకర్ల సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆనం మాట్లాడుతూ వైఎస్ సీఎం కాక ముందు ఆర్థిక పరిస్థితి అందికి తెలుసునని, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సీఎం అయ్యాక జగన్ అంచెలంచలుగా ఎదిగాడన్నారు. ఏపీలో ఏ స్కీం పెట్టిన వైఎస్సార్ పేరు ఉం టుందన్నారు. మనమంతా జగన్, షర్మిలకి వైఎస్ అంటే ఎంతో ప్రేమ అనుకుంటామని, అదంతా ఒక నటనేనని ఎద్దేవ చేశారు. అసలు వైఎస్సార్ లేకపోతే వైసీపీ ఉందా అని ఆనం ప్రశ్నించారు. ఎన్నికలప్పుడు మాత్రమే ఆయన్ని వాడుకుంటారని, ఊరూరా ప్రజలే విగ్రహాలు పెట్టారన్నారు. వైఎస్ కుటుంబం రాజశేఖర్‌రెడ్డి చనిపోయాక ఆయన కోసం ఏమి చేశారని వారిద్దరిని ఆనం సూటిగా ప్రశ్నించారు. వైఎస్సార్ ఫౌండేషన్ పెట్టారు, కానీ వైఎస్ పేరుతో ప్రజలకి ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదన్నారు. కనీసం ఆయన జయంతి వర్ధంతులకు కూడా ప్రభుత్వ సొమ్మే వాడేస్తున్నారని ఆరోపించారు. జగన్, షర్మిలకి సిగ్గుందా అంటూ వ్యంగ్యంగా మాట్లాడారు. కనీసం వైఎస్ పేరుతో ఒక్క ఆసుపత్రి అయినా కట్టించారా అని ప్రశ్నించారు. తండ్రిని రోడ్డు మీద పెట్టి రాజకీయం చేసే దుర్మార్గులు మీరని మండిపడ్డారు. ఎన్టీఆర్ కుటుంబాన్ని చూసి నేర్చుకోండని, భసవతారకం ఆసుపత్రి రూ.500కోట్లు టర్నోవర్ చేసి ప్రజలకి సేవ చేసిందని ఆనం హితవు పలికారు. గండిపేటలో స్కూల్, గుంటూరు, వైజాగ్‌లో బ్లడ్ సెంటర్లు, పలు ప్రాంతాల్లో కాలేజీలు, స్కూళ్లు పెట్టారని, ఎన్టీఆర్‌పై నందమూరి, నారా వారికి ఉండే అభిమానం, ప్రేమ వెలకట్టలేనిదన్నారు. వైఎస్సార్ పేరుతో ఏదో ఒకటి చేయండి, మీరు మారండి, వాటే బ్లడీ షేమ్ అంటూ తనదైన శైలిలో వ్యాఖ్యానించారు. చివరగా మంత్రి రోజాపై సెటైర్లు వేశారు. వచ్చే ఎన్నికల్లో మా అక్క రోజాకి టిక్కెట్టు ఇవ్వాల్సిందేనని లేదంటే మేము ధర్నా చేస్తాం జగన్ అంటూ చురకలం టించారు. ప్రశాంత్ కిషోర్ తప్పు తెలుసుకున్నా డన్నారు. మీ వల్ల ఏపీ సర్వనాశమైందని బాధపడుతున్నాడని, అందుకే తాను చేసిన పాపాన్ని సరిచేసుకోవాలని అనుకున్నారని చెప్పారు. ఆ వెంకటేశ్వరస్వామే పీకేని పంపిం చినట్టు అనిపించిందని పేర్కొన్నారు.

# ఆటలో వివాదం: బాలుడి మృతి

**నెల్లూరు క్రైమ్, డిసెంబర్ 24, ప్రభాతవార్త:** ఆటలో ఏర్పడిన చిన్న వివాదం చివరకు బాలుడి మరణా నికి దారి తీయగా, మరొక బాలుడు నిందితుడిగా మారిన వైనం నెల్లూరు నగరంలో ఆదివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం స్థానిక జాకీర్ హుస్సేన్ నగర్‌కు చెందిన షేక్ ఫరీద్(14) 9వ తరగతి చదువుతున్నాడు. అదే ప్రాంతానికి చెందిన మరో బాలుడుతో ఫరీ ద్‌కు చిన్నపాటి గొడవలు ఉన్నాయి. ఫరీద్ ప్రవ ర్తనపై అతని తల్లిదండ్రులకు తరచూ ఫిర్యాదు చేస్తుండేవాడు. ఈ నేపథ్యంలో స్నేహితులతో కలిసిఅందరూ స్థానిక సత్యనారాయణపురంలోని ఉన్నత పాఠశాల మైదానంలో క్రికెట్ ఆడుతుం డగా ఇద్దరి మధ్య చిన్న వివాదం ఏర్పడింది. ఈ వివాదంలో కోపోద్రిక్తుడైన బాలుడు ఫరీద్ ఛాతిపై బలంగా గుద్దాడు. దీంతో ఫరీద్ ఒక్క సారిగా కుప్పకూలిపోయాడు. విషయం తెలుసు కున్న కుటుంబసభ్యులు ఫరీద్‌ని నగరంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా అప్పటికే అతను మృతిచెందినట్లు వైద్యులు ధృవీకరించారు. సమా చారంఅందుకున్న నవాబుపేట పోలీసులు సంఘ టనస్థలానికి చేరుకుని విచారించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేపట్టారు.

# తెలుగు రాష్ట్రాల్లో మరికొన్ని ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 24 ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల ప్రజల, ప్రయాణికుల సౌకర్యా ర్థం దక్షిణ మధ్య రైల్వే ఈ నెల 27 నుంచి హైదరాబాద్, తిరుపతి, కాకినాడల మధ్య ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఈ నెల 27న, హైదరాబాద్ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07449 ఎక్స్‌ప్రెస్ సాయంత్రం 6:10 గంటలకు హైదరాబాద్ నుంచి బయల్దేరి, మరుసటి రోజు ఉదయం 6:45 గంటలకు తిరుపతి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో తిరుపతి నుంచి హైదరా బాద్ వెళ్లే నెంబర్ 07450 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 28న, గురువారం సాయంత్రం 5:15 గంటలకు తిరుపతి నుంచి బయల్దేరి, మరుసటి రోజు ఉదయం 7:30 గంటలకు హైదరాబాద్ చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గ మధ్యంలో సికింద్రాబాద్, జనగామ, ఖాజీపేట, వరంగల్లు, మహబూబ్‌బాబాద్, ఖమ్మం, విజయవాడ, తెనాలి, బాపట్ల, చీరాల, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి. ఈ నెల 29న, శుక్రవారం హైదరా బాద్ నుంచి తిరుపతికి బయల్దేరి మరుసటి రోజు ఉదయం 7:50 గంటలకు తిరుపతి చేరుకుం టుంది. తిరుగు ప్రయాణంలో ఈ నెల 30న శనివారం తిరుపతి నుంచి హైదరాబాద్‌కు బయల్దేరే నెంబర్ 07490 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రాత్రి 8:25 గంటలకు తిరుపతి నుంచి బయల్దేరి మరుసటి రోజుఉదయం 8:50 గంటలకు హైదరాబాద్ చేరుకుంటుంది. మార్గ మధ్యంలో ఈరైళ్లు సికింద్రాబాద్, నల్గొండ, మిర్యాలగూడ, నడికూడి, సత్తెనపల్లి, గుంటూరు, తెనాలి, బాపట్ల, చీరాల, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి. అలాగే నెల 29న శుక్రవారం హైదరాబాద్ నుంచి కాకినాడ టౌన్‌కు బయల్దేరే నెంబర్07451 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు రాత్రి 8:30 గంటలకు బయల్దేరి, మరుసటి రోజు ఉదయం 8:00 గంటలకు కాకినాడ టౌన్‌కు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కాకినాడ టౌన్ నుంచి హైదరాబాద్‌కు బయల్దేరే నెంబర్ 07452 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 30న, శనివారం రాత్రి 9:00 గంటలకు కాకినాడ టౌన్ నుంచి బయల్దేరి, మరుసటి రోజు ఉదయం 9:00 గంటలకు హైదరాబాద్ చేరుకుంటుంది.

ఈ రైళ్లు మార్గ మధ్యంలో సికింద్రాబాద్, జనగామ, ఖాజీపేట, వరంగల్లు, మహబూబా బాద్, ఖమ్మం, రాయనపాడు, విజయవాడ, గుడివాడ, కైకలూరు, ఆకివీడు, భీమవరం టౌన్, తణుకు, రాజమండ్రి, సామర్లకోట స్టేషన్ లో నిలుస్తాయి.

# మనసు-శ్వాసల పుట్టుక ఒక్కచోటునే..ఈ అనుభవమే ధ్యానం
## శ్రీగురుధామ్ వ్యవస్థాపకుడు గెంటేల వెంకటరమణ



పత్రీజీ ధ్యాన మహాయాగ ధ్యానమహోత్సవ వేదికపై గెంటేల వెంకటరమణ-వసంతలక్ష్మి గురుదంపతులును సన్మానిస్తున్న నిర్వాహకులు.

**జగ్గయ్యపేట, డిసెంబర్ 24, ప్రభాతవార్త :** మన సు-శ్వాస ఒక్కచోటనే పుడుతున్నాయన్న సూక్ష్మ రహస్యాన్ని తెలుకోవటమే ధ్యాన ప్రక్రియలోని అంతర్యమని శ్రీగురుధామ్ వ్యవస్థాపకులు, గెం టేల వెంకటరమణ అన్నారు. రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం అన్మాస్‌పల్లి గ్రామ పరిధిలో గల కైలాసగిరి పత్రీజీ శక్తిస్థల్‌లో ది పిరమిడ్ స్పిరిచ్యువ్ ట్రస్టు ప్రతినిధులు ఏర్పాటుచేసిన పత్రీజీ ధ్యాన మహాయాగం ధ్యాన మహోత్సవ శ్రీసరస్వతిసభా ప్రాంగణంలోని వేదికపై శనివా రం రాత్రి జరిగిన గురుసన్నిధి కార్యక్రమంలో వెంకటరమణ ముఖ్యఅతిధిగా పాల్గొని అనుగ్రహ భాషణచేశారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం బలుసుపాడు, జగ్గయ్య పేట, తక్కెళ్ళ పాడు, గండ్రాయి, గౌరవరం, కొన కంచి, వరం గల్, హైదరాబాద్, విజయవాడ ప్రాంతాల నుంచి శ్రీగురుధామ్ భక్తబృందం పెద్ద సంఖ్యలో ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. వెంకట రమణ సభలో ప్రసంగిస్తూ శ్వాసమీద ధ్యాస పెట్టాలనే ప్రక్రియలో మనసు, శ్వాసల పుట్టుకస్థానం ఒక్క టేననేది గ్రహించాలన్నారు. మనకు మెలకువ వచ్చాక జరిగే సమస్త క్రియలు ఎక్కడ ఉన్నాయో వాటన్నింటికీ మూలమైనది, వాహకంగా ఉండేది మనసేనన్నారు. ధ్యాసను చూశాక మన స్వరూ పం మనకి అనుభవంలోకి వచ్చిన తర్వాత అక్క డి నుండి ధ్యానం ఆరంభం అవుతుం దన్నారు. శరీర స్పృహ, పరిసరాల స్పృహ పో యినప్పుడు ధ్యాన ప్రవాహ ప్రయత్నం జరు గుతుందన్నారు. మన మనసులోనే మన స్వస్వరూపంలో హృద యస్థమై ఉన్నదని, దాన్ని ప్రయత్నపూరకంగా గ్రహించినప్పుడు వైకుంఠ ఏకాదశి అనేది కూడా మన హృదయంలోనే ఉన్నదనేది అనుభవేక వేద్యం అవుతుందని విశ్లేషించారు. పంచ జ్ఞానేం ద్రియాలు, పంచ కర్మేంద్రి యాలు కలిపి రెండు చేతులను ముకిళితంచేసి సమర్పించే నమస్కా రమే వైకుంఠ ఏకాదశి అన్నారు. కాగా నిర్వా హకులు వెంకట రమణ-వసంతలక్ష్మి గురు దంప తులను ఘనంగా సత్కరించారు.

# ప్రజలకు అండగా సిఎం జగన్: మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

## కుప్పంలో ఘనంగా కనకదాస జయంతి



కుప్పంలో కనకదాస జయంతి సభలో ప్రసంగిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

**కుప్పం, డిసెంబర్ 24 ప్రభాతవార్త:** రెండేళ్ల కరోనా వచ్చినా, కష్టనష్టాలు వచ్చినా రాష్ట్ర ప్రజలకు అండగా సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నిలిచారని రాష్ట్ర అటవీ,గనులు, విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కుప్పంలో కురబ కులస్తుల ఆరాధ్యదైవం శ్రీ భక్త కనకదాస జయంతి ఉత్స వాల్లో మంత్రి పాల్గొని ప్రసంగించారు. తాను యాభై ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నానని ఇలాంటి కార్యక్రమం చూడలేదన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు చెప్పిన హామీలను, సంక్షేమ పథకాలను అందించిన గొప్ప నేత సిఎం జగన్ అని పేర్కొన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా బిసిలకు ప్రాధాన్యత కల్పిం చారన్నారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు కూడా కురబకులస్తులకు ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. చంద్రబాబు 14 ఏళ్ల ముఖ్య మంత్రిగా ఉన్నా కుప్పంకు నీళ్లివ్వలేదని, కుప్పం ప్రజలను పట్టించుకోలేదన్నారు. త్వరలోనే హంద్రీ- నీవా కాలువల ద్వారా కృష్ణా జలాలను కుప్పం ప్రజలు, రైతులకు అందిస్తామని ముఖ్యమంత్రి దీన్ని ప్రారంభిస్తారన్నారు. 2014 ఎన్నికల సమ యంలో రైతు, డ్వాక్రా,బంగారు రుణాలు మాఫీ తదితర 600హామీలిచ్చి చంద్రబాబు మరిచార న్నారు. వైకాపా పాలనలో గ్రామాల అభివృద్ధి చేస్తున్నామన్నారు. మంత్రిగా తాను గ్రామ పంచాయతీల్లో తిరుగుతున్నానని కుప్పంలో ఓ పది పంచాయతీలు అయినా చంద్ర బాబు తిరిగారా అని ప్రశ్నించారు. ఎన్నికలకు సంసిద్ధం కావాల్సి ఉందని జగన్‌ను మరలా సిఎం చేసేం దుకు కుప్పం ప్రజలు కంకణబద్దులు కావాలని పిలుపునిచ్చారు. కుప్పం ఎమ్మెల్యేగా భరత్, చిత్తూరు ఎంపిగా రెడ్డెప్పలను ఆశీర్వ దించి గెలిపించాలని కోరారు.

**కురబలను గుర్తించింది సిఎం జగనే.. : ఎంపి గోరంట్ల మాధవ్ :** హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్ మాట్లాడుతూ కురబలు రాజకీయంగా ఎదగాల్సిన అవసరం ఉందన్నారు. కురబకుల స్తుల్లో విద్య ఆవశ్యకత ఎంతో అవసరమన్నారు. కురబకులాలు పేదరికంలో ఉన్నాయన్నారు. సిఎం జగన్ బిసి,ఎస్సీ,ఎస్టీ, మైనార్టీల పిల్లలు బాగా చదువుకునేలా నాడు-నేడు కార్యక్రమం చేపట్టి పాఠశాలల్లో ఆంగ్ల బోధన చేయి స్తున్నారన్నారు. కురబలు అన్ని మతాలు, కులాలతో సఖ్యతగా ఉండాలన్నారు. ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు కురబలను గుర్తిం చలేదని, అదే సిఎం జగన్ తనకు ఎంపి పదవి, ఇద్దరికి ఎమ్మెల్యేలుగా అవకాశం కల్పించార న్నారు. కురబలు వైకాపాకు రుణపడి అండగా ఉంటామన్నారు. కుప్పంలో భరత్ గెలుపుకు సంపూర్ణసహకారం అందిస్తామన్నారు. హైకోర్టు సీనియర్ న్యాయవాది కృష్ణమూర్తి మాట్లాడుతూ కురబకులస్తులు కనకదాస విగ్రహం ఏర్పాటుకు కన్నకలలు నిజమయ్యాయన్నారు. కురబలపై సిఎం జగన్ ప్రేమ చూపుతున్నారని కురబలు ముందుండి వైఎస్సార్సీకి మద్దతు పలకాలని, కుప్పంలో ఎమ్మెల్యేగా భరత్‌ను గెలిపించాలని కోరారు. ఎమ్మెల్సీ, జిల్లా వైఎస్సార్సీ అధ్యక్షుడు భరత్ మాట్లాడుతూ కుప్పంలో ప్రజల కష్టాలు తీర్చేందుకు తాను ముందు నిలబడతానన్నారు. బిసిలకు ప్రాధాన్యత ఇచ్చింది సిఎం జగనేన న్నారు. బిసిలంతా ఏకమైతే ఎదుటి వ్యక్తి ఎంత బలవంతుడైనా ఢీకొట్టగలమని పేర్కొన్నారు. అనంతరం తలలపై టెంకాయలు పగలగొట్టే కార్యక్రమం నిర్వహించారు.

కార్యక్రమాల్లో చిత్తూరు ఎంపి రెడ్డెప్ప, జడ్పీఛైర్మన్ శ్రీనివా సులు, రెస్కో ఛైర్మన్ సెంధిల్‌కుమార్, మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్, ఎఎంసి ఛైర్మన్ విద్యాసాగర్, రాష్ట్ర నేత కృష్ణమూర్తి, బైరెడ్డిపల్లి ఎంపిపి రెడ్డెప్ప, బిసి సెల్ జిల్లా అధ్యక్షుడు సుబ్రమణ్యం, సంఘ నేతలు ఆరేళ్ల జయప్ప, శ్రీనివాసులు, మోహన్‌బాబు, వెంకటరామేగౌడు, చలపతి, రామప్ప, సంపంగి, మునిరత్నంగౌడు, వేణుగో పాల గౌడు, మంజునాథ్, సురేష్, రమేష్, చంద్రప్ప, ఆనంద్, కురబ కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆడుదాం ఆంధ్రతో ప్రతిభకు పురస్కారం

## ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, డిసెంబర్ 24, ప్రభాతవార్త :** ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంతో యువతలో దాగిన ప్రతిభకు ఉజ్వల భవిష్యతు ఉంటుందని ప్రభుత్వవిప్, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను




ఆడుదాం ఆంధ్ర ర్యాలీలో ప్రభుత్వవిప్, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను

అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని చిల్లకల్లు ఎంపిడిఓ కార్యాలయం నుండి చిల్లకల్లు కూడలి వరకు ఈనెల 26వ తేదీ నుండి రాష్ట్ర వ్యాప్తంగా జరుగబోయే ఆడుదాం ఆంధ్ర మారథాన్ ర్యాలీ నిర్వహణ సందర్భంగా ఆదివారం నిర్వహించిన అవగాహన ప్రదర్శనలో ఆయన పాల్గొని ప్రసంగించారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారుల్లో దాగివున్న ప్రతిభను వెలికి తీసేందుకు సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహింపజేస్తు న్నారన్నారు. ఈనెల 26వ తేదీ నుండి రాష్ట్ర వ్యాప్తంగా 47రోజులపాటు క్రీడా సందడి కొనసా గుతుందన్నారు. 15 ఏండ్ల వయసు పైబడిన బాలబాలికలందరూ ఈక్రీడల్లో ఉత్సాహంగా పాల్గొంటున్నారని చెప్పారు. ఇప్పటికే అన్ని సచి వాలయాలకు ఆడుదాం ఆంధ్ర కిట్లను అందిం చామన్నారు. కాగా కార్యక్రమంలో పలు శాఖల అధికారులు, వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**మినీ వాటర్ పౌంటేన్ పనుల పరిశీలన**

పట్టణంలోని ప్రభుత్వవైద్యశాల ప్రవేశ ద్వారం వద్ద అద్భుతంగా తీర్చిదిద్దుతున్న మినీ వాటర్ పౌంటేన్ పనులను ప్రభుత్వవిప్ ఉదయభాను ఆదివారం పరిశీలించారు. రూ.12 లక్షల నిధు లతో ఈ పౌంటేన్ నిర్మాణ ంజరుగుతుందని, అలాగే ఆసుపత్రికి ఇన్ ఔట్ గేట్ల నిర్మాణం, అంతర్గత సిసి రోడ్డు, క్యాంటీన్ తదితర అభివృద్ధి పనులు త్వరలోనే పూర్తికానున్నా యన్నారు. కాగా కార్యక్రమంలో కెడిసిసి బ్యాంక్ మాజీ ఛైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, తిరుపతమ్మ దేవస్థాన కమిటి ఛైర్మన్ జంగాల శ్రీనివాసరావు (వాసు), ఆసుపత్రి అభివృద్ధి కమిటి సభ్యులు కఠారి సూరిబాబు, పార్టీ నాయకులు మండవ శ్రీనివాసగౌడ్, కాంట్రాక్టర్ టి తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.




స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలకు ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట నుండి బయలుదేరిన డ్రీమర్స్ స్విమ్మర్స్, కృష్ణాస్విమ్మర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, సభ్యులు

# ఈతల పోటీలకు కర్నూల్ తరలివెళ్లిన జగ్గయ్యపేట డ్రీమర్స్, కృష్ణా స్విమ్మర్స్

**జగ్గయ్యపేట, డిసెంబర్ 24, ప్రభాతవార్త:** కర్నూల్‌లో జరుగు ఏపి స్టేట్ మాష్టర్స్ స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలకు ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట నుండి డ్రీమర్స్ స్విమ్మర్స్, కృష్ణాస్విమ్మర్స్ అసోసియేషన్ స్విమ్మర్లు తరలివెళ్ళారు. జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జా తీయ స్థాయి ఈతల పోటీల్లో పాల్గొంటూ తిరుగులేని ఆధిపత్యం సాధిస్తూ పతకాల పంట పండిస్తున్న స్విమ్మర్లు కర్నాల్‌లో ఆదివారం జరిగిన 6వ స్టేట్ కాంపిటేషన్స్‌లో విజయఢంకా మోగించేందుకు తగిన శిక్షణ పొందారు. 17 మంది పురుషులు, 14 మంది మహిళలు పోటీ లకు తరలినట్లు స్విమ్మర్స్ అసోసియేషన్ (డిఎస్ఏ) వ్యవస్థాప కులు, కోచ్ దంపతులు పొట్టాబత్తిన పాండురంగారావు, లక్ష్మి, డ్రీమర్స్ స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్య క్షులు మందడపు శ్రీనివాసరావు, టీమ్ మేనేజర్ అన్నంనీడి కళ్యాణ్ తెఇపారు. ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్ఏ సామినేని ఉదయభాను సహకారంతో రాంకో సిమెంట్స్ యాజమాన్య ప్రోత్సాహంతో పోటీల కు వెళ్ళినట్లు వారు తెలి పారు. కాగా ఆదివారం రాత్రి కడపటి సమాచారం అందేసరికి స్విమ్మర్లు మొత్తం 93 పతకాలు కొల్లగొట్టి కొత్త రికార్డు సృష్టించారు. పూర్తి వివరాలు అందాల్సివుంది.

# దుర్గమ్మ సేవలో కేంద్ర ఎన్నికల ఉపకార్యదర్శి

**ఇంద్రకీలాద్రి, డిసెంబర్ 24, ప్రభాతవార్త:** దుర్గ మ్మను ఆదివారం కేంద్ర ఎన్నికల ఉప కార్యదర్శి సంతోష్ అజ్మీరా దర్శించుకున్నారు. ఆయనకు



కేంద్ర ఎన్నికల ఉప కార్యదర్శి సంతోష్ అజ్మీరాకు శ్రీ అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

దుర్గమ్మ దర్శనం ఏర్పాటు చేసిన అధికారులు అనంతరం శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటో లను అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**వేదోక్తంగా సూర్యోపాసన:** దుర్గమ్మ ఆలయంలో ఆదివారం సంధర్భంగా సూర్యారాధన నిర్వహిం చారు. సూర్యనమస్కారాలు, అరుణపారాయణ, ఆదిత్యహృదయంపఠిస్తూ అర్చకస్వాములు పూజ లు నిర్వహించి ధూప,దీపనైవేద్యాలు సమర్పిం చారు.భక్తులకు తీర్థప్రసాద వితరణగా వించారు.

**వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం:** భక్తులందరి జయ జయ ధ్వానాల నడుమ అలనాటి శ్రీ సీతారామ కళ్యాణోత్సవ క్రతువును వేదపండితులు నయన మనోహరంగా నిర్వహిం చారు. జై శ్రీరామ్ అంటూ భక్తులు పాల్గొన్న భక్తజనం భక్తిపారవశ్యంతో కళ్యాణాన్ని వీక్షిం చారు. పూర్ణానందంపేట శ్రీ కోదండరామ శ్రీ దాసాంజనేయ స్వామివార్ల దేవాలయంలో పండితులు రాఘవగోపీ, షణ్ముఖశర్మ, జనార్ధన్ భట్టార్, వెంకటరమణ శర్మ, సూర్యనారాయణ శర్మ, శంకరశర్మల నేతృత్వంలో అంగరంగవైభ వంగా జరిగిన ఈ కళ్యాణక్రతువులో భక్తులు అశేషంగా పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు రాఘవగోపి మాట్లాడుతూ సోమవారం ఉదయం శ్రీ స్వామి అమ్మవార్లకు పూలంగి సేవ నిర్వహించి శ్రీ విష్ణుసహస్ర నామ పారాయణం, హనుమాన్‌చాలీసా, హారతి, తీర్థప్రసాదగోష్ఠి, అన్న ప్రసాద వితరణ జరుగుతాయన్నారు.

**భక్తుల రద్దీ:** దుర్గమ్మ ఆలయంలో ఆదివారం నిత్యపూజలైన ఖడ్గమాలార్చన, లక్ష కుంకు మా ర్చన, శ్రీచక్రనవణార్చన, చండీహోమం, శాంతిక ళ్యాణం, ఇతర సేవలు అన్ని యాథావిధిగా అర్చ కస్వాములు నిర్వహించారు.ఆదివారం సంద ర్భం గా భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి దుర్గ మ్మ ను దర్శించుకున్నారు.ఇఓ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండాచర్యలుతీసుకున్నారు.

**అలరించిన విదేశీ వనిత నృత్యార్చన:** దుర్గమ్మఆలయంలో నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా ఆదివారం సింగపూర్‌లో జన్మించి చైనా మూలాలు కలిగిన 62 సంవత్సరాల మెడికల్ థెరపిస్ట్ వైవీన్ లాయ్ స్యూపింగ్ భరతనాట్య ప్రదర్శన చేసికరాతళ ధ్వనులు అందుకున్నారు.



నృత్యంతో అలరిస్తున్న సింగపూర్ కళాకారిణి

# నైపుణ్యంతోనే కలల కొలువులు

≫ హబ్స్, కాలేజ్‌లు పెట్ట వందలాది మందినిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించి వారి కుటుంబాలకు బాసటగా నిలిచారు.ముఖ్యమంత్రి కలల స్వరాజ్యమైన స్కిలల్‌డెవలప్మెంట్ శాఖపై ప్రత్యేక దృష్టి సారించారు.

**రాష్ట్రంలో 192 స్కిల్ హబ్స్..26స్కిల్ కాలేజీలు:** రాష్ట్ర వ్యాప్తంగా 192 స్కిల్ హబ్స్ ఏర్పాటుచేయడం జరిగిందని, అధేవిధంగా 25 పార్లమెంట్ నియోజకవర్గాల్లో 26 స్కిల్ కాలేజ్‌లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గడిచిన నాలుగు సంవత్సరాల్లో ఎపిఎస్ఎస్‌డిసి అకాడమిక్ విభాగంలో 10.81,927 మందిని నాన్ అకాడమిక్ విభాగంలో 2,40,979 శిక్షణఇవ్వడమే కాకుండా,1,35,184 మందికి ఉద్యోగావకాశాలు కల్పించడం జరిగింది. దీంతో పాటు గ్రామ వార్డు సచివాలయాలు, ఆరోగ్య విభాగంతో పాటు ఆర్టీసీల్లో 2 లక్షలు పైగా ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించామని శ్రీధర్‌రెడ్డి తెలిపారు. వీటితోపాటు ఏడాది నాటికి మరో లక్ష ఉద్యోగాలు కల్పించనున్నామన్నారు. అధేవిధంగా సొసైటి ఫర్ ఎంప్లాయ్‌మెంట జనరేషన్ అండ్ ఎంటర్‌ప్రైజెస్ డెవలప్మెంట్ ఇన్ ఆంధ్రప్రదేశ్ (సీడాప్) ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 27 స్కిల్ కాలేజీల్లో 67 కోర్సులు నిర్వహించామన్నారు. దీనిలో ఈ ఏడాది 2019 నుంచి 2024ఆర్థిక సంవత్సరానికి 31 రంగాల్లో 66,125 మంది శిక్షణ పొందితే, 44,749 మంది ఆయారంగాల్లో స్థిరపడ్డారు. అధేవిధంగా 2023-2024 ఆర్థిక సంవత్సరానికి ఇప్పటి వరకు 17,242 మంది శిక్షణ పొందితే 13,681 మంది 24 రంగాల్లో స్థిరపడ్డారు. ప్రదానంగా దీన్‌దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్ యోజన (డిడియు-జికెవై)లో దేశంలోతొలి ఐదు రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ 3వ స్థానం సంపాదించింది. ప్లేస్మెంట్లో 2వస్థానం సాధించడం చాలా హర్షణీయం. రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాలతోపాటు 26 పార్లమెంట్ నియోజకవర్గాలు వారీగా 780 జాబ్‌మేళాలు ఏర్పాటుచేయడం ఎంతో సంతృప్తిని కల్గించింది. ఈ జాబ్‌మేళాలు ద్వారా 61,216 మంది ఆయా రంగాల్లో స్థిరపడ్డారనన్నారు.ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి నాకు ఇచ్చిన పనిని భాధ్యతతో నిర్వర్తించడమే కాకుండా ఎందరో నిరుద్యోగ యువతకుమల్టీ నేషనల్ కంపెనీల్లో ఉద్యోగాలు కల్పించి వారి కాళ్ళపై నిలబడేలా ఏ ప్రభుత్వం చేయని విధంగా మా ప్రభుత్వం చేసిందని గర్వంగా చెబుతున్నానన్నారు. ఇటువంటి మహాతరుణంలో శిక్షణ పొంది ఆయా రంగాల్లో స్థిరపడిన వారి కుటుంబాలు జగన్మోహనరెడ్డికి రుణపడి ఉంటాయని స్వతహాగా భావిస్తున్నానని శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు.

**నిరుద్యోగ యువతకుఈ మూడు చాలా ప్రాముఖ్యం:** పేద గ్రామీణ యువతకు నైపుణ్య శిక్షణలు అందిచడం ద్వారా కనీస వేతనాలు లేదా అంతకంటే ఎక్కువ నెలవారీ వేతనాలు కలిగిన సంఘటిత రంగాల్లో ఉద్యో గాలు కల్పించేందుకు దీన్‌దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్ యోజన (డిడియు-జికెవై), సాగరమాల ఉన్నతివంటి మూడు రంగాలు యువత కలల కొలువు సాధించే దిశగా చేయూతనిస్తుందన్నారు.

**నా మదిలో మెదిలిన విషయం అమలు చేయడం ఆనందాన్నిచ్చింది:** విశాఖలో జరిగిన అల్యూమిన మీట్ కార్యక్రమానికి హాజరైన మోటివేషనల్ స్పీకర్ చిరంజీవితో మాట్లాడితే నా మదిలో చిన్న విషయం మెదిలింది. దాన్ని చేయాలని చిరంజీవి అడిగితే సానుకూలంగా స్పందించారు. ఏమిటంటే డిగియు-జికెవైలో శిక్షణ పొందుతున్న వారికి ఆన్లైన్లో ఒక గంటపాటు పర్సనాలిటీ డెవలప్మెంట్, స్పోకెన్ ఇంగ్లీష్‌తోపాటు ఇంటర్యూ లకు వెళ్ళే విధంగా తరగతులు చెప్పాలని అన్నాను. విషయాన్ని ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి, స్కిల్ డెవలప్‌మెంట్ ప్రిన్సిపల్‌సెక్రటరీ ఎస్.సురేష్‌కుమార్‌కి నివేదించి పక్కాగా అమలు చేసేందుకు కృషి చేస్తానన్నారు. అధేవిధంగా విశాఖలో జరిగిన పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం మాదిరిగానే విజయవాడ, కర్నూలు ప్రాంతాల్లో నిర్వహించాలని ఆదేశించానని గాది శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు.

**శిక్షణ తీసుకుని ఉద్యోగాలు పొందిన వారి మాటల్లో...**

**శిక్షణ తీసుకోవడం నా జీవితంలో అత్యున్నత నిర్ణయం**

నాలుగు గోడలు మధ్య నలిగిపోయే నేను శిక్షణా కేంద్రాన్ని ఎంచుకోవడం నా జీవితంలో అత్యుత్తమ నిర్ణయంగా మారిందని నర్సీపట్నంకుచెందిన అది వాణిదుర్గ తెలిపింది. ఏదైనా ప్రశ్నలు లేదా సంభాషణలను నివారించడానికి గది మూలలో నిలబడి నేను సిగ్గుపడేదాన్ని డిడియు-జెకెవై ద్వారా లాంగ్వేజెస్ స్కిల్స్‌లో శిక్షణ తీసుకునిసిగ్గు నుండి బయటపడ్డాను. కొన్ని వ్యూహాలు నేర్చుకుని నేడు అనేక సబ్జెక్ట్ ఓరియెంటెడ్ చర్చల్లో పాల్గొనేస్థాయికి వెళ్లాను. ప్రస్తుతంహైదరాబాదులో అమెజాన్ కంపెనీలో రూ.16 వేలుజీతంతో వేర్ హౌస్‌కీపర్‌గా చేరితేఇప్పుడు రూ.22 వేలు వేతనంతో సూపర్వైజర్ హోదాలో ఉన్నానని సంతోషాన్ని వ్యక్తంచేసాడు. **మూడేళ్ళ వయసులోనేతల్లిదండ్రులను కోల్పోయా..** మూడేళ్ల వయసులోనే తల్లిదండ్రులను కోల్పోవడంతో అనాధాశ్రమంలో పెరిగి ఇంటర్మీడియేట్ పూర్తిచేసాను. నాలాంటి కష్టం ఎవరికి రాకూడదు అనుకుని నాలో నేను మధనపడుతూ ఉండేదాన్ని అప్పుడు సీడాప్‌ద్వారా సాగర్‌నగర్ ఎస్ఆర్‌టిపి సెంటర్లో మార్కెటింగ్‌పై శిక్షణ తీసుకుని రిటైల్‌సెక్టార్‌లో సర్వీస్ అసోసియేట్‌గా వెబ్‌సైట్‌లో పనిచేస్తున్నాను. ఎటువంటి ఆధారంలేని నాకు స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ కేంద్రం చాలా ఉపయోగపడింది.ఇంతమంచి అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ప్రభుత్వానికి రుణపడి ఉంటానన్నారు.

**ప్రోగ్రామ్ డెవలపర్‌గా రూ.40 వేలు తీసుకుంటున్నా..** సీడాప్ ద్వారా ఎంఐఎస్ కోర్సులో శిక్షణ పొంది సినర్జీ యూనివర్సల్లో ప్రోగ్రామ్ డెవలపర్‌గా పనిచేస్తూ రూ.40 వేలు సంపాదిస్తున్నాను. గతంలో విశాఖలో టీమ్‌లీజ్‌లో రూ.17 వేలుకి చేరిన నేను ఇప్పుడు హైదరాబాద్‌లో 40 వేల రూపాయలతో ఆనందమైన జీవితాన్ని గడుపుతున్నాను. సీడాప్ అందిస్తున్న చాలా కోర్సులు నేర్చుకుని ఉన్నత స్థానంలో నిలిపేలా చేసిన ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డికి నా కృతజ్ఞతలు తెలిపాడు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త 26
సోమవారం, 25 డిసెంబర్, 2023 

## క్రికెట్ మ్యాచ్ వీక్షించిన ఆడారి ఆనంద్‌కుమార్


8లో


# క్రిస్టమస్ వేడుకలకు చర్చిలు ముస్తాబు

- జ్ఞానాపురంలో అట్టహాసంగా సంబరాలు ... వేలాదిగా తరలివచ్చిన క్రైస్తవులు



8లో

## గాజువాకలో వైకాపా ఉనికి హుళక్కేనా..?

- చందుగాడు...ఏం...చేశాడని ఇంచార్జి పదవి....!
- పక్క జిల్లా కోడుగుడ్డు మంత్రికి ఏం తెలసని గాజువాకలో వేలు పెట్టాడు..?
- పవన్ కళ్యాణ్‌ను ఓడించడమే ఎమ్మెల్యే నాగిరెడ్డి శాపమా...?
- గాజువాక వైకాపా శ్రేణుల మనోగతం



8లో

## ఖారవేల ఎడ్యుకేషనల్ కల్చరల్ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం


8లో

## ఉచిత కంటి వైద్యశిబిరానికి విశేష స్పందన

- బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీ ఆధ్వర్యంలో..



8లో


## మిద్దెతోట పచ్చదనానికి ప్రతీక : కమిషనర్


8లో

## అమెరికా ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తున్న వలసదారులు

- వైసిపి నేత, ఎంపీ విజయసాయి రెడ్డి



విశాఖపట్నం, డిసెంబర్ 24, ప్రభాతవార్త ప్రతినిధి

అంతర్జాతీయ వలసదార్లు వల్ల అమెరికా ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేస్తోందని రాజ్యసభ సభ్యుడు వి.విజయసాయి రెడ్డి చెప్పారు. విద్యాభ్యాసం, మెరుగైన ఉపాధి, జీవన శైలి కోసం దేశంఒలకి వలస వస్తున్న జనం క్రమేపి పెరగుతూ పోవడంతో అవకాశాల స్వర్గం అమెరికా జనాభా 2023 చివరినాటికి 33 కోట్ల 49 లక్షల లకు చేరుకుందని ఆయన తెలియజేశారు. ఈ ఏడాది ప్రపంచదేశాల నుంచి వలసవచ్చే విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు సంఖ్య అమెరికాలో గత రెండు దశాబ్దాల్లో ఎప్పుడూ లేనంత ఎక్కువ ఉందన్నారు. ఈ సంవత్సరం విదేశీయుల వలసల కారణంగా అగ్రరాజ్యంలో దేశ జనసంఖ్యకు అదనంగా 16 లక్షల మంది వచ్చి చేరాయన్నారు. ఏడాది పెరిగిన ఈ జనాభాలో మూడింట రెండొంతుల మంది వలసదారులేనని అమెరికా సెన్సస్ బ్యూరో విడుదల చేసిన వివరాలు ఆయన వెల్లడించారు. వరుసగా రెండో ఏడాది కూడా అమెరికా జనసంఖ్య పెరగడం విశేషమన్నారు. కోవిడ్ -19 విజృంభణ తగ్గిపోయాక దేశంలో జననాల రేటు పెరిగిందన్నారు. జననాలు, దేశంలోకి వలసలు అమెరికాలో మిగతా 8లో

## కులమతాలకు అతీతంగా పనిచేస్తా

- పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి


8లో

## 13వ వార్డులో ముగిసిన పాదయాత్ర

- విశాఖ ఎంపీ, తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త ఎంవివికు హారతులు


8లో

# టీడీపీ క్యాడర్‌లో ఫుల్ జోష్

- యువగళం ముగింపు పాదయాత్ర, నవశకం సభ విజయంతం

విశాఖపట్నం, డిసెంబర్24, ప్రభాతవార్త ప్రతినిధి

యువగళం పాదయాత్ర, నవశకం సభ విజయవంతం కావడంతో టీడీపీ నాయకత్వం, కార్యకర్తల్లో ఉత్సాహం ఉరకలు వేస్తోంది. ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతకు పోలిపల్లి సభ అద్దం పట్టిందంటున్న పార్టీ కేడర్ వ్యాఖ్యానిస్తోంది. మరో మూడు నెలల్లో సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కానున్న నేపథ్యంలో జరిగిన సభకు అంచనాలకు మించి జనం తరలిరావడంతో నాయకులు చాలాసంతోషంగా ఉన్నారు. వైసీపీ ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న తీవ్ర వ్యతిరేకతను పోలిపల్లి సభ తేటతెల్లంచేసిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. యువగళం-నవశకం సభ నిర్వ హణకు ప్రభుత్వం అడుగడుగునా అడ్డంకులు సృష్టించిందని టీడీపీ ఆరోపించింది. బస్సులు ఇవ్వడానికి ఆర్టీసీ అధికార్లు నిరాకరించారు. ప్రైవేటు, విద్యాసంస్థలకు చెందిన బస్సులు కూడా ఇవ్వకుండా సంబంధిత ఆపరేటర్లు, యాజమాన్యాలపై రవాణా శాఖ అధికారులు ఒత్తిడి తెచ్చారని తెలిసింది. అయినప్పటికీ ఉత్తరా ంధ్రజిల్లాల నుంచే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ కార్యకర్తలు, అభిమాను ్లు, సానుభూతిపరులు సొంత వాహనాల ద్వారా సభకు తరలివచ్చారు. మరికొంత మంది ఆటోలు ద్వారా సభకు చేరుకున్నారు. యువగళం సభ చివర వరకు కార్యకర్తలు, అభిమాన్లు ఉన్నారు. ప్రజలు స్వచ్చంథంగా తండోపతండాలుగా సభకు వచ్చారు. ఈ సభకు లక్షలాది మంది ప్రజలు రావడం మార్పుకు నాంది పలికిన్నట్లైందని కేడర్ అంటోంది. పోలిపల్లి సభ ఇచ్చిన ఉత్సాహంతో సార్వత్రిక ఎన్నికల కురక్షేత్రంలో దూకుతామని టీడీపీ నాయకులంతా అంటున్నారు. ఇదీ ఇలా ఉండగా, నాయకుల ప్రసంగాలను కార్యకర్తలు శ్రద్ధగానే విన్నారని చెప్పవచ్చు. నాలుగున్నరేళ్లలో ప్రభుత్వవ్యతిరేక కార్య క్రమాలపై అనేక పోరాటాలు చేసిన టీడీపీ ఎన్నికల ముందు యువగళం సభ టానిక్‌లా పనిచేస్తోందని రాజకీయ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు. వాస్తవానికి చంద్రబాబు అరెస్టు తదితర పరిణమాలు చోటుచేసుకోపోతే లోకేష్ యువగళం పాదయాత్ర ఇచా ్ఛపురం వరకు జరగాలి. ముగింపు విజయోత్సవ సభ కూడా ఇచ్ఛాపురంలోనే నిర్వహించాలి. కానీ 60 రోజులు బ్రేక్ పడడటం, ఎన్నికలకు సమయం దగ్గరపడడంతో పాదయాత్రను విశాఖలోనే ముగించాలని లోకేష్ నిర్ణయం - మిగతా 8లో

# నైపుణ్యంతోనే కలల కొలువులు

- ఎపి ప్రభుత్వ సలహాదారుడు గాది శ్రీధర్‌రెడ్డితో ముఖాముఖి



8లో


## గాదిరాజు ప్యాలెస్‌లో టాయిలెట్, శానిటేషన్ ఎక్స్‌పో


8లో

## క్రికెట్ మ్యాచ్ వీక్షించిన ఆడారి ఆనంద్‌కుమార్

విశాఖపట్నం, డిసెంబర్ 24, ప్రభాతవార్త

సిఎం జగన్మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలను పురస్కరించుకొని పశ్చిమ నియోజకవర్గంలో ఉన్న యువకుల కోరిక మేరకు నిర్వహిస్తున్న విశాఖ వెస్ట్ క్రికెట్ ఛాంపియన్స్ గ్రౌండ్లో నిర్వహించిన క్రికెట్ మ్యాచ్ ను పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన క్రీడాకారులు పరిచయం చేసుకుని మాట్లాడుతూ గ్రౌండ్ ఏ విధంగా ఉందో అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు ఒక లక్ష్యాన్ని పెటుకొని యుందుకు సాగాలన్నారు. యువత అభివృద్ధి కోసం మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. నియోజకవర్గంలో యువతకు కూడా అవకాశాలు కల్పించేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఏపీ సలహాదారుడు, స్కిల్ డెవలప్మెంట్ జాబ్స్ ఫేర్స్ గాది శ్రీధర్‌రెడ్డి, ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కేలింది బద్రినాథ్, గంగ రాంప్రసాద్, వివిధ వార్డులకు చెందిన కార్పొరేటర్లు మండల పార్టీ ప్రెసిడెంట్లు జెసిఎస్ క్లస్టర్ కన్వీనర్లు వార్డు అధ్యక్షులు సచివాలయ కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు గృహసారథులు జేసి ఎస్ సెనం, సోషల్ మీడియా కోఆర్డినేటర్, యువత, అన్ని జట్ల క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్యశిబిరానికి విశేష స్పందన

విశాఖపట్నం, డిసెంబర్ 24, ప్రభాతవార్త

బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీ (బిఐఏసి) తన ముఖ్యమైన సామాజిక ఆరోగ్య సంరక్షణ ద్వారా ఆదివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్యశిబి రానికి 450 మంది హాజరుకాగా, 330 మందికి కంటిచూపు పరీక్షలు నిర్వహిం చారు. ఈ వైద్యశిబిరంలో 250 మం దికి ఉచిత అద్దాలను అందించాల్సిం దిగా వైద్యులు సూచించారు. ఇక్కడికి వచ్చినవారికి మజ్జిగ, ఫలహారాలు, భోజనం సదుపాయాలు కల్పించారు. ఈ సందర్భంగా బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీ ఇండియా పార్ట్నర్ దొరస్వామి ఈ కార్యక్రమం గురించి మాట్లాడుతూ బ్రాండిక్స్ ఇండియా ముఖ్యమైన సామాజిక ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం బ్రాండిక్స్ ఉచిత కంటి వైద్య శిబిరాల ద్వారా స్థానికుల ఆరోగ్య సంరక్షణకు అండగా నిలవాలన్నదే కార్యక్రమం లక్ష్యమని అన్నారు.

## నైపుణ్యంతోనే కలల కొలువులు

జగదాంబ, డిసెంబర్ 24, ప్రభాతవార్త

రాష్ట్రంలో నిరుద్యోగ యువతకి కావాల్సింది నిరుద్యోగ భృతికాదు వారి అర్హత తగ్గ ఉద్యోగం కావాలనే విషయాన్ని గట్టిగా నమ్మిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆ దిశగా వారికి ఉద్యోగ కల్పనపై ప్రత్యేక దృష్టి సారించారని రాష్ట్ర ప్రభుత్వం సలహాదారుడు గాది శ్రీధర్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ తాను భాధ్యతలు తీసుకున్న ఏడాది కాలంలో నైపుణ్య శిక్షణలో ఎన్నో సవాళ్లు, ఆటంకాలు వచ్చినప్పటికి వాటన్నిటిని ఎదుర్కొని ఉన్నతాధికారుల సహకారంతో డిపార్ట్మెంట్ ప్రథమ స్థానంలో నిలిపామ. ఈ నేపథ్యంలోనే ఇటీవల విశాఖలో శిక్షణ పొంది బహుళ జాతీయకంపెనీల్లో అత్యున్నతమైన ఉద్యోగాలు పొందిన యువతతో విశాఖలో గురువారం పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం నిర్వహించిన మా డిపార్ట్మెంట్ ద్వారా శిక్షణతో ఉద్యోగాలు ఎలా పొందారో ఎవ మల్లీ నేషనల్ కంపెనీల్లో స్థిరపడ్డారో వారి మాటల్లో తీసుకున్నాము వివరించారు. వాస్తవానికి స్కిల్ అనేది ఒక వ్యక్తిలో దాగిఉన్న టాలెంట్ బయటికి వస్తే తప్ప తాను చేసే ప్రావీణ్యం మనకు ఎవరికి తెలియదు. అలాంటి ప్రక్రియకు మెరుగులు దిద్ది గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి స్కిల్ డెవలప్‌మెంట్ శాఖపై దృష్టి పెట్టి లక్షల మంది ఉద్యోగాలు పొందేలా చేయాలని మాకు చెప్పేవారు అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా స్కిల్ హబ్స్, కాలేజీలు పెట్టి వందలాది మందినిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించి వారి కుటుంబాలకు బాసటగా నిలిచారు. ముఖ్యమంత్రి కలల స్వరాజ్యమైన స్కిలల్‌డెవలప్మెంట్ శాఖపై ప్రత్యేక దృష్టి సారించారు.

**రాష్ట్రంలో 192 స్కిల్ హబ్స్..26స్కిల్ కాలేజీలు**

రాష్ట్ర వ్యాప్తంగా 192 స్కిల్ హబ్స్ ఏర్పాటుచేయడం జరిగిందని, అదేవిధంగా 25 పార్లమెంట్ నియోజకవర్గాల్లో 26 స్కిల్ కాలేజీలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గడిచిన నాలుగు సంవత్స రాల్లో ఏపిఎస్‌ఎస్‌డిసి అకాడమిక్ విభాగంలో 10.81,927 మందికి, నాన్ అకాడమిక్ విభాగంలో 2,40,979 శిక్షణ ఇవ్వడమే కాకుండా, 1,35,184 మందికి ఉద్యోగావకాశాలు కల్పించడం జరిగింది. దీంతో పాటు గ్రామ వార్డు సచివాలయాలు, ఆరోగ్య విభాగంలో పాటు ఆర్టీసీల్లో 2 లక్షలు పైగా ప్రభు త్వ ఉద్యోగాలు కల్పించామని శ్రీధర్‌రెడ్డి తెలిపారు. వీటితోపాటు ఏడాది నాటికి మరో లక్ష ఉద్యోగాలు కల్పించనున్నామన్నారు. అదేవిధంగా సొసైటీ ఫర్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ అండ్ ఎంటర్‌ప్రైజెస్ డెవలప్మెంట్ ఇన్ ఆంధ్రప్రదేశ్ (సీడాప్) ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 27 స్కిల్ కాలేజీలో 67 కోర్సులు నిర్వహించామన్నారు. దీనిలో ఈ ఏడాది 2019 నుంచి 2024ఆర్థిక సంవత్సరానికి 31 రంగాల్లో 66,125 మంది శిక్షణ పొందితే, 44,749 మంది ఆయా రంగాల్లో స్థిరపడ్డారు. అదేవిధంగా 2023- 2024 ఆర్థిక సంవత్సరానికి ఇప్పటి వరకు 17,242 మంది శిక్షణ పొందితే 13,681 మంది 24 రంగాల్లో స్థిరపడ్డారు. ప్రధానమంత్రి దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్ యోజన (డిడియు-జికెవై)లో దేశంలోతోలి ఐదు రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ 3వ స్థానం సంపాదించింది. ప్లేస్మెంట్లో 2వస్థానం సాధించడం చాలా హర్షణీయం.

- రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాలతోపాటు 26 పార్లమెంట్ నియోజకవర్గాలు వారీగా 780 జాబ్‌మేళాలు ఏర్పాటుచేయడం ఎంతో సంతృప్తిని కల్గించింది. ఈ జాబ్‌మేళాలు ద్వారా 61,216 మంది ఆయా రంగాల్లో స్థిరపడ్డారన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి నాకు ఇచ్చి న పనిని భాధ్యతతో నిర్వర్తించడమే కాకుండా ఎందరో నిరుద్యోగ యువతకుమల్టీ నేషనల్ కంపెనీల్లో ఉద్యోగాలు కల్పించి వారి కళ్ళల్లో నిలబెడితేనే ఏ ప్రభుత్వం చేయని విధంగా మా ప్రభుత్వం చేసిందని గర్వంగా చెబుతున్నా నన్నారు. ఇటువంటి మహాతరుణంలో శిక్షణ పొంది ఆయా రంగాల్లో స్థిరపడిన వారి కుటుంబాలు జగన్మోహనరెడ్డికి రుణపడి ఉంటాయని స్వతహాగా భావిస్తున్నానని శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు.

**-నిరుద్యోగ యువకులకు మూడు చాలా ప్రాముఖ్యం**

పేద గ్రామీణ యువతకు నైపుణ్య శిక్షణలు అందించడం ద్వారా కనీస వేతనాలు లేదా అంతకంటే ఎక్కువ నెలవారీ వేతనాలు కలిగిన సంఘటిత రంగాల్లో ఉద్యోగాలు కల్పించేందుకు దీన్‌దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్ యోజన (డిడియు-జికెవై), సాగరమాల ఉన్నతివంటి మూడు రంగాలు యువత కలల కొలువు సాధించే దిశగా చేయూతనిస్తున్నదన్నారు.

**-నా మదిలో మెదిలిన విషయం అమలు చేయడం ఆనందాన్నిచ్చింది**

విశాఖలో జరిగిన అల్యూమిని మీట్ కార్యక్రమానికి హాజరైన మోటివేషనల్ స్పీకర్ చిరంజీవి మాట్లాడితే నా మదిలో చిన్న విషయం మెదిలింది. దాన్ని చేయాలని చిరంజీవి అడిగితే సానుకూలంగా స్పందించారు. ఏమిటంటే డిగ్రియు-జికెవైలో శిక్షణ పొందుతున్న వారికి ఆన్లైన్ ఒక గంటపాటు వర్చునాలిటీ డెవలప్మెంట్, స్పోకెన్ ఇంగ్లీష్‌తోపాటు ఇంటర్వ్యూలకు వెళ్లే విధానం తదితరాలు చెప్పాలని అన్నారు. వివిధయాన్ని ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి, స్కిల్ డెవలప్‌మెంట్ ప్రిన్సిపల్‌సెక్రటరీ ఎస్.సురేష్‌కుమార్‌కి నివేదించి వర్చ్యూగా అమలు చేసేందుకు కృషిచేస్తానన్నారు. అదేవిధంగా విశాఖలో జరిగిన పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం మాదిరిగానే విజయవాడ, కర్నూలు ప్రాంతాల్లో నిర్వహించాలని ఆదేశించానని గాది శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు.

**శిక్షణ తీసుకుని ఉద్యోగాలు పొందిన వారి మాటల్లో...**

**-శిక్షణ తీసుకోవడం నా జీవితంలో అత్యున్నత నిర్ణయం**

-నాలుగు గోడలు మధ్య నలిగిపోయే నేను శిక్షణ కేంద్రాన్ని ఎంచుకోవడం నా జీవితంలో అత్యుత్తమ నిర్ణయంగా మారిందని నర్సీపట్నంకుచెందిన అది వాణిచర్య తెలిపింది. ఏదైనా ప్రశ్నలు లేదా సవాళ్లను నివారించడానికి గది మూలలో నిలబడి నేను సిగ్గుపడేదాన్ని డిడియు-జికెవై ద్వారా లాంగ్వేజెస్ స్కిల్స్‌లో శిక్షణ తీసుకునిప్పటి నుండి బయటపడ్డాను. కొన్ని వ్యూహాలు నేర్చుకుని నేడు అనేక సర్వీస్ ఓరియెంటెడ్ చర్చల్లో పాల్గొనేస్థాయికి వెళ్ళాను . ప్రస్తుతంహైదరాబాదులో అమెజాన్ కంపెనీలో రూ.16 వేలుజీతంతో వేర్ హౌసింగ్‌ చేరితే ఇప్పుడు రూ.22 వేలు వేతనంతో సూపర్వైజర్ హోదాలో ఉన్నానని సంతోషాన్ని వ్యక్తంచేసాడు.

**మూడేళ్ల వయసులోనే తల్లిదండ్రులను కోల్పోయా....**

మూడేళ్ల వయసులోనే తల్లి దండ్రులను కోల్పోవడంతో అనాధాశ్రమంలో పెరిగి ఇంటర్మీడియెట్ పూర్తిచేసాను. నాలాంటి కష్టం ఎవరికి రాకూడదు అనుకుని నాలో ఏను మధనపడుతూ ఉండేదాన్ని అప్పుడు సీడాప్‌ద్వారా సాగర్‌నగర్ ఎస్‌ఆర్‌టిపి సెంటర్లో మార్కెటింగ్‌పై శిక్షణ తీసుకుని రిటైల్‌సెక్టార్‌లో సర్వీస్ అసోసియేట్‌గా వెబ్‌సైట్‌లో పనిచేస్తున్నాను. ఎటువంటి ఆధారంలేని నాకు స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ కేంద్రం చాలా ఉపయోగపడింది.ఇంతమంచి అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్ర జగన్మోహనరెడ్డి ప్రభుత్వానికి రుణపడి ఉంటానన్నారు.

**-విశాఖపట్నం మామిడి మహేష్‌కుమార్ అభిప్రాయం...**

**ప్రోగ్రామ్ డెవలపర్‌గా రూ.40 వేలు తీసుకుంటున్నా..**

సీడాప్ ద్వారా ఎంఐఎస్ కోర్సులో శిక్షణ పొంది సినర్జ్ యూనివర్సల్లో ప్రోగ్రామ్ డెవలపర్‌గా పనిచేస్తూ రూ.40 వేలు సంపాదిస్తున్నాను. గతంలో విశాఖలో టీమ్‌లీజ్‌లో రూ.17 వేలుకి చేరిన నేను ఇప్పుడు హైదరాబాద్‌లో 40 వేల రూపాయలతో ఆనందమైన జీవితాన్ని గడుపుతున్నాను. సీడాప్ అందిస్తున్న చాలా కోర్సులు నేర్చుకుని ఉన్నత స్థానంలో నిలిపేలా చేసిన ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డికి నా కృతజ్ఞతలు తెలిపాడు.

**-విశాఖ జిల్లా నుంచి దండి అశోక్‌కుమార్...**

డిడియు-జికెవై ద్వారా అందిస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకుని ఎకోమాలోసిఎస్‌ఎ ప్రాసెస్‌గా నా వృత్తిని ప్రారంభించాను. 2022లో ప్రాసెస్‌గా రూ.15 వేలతో చేరితే ఏడాదిలోపే పదోన్నతి పొంది మంగుళూరులో ప్రస్తుతం టీంలీడర్‌గా రూ.20 వేలు సంపాదిస్తు కుటుంబానికి ఆసరాగా నిలిచాను ప్రభుత్వం అందిస్తున్న అన్ని రకాల కోర్సులకు మార్కెట్లో డిమాండ్ ఉన్న విషయాన్ని అందరూ గుర్తించి స్కిల్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తిచేసాడు.

## కులమతాలకు అతీతంగా పనిచేస్తా

విశాఖపట్నం, డిసెంబర్ 24, ప్రభాతవార్త

నరవ ప్రాంతంలో పశ్చిమ నియోజకవర్గానికి చెందిన శ్రీకృష్ణ యాదవ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం మధ్యాహ్నం వనమ మహోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా పనిచేయడం జరుగుతుందన్నారు. పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని వివరించారు. ప్రతీ ఒకరి సమస్యను పరిష్కరించడం జరుగుతుందని హామీ ఇచ్చారు. అందరూ కలిసికట్టుగా ఉన్నప్పుడే ఏ సమస్య అయినా పరిష్కరించుకోగలరని ఆయన సంఘ సభ్యులకు సూచించారు. ఈసందర్భంగా ఆయన సంఘ సభ్యులతో కాసేపు ముచ్చటించడారు. శ్రీకృష్ణ యాదవ సంక్షేమ సంఘం సభ్యులు కుటుంబ సభ్యులు, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### గాజువాకలో

## వైకాపా ఉనికి హుళక్కేనా...?

గాజువాక, డిసెంబర్24,ప్రభాతవార్త

నియోజకవర్గ ఇంచార్జి మార్పుతో గాజువాక వైకాపాలో చెలరేగిన ప్రకంపనలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. కేడర్‌లో అసమ్మతి జ్వాలలు రోజురోజుకు రగులుతూనే ఉన్నాయి. నాలుగున్నరేళ్ళుగా ఇంచార్జిగా కొనసాగుతున్న తిప్పలదేవన్‌రెడ్డిని కాదని, మరొకరికి బాధ్యతలు అప్పజెప్పడంపై కేడర్‌లో ఆగ్రహం కట్టలు తెంచుకొంది. దీంతో కేడర్ అధిస్థానం నిర్ణయాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నారు.ఎమ్మెల్యే నాగిరెడ్డి కుటుంబానికి తీరని అన్యాయమంటూ అధిస్థానంపై మండిపడుతున్నారు. నియోజకవర్గం హద్దులే తెలియని, ఎటువంటి ప్రజాధరణ లేని, ఒక కార్పొరేటర్ స్థాయి నాయకుడు ఉరుకూడి రామచంద్రరావు(చందు)ను నియోజకవర్గ ఇంచార్జ్‌గా వైకాపా అధిస్థానం నియమించడంపై ఆ పార్టీలోని కేడర్ జీర్ణించుకోలేకపోతుంది. రానున్న సార్వత్రిక ఎన్నికలలో వైకాపా ఓటమి తప్పదని పార్టీ శ్రేణులు, ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. బొడ్డూడని వాడికి ఇంచార్జ్ పదవా...? చందుగాడు....ఏం...పీ...కా...డని ఇంచార్జ్ పదవి కట్టబెట్టారని పార్టీలోని కేడర్ అధిస్థానంపై దిక్కార స్వరం వినిపిస్తున్నారు. వైకాపా కష్ట కాలంలో ఉన్నప్పుడు అన్నివిధాలుగా అండగా ఉంటూ పార్టీని ఒక స్థాయికి తీసుకొచ్చిన ఎమ్మెల్యే తిప్పలనాగిరెడ్డి కుటుంబం ఏం పాపం చేసిందని పక్కన పెట్టారని పార్టీ కేడర్ ఆవేదనలను వ్యక్తం చేస్తుంది. 2019ఎన్నికలలో జనసేన పార్టీ అద్యక్షుడు, సీనీ హిరో పవన్‌కళ్యాణ్‌ను ఓడించడమే శాపమా..? అని ప్రశ్నిస్తున్నారు. కేడర్ ఇంటికి వెళితే టీ...నీళ్లకే దిక్కులేని కుటుంబానికి ఇంచార్జ్ పదవి ఇవ్వడం పార్టీ భవిష్యత్‌కు మంచి పద్ధతి కాదని పార్టీ శ్రేణులు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఎవరు పార్టీని గెలుపిస్తారో, ఎవరికి బలం..బలగం ఉందో పార్టీ అధిస్థానం గుర్తించకపోవడం దారుణమని కేడర్ మండిపడుతుంది. కరోన టైంలో ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, దేవన్‌రెడిడ్డ ఆధ్వర్యంలో ప్రజలకు పార్టీ శ్రేణులకు అనేక సేవలను అందించారని, అప్పుడు ఏ నాయకుడు ఫోన్‌కాల్ కే అందుబాటులో లేరని పార్టీ శ్రేణులు వాపోతున్నారు. పార్టీ శ్రేణులకోసం కష్టబడే నాయకులు, పిలిస్తే పలికే నాయకులు ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, దేవన్‌రెడ్డిలని వారిని అధిస్థానం గుర్తించాలని, వారి సేవలను వినియోగించుకోవాలని పార్టీ శ్రేణులు కోరుతున్నారు. తల్లినే గెలిపించుకోలేని పక్కజిల్లా కోడుగుడ్డు మంత్రి గాజువాకలో ఏం తెలుసునని ఇంచార్జ్ మార్పులో తలదూర్చాడని ప్రశ్నిస్తున్నారు. రాజకీయంగా తిప్పల కుటంబాన్ని ఎదుర్కోలేకనే ఇటువంటి కుట్రకు పక్కజిల్లా కోడుగుడ్డు మంత్రి తెరతీసాడని ఆరోపిస్తున్నారు. ఎవరు గెలుస్తారో...ఎవరికి బలం ఉందో..ఎవరికి ప్రజాదరణ ఉందో పక్క జిల్లా మంత్రికి తెలుసా అని ప్రశ్నిస్తున్నారు. "మొదటి దానికే మొగుడు లేదు... కడదానికి కళ్యాణమా" అన్నట్లు పక్క జిల్లా మంత్రికే స్థానం లేదు..గాజువాకలో మాత్రం గెలుపించుకోగలడా అని కేడర్ మండిపడుతుంది. ఇది కేవలం తిప్పలకుటుంబంపై కుట్రని,పక్కజిల్లా కోడుగుడ్డు మంత్రి కక్షసాధింపు చర్చేనని కేడర్ ఆరోపిస్తున్నారు. పక్క జిల్లా మంత్రి పేరు చెబితే ఆ నియోజకవర్గంలోనే ప్రజలు ఛీ దరించుకుంటున్నారు. ఆయనకే టికెట్టు గ్యారంటీ లేదు.. గాజువాక లో పెత్తనమా అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బలమైన ప్రత్యర్థి తెదేపా నాయకుడు పల్లా శ్రీనివాసరావును ఎదుర్కోగల సత్తా ఒక్క తిప్పల నాగిరెడ్డి తనయుడు దేవన్‌రెడ్డికి మాత్రమే ఉందనేది గాజువాకలో ఏ గడపను అడిగిన చెబుతుందని పార్టీ కేడర్ అంటుంది. అటువంటి తిప్పల కుటుంబాన్ని పార్టీ గుర్తించాలని కేడర్ కోరుతుంది. యాదవ కులానికి చెందిన మాజీ తెదేపా ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు బలమైన నాయకుడని, ఆయనను కాదని ఆ సామాజికవర్గం ఉరుకూటి చందుకు మద్దతు పలుకుతారా...? ప్రత్యర్ధులకు మేలు చేసేందుకే బొడ్డూడని వ్యక్తిని గాజువాక ఇంచార్జ్ గా తెరపైకి తీసుకొచ్చారని, ఇది పక్కజిల్లా కోడుగుడ్డు మంత్రికి ప్రత్యంర్థులకు జరిగిన చీకటి ఒప్పందంలో భాగమేనని కేడర్ ఆరోపిస్తుంది. సామాజిక వర్గం ఎక్కువగా ఉన్నంత మాత్రాన గెలుపు సాధ్యపడుతుందా..? అదే కరెక్ట్ అయితే మరి 2019 ఎన్నికలలో పవన్ కళ్యాణ్ తిప్పల నాగిరెడ్డి చేతిలో ఎందుకు ఓడిపోయారో...?పక్కజిల్లా కోడిగుడ్డు మంత్రి, అధిస్థానం సమాధానం చెప్పాలని కేడర్ డిమాండ్ చేస్తుంది. కాపు సామాజికవర్గం బలంగా ఉన్న గాజువాక పై కోడిగుడ్డు మంత్రికి కన్నుపడిం దని, మంత్రికి బంధువైన చందును పావుగా వాడుకుని చివరి నిముషంలో గాజువాక టికెట్టును నొక్కేసేందుకు పక్క జిల్లా కోడుగుడ్డు మంత్రి స్కెచ్ గీసాడని పార్టీలో ఒక వర్గం అరోపిస్తుంది. మంత్రి ఆడుతున్న నాటకంలో చందూ సమిధి కాక తప్పదనే ప్రచారం జోరుగా సాగుతుంది. ఏది ఏమైన అధిస్థానం దృతరాష్ట్రుడులా వ్యవహరించడం మానేయ్యాలని, ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి కుటుంబానికి ప్రాధాన్యత కల్పించాలని, దిద్దుబాటు చర్యలు చేపట్టాలని, లేదంటే రానున్న ఎన్నికలలో అభ్యర్థుల ఓటమితో భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని,వై నాట్ ఒన్ సెవన్టీ ఫైవ్ లక్ష్యానికి గండి పడడం తప్పదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## మిద్దెతోట పచ్చదనానికి ప్రతీక : కమిషనర్

విశాఖపట్నం, డిసెంబర్ 24, ప్రభాతవార్త

విశాఖ నగరాన్ని ఎకో-వైజాగ్‌గా అభివృద్ధి చేస్తున్న నేపథ్యంలో ఎకో గ్రీన్ కార్యక్రమాలలో భాగంగా టెర్రస్ గార్డెన్ అభివృద్ధి నేపథ్యంలో నగరంలో ప్రతి ఇంటిపై బహుళ అంతస్తుల భవనాలపై మిద్దే తోటలు ఏర్పరచుకోవాలనే అవగాహనను కలి ్పంచడంలో సిటీ టెర్రస్ గార్డెన్ (సిటిజి) బృంద సభ్యుల కృషిని జివిఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్‌వర్మ అదివారం ఒక పత్రిక ప్రకటన ద్వారా అభినందించారు. నగరంలో టెర్రస్ గార్డెన్స్ అభివృద్ధికి సంబంధించి కమిషనర్ ఇటీవల నిర్వహించిన సమావేశానికి స్పందిస్తూ సిటిజి గ్రూప్ సభ్యులు జివిఎంసీ అధికారులతో కలిసి జోన్ 2, వార్డు 8 ఎండాడ, రాజీవ్ నగర్ కాలనీలో టెర్రస్ గార్డెనింగ్ పై అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించి 100మందికి పైగా ఇళ్లను సందర్శించి టెర్రస్ గార్డెనింగ్ వల్ల కలిగే ప్రయోజనాల గురించి అవగాహన కల్పిండం ఒక శుభ పరిణామమన్నారు. టెర్రస్ గార్డెనింగ్ అనేక ప్రయోజనాలను అందజేస్తుందని కాలుష్య నియంత్రణ మెరుగైన గాలి నాణ్యత వాతావరణ ప్రభావాన్ని తగ్గించడం ఖర్చు ఆదా ఆరోగ ్యకరమైన జీవన శైలిని ప్రోత్సహించడం పచ్చదనం పెంపొందించడంపై వివరించారనానరు. సిటిజి గ్రూపు సభ్యులు నివాసితులకు వివరించి వివిధ రకాల కూరగాయల విత్తనాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రతి ఇంటిపై టెర్రస్ గార్డెనింగ్ ను ఏర్పాటు చేసుకోవడం వలన కూరగాయలు పండ్లు, పూలు కోనుగోలు చేయవలసిన అవసరం లేకుండా ఖర్చును ఆదా చేసుకోవచ్చుని , ఆరోగ్యానికి మేలు చేసే సేంద్రీయ ఉత్పత్తులను పండించుకోవచ్చున్నారు. ప్రతి ఇంటిలో ఇంటి తడి వ్యర్థాల నుంచి ఎరువును తయారు చేసుకొని మొక్కలకు ఉపయోగించుకోవచ్యన్నారు. ఈనగరంలో 50శాతం గ్రీన్ కవర్‌ను సాధించడం ద్వారా పచ్చదరం , పరిశుభ్రమైన వాతావరణాన్ని పెంపొందించే సామరాధ్యనిన నగరం కలిగి ఉంటుదన్నారు. ఇటువంటి ప్రయత్నాలు వలన కాలుష్య గణనీయంగా తగ్గడమే కాకుండా నిర్వాసితులకు మెరుగైన ఆరోగ్య కరమైన జీవనశైలి కి దోహదం చేస్తాయని టెర్రస్ గార్డెనింగ్ ప్రారంభించడానికి ఇతరులకు ప్రోత్సహించాలనే అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకు సిటిజి సభ్యులను కమిషనర్ అభినందించారు. కార్యక్రమంలో 2వ జోనల్ కమిషనర్ కె కనకమహాలక్ష్మీ యుసిడి ప్రాజెక్ట్ డైరెక్టర్ కె వి పాపునాయుడు, ప్రాజెక్టు ఆఫీసర్ డి లక్ష్మీ, 8వ వార్డు కార్పొరేటర్ లోడగల అప్పారావు, గ్రూ కోఆర్డినేటర్ శ్రీనివాస్, రాజమణి, ఎపిడి గంగాదర్ , సిటిజి గ్రూప్ కోఆర్డినేటర్ ఐశ్వర్య , ఇతర సిటిజి సభ్యులు పాల్గొన్నారు.

## టీడీపీ క్యాడర్‌లో ఫుల్ జోష్

7వ పేజీ తరువాయి..

తీసుకున్నారు. దీంతో ఈనెల 11 నుంచి అనకాపల్లి జిల్లాలో పాదయాత్ర చేపట్టిన లోకేష్ 17 విశాఖ జిల్లాలో ప్రవేశిం చారు. 18న నగర శివారు ప్రాంతమైన అగనంపూడి టోల్‌గేట్ సమీపంలో శివాజీనగర్‌లో ముగించి పైలాన్‌ను ఆవిష్కరించారు. ఉమ్మడి ఏపీలో 2013లో పాదయాత్ర చేపట్టిన చంద్రబాబు అగనంపూడి వద్దే ముగించారు. ఈ సందర్భంగా అదే ప్రాంతంలో పైలాన్‌ను చంద్రబాబు ఆవిష్కరించారు. ఈ సభకు టీడీపీకి జనసేన తోడుకావడంతో బాగా కలిసి వచ్చిందని రాజకీయ వర్గాలు అభిప్రా యపడుతున్నాయి. వచ్చే ఎన్నికల్లో టీడీపీ-జనసేన విజయం ఖాయమని ఇరు పార్టీలు నాయకులు ధీమా వ్యక్తంచేస్తున్నారు. యువగళం పాదయాత్ర విజయోత్సవ సభలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్ ప్రసంగాలు కేడర్‌లో ఉత్తేజాన్ని,ఉత్సాహం నింపాయి. ప్రముఖ సినీనటుడు, బాలకృష్ణ ప్రసంగం మాత్రం కార్యకర్తలను కాస్త నిరుత్సాహపరిచిందని టీడీపీ నాయకులు వ్యాఖ్యానించారు.

## 13వ వార్డులో ముగిసిన ఎంపి ఎంవివి పాదయాత్ర

విశాఖపట్నం, డిసెంబర్ 24, ప్రభాతవార్త

విశాఖ తూర్పు నియోజకవర్గంలో విశాఖ పార్లమెంట్ సభ్యులు వైసీపీ తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ పాదయాత్రకు ప్రజలు ప్రతి అడుగుకు హారతులు పడుతు న్నారు. పూలమాలతో పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలుకుతున్నారు. 6వ రోజు ఆదివారం విశాఖ ఆరి లోవ , ఏఎస్‌ఆర్ నగర్ సాయి నగర్, శివశంకర్‌నగర్, శివాజీనగర్ 1 భగత్ సింగ్ నగర్, ప్రగతి నగర్, జై భీమ్‌నగర్, ఎత్తేన కొండ ప్రాంతాలకు సైతం పాదయాత్రలకు సైతం పాదయాత్రకు ఎంవివి సత్యనారాయణ గడపగడపకు వెళ్లి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విశాఖ స్థానిక జీవీఎంసీ 13వ వార్డు కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణతో కలిసి ఆదివారం 6వ రోజు 8కిలోమీటర్లు పాదయాత్ర కొనసాగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తూర్పు నియోజకవర్గం 6రోజుల నుంచి చేస్తున్న పాదయాత్రకు ప్రజలు నీరాజనాలు పలుకుతున్నారని అన్నారు. ప్రతి రోజు ఉదయం 7గంటలకు మొదలుకొని సాయంత్రం వరకు నిర్వహించిన 6వ రోజు 13వ వార్డుకు గాను చివరి రోజు పాదయాత్రలో భాగంగా ప్రజలు దారి పొడుగునా ప్రజలు నీరాజనాలు పలుకుతున్నారన్నారు. బడుగు బలహీన వర్గాలకు ఇచ్చిన భరోసానే ఎన్నికల మేనిఫెస్టోగా పెట్టిన సీఎం జగన్ మేనిఫెస్టో లో 100శాతం హామీలు పూర్తి చేశారని అన్నారు. వైయస్ జగన్మోహన్‌రెడ్డి పాలనలో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారన్నారు. గడపగడపకు వెళితే అందరూ ధైర్యంగా జగన్ మాకు అన్నీ ఇచ్చారు. మరల జగన్ రావాని అంటున్నారు కోరుతున్నారని అన్నారు. రానున్న కాలంలో ఏపీ ముఖ్యమంత్రి గా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మనం గెలిపించుకునే విధంగా తూర్పు నియోజకవర్గంలోని అభివృద్ధి కొరకు నిత్యం అహర్నిశలు పాటుపడతానని 2024 ఎన్నికలలో తమను ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని పేర్కొన్నారు. నియోజకవర్గం పరిశీలకులు మొల్లి అప్పారావు 20వ వార్డు కార్పొరేటర్ ముర్వల లక్ష్మి సురేష్, 22వ వార్డు వైసీపీ ఇన్చార్జి పీతల గోవింద్, చొక్కర శేఖరరావు, సాగరిక వరలక్ష్మీ, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు చైర్మన్లు వివిధ అనుబంధ సంఘాలనేతలు, పార్టీ శ్రేణులు మహిళలు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న నృత్యపోటీలు

జగదాంబ, డిసెంబర్ 24, ప్రభాతవార్త




నగరంలోని అల్లూరి విజ్ఞాన కేంద్రంలో మిరాకిల్ మ్యూజిక్ క్లబ్ వ్యవస్థాపకులు మహమ్మద్ షకీల్ ఆధ్వర్యంలో టాలెంట్ అవార్డుల పేరిట నృత్య పోటీలు నిర్వహించి విజేతలకు టాలెంట్ అవార్డ్సును అం దచేసారు. పోటీల్లో కాకినాడ, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తదితర జిల్లాల నుంచి పోటీదారులు పాల్గొన్నారు. ముఖ్య అతిధిగా ప్రముఖ నృత్యకళాకారులు నటరాజ పరమేశ్వరన్ హాజరై మాట్లాడుతూ దేశ సంస్కృతిలో భాగమైన కళలకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. కళలో ప్రావీణ్యత సంపాదించి ఉత్తమ కళాకారులుగా అవార్డులు సాధించాలన్నారు.గత 30 సంవత్సరాలకు పైగా మహావిశాఖలో ఆధ్యాత్మికంగా ఆలయాలకు, ఆధ్యాత్మిక సంస్థలకు ఉత్తమ సేవలందిస్తు న్న ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవిరాజశేఖర్‌ను అతిధుల సమక్షంలో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఎండి తాజ్, పార్థసారథి,చింతాప్రభాకరరావు మహమ్మద్ షకీల్, కళాభిమానులు, వివిధ నృత్య సంస్థల నాట్యగురువులు పోటీదారులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఖారవేల ఎడ్యుకేషనల్ కల్చరల్ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం

విశాఖపట్నం, డిసెంబర్ 24, ప్రభాతవార్త

గోపాలపట్నంలోని కుమారి కళ్యాణ మండపంలో ఆదివారం ఖారవేల ఎడ్యుకేషన్‌ల్ కల్చరల్ అండ్ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ (వైజాగ్ సిటీ కళింగ కమ్యూనిటి) జనరల్ బాడీమీటింగ్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గం నియామకానికి ఏకగ్రీవ తీర్మానం చేశారు. కార్యక్రమంలో రిటైర్డ్ జడ్జి దుప్పల వాసుదేవరావు , రిటైర్డ్ జడ్జ్ సింగూరు మోహన్‌రావు, రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ ఆరంగి జగదీష్, ప్రముఖ వ్యాపారవేత్త యాగళ్ల వివేక్, విశాఖ మాజీ ప్రెసిడెంట్,ఖారవేల ఎడ్యుకేషనల్ కల్చరల్ అండ్ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ హనుమంతు ప్రసన్న కుమార్, విశాఖ మాజీ ప్రెసిడెంట్ ఖారవేల ఎడ్యుకేషనల్ కల్చరల్ అండ్ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పేడాడ కృష్ణారావు ఫోన్ ద్వారా తమ మద్దతు తెలిపారు. రిటైర్డ్ డిఎస్పి దుప్పల రాజేశ్వరరావు, రిటైర్డ్ డిఎస్పి సువ్వారి భూషణం నాయుడు , ఏ ఎస్ పి అన్యపు పురుషోత్తం , చైల్డ్ రైట్స్ కమిషన్ మెంబర్ గుండు సీతారాం , సీఐ సంపత్‌రావు విద్యాసాగర్, కూన దుర్గాప్రసాద్, సిఐ వావిలాపల్లి, ఎర్రం నాయుడు , టిడిపి నాయకులు సనపల వరప్రసాద్, బమ్మిడి గంగాధర్ కాంగ్రెస్ నాయకులు, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ సనపల రవీంద్ర భారత్, తదితరులు, జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో విచ్చేసిన కళింగ కుటుంబ సభ్యులు పాల్గొని నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శి పొందూరు సూర్యనా రాయణ, జాయింట్ సె క్రటరీ కొండాల చలమయ్య, ప్రగడ వేణు బాబు, యతిరాజుల నాగేశ్వరరావు, కోశాధికారి పెద్దిన బాబురావు కార్యనిర్వాహక కార్యదర్శి పప్పల రామ్మోహన్‌రావు మరికొన్ని రోజుల్లో ప్రాంతాల వారీగా అందిరికీ ప్రాధ్యానమిస్తూ పూర్తి కమిటీని అనౌన్స్ చేయడం జరుగుతుందన్నారు.

## అమెరికా ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తున్న వలసదారులు

7వ పేజీ తరువాయి..

మరణాల సంఖ్య మించిపోయాయని తెలిపారు. ఈ ఏడాది 2023 లో ఈ వలసదార్లు 11 లక్షలు దాటిపోయారని ఆయన చెప్పారు. 2001లో అమెరికాలో వలసదార్లు సంఖ్య 11 లక్షల దాటిందని, మళ్లీ 20 ఏళ్ల తర్వాత ఆ రికార్డును అమెరికా దాటిందన్నారు. ఇటీవల కాలంలో ఇండియా, చైనా వంటి ఆసియా దేశాల నుంచి చదువుకోవానికి అమెరికా వెళ్లే విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందని ఆయన తెలిపారు. 1492లో కొలంబస్ అమెరికాను కనుగొన్నాక ప్రపంచదేశాల నుంఇ వలసలే వలసలని ఆయన చెప్పారు. 1990 చివరినాటి కి ఐటీ విలప్పలవం ఇండియా వంటి అనేక దేశాల నుంచే నిపుణలు వలసలకు మంచి ఊతం వచ్చిందన్నారు. అయితే , అమెరికాలో, వ్యాపార, ఉపాధి అవకాశాలు అధికంగా ఉన్న రాష్ట్రాలకే అంతర్జాతీయ వలసదార్లు ఎక్కువ మంది చేరుకుని స్థిరపడుతున్నారని ఆయన చెప్పారు.

## నగరంలో దేదీప్యమానంగా చర్చిలు



జ్ఞానాపురం , డిసెంబరు 24, ప్రభాతవార్త

క్రీస్తు జన్మించి రెండువేల సంవత్సరాలుగా కరుణామయుడుగాను. దయామయుడుగాను క్రైస్తవులతో ఆరాధించబడుతున్నారు. క్రీస్తు జన్మదినాన్ని ప్రపంచ వ్యాప్తంగా డిసెంబర్ 25వ తేదీన ఘనంగా నిర్వహిస్తుంటారు. విశాఖమహానగరంలో క్రీస్తు జన్మదినాన్ని పురష్కరించుకుని నగరంలోని జగదాంబ జంక్షన్లో గల ట్రినిటి లూథరన్‌చర్చి, అల్లిపురం కల్వరిబాప్టిస్టుచర్చి, ఎవిఎన్ కళాశాల దరిలో గల క్రైస్ట్‌చర్చి, లక్ష్మీటాకీస్ వద్ద గల ఆంధ్రాబాప్టిస్టు, రామ్‌నగర్‌లో గల యెరూషలైమ్ బాప్టిస్టు చర్చి తదితర చర్చిలన్నీ రంగురంగుల దీపాలతో దివ్యంగా అలంకరించారు. ప్రధానంగా జ్ఞానాపురం సెయింట్ పీటర్స్ చర్చిలో ఫాదర్ జాన్ ప్రకాష్, పిపిసి అధ్యక్షులు సీమునురు రాజేష్ నేతృత్వంలో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్టు ఫాదర్ జాన్ ప్రకాష్ తెలిపారు. ఆదివారం అర్థరాత్రి క్రీస్తు జనాన్ని స్మరిస్తూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించనున్నారు. నగరంలో క్రీస్మస్‌కు వారం రోజుల ముందుగానే చర్చిల్లో సందడి నెలకొంది. రోమన్ కేథలిక్ చర్చిలతో పాటు ప్రొటెస్టెంట్స్, బాప్టిస్ట్‌ల చర్చిలు కూడా విద్యుత్ దీపాలతో కళకళలాడుతున్నాయి. అన్ని చర్చిల్లో సోమవారం ఉదయం నుంచి ప్రత్యేక పూజలను నిర్వహించనున్నారు. పోస్టాఫీస్ కొండగుడి మీద ఉదయం 6 గంటలకు, 9 గంటలకు, సాయంత్రం 5 గంటలకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్టు చర్చి నిర్వాహకులు తెలిపారు. క్రైస్తవులకు సుపీరియర్‌గా ఉన్న బిషప్ జ్ఞానాపురంలో తెల్లవారుజాము పూజను నిర్వహించారు. క్రీస్తు జన్మదిన సందేశాన్ని ఆర్చిడయోసిస్ బిషప్ మల్లవరపు ప్రకాష్ లోకానికి అందించారు. లోక జనులు సుఖశాంతులతో , ఆనందమయి జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు. క్రీస్తు నమ్మకంతో భక్తులు ప్రేమానురాగాలతో మెలుగుతూ దేశ అత్యున్నత శిఖర గౌరవాన్ని ఇనుమడించేలా ప్రవర్తించడం ద్వారా దేశ భవిష్యత్‌కు పునాదిలాంటిదన్నారు. ప్రతి ఒక్కరు ప్రేమానురాగాలతో జీవించాలని ఆకాం క్షించారు. జ్ఞానాపురంలో వేలాది మంది క్రైస్తవులు ప్రార్థనలో పాల్గొన్నారు. నగరంలోని నలుమూలల నుంచి క్రైస్తవ భక్తులు సెయింట్‌పీటర్స్ చర్చి మైదానంలో పాల్గొని క్రీస్తును స్తుతించారు. చర్చి పెద్ద ఫాదర్‌గా ఉన్న జాన్ ప్రకాష్ క్రైస్తవులను ఉద్దేశించి క్రీస్తు లోక కళ్యాణం కోసంయేసుక్రీస్తు తన ప్రాణాన్ని ఫణంగా పెట్టినట్టు తెలిపారు. లోకకళ్యాణార్ధం కీస్తు జననం జరిగినట్టు జాన్ ప్రకాష్ తెలిపారు. గత వారం రోజులుగా జ్ఞానాపురంలో తెల్లవారుజామున క్రీస్తు ఆలాపనలు నిర్వహించారు. స్థానిక చర్చిలతో పాటు గ్రోటంను అందంగా తీర్చిదిద్దినట్టు పిపిసి అధ్యక్షులు రాజేష్ తెలిపారు. క్రైస్తవ భక్తులు రక్షణగిరి పర్వతంపై ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించేందుకు అనుకూలంగా ఏర్పాట్లు చేసినట్టు ఆయన తెలిపారు. అర్థరాత్రి క్రీస్తు జననాన్ని పురష్కరించుకుని వేలాది మంది కేక్‌లు కట్ చేసుకుని శుబాకాంక్షలు చెప్పుకున్నారు. క్రీస్తు జననాన్ని పురస్కరించుకుని బాణాసంచాను భారీ స్థాయిలో నగరంలో వెలిగించి సంతోష సంబరాలు నిర్వహించారు.

## క్రెడాయ్ ఎక్స్పోలో క్లీన్ టాయ్‌లెట్ క్యాంపెయిన్

జగదాంబ,డిసెంబర్ 24,ప్రభాతవార్త



గత రెండు రోజుల నుంచి ఎంవిపి కాలనీ గాదిరాజు ప్యాలెస్‌లో ఏర్పాటు చేసిన క్రెడాయ్ ఎక్స్పోలో ఆదివారం జివిఎంసి కమిషనర్ సిఎం సాయికాంత్ వర్మ ఆదేశాల మేరకు ప్రజారోగ్యం, పారిశుధ్యం మెరు గుదల కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. స్వచ్ఛ భారత్ మిషన్ ప్రారంబించిన క్లీన్ టాయిలెట్ క్యాంపెయిన్‌లో భాగంగా జివిఎంసి, క్రెడాయ్ వైజాగ్‌తో కలిసి 23,24,25 తేదీల్లో 'టాయ్‌లెట్, శానిటేషన్ ఎక్స్పో'ని గాదిరాజు ప్యాలెస్‌లో నిర్వహిస్తుంది.దీనిలో భాగంగా ఆదివారం జివిఎంసి అదనపు కమిషనర్ డా.విఎస్‌రావు , జివిఎంసి ఛీఫ్ ఇంజనీర్ రవికృష్ణంరాజు ఎక్స్పోను సందర్శించారు. ఈ ఎక్స్పోలో ఆవిష్కరణలు, పబ్లిక్ టాయిలెట్ డిజైన్‌లు, ప్రజారోగ్యం, భద్రత, పరిశుభ్రతను ప్రోత్సహించే ఉత్పత్తులను ప్రదర్శించారు. ముంబై, చెన్నై, ఢిల్లీ, హైదరాబాద్, విజయనగరం నుండి డిజైనర్ మరియు ఆవిష్కరణలు ఎక్స్పోలో తమ పనితనాన్ని ప్రదర్శించారు. ముంబైలోని మ్యాడ్ (ఇ), హెచ్‌ఎల్‌ఎల్ లైఫ్‌కేర్, వాట్సాన్,రోసారి, నేచర్సాని అర్బన్ లూ ఫౌండేషన్ , ఆయుష ప్యాడ్స్ వంటివిజయవంతమైన ఇన్నోవేటర్‌లు ఎక్స్పోలో పాల్గొన్నారు. ఈ ఈవెంట్‌ను నగర నాయకులు, డెవలపర్‌లు, కన్సల్టెంట్‌లు, ప్రజారోగ్యం, పారిశుధ్యం రంగ ఔత్సాహికులు ఎంతో అభినందిస్తున్నారని అదనపు కమిషనర్ చీఫ్ ఇంజనీర్ తెలిపారు.ఎకో వైజాగ్ యొక్క 5 ముఖ్య అంశాలను 'అడాప్ ఎ పార్క్' అంకురార్పణ, టెర్రస్ గార్డెనింగ్, హోంకంపోస్టింగ్, జివిఎంసి ద్వారా పునర్నిర్మించిన పార్కులు, పొరుగు పార్కుల కోసం డిజైన్లు , వ్యయ అంచనాలు, ఇకో-వైజాగ్ ప్రణాళికలతో సహా వివిధ అంశాలను కమిషనర్ వివరిస్తారని అదనపు కమిషనర్ తెలిపారు.

# వెలమ వనసమారాధన

## ప్రతిభ కనపరిచిన వారికి ఘన సత్కారం



విశాఖసిటీ డిసెంబర్ 24, ప్రభాతవార్త

కుల సంఘాలు అంటే ఏడాదికి ఒకసారి అందరూ కలసి భోజనం చేయడం కాదని ఆ కులంలో అభివృద్ధి కోసం కొన్ని నిర్ణయాలు తీసుకోవాలని తరువాత ఏడాదిలో తిరిగి అందరూ కలసినప్పుడు ఎంతవరకూ నెరవేర్చామో చర్చించుకోవాలని మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. ఆదివారం మధురవాడలో గల శిల్పారామంలో వెలమ వనసమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నాని మాట్లాడారు ముందుగా ఆయన ఎమ్మెల్సీ వరుదుకళ్యాణి, గండిబాబ్జితోపాటు వెలమ సంఘం నాయకులు కలసి జ్యోతి ప్రజ్వోలన చేసారు. అనంతరం అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ తన40 సంత్సరాల రాజకీయ జీవితం ప్రారంభంకాకముందు తాను కూడా వెలమ సంఘం కోసం పాటుపడ్డానని చెప్పారు. అందరికీ కులాలు ఉంటాయని ప్రతీ కులంవారు సంఘాలు పెడతారని అందులో సరైన నిర్ణయాలు తీసుకొని కులం,అందులో యువత అభివృద్ధికి పాటు పడాలని సూచించారు. ఉత్తరాంధ్ర కు మహానాయకుడు కింజరపు ఎర్రంనాయుడు వెలమ కులానికి ఎంతో సేవ చేసారని మారు మూల గ్రామంలో జన్మించిన తన స్వంత చరిష్మాతో ఢిల్లీలో తన ప్రతిభ చూపించారని తెలిపారు. రామోహన్‌నాయుడు కూడా తండ్రికి తగ్గా కుమారుడిగా తన వాక్ఛాతుర్యాం తో ఢిల్లీలో తన ప్రతిభ చూపుతున్నారని ఆయన చెప్పారు. తమ కులంలో ఎంతో మంది ధైర్యసాహసాలు ప్రదర్శించారని అటువంటి వ్యక్తులను మనం మరవకూడదని ఆయన తెలిపారు. నేటి యువత కోసం సంఘం ఒక మంచి నిర్ణయం తీసుకొని వారికి ఏవిధంగా ప్రోత్సహించాలో ఆలోచనచేయ్యాలని సూచించారు. వారికి కావలసిన ట్రైనింగ్ సెంటర్స్ ఏర్పాటు చేసి వారికి కావలసిన శిక్షణ అందించితే వారు మంచి ఉద్యోగాలలో స్థిరపడి వారు కూడా తమ కులానికి ఏదైనా చేయ్యాలని నిర్ణయించుకుంటారని తెలిపారు. ప్రతిభ కనపరిచిన వారికి శాలువాకప్పి పుష్పగుచ్ఛం అందించి బొబ్బిలి వీణ అందజేశారు. లాన్ టెన్నిస్ క్రీడలో పాఠశాలలెవల్‌లో గోల్డ్‌మెడల్‌లు సాధించి, నేషనల్ లో కూడా ప్రతిభకనపరచిన రంధి హాసినీకి శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట మాజీ పేట మాజీ ఎమ్మెల్యే బొగ్గరమణ మూర్తి శాలువాకప్పి పుష్పగుచ్ఛం అందించి బొబ్బిలి వీణ జ్ఞాపిక అందించారు. సంఘం గౌరవ అధ్యక్షులు బండారు అనిల్‌కుమార్, కరణం రామ్మోహన్‌నాయుడు. అధ్యక్షులు చలుమూరి నాయుడు బాబు, ప్రధాన కార్యదర్శి దొగ్గ దుర్గాప్రసాద్, కోశాధికారి సింపురపు గౌరిశంకర్, యువత అధ్యక్షులు దొగ్గ గణేష్‌నాయుడు, ఉపాధ్యక్షులు సూరెడ్డి సత్యనారాయణ, గుల్లిపల్లి తిరుపతినాయుడు, రంధి నాయుడు, కాళ్ళ రమణమూర్తి, తురుపాడ రామకృష్ణ, పెద్దింటి గోపి తదితరులు పాల్గొన్నారు.

# జగన్‌రెడ్డికి లోకేష్‌ను చూస్తే భయం

## నారా లోకేష్ పాదయాత్ర ముగింపు : బుద్ధ నాగజగదీష్

అనకాపల్లి, డిసెంబర్ 24, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర ముగింపు సభకు 5లక్షల పైబడి సంఖ్యలో ప్రజలు పాల్గొనడంతో తాడేపల్లి పిల్లికి భయం పట్టుకుందని జగన్ రెడ్డికి బానిసగా పనిచేస్తున్న సిఐడి అధికారులతో లోకేష్‌ను అక్రమంగా అరెస్టు చేయడానికి ప్రయత్నాలను హైకోర్టు సిఐడికి బ్రేకులు వేసిందని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగజగదీష్ సిఐడి చర్యలపై విరుకుపడ్డారు. సోషల్ మీడియాలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్టులు పెట్టిన వారిపై ఎటువంటి చర్యలు తీసుకోకూడదని అరెస్టులు చేయొద్దని సుప్రీంకోర్టు చెప్పినప్పటికి కూడా జగన్‌రెడ్డి ఆదేశాలతో ఎన్నారై యాష్‌ను లుక్ యట్ నోటీసులు ఇచ్చి శాంషాబాద్ విమానాశ్రయంలో అక్రమంగా అరెస్టు చేసి గుంటూరుకు తరలించడంపై కోర్టు మొట్టికాయలు వేసిందని 41నోటీస్ ఇచ్చి విచారణ చేయాలని ఆదేశాలతో విడుదల చేశారని గతంలో హైకోర్టు జడ్జిలు పై సోషల్ మీడియా లో పత్రిక్లో విమర్శలు చేసిన వారిపై కేసులు నమోదు చేయాలని చెప్పినప్పటికి ఇంతవరకు ముఖ్యమైన వారిని రాష్ట్రంలోనే తిరుగుతున్న పట్టించుకోలేని సిఐడి అధికారులు ప్రతి చిన్నదానికి కేసులు పెట్టడం వేధించడం పరిపాటైమోయిందని అన్నారు. అవినీతి కేసుల్లో 16నెలలు జైలు జీవితం గడిపిన జగన్‌రెడ్డి ప్రత్యర్థులను నావలే జైల్లో ఉంచాలని కక్షపూరితంగా చంద్రబాబు నాయుడు పై తెలుగుదేశం పార్టీ నాయకులు పైన అక్రమ కేసులు పెట్టి జైల్లో ఉంచుతున్నారని రాజ్యాంగబద్ధంగా ప్రజాస్వామ్యంగా ప్రతిపక్షాలను ఎదుర్కోలేక ఓటమి భయంతో అరాచక పాలన సాగిస్తున్నారని ఈ ప్రభుత్వాన్ని గద్దెదించడానికి ఇప్పటికే ప్రజలు ఒక నిర్ణయానికి వచ్చారని ఈ ప్రభుత్వం పై ప్రభుత్వ ఉద్యోగులు ఇప్పటికే ఉద్యమ బాట పట్టారని ఇక సాగనంపడమే తరువాయని జోష్యం చెప్పారు ఎన్నికల్లో ఎవి పార్టీ లు కలిసి వచ్చిన మాకు భయం లేదని చెప్పిన వైసీపీ నాయకులు తెలుగుదేశం పార్టీ జనసేన కూటమి చూసి భయపడుతున్నారని ఎన్నికల్లో పోటీ చేయడానికి విముఖతను చూపుతున్నారని అధికార పార్టీకి కొమ్ముకాస్తున్న అధికారులు ప్రతిపక్షంలో ఉన్న వాళ్ళు హెచ్చరించడం సర్వసాధారణమని ఇలాంటి హెచ్చరికలకే తాడేపల్లి ప్యాలెస్ ఆదేశాలతో సిఐడి అధికారులు లోకేష్ ఆదేశాలతో సిఐడి అధికారులు లోకేష్ ను అరెస్టు చేయాలని పాప ఉబలాటం పడుతున్నారని నారా లోకేష్ నాయకత్వాన్ని తాడేపల్లి ప్యాలెస్ గుర్తించిందని ఇప్పుడు లోకేష్ టార్గెట్ ను చేసిన అతన్ని ఎలాగైనా జైల్లో పెట్టాలని చూస్తున్న దానిపై తెలుగుదేశం పార్టీ పోరాటాలను ఉధృతం చేస్తుందని ఆ నియంతకు బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయన్నారు. విలేకరుల సమావేశంలో పార్లమెంట్ టీసీ సెల్ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు జిల్లా టీసీ సెల్ అధ్యక్షులు గుర్రం నూకరాజు జిల్లా టీసీ సెల్ ప్రధాన కార్యదర్శి రేసుపూడి రమణ జిల్లా సెల్ ప్రధాన కార్యదర్శి రేసుపూడి రమణ జిల్లా టీసీ సెల్ అధికార ప్రతినిధి విల్లూరి రమణబాబు తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్యానికి పూర్వం నుంచి విశాఖలో విద్యాకాంతులు

## 29న విటి హైస్కూల్ సూపర్ ప్లాటినం వేడుకలు -30న పూర్వవిద్యార్థుల సమ్మేళనం



విశాఖపట్నం, డిసెంబర్ 24, ప్రభాతవార్త

భారతదేశానికి స్వాతంత్ర్యం రాకముందు నుంచి విశాఖలో విద్య కాంతులను నిపుంతూ తన ప్రస్తానాన్ని ఆరంభించిన వి టి స్కూల్ తన 77వ వసంతాల సంబరాలను ఈనెల 29వ తేదీన నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ పి ఎస్ రావు తెలిపారు. ఆదివారం నిత్యపేటలో ని పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. విశాఖలోని పాతనగరం వేదికగా 1946లో ప్రారంభించిన వి టి స్కూల్ గడిచిన 77సంవత్సరాలుగా వేలాది విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్ది సమాజానికి అందించిందన్నారు. తమ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు నేడు ప్రపంచ వ్యాప్తంగా వివిధ వృత్తుల్లో ఉన్నత స్థానాలలోస్థిర పడటం తమకు ఆనందమైన సంతోషాన్ని ఇస్తోందన్నారు. ఈసందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పి రమణరావు మాట్లాడుతూ పాఠశాల వార్షికోత్సవాలలో భాగంగా ఈనెల 29న విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనతో మెగా జుబ్లీ వేడుకలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. అదేవిధంగా ఈనెల 30వ తేదీన సమ్మేళనం పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నామని పలువురు హాజరవుతున్నారు. కార్యక్రమానికి ది హిందూ దినపత్రిక బ్యూరో చీఫ్ సుమిత్ భట్టాచార్య, ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ టి భవాని ప్రసాద్ లు అతిథులుగా హాజరవుతారన్నారు. వీరితోపాటు తమ పాఠశాల పూర్వ విద్యార్థులైనారు. ఈసమావేశంలో పి లక్ష్మీ, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కోవిడ్-19 నేర్పిన కార్పొరేట్ పాఠశాలపై గ్రంథం

విశాఖపట్నం, డిసెంబర్ 24, ప్రభాతవార్త



కోవిడ్ 19 మహమ్మారి నేపథ్యంలో ప్రపంచ వ్యాప్తంగా వివిధ రంగాలలో వచ్చిన మార్పులు సంక్షోభం నేర్పిన పాఠాలపై గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం సివిల్ ఇంజనీరింగ్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ తరణ్ దొల్లా రచించిన గ్రంధాన్ని ఆదివారం జరిగిన కార్యక్రమంలో గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ నాగేంద్రప్రసాద్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా గ్రంధ రచియిత డాక్టర్ తరుణ్ మాట్లాడుతూ కోవిడ్ 19 నేపథ్యంలో ప్రపంచ దేశాలలో ప్రభుత్వ ప్రైవేటు రంగ సంస్థలు కలిసి పనిచేసిన విధానం ఫలితాలు వైద్య ఆరోగ్య సదుపాయాలు రవాణా కమ్యూనికేషన్ రంగాలు ఏ విధంగా ప్రభావితం అయింది వివరిస్తూ భవిష్యత్తులో వ్యూహాత్మకంగా ఎలా వ్యవహరించాలో సూచించినట్లు తెలిపారు. కాగా ఈ గ్రంధాన్ని ప్రఖ్యాత ప్రచురణ సంస్థ స్ప్రింగర్ నేచర్ ప్రచురించింది. గీతం సివిల్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి డాక్టర్ డి ముకుంద్ తదితరులు గ్రంధావిష్కరణ కార్యక్రమంలో పాల్గొని రచయితను అభినందించారు.

# శ్రీలతకు సెంచూరియన్ డాక్టరేట్

విశాఖపట్నం, డిసెంబర్ 24, ప్రభాతవార్త



సెంచూరియన్ యూనివర్సిటీ ఇంజనీరింగ్ ఈసీఈ విభాగ పరిశోధక విద్యార్థిని శ్రీలత గుండపనేనికి ఆ యూనివర్సిటీ డాక్టరేట్ లభించింది. ఈమేరకు జరిగిన సెంచూరియన్ ఛాన్సలర్ ఆచార్య జిఎస్ఎన్ రాజు చేతుల మీదుగా పిహెచ్ డి పట్టాను ఆమె అందుకున్నారు. ఈకార్యక్రమంలో ఆ యూనివర్సిటీ అధ్యక్షులు ఆచార్య ముక్తి కాంత మిశ్రా ఉపాధ్యక్షులు ఆచార్య డి ఎన్ రావు, ఎల్ టి ఐ మైండ్ ట్రీ చీఫ్ సస్టైనబులిటీ ఆఫీసర్ పనీష్‌రావు, సెంచూరియన్ వీసీ ఆచార్య పీకే మొహంతి, రిజిస్ట్రార్ డాక్టర్ పి పల్లవి తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో రాష్ట్రీయ వయో శ్రీయోజన పథకం

## దివ్యాంగుల ఉపకరణాల పంపిణీ దరఖాస్తుల స్వీకరణ ముగింపు : రాజ్యసభ సభ్యులు జివిఎల్

విశాఖపట్నం, డిసెంబర్ 24, ప్రభాతవార్త



త్వరలో రాష్ట్రీయ వయో శ్రీయోజన పథకం రాజ్యసభ సభ్యులు జివిఎల్ నరసింహారావు దివ్యాంగుల ఉపకరణాల పంపిణీ దరఖాస్తుల స్వీకరణ ముగింపు కార్యక్రమం భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో లాసెన్సుబే కాలనీలో జరిగినది ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎంపీ జీవీఎల్ ప్రసంగిస్తూ ప్రధాని సందేశానుసారము అడిప్ స్కీము ద్వారా ఇప్పటివరకు 13గుర్తింపు శిబిరాలు నిర్వహించామని రెండు వేలకు పైగా లబ్ధిదారులను గుర్తించామని జనవరి నెల లోపల ఉపకరణాలు అందజేస్తామని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాన్ని జనవరి నెలలో ప్రారంభిస్తామని ఈ పథకంలో 60సంవత్సరాలుకు పైబడిన వృద్ధులకు కావలసిన ఊతకర్రలు, కళ్ళజోళ్ళు వీల్ చైర్లు పళ్ళు ఊడిపోయిన వారికి కొత్తవి బిగించడం ఈ పథకంలో ముఖ్యాంశములని అన్నారు. విశాఖజిల్లాలోని సీనియర్ సిటిజన్స్ అందరూ ఉపయోగించుకోవాలని కోరారు గత 13గుర్తింపు శిబిరాలలో సహాయ సహకారములు అందించిన జిల్లా అధికారుయంత్రాంగంనకు పేరుపేరునా ధన్యవాదములు తెలిపారు. ప్రధాని మోడీ ఈ ఆర్థిక సంవత్సరాలోపు 50లక్షల మంది దివ్యాంగులకు ఉపకరణములు అందజేస్తారని అన్నారు.జరిగిన 13గుర్తింపు శిబిరాలలో సుమారు మూడు కోట్ల రూపాయలకు పైగా విలువగల ఉపకరణములు లబ్ధిదారులకు రమోదు చేసుకున్నామని అన్నారు. ఈకార్యక్రమంలో బిజెపీ అధ్యక్షులు ఎం రవీంద్రరెడ్డి, ఈ కార్యక్రమం లో నగర బిజెపి అధ్యక్షులు ఎం రవీంద్రారెడ్డి ఈకార్యక్రమం కోఆర్డినేటర్ రూపాకుల రవికుమార్, వయోవృద్ధుల దివ్యాంగుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జే మాధవి అలియ్కో శ్వేత జీవీఎంసీ జోన్ 3ఏపి డి దుర్గాప్రసాద్, అమిమ్కో ప్రతినిధులు సౌమ్య రాజన్ నిఖిల్ బిజెపీ నేతలు దానేష్ దాము యాదవ్ వంశీ యాదవ్ అధిక సంఖ్యలో దివ్యాంగులు పాల్గొన్నారు.

# దక్షిణ మండల టెన్నిస్ పోటీలకు గీతం జట్టు

విశాఖపట్నం, డిసెంబర్ 24, ప్రభాతవార్త



అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ (ఎఐయు) ఆధ్వర్యంలో డిసెంబర్ 27నుంచి 30వ తేదీ వరకు మచిలీపట్నంలోని కృష్ణా విశ్వవిద్యాలయంలో జరగనున్న దక్షిణాధి రాష్ట్రాల విశ్వవిద్యాలయాల పురుషుల (సౌత్ జోన్) టెన్నిస్ పోటీలకు గీతం డీమ్డ్ విశ్వ విద్యాలయం జట్టును ఎంపిక చేసినట్లు క్రీడా విభాగం డైరెక్టర్ డాక్టర్ యు విజయకుమార్ తెలిపారు. జట్టు మేనేజర్‌గా గీతం క్రీడా విభాగం డిప్యూట ఈడైరెక్టర్ ఎస్ శ్రీనివాస్ వ్యవహరిస్తారని పేర్కొన్నారు. గీతం జట్టును కెప్టెన్ గా వి గౌతమ్ వ్యవహరిస్తారని సభ్యులుగా పి బి శ్రీకార్తిక్, ఎన్ కుసాల్‌వర్మ, కె శ్రీరంగ రిషిత్, కె నాగసాయి వెంకట రోహిత్ ఎంపికయ్యారని తెలిపారు. 27వ తేదీన మొదటి పోటీ హైదరాబాద్ ఉస్మానియా విశ్వవిద్యాలయం జట్టుతో గీతం జట్టు తలపడనున్నది అని తెలిపారు.

# శ్రీ ఆంజనేయస్వామివారి దేవస్థానంలో హనుమత్ వ్రతం

విశాఖపట్నం, డిసెంబర్ 24, ప్రభాతవార్త



శ్రీ ఆంజనేయస్వామి వారి దేవస్థానం మెయిన్ రోడ్డులో వేంచేసిన దేవాలయంలో ఆదివారం ఉదయం 6గంటలకు హనుమత వ్రతం నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీ స్వామివారికి ప్రత్యేకపూజలైన పంచామృతాభిషేకం తమలపాకుతో సహస్రనామర్చాన అనంతరం సింధూరార్చన పూజలు అత్యంత వైభవంగా జరిగాయి అనంతరం భక్తులకు ఉచిత ప్రసాదం వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ హనుమత్ వత్ర సందర్భంగా దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వాసుపల్లి గణేష్‌కుమార్, ఆలయానికి విచ్చేసి విశేష పూజలునిర్వహించారు. సాయంత్రం 7గంటలకు నీరాజన నక్షత్రహారతుని జరుగును ఆలయ చైర్మన్ వద్దాది దిలీప్‌కుమార్, ధర్మకర్తల మండలి సభ్యులు ఆడపా శివ, బత్తుల రాము, గుర్తి రత్నం, యలమంచిలి సంతోష్‌కుమార్, పొన్నాడ శారద, బోను కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారుల హక్కులపై అవగాహన పెంచాలి

## -రాష్ట్ర వినియోగదారుల కమిషన్ మెంబర్ సీహెచ్ సూర్యభాస్కరం

విశాఖపట్నం, డిసెంబర్ 24, ప్రభాతవార్త

వినియోగదారుల హక్కుల గురించి అవగాహన కల్పించి వారిలో చైతన్యం తీసుకురావల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని రాష్ట్ర వినియోగదారుల కమిషన్ మెంబర్ సీహెచ్ వి సూర్యభాస్కరం తెలిపారు. ఆదివారం సాయంత్రం జిల్లా ఆహార సరఫరాల శాఖ ఆధ్వర్యంలో జాతీయ వినియోగదారుల దినోత్సవం ఆర్ కె బీచ్ కాళీమాత గుడి వద్ద ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన రాష్ట్ర వినియోగదారుల కమిషన్ మెంబర్ సీహెచ్ వి సూర్యభాస్కరం తెలిపారు ఆదివారం సాయంత్రం జిల్లా ఆహార సరఫరాల శాఖ ఆధ్వర్యంలో జాతీయ వినియోగదారుల దినోత్సవం ఆర్‌కెబీచ్ కాళీమాత గుడివద్ద ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన రాష్ట్ర వినియోగదారుల కమిషన్ మెంబర్ సిహెచ్ వి సూర్య భాస్కరం జిల్లా వినియోగదారుల కమిషన్ మెంబర్ సీహెచ్ సూర్యభాస్కరం మాట్లాడుతూ వినియోగదారుల హక్కుల బాధ్యతలపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని తెలిపారు వినియోగదారుల హక్కులను కాపాడేందుకు ప్రభుత్వం వినియోగదారుల కమిషన్‌ను జిల్లా రాష్ట్ర స్థాయిలో ఏర్పాటుచేసిందని ఆమె తెలిపారు. జిల్లా వినియోగదారుల కమిషన్ ప్రెసిడెంట్ జి తనుజారెడ్డి మాట్లాడుతూ మనం కొనుగోలు చేసిన వస్తువు సరిగా లేకపోయినా నాణ్యత లోపించిన వినియోగదారుల కమిషన్ నందు ఫిర్యాదు చేయవచ్చునని అందుకుగాను పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఆమె తెలిపారు. బిల్డర్లు ఇండ్లు సరిగా నిర్మించికపోయినా సమయానికి అందించకపోయినా కూడా ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు. వినియోగదారులు హక్కులకు సంబందించిన కేసులను మూడు నెలలలో వ్యవధి లో పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. జిల్లా వినియోగదారుల కమిషన్ ప్రెసిడెంట్ జి వెంకటేశ్వరి వస్తులోపం సేవాలోపం జరిగినప్పుడు నష్టపరిహారం పొందేహక్కు ప్రతి వినియోగదారుడుకి కలదన్నారు. మనిషి పుట్టిన దగ్గర నుంచి చనిపోయెవరకు ప్రతి పనిలోను సేవలు పొందుతున్నాడని వినియోగదారులలో ప్రశ్నించే తత్వం రానాలన్నారు. ముందుగా తూనికలు కొలతలు శాఖ జిల్లా ఫుడ్ సేఫ్టీ, శాఖ, జిల్లా డ్రగ్ కంట్రోల్ బిఐఎస్, ఐఒసి, సివిల్ సప్లయి శాఖలు, ఏర్పాటు చేసిన స్టాల్స్ సందర్శించారు. ఐ ఓ సి సంస్థ వారి శాఖా పరంగా అదిస్తున్న సేవలపై వినియోగదారులకు అవగాహన కల్పించారు. కార్యక్రమం అనంతరం వినియోగదారుల హక్కులపై నిర్వహించిన క్విజ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈకార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లయి అధికారి సూర్యప్రకాష్‌రావు, తూనికలు కొలతలు శాఖ జిల్లా ఫుడ్ స్టేఫ్టీ జిల్లా డ్రగ్ కంట్రోల్ బిఐఎస్ అధికారులు పాల్గొన్నారు.సివిల్ సప్లయి అధికారులు, వినియోగదారుల సంఘం ప్రతినిధులు ప్రజలు పాల్గొన్నారు.

# జీవీయంసీ 69వ వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

గాజువాక డిసెంబర్24,ప్రభాతవార్త



జీవీయంసీ 69వ వార్డులో గ్రామ కమిటీ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వార్డు కార్పోరేటర్ కాకి గోవిందరెడ్డి పాల్గొని మాట్లాడుతూ తుంగ్లాం ఈనాడు ఆఫీసు నుంచి ఆంజినేయస్వామి ఆలయం వరకు రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేసామని తెలిపారు. జీవీయంసీ నిధులతో ఈ కార్యక్రమానికి శ్రీ కారం చుట్టామని తెలిపారు. వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేసి మోడల్ వార్డుగా తీర్చుదిద్దుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# బ్రెయిన్ డెడ్ మహిళ అవయవాలు దానం

## మరణించిన మరో ఆరుగురికి నూతన జీవితం అందించిన మహిళ

ఆరిలోవ, డిసెంబర్ 24, ప్రభాతవార్త

ప్రమాదవశాత్తు జరిగిన రోడ్డు ప్రమాదంలో బ్రెయిన్ డెడ్ అయిన మహిళ కుటుంబ సభ్యులు ఆమె అవయవాలను దానం చేసి మరో ఆరుగురి జీవితాల్లో కొత్త వెలుగులను నింపారు. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. అనకాపల్లి జిల్లా గవరపాలెంకు చెందిన వి. పూర్ణ కుమారి (53) తన కుమారిడితో ఈ నెల 21న బైక్ మీద వైజాగ్ వస్తున్న సమయంలో విశాఖ పోర్ట్ ప్లై ఓవర్‌పై ద్విచక్ర వాహనం ప్రమాదవశాత్తు జారి పడటం జరిగింది. ఆమె తలకు తీవ్ర గాయాలు కావడంతో ఆమెను రామ్‌నగర్‌లోని కేర్ ఆసుపత్రికి తరలించారు. తలలో తీవ్రంగా రక్తస్రావం జరగడంతో వైద్య బృందం ఆమెకు సర్జరీ చేశారు. అయినప్పటికీ ఆమె కోలుకోకపోడంతో శనివారం రాత్రి బ్రెయిన్ డెడ్ కేసుగా వైద్యులు బృందం ప్రకటించారు.

### అవయవ దానంకు మంత్రి అమర్నాథ్ ప్రోత్సాహం...

రోడ్డు ప్రమాదం విషయంల తెలుసుకున్న రాష్ట్ర మంత్రి గుడివాడ అమర్నాథ్ మహిళకు అవసరమైన వైద్యాన్ని అందించాలని కేర్ ఆసుపత్రికి చెప్పడం జరిగింది. అయినప్పటికీ ఆమె కోలుకోకపోవడంతో అవయవ దానం చేసే విధంగా కుటుంబ సభ్యులను ప్రోత్సహించడంతోపాటు జీవన్ధాన్ రాష్ట్ర కో ఆర్డినేటర్ డా.కె. రాంబాబుకు ఫోన్ చేసి వివరాలను తెలిపారు. వీలైనంత వేగంగా అవయవ ప్రదాన ప్రక్రియను పూర్తి చేయాలని మంత్రి సూచించారు. మంత్రి సూచనల మేరకు డా.కె.రాంబాబు కేర్ ఆసుపత్రి వైద్య బృందాలతో మాట్లాడి ఆమె శరీరంలో పనిచేసే గుండె, కళ్లు, లివర్, రెండు కిడ్నీలను అవసరమైన రోగులకు తరలించారు. అవయవదానానికి ముందుకొచ్చిన ఆమె కుటుంబ సభ్యులను డా.కె.రాంబాబు అభినందించారు.

# జ్ఞానాపురంలో మదర్ థెరిసా టోర్నమెంట్ ..

## బాలురకు క్రికెట్ ... బిలకలకు త్రోబాల్ ... రెవరెండ్ ఫాదర్ జాన్ ప్రకాష్

జ్ఞానాపురం , డిసెంబరు 24, ప్రభాతవార్త



నగరంలో సెయింట్ మదర్ థెరిసా మెమోరియల్ స్పోర్ట్స్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నారు. ఈ టోర్నమెంట్ బ్రోచర్‌ను జ్ఞానాపురంలో ఆదివారం' విశాఖపట్టణము ఆర్చిడయాసిస్ ఛాన్సలర్ రెవరెండ్ ఫాదర్ జాన్ ప్రకాష్' విడుదల చేశారు. ఈ టోర్నమెంట్‌ను బాలురు, బాలికలకు కూడా నిర్వహిస్తున్నట్టు జాన్ ప్రకాష్ తెలిపారు. ఈ టోర్నమెంట్‌కు విశాఖ మైనారిటీ నాయకులు యాండ్రపు నిఖిలేష్ రాజ్ కుమార్ ఆర్థిక సహాకారం అందిస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈ నెల 24వ తేదీ నుంచి 28 జనవరి 2024 వరకు ఈ టోర్నమెంట్‌ను నిర్వహించనున్నట్టు రాజ్‌కుమార్ తెలిపారు. బాలురు క్రికెట్ పోటీలకు, బాలికలు త్రోబాల్‌లో పాల్గొనవచ్చున్నారు. ఈ పోటీల్లో 22 చర్చిలు, 25 విద్యాసంస్థలకు చెందిన వారితో పాటు రోమన్ కేథలిక్ క్రైస్తవులు లక్షమంది వరకు ఈ పోటీలకు అనుబంధంగా ఉంటారని జాన్ ప్రకాష్ తెలిపారు. ఈ పోటీలను జ్ఞానాపురం సెయింట్ పీటర్స్ చర్చి మైదానంలో నిర్వహించనున్నట్టు ఆయన తెలిపారు. ఈ టోర్నమెంట్ ఇన్‌చార్జిలుగా సిటీ యూత్ డైరక్టర్ శివం విజయ భాస్కర్, రెవరెండ్ ఫాధర్ ప్రభాకర్‌లు వ్యవహారించనున్నట్టు వారు తెలిపారు. ఈ పోటీలకు ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులుగా సిహెచ్ విజయకుమార్, బర్కల ప్రసాద్‌లు వ్యవహారించనున్నట్టు రాజ్‌కుమార్ తెలిపారు.

# ఎన్ఎంసిహెచ్ విద్యార్థుల కలయిక



## -నృత్యాలు, పాటలతో సందడే సందడి

జగదాంబ, డిసెంబర్ 23, ప్రభాతవార్త

ఎన్ఎంసిహెచ్ 1987-'88 బ్యాచ్ పూర్వ విద్యార్థుల అపూర్వకలయిక నగరంలోని ముడసర్లోవ పార్కులో ఘనంఆ జరిగింది. ఈ సందర్భంగా హాజరైన పూర్వవిద్యార్థులు తమ స్నేహితులతో వారి మధుర స్మృతులను తలచుకుని పాలుపంచుకున్నారు. కొంత మంది పాటలు పాడగా, మరికొంతమంది నృత్యాలతో సందడి చేసారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ప్రస్తుతం వివిధ హోదాల్లో ఉద్యోగాలు చేస్తున్నారు. రాయుడు వెంకటరమణ, పలివెల సూర్యప్రకాశ్, జి.సత్య నారాయణ, కండిపిల్లి శ్రీను, సేతిన నరసింహమూర్తి, జి.శ్రీనివాసరెడ్డి, కామరాజు, రాజారెడ్డి, మధు, కెవిఎల్ నరసింహం, బోసిరాంబాబు,అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# 'పుంగనూరు చరిత్ర' పుస్తకావిష్కరణ

## -90ఏళ్ళ రామచంద్రారెడ్డి ఆదర్శనీయులు

జగదాంబ, డిసెంబర్ 24, ప్రభాతవార్త



ఆంధ్రుల చరిత్రలోని అంతర్లీనంగా డాక్టర్ ఎం.రామచంద్రారెడ్డి రాసిన 'పుంగనూరు చరిత్ర నాతో నేను పుస్తకాన్ని ఆదివారం డాబాగార్డెన్స్‌లోగల ఓ హోటల్‌లో ఆవిష్కరించారు. ముఖ్యఅతిథిగా అంబేడ్కర్ యూనివర్సిటీ శ్రీకాకుళం మాజీ విసి ఆచార్య హనుమంతు లజపతిరాయ్ ముఖ్యఅతిధిగా హాజరై విడుదల చేసి తొలికాపీ పుస్తకాన్ని అంతర్మదనం రచయిత డాక్టర్ డి.వి.సూర్యారావుకు అందచేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 90 ఏళ్ళలో కూడా శ్రమించి ఆయన జన్మించిన పుంగనూరు చరిత్రను పుస్తక రూపంలో రాసి విస్తృత పరచడం ఆదర్శనీయమన్నారు. శ్రీశ్రీ నడయాడిన విశాఖలో రామచంద్రారెడ్డితో ఉన్న తత్సంభందం మేరకు ఇక్కడ విడుదల చేయడం జరిగిందన్నారు. చరిత్ర అనేది అన్ని ప్రాంతాలకు అవసరమని, ఒక ప్రాంత చరిత్ర మరొక ప్రాంతానికి తెలియడంవల్ల చర్చ జరుగుతాదన్నారు. దానివల్ల ప్రజల అవగాహనతోపాటు టూరిజం అబివృద్ధి చెందుతుందని వివరించారుఈ సమావేశంలో డాక్టర్ చైతన్యరెడ్డి, ఇ మార్కెటింగ్ హెడ్ సురేష్‌బాబు పాల్గొన్నారు.

# విలువిద్య పోటీల్లో బంగారు పతకం సాధించిన గిరి విద్యార్థిని ప్రీతి

## ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

అరకులోయ, డిసెంబర్ 24, ప్రభాతవార్త



గుంటూరు లో ఇటీవల జరిగిన ఏకలవ్య ఆదర్శ గురుకుల విద్యార్థుల మూడవ జాతీయ క్రీడా పోటీల్లో ఆతిధ్య ఆంధ్రప్రదేశ్ నుండి అండర్ 14 విభాగంలో 30 మీటర్ల ఆర్చరీ పోటీల్లో మొదటి స్థానాన్ని కైవసం చేసుకుని బంగారు పతకం సాదించిన అరకులోయ నియోజకవర్గం డుంబ్రిగుడ మండలం ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాల ఆదివాసి గిరిజన విద్యార్థిని బీసాయి ప్రీతిని ఆదివారం స్థానిక ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ ఘనంగా సన్మానించారు. డుంబ్రిగుడ మండలం కొర్రా గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ బీసాయి మల్లిఖార్జున్ తనయురాలయైన ప్రీతి ఆర్చరీ పోటీల్లో బంగారు పతకం సాదించి తరుపతి పోటీలకు ఎంపికయ్యారు. ఇదిలా ఉండగా ఎమ్మెల్యే కాంపు కార్యాలయం వద్ద జరిగిన సన్మాన కార్యక్రమం లో శాశన సభ్యులు చెట్టి ఫాల్గుణ మాట్లాడుతూ క్రీడల్లో గిరి విద్యార్థినీ ప్రీతి ఉత్తమ ప్రతిభ కనభరిచి బంగారు పతకం సాదించడం ఎంతో గర్వంగా ఉందన్నారు. ప్రీతి గిరిజన ప్రాంతానికి పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చిందని అభినందించారు. భవిష్యత్ లో ఇలాంటి మరెన్నో పథకాలు సొంతం చేసుకుని తల్లి,దండ్రులకు, గిరిజన ప్రాంతానికి, ఆంధ్రప్రదేశ్ కు తద్వారా భారత దేశానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆశ్వీరదించారు. కాగా ఏపి నుండి ప్రాతినిధ్యం వహిస్తూ కర్ణాటక మరియు మైసూరులో జరగబోయే ఆర్చరీ పోటీలకు ఎంపికైన విద్యార్థినీకి రవాణా ఖర్చులు నిమిత్తం ఆర్థిక సహాయం అందిస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ తెలియజేసారు. ఈ సన్మాన కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.



## సమస్యలు పరిష్కారం కోరుతూ

# అంగన్వాడీలు వినూత్న నిరసన

అరకులోయ, డిసెంబర్ 24, ప్రభాతవార్త

అంగన్వాడీలు సమస్యలు పరిష్కారం కోరుతూ ఆదివారం అరకులోయలో వినూత్న నిరసన కార్యక్రమం జరిగింది. న్యాయమైన డిమాండ్లును నెరవేర్చాలని కోరుతూ 13 రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్వాడీలు ఉరి తాళ్ళతో నిరసన తెలియజేసారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే తెలంగాణ కంటే అదనంగా వేతనం పెంచాలని, గ్రాడ్యూటీ చెల్లించాలని డిమాండ్ చేసారు. రాష్ట్ర ప్రభుత్వం యూనియన్ నాయకులను చర్చలకు ఆహ్వానించాలన్నారు. లేకుంటే సమ్మెను మరింత ఉదృతం చేస్తామని అరకు ప్రాజెక్టు అధ్యక్షులు పి వెంకటలక్ష్మి, కార్యదర్శి లక్ష్మి హెచ్చరించారు.




## సెయింట్ ఆన్స్‌లో ఘనంగా క్రిస్మస్ సంబరాలు



గాజువాక, డిసెంబర్ 24,(ప్రభాతవార్త)
మల్కాపురం సెయింట్ ఆన్స్ కళాశాలలో క్రిస్మస్ సంబరాలు ఆదివారం ఘనంగా జరిగాయి. సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఫాదర్ ప్రదీప్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు చారిత్రక పురుషుడని, అతడే జననంతో చరిత్రకు కాలాన్ని నిర్ణయించారని ఆయన అన్నారు. పాపులను రక్షించడం కోసం తన ప్రాణాన్ని త్యాగం చేసిన యేసు క్రీస్తు జీవితం ప్రేమ, శాంతి, కరుణలకు ప్రతీక అని అన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డా.సిస్టర్ ప్రేమ కుమారి మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి సహాయపడడమే క్రైస్తవ జీవన లక్ష్యం అని అన్నారు. మిషనరీ విద్యాసంస్థలో అనుబంధం ఉన్న వారందరూ సేవకు అంకితం కావాలని అన్నారు. అనంతరం వివిధ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను అందించారు. ఇటీవల జీవన సాఫల్య పురస్కారాన్ని పొందిన ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మిని సత్కరించారు. అనంతరం విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక అంశాలు ఆహూతులను అలరించాయి. ఈ సందర్భంగా శాంతాక్లాజ్ వేసిన సందడి అందరినీ ఆనంద పరిచింది.

## పంచముఖ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో ఘనంగా హనుమద్ వ్రతం

పీఎం పాలెం, డిసెంబర్ 24, (ప్రభాతవార్త)



విశాఖపట్నం జిల్లా మధురవాడ చంద్రంపాలెం జాతర గట్టు శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో క్షేత్ర పాలకునిగా ఉన్న పంచముఖ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో హనుమద్ వ్రతం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాలు ముందుగా ఆంజనేయ స్వామివారికి సుప్రభాత సేవతో ప్రారంభమై పంచామృత సుగంధ జలాభిషేకం, నాగవల్లి దళాలతో (తమలపాకులు) చామంతి పూలతో ప్రత్యేక అలంకరణ చేశారు. అనంతరం సింధూరార్చన, తమలార్చన, పుష్పార్చన మొదలగు పూజ కార్యక్రమాలు నిర్వహించి హనుమాన్ చాలీస పారాయణ మొదలగు కార్యక్రమాలు ఆలయ అర్చకులు పట్నాల హరి ప్రసాదశర్మ, హరి స్వామి నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులందరికి పులిహోర ప్రసాదాలు పంపిణీ జరిగింది. ఈ హనుమద్ వ్రతం కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త పిళ్ళా చంద్రశేఖర్, ఆలయ నిర్వాహకులు పిళ్ళా సూరిబాబు, పివి జి.అప్పారావు, నాగోతి తాతారావు, పిళ్ళా శ్రీనివాసరావు, పోతిన పైడిరాజు ఎస్.ఆర్. బాబు, నాగోతి అప్పలరాజు, పి.రాజు, చంద్రంపాలెం గ్రామపెద్దలు పిళ్ళా శ్రీనివాసరావు, జగుపిల్లి నాని, భోగపల్లి నాని, ముఖ్య సభ్యులు జగుపిల్లి అప్పారావు పిళ్ళా పోతరాజు, మానం వెంకటరావు, ఎస్.శ్రీను, పి.రాంబాబు, వి.వర ప్రసాద్, కె.గోవింద, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## హాకీ అండర్-14 ఏపి జట్టుకు ఎంపికైన జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాల విద్యార్థి



యలమంచిలి, డిసెంబర్ 24, (ప్రభాతవార్త)
యలమంచిలి పట్టణంలో జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న లాస్య ప్రియ హాకీ అండర్-14 ఆంధ్రప్రదేశ్ జట్టుకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు హిమబిందు తెలిపారు. మంచి ప్రతిభ కనపించినందుకు గాను జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైం దని 25వ తారీకు నుండి 28వ తారీకు వరకు మధ్యప్రదేశ్ లోని గ్వాలియర్‌లో జరిగే జాతీయ పోటీలకు పాల్గొంటుందని తెలిపారు. పాఠశాల నుండి మదనపల్లిలో అన్నమయ్య జిల్లా జరిగిన రాష్ట్ర స్థాయి అండర్ 14 హాకీ టోర్నమెంటుకు ముగ్గురు విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లాస్థాయి అండర్ 17 కబడ్డీ పోటీలు నందు మాకవరపాలెంలో ఇద్దరు విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల క్రీడల్లో రాణించడం పాఠశాలల్లోని వ్యాయామ ఉపాధ్యాయిని ఇందిరారాణి అభినందించారు. విద్యా కమిటీ చైర్మన్ శివలాస్య ప్రియమైన అభినందించారు.

## రేపు ఉపమాకలో ధార్మిక సదస్సు



నక్కపల్లి, డిసెంబర్ 26, (ప్రభాతవార్త)
ఈ నెల 26న ఉపమాక క్షేత్రంలో హిందూ ధార్మిక సమ్మేళనం, శోభాయాత్ర జరుగుతుందని సమరసతా సేవా ఫౌండేషన్ ప్రతినిధులు ఆదివారం చెప్పారు. ఈ మేరకు ఎస్ఎస్ఎఫ్ ప్రతినిధులు నక్కపల్లి మండలంలో గత మూడు రోజుల నుంచి విస్తృత ప్రచారం చేపడుతున్నారు. హిందూ ధార్మిక సమ్మేళనం కరపత్రాలను ఆదివారం రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, టీడీపీ మండలశాఖ అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేష్, వైసీపీ మండలశాఖ అధ్యక్షుడు శీరం నర్సింహమూర్తి, కాంగ్రెస్ నాయకుడు మేడేటి శంకర్, బీజేపీ నాయకులు కోసూరి శ్రీను, నానాజీలకు కరపత్రాలు అందజేశారు. మంగళవారం ఉదయం ఉపమాక మాఢవీధుల్లో స్వామివారి తిరువీధి సేవలో భాగంగా 2వేల మందితో తిరువీధి సేవ జరుగుతుందని చెప్పారు. అనంతరం యజ్ఞవల్క్య రాజ్యలక్ష్మిపతి శ్రీకృష్ణ చరణానంద స్వామి ముఖ్య అతిథిగా ధార్మిక సదస్సు జరుగుతుందన్నారు. అనేక మంది ప్రముఖులు, ఎస్ఎస్ఎఫ్ ప్రతినిధులు పాల్గొంటారని నిర్వాహకులు చెప్పారు.

## సీతంలో ఘనంగా జాతీయ రైతు దినోత్సవం



విజయనగరం, డిసెంబర్ 24, (ప్రభాతవార్త)
స్థానిక గాజులరేగ పరిధిలోగల సీతం ఇంజినీరింగ్ కళాశాలలో జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా కళ్ళజేత్తంగ్ ది ఫ్యూచర్ ఇన్నోవేషన్ అండ్ సస్టెనబిలిటీ ఇన్ అగ్రికల్చర్ అనే అంశంపై ఒక రోజు సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కోయంబత్తూర్‌కి చెందిన ఉర్జనా ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి రైతు వెన్నెముక అని, అటువంటి రైతును గౌరవించుకోవడం ఎంతో అవసరమని, దేశం శ్రేయస్సు, ఆహార భద్రతకు రైతులు చేసిన అమూల్యమైన సహకారాన్ని గుర్తించే సందర్భం జాతీయ రైతు దినోత్సవం అని ఆయన అభివర్ణించారు. సీతం డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణరావు మాట్లాడుతూ ఆహార భద్రతకు భరోసా కల్పించడంలో రైతులు పాత్ర పోషిస్తున్నారని, వారి జీవనోపాధిని మెరుగుపరిచేందుకు సమగ్ర సహాయక వ్యవస్థల ఆవశ్యకత ఉందన్నారు. సాంకేతికతను ఉపయోగించుకోవడం, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలను ప్రోత్సహించడం, వ్యవసాయ అభివృద్ధికి సమగ్ర విధానాన్ని పెంపొందించడంపై ఆయన విలువైన దృక్కోణాలను పంచుకున్నారు. సీతం ప్రిన్సిపాల్ డా.డి.వి.రామమూర్తి, వ్యవసాయ రంగానికి గణనీయమైన కృషి చేస్తున్న వారి కృషి, విజయాలను గుర్తించి, వారిని గౌరవించాలని విద్యార్థులను కోరారు. సివిల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డాక్టర్ జి.రవికిషోర్, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా వన సమారాధన


మాధవధార, డిసెంబర్ 23, (ప్రభాతవార్త)



హార్బర్ అండ్ పోర్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మాధవధార లేఅవుట్‌లో వన సమారాధన ఘనంగా జరిగింది ఈ సందర్భంగా అసోసియేషన్ చైర్మన్ సనపల బంగారురాజును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసోసియేషన్ అభివృద్ధికి తనవంతు సహకారాన్ని అందిస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన అసోసియేషన్ జనరల్ సెక్రటరీ సిహెచ్ మసేన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల పింఛన్దారులు రోడ్డున పడుతున్నారని హెచ్చరించారు. అదేవిధంగా కార్పొరేట్ వ్యక్తులకు అమ్మేస్తున్నారని హెచ్చరించారు. విశాఖపట్నం పోర్టును ముక్కలుగా చేసి ప్రైవేటుపరం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం యోచిస్తుందని అన్నారు. అదేవిధంగా పింఛన్దారులను కూడా భవిష్యత్తులో పింఛన్ లేకుండా చేసేందుకు పోర్టు యాజమాన్యం వ్యవహరిస్తుందని అన్నారు. అదేవిధంగా పోర్టు జట్టీలను ముక్కలుగా చేసి ప్రైవేటుపరం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం యోచిస్తుందని తక్షణమే దీన్ని ఉపసంహరించుకోవాలని అన్నారు. అదేవిధంగా పింఛన్దారులందరూ కలిసికట్టుగా ఉంటేనే పింఛన్లు సాధించుకోవచ్చని తెలియజేశారు. అదేవిధంగా ఈ మధ్యకాలంలో పోర్టుకు సంబంధించిన ఆస్పత్రులను కార్పొరేట్ శక్తులకు కారుచౌకగా ఇచ్చి పోర్టును నిర్వీర్యంగా చేస్తున్నారని అన్నారు. పోర్టు హాస్పిటల్ స్థలాన్ని కార్పొరేట్ శక్తులకు కారుచౌకగా అమ్మేస్తున్నారని దీనివల్ల వైద్యం కార్పొరేట్ శక్తులకు వెళ్లి తద్వారా పింఛన్దారులపై భారం పడుతుందని అన్నారు. తక్షణమే దీనిపునరాలోచించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం అసోసియేషన్ అధ్యక్షుడు చౌదరి అప్పారావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ అన్నెపు నారాయణరావు, కార్యదర్శి పిఎస్ ప్రకాష్ రావు తదితరులు పాల్గొన్నారు.

## 23 ఏళ్ల తరువాత పూర్వ విద్యార్థులు ఆత్మీయ కలయిక

హుకుంపేట, డిసెంబర్ 24, (ప్రభాతవార్త)



12 ఏళ్లు కలసి ఒకే పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు 23 ఏళ్ల తరువాత కలసుకోవటంతో సంతోషం వ్యక్తం చేశారు. స్థానిక మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో 1వ తరగతి నుంచి 12వ తరగతి వరకు ఒకే పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ కలయికతో సందడి వాతావరణం నెలకొంది. మొదటి సంవత్సరం నుంచి 10వ తరగతి వరకు కలసి చదువుకొని ఉన్నత చదువుకు మరో కళాశాలకు వెళ్లారు. కానీ ఈవిద్యార్థులకు 10తరగతి పూర్తి కాగానే గత తెదేపా ప్రభుత్వ హయాంలో హుకుంపేటలో కళాశాల ఏర్పాటు చేసింది. దీంతో విద్యార్థులు మళ్లీ అదే తరగతి గదుల్లో ఇంటర్ రెండు సంవత్సరాలు చదివి మొత్తం 12సం.లు పూర్తిగా ఒకే పాఠశాలలో చదవటంతో పూర్వ విద్యార్థులు పాఠశాలను చూడగానే కన్నీటి పర్యంతం అయ్యారు. పూర్వ విద్యార్థులకు పాఠశాల రావటంతో సందడి నెలకొంది.

## ఆధునిక సమాజ నిర్మాణ దిశా నిర్దేశకులుగా వాకర్స్ ఎదగాలి!

### వాకర్స్ అంతర్జాతీయ అధ్యక్షులు డా.ఎస్.పి.రవీంద్ర



విశాఖపట్నం, డిసెంబర్ 24, (ప్రభాతవార్త)
ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ తమ విస్తృత సేవా కార్యక్రమాల ద్వారా ఆధునిక సమాజ నిర్మాణ దిశా నిర్దేశకులుగా వాకర్స్ ఎదగాలని అంతర్జాతీయ వాకర్స్ అధ్యక్షులు డా.ఎస్.పి.రవీంద్ర పిలుపునిచ్చారు. ఆర్కే బీచ్ ఎయు కన్వెన్షన్ హాల్లో ఘనంగా ముగిసిన వాకర్స్ ఇంటర్నేషనల్ మహా సమ్మేళన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో భాగంగా ఉదయం 6గం.కు 40 ఏళ్ల నుండి 80 ఏళ్ల వయస్సు వారిని వివిధ గ్రూపులుగా విభజించి, వాకర్ సభ్యులకు కాళీమాత టెంపుల్ నుండి ఎయు కన్వెన్షన్ వరకు జరిగిన నడక పోటీలను కన్వెన్షన్ చైర్మన్ రోలాండ్ విలియమ్స్, వాకర్స్ అధ్యక్షులు ఎస్పి రవీంద్ర ప్రారంభించి విజేతలకు పతకాలను అందించారు. భారతదేశం నలుమూలల నుండి ఆంధ్ర, తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్ణాటక, ఒడిస్సా తదితర రాష్ట్రాల నుండే కాకుండా యునైటెడ్ స్టేట్స్ నుండి 2000 డెలిగేట్స్ పాల్గొన్నారు. రెండు రోజులు పాటు అంగరంగ వైభవంగా జరిగిన ఈ సదస్సులో కన్వెన్షన్ చైర్మన్ రోలాండ్ విలియమ్స్, వైస్ చైర్మన్ కమల్ బైడ్, వాకర్స్ ఇంటర్నేషనల్ పూర్వ అధ్యక్షులు ఎఎస్ఎన్ ప్రసాద్, ఎహెచ్ ఎం.వెంకటరావు, సంస్థ ప్రధమ మహిళ డా.విజయ రవీంద్ర, కార్యదర్శి కె.ద్వారకానాద్, కార్యదర్శి రాంజీ, డిస్ట్రిక్ట్ గవర్నర్ యు.శుభ, కన్వెన్షన్ మీడియా కన్వీనర్ సిహెచ్ శ్రీనివాసరాజు, వాకర్స్ అధినేతలు డా.డి.డి.నాయుడు, ఐజక్, పి.కృష్ణంరాజులను ఉత్తమసేవా ప్రతిభా పురస్కారంతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. సభావేదికపై దివ్యదాస్, దీపికదాస్ తమ వాక్చాతుర్యంతో ఆహుతులను అలరించి పలువురి ప్రశంసలు అందుకున్నారు.

## బాబు ష్యూరిటి - భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం



ముంచంగిపుట్టు, డిసెంబర్ 24, (ప్రభాతవార్త)
తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇంచార్జి సివేరి దొన్ను దొర ఆదేశాల మేరకు నేడు మండల అధ్యక్షులు బలరాం ఆధ్వర్యంలో కించాయిపుట్ పంచాయితీ కిమిడిపుట్ గ్రామంలో బాబు ష్యూరిటి - భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం నిర్వహించబడింది. అనంతరం అధ్యక్షులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మ్యానిఫెస్టోలో ఆరు పథకాలు ద్వారా ప్రజలకు మంచి జరుగుతుందని గిరిజనుల అభివృద్ధి చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని తెలిపారు. తల్లికి వందనం ద్వారా చదువుతున్నా ఆడపిల్లలకు సం.రానికి రూ.15వేలు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సంవత్సరానికి మూడు సిలిండర్‌లు ఉచితం, ఇంటింటికీ మంచినీటి సౌకర్యం, యువతకు నిరుద్యోగ భృతి, 20 లక్షల ఉద్యోగాలు వస్తాయని. కావున ప్రజలు ఆలోచించి తెలుగుదేశం పార్టీకి అండగా నిలబడాలని కోరారు. చంద్రబాబు హయాంలో గిరిజనుల అభివృద్ధి, సంక్షేమం జరుగుతుందని వైసిపి పాలనలో గిరిజనుల అభివృద్ధి శూన్యమని తెలిపారు. వైసిపి ప్రభుత్వంలో గిరి గ్రామంలో ఒక్క రోడ్డు సౌకర్యం సక్రమంగా కల్పించలేదని దారపల్లి కొలని నుండి మర్రి పుట్ వరకు సుమారు 4 కిలోమీటర్ మేర మెటల్ రోడ్డు శంకుస్థాపన చేసి మెటల్ వేసి ఇప్పటికీ పూర్తి చేయకపోవడంతో ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులకు గురైవుతున్నారని కావున సదరు అధికారులు, గుత్తేదారులు స్పందించి వెంటనే మెటల్ రోడ్డును పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ధర్నాలు చేస్తామని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ఉపాధ్యక్షులు కిలో సన్యాసమ్మా మండల ఉపాధ్యక్షులు సామాల బాబుజీ గ్రామస్థులు కొర్ర జగన్నాథం కొర్ర దనుర్జయ్ కొర్ర లైకొన్ కిముడు గెన్ను మహిళలు పాల్గొన్నారు.

## 25న స్పందన ఉండదు : జిల్లా రెవెన్యూ అధికారి బి.దయానిధి

అనకాపల్లి, డిసెంబర్ 23, (ప్రభాతవార్త)
25వ తేదీ క్రిస్టమస్ పండుగ సందర్భంగా ప్రభుత్వ సెలవు దినము కనుక సోమవారం స్పందన కార్యక్రమం ఉండదని జిల్లా రెవెన్యూ అధికారి బి.దయానిధి తెలిపారు. ఈ విషయాన్ని గమనించి సోమవారం జిల్లాలోని ప్రజలు దరఖాస్తులు, ఫిర్యాదులతో కలెక్టర్ కార్యాలయానికి రావద్దని ఆయన కోరారు.

## రాజాధిరాజ వాహనముపై స్వామి వారి తిరువీధి సేవ



నక్కపల్లి, డిసెంబర్ 24, (ప్రభాతవార్త)
అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతంపై స్వయం వ్యక్తంగా వేంచేసియున్న శ్రీ కల్కి వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా ఆదివారం ఉదయం స్వామివారి ఉత్సవ మూర్తులకు రాజాధిరాజ వాహనము పై గ్రామ తిరువీధి సేవ నిర్వహించారు. ఉదయం ఆలయంలో నిత్య కార్యక్రమాలు యధావిధిగా నిర్వహించారు. అనంతరం ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా మొట్టమొదటి సారిగా స్వామివారిని రాజాధిరాజ వాహనంపైన గోదాదేవి అమ్మవారిని పల్లకిలోనూ అధిష్టింపజేసి గ్రామంలో తిరువీధి సేవ నిర్వహించారు. భక్తులు దాతలను స్వామి వారి ఆలయంలో జరిగే ఉత్సవాలలో భాగస్వామ్యం చెయ్యాలన్న ఉద్దేశంతో టిటిడి అధికారులు జారీ చేసిన ఆదేశాల ప్రకారం ఆదివారం మొట్టమొదటి సారిగా ఆదివారం స్వామి వారి ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించడం జరిగిందని ఆలయ ప్రధాన అర్చకుడు గొట్టుముక్కల వరప్రసాద్ ఆచార్యులు ఇన్స్పెక్టర్ వెంకట కూర్మేశ్వరరావులు చెప్పారు. భక్తులు ఎవరైనా స్వామి వారి సేవలను లేదా భక్తులకు ఉచిత అన్నప్రసాదాలను పంపిణీ చేయించాలని అనుకుంటే ముందుగా దేవాలయం సిబ్బందిని సంప్రదించాలని వారు చెప్పారు.



## జాతీయ హాకీ పోటీలకు నక్కపల్లి క్రీడాకారులు



నక్కపల్లి, డిసెంబర్ 24, (ప్రభాతవార్త)
గతనెల నవంబర్ 3నుండి 5వరకు నక్కపల్లి హాకీ క్రీడా మైదానంలో జరిగిన రాష్ట్ర స్థాయి ఎస్‌జిఎఫ్ అండర్ 17హాకీ టోర్నమెంట్‌లో బాయ్స్ విభాగంలో ఆంధ్రప్రదేశ్ నుండి ఆయా ప్రాంతాల నుండి పాల్గొన్న 18 మంది క్రీడాకారులు ప్రతిభ కనబర్చడం తో ఎంపిక అయ్యారని వారిలో నక్కపల్లి నుండి ముగ్గురు ఎం. మణికంఠ, డి.రోహిత్, ఎస్.ప్రణిత్ ఎంపిక అయ్యారు. మిగిలిన 16 మందిలో బి.రామ్‌నాయక్ (కెప్టెన్) పి.భువన్ ఎస్.మహమ్మద్, డి.దేవ సాయి, కె.అన్వేష్, కె.కమల్, బి.దిరజ్, ఎస్.జశ్వంత, ఎన్.విజయ రాజు, పి.శరన్‌పవన్ సాయి, పి.మనోజ్ సత్య సూర్య, టి.శ్రీధర్, ఎస్.మహబూబ్ బాషా, బి.అభిషేక్, పి.ఋషి, జాతీయ జట్టుకు ఎంపిక అయ్యారని ఎస్‌జిఎఫ్ జిల్లా సెక్రటరీ జి.రాంబాబు బియస్ హాకీ క్లబ్ ఫౌండర్ సూరిబాబు తెలిపారు. ఎంపిక అయిన క్రీడాకారులు ఆంధ్రప్రదేశ్ జట్టు తరపున ఈనెల 25 నుండి మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్‌లో కెంపు స్టేడియంలో జరిగే హాకీ టోర్నమెంట్ లోపాల్గొంటారు అని తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన అనకాపల్లి జిల్లా ఉప విద్యాధికారి కె.అప్పారావు చేతులు మీదుగా క్రీడాకారులుకు ట్రాగ్ సూట్స్ షూస్ పంపిణి చేశారు. క్రీడాకారులుకు అధ్యక్షులు చిన్న అప్పారావు, కార్యదర్శి తాతాజీ, జిల్లా అసోసియేషన్ ప్రెసిడెంట్ కె.ఎం.నాయుడు, రామచంద్రరావు, కోచ్ రాంబాబు, కే.నానాజీ, రమణ. ప్రసాద్, రమేష్ గ్రామ పెద్దలు క్రీడాకారులుకు అభినందనలు తెలిపారు.

## ఘనంగా కనకమహాలక్ష్మి ఘటాల ఊరేగింపు

యలమంచిలి, డిసెంబర్ 24, (ప్రభాతవార్త)



యలమంచిలి పట్టణంలో కనకమాలక్ష్మి అమ్మవారి మార్గశిర మహోత్సవాల సందర్భంగా ఆదివారం భవాని భక్తులు ఘటాలు ఊరేగింపు కన్నుల పండుగ నిర్వహించారు. అత్యధిక సంఖ్యలో భవాని భక్తులు ఈ ఘటాల ఊరేగింపులో పాల్గొని సులాలు గుచ్చుకొని పట్టణంలో పురవీధుల్లో ఊరేగింపుగా నిర్వహించారు. ప్రత్యేక కనకమాలక్ష్మి అమ్మవారి మార్గశిర మహోత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న ఈ ఘట్టాలు ఊరేగింపు భవాని భక్తులతో పాటు ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గాజువాకలో జాతీయ వినియోగదారుల దినోత్సవం




గాజువాక, డిసెంబర్ 24,(ప్రభాతవార్త)
జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా తోట శత్రుఘ్నుడు ఆశ్ర ఏపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఆధ్వర్యంలో ఆదివారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తోట శత్రుఘ్నుడు మాట్లాడుతూ జాతీయ వినియోగదారుల రక్షణ చట్టం 1986లో అమలులోకి తెచ్చిన కేంద్రం అనంతరం భారత రాష్ట్రపతి ఆమోదం పొందిన సందర్భంగా డిసెంబర్ 24న జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవంగా జరుపుకుంటున్నారని అన్నారు. అంతే కాకుండా అన్ లైన్, టెలీ వ్యాపారులు రావడంతో 2019లో ప్రజా పంపిణీ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో వినియోగ దారులకు వారి హక్కులు, బాధ్యతలపై చట్టం చేసింది. వ్యాపారస్తుల నుంచి, కంపెనీల నుంచి వినియోగ దారులకు నష్టం కలిగితే ఈ చట్టం ద్వారా అవగాహన కల్పించడమే కాకుండా చట్టపరమై కఠినంగా తీసుకుంటుందని అందువలన ఆశ్ర సంస్థ ఆధ్వర్యంలో వినియోగదారులు హక్కులు కాపాడడమే ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సివిల్ సప్లై ఆఫీసర్ తొవ్వ కృష్ణ, ఆదిత్య స్టూడెంట్స్ టీచర్స్ రాజశేఖర్ వారాహి స్కూల్ భాస్కర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొత్త మల్లంపేటలో వికసిత భారత్ సంకల్ప యాత్ర



గొలుగొండ, డిసెంబర్ 24,(ప్రభాతవార్త)
వికసిత భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం కొత్త మల్లంపేట సచివాలయంలో ఏర్పాటు చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలపై గ్రామ సచివాలయంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు గొలుగొండ పీహెచ్‌సి వైద్య అధికారి శ్యాం కుమార్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా అన్ని వర్గాల వారికి అన్ని శాఖల ద్వారా అందించే ప్రయోజనాలు పథకాలను వివరించడం జరుగుతుందన్నారు. వ్యవసాయ రంగం ద్వారా రైతులకు చేకూరే సహాయం సూచనలు, వైద్య రంగం ద్వారా ప్రతి ఒక్కరికి ఉచిత వైద్యం అందేలా చర్యలు తీసుకోవడం, గృహ నిర్మాణం, విద్యుత్ సౌకర్యం, పారిశుద్ధ్యం మెరుగైన ఆరోగ్య విధానం, అంగన్వాడీ ద్వారా పిల్లలకు, గర్భిణులకు, బాలింతలకు, అందిస్తున్న పౌష్టిక ఆహారం తోపాటు గ్రామీణ ప్రాంతాల్లో మరింత మెరుగ్గా ఈ సేవలను నిర్వహించేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలియజేశారు. అనంతరం ఎంపీడీవో ఎస్ డేవిడ్ రాజ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు తెలిసేలా చేయడం వాటి ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరూ లబ్ధి పొందేలా జీవనోపాధికి అనుగుణంగా వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్ డేవిడ్ రాజు, ఈవోపీఆర్డి రఘురాం, స్థానిక సర్పంచ్ పోలిరెడ్డి రాజబాబు, ఎంపీటీసీ ఎర్రి నాయుడు, ఆత్మ సిబ్బంది కిషోర్, కార్యదర్శి శ్రీను కేంద్ర ప్రభుత్వం ద్వారా వెలువడిన క్యాలెండర్ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సచివాలయం, ఆరోగ్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 80 కేజీల గంజాయి స్వాధీనం

హుకుంపేట, డిసెంబర్ 24, (ప్రభాతవార్త)



మన్య ప్రాంతం నుండి మైదాన ప్రాంతాలకు తరలిస్తున్న 80 కేజీల గంజాయితో పాటు ముగ్గురునీ అదుపులో తీసుకున్నామని ఎస్సై బి.సతీష్ తెలిపారు. దీనికి సంబంధించిన వివరాలు ప్రకారము మండలంలోని దాలిగుమ్మడి గ్రామం వద్ద వాహనాల తరిఖీ కార్యక్రమం చేపడుతుండగా హైదరాబాద్ చంద్రాయన గుట్టకు చెందిన మహమ్మద్ మసుబహుద్దీన్, కాజా మహబ్బవుద్దీన్ నక్ బాందిన్, హరికుల సాయి కుమార్, అనే వ్యక్తులకు కలిగిన ఇనోవా కారు ఏపీ 09 బి ఎక్స్ 3141 నెంబరు గల వాహనంలో మైదాన ప్రాంతమునకు 80 కేజీల గంజాయిని తరలిస్తుండగా వాహనాల తనిఖీలు పట్టుకున్నామని తెలిపారు. గంజాయి తరలిస్తున్న ముగ్గురు నిందితుల నుండి మూడు సెల్‌ఫోన్లు కారును స్వాధీనం చేసుకున్నామన్నారు. పట్టుకున్న గంజాయి విలువ సుమారు లక్ష ఇరవై వేల రూపాయలు ఉంటుందని, నిందితులపై కేసు నమోదు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరోగ్య శిబిరానికి అనూహ్య స్పందన

గాజువాక, డిసెంబర్ 24,(ప్రభాతవార్త)



ఆయుష్మాన్ భారత్ ఉద్దేశ్యాన్ని ప్రజలందరికీ తెలియజేసేందుకు గాను అన్ని ప్రాంతాల్లో మెగా వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు బీజేపీ గాజువాక కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు తెలిపారు. 87వ వార్డు వడ్లపూడి సామాజిక భవనం వద్ద బీజేపీ కో-కన్వీనర్ లక్కరాజు సోంబాబు అధ్యక్షతన ఆదివారం మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథిగా నరసింగరావు పాల్గొని మాట్లాడారు. ప్రజలందరినీ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రధాని మోదీ ఆయుష్మాన్ భారత్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. దేశంలో ఎక్కడైనా ఈ గుర్తింపు కార్డు ద్వారా వైద్యాన్ని ఐదు లక్షల వరకు ఉచితంగా పొందవచ్చని అన్నారు. స్ఫూర్తి హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ మరియు కేఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గాజువాకలో ఇరవై వైర్డుల్లో మెగా ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయనున్నట్లు నరసింగరావు తెలిపారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు సురేష్,మండల అధ్యక్షులు గూటూరు శంకర్రావు, జిల్లా కార్యదర్శి బొండా ఎల్లాజీ రావు, నాగేశ్వరరావు, కరణం వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వినియోగ దారుల హక్కుల పరిరక్షణ దినోత్సవం



పాడేరు, డిసెంబర్24, (ప్రభాతవార్త)
జిల్లా వినియోగ దారుల సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో ఘనంగా వినియోగ దారుల హక్కుల పరిరక్షణ దినోత్సవం వేడుకలు రాష్ట్ర పౌర సరఫరాల అధికారి ఆదేశాల మేరకు అల్లూరి సీతారామ రాజు జిల్లా కేంద్రంలో 38వ జాతీయ వినియోగ దారుల హక్కుల పరిరక్షణ దినోత్సవం జిల్లా కేంద్రంలో గల పాడేరు శ్రీ కృష్ణాపురం ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల పాఠశాలలో జిల్లా వినియోగ దారుల సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో పాఠశాల సిబ్బంది విద్యార్థుల సమక్షంలో జిల్లా అధ్యక్షులు బూడిదే చిట్టిబాబు ప్రధాన కార్యదర్శి రమేష్ వర్కింగ్ వైస్ ప్రెసిడెంట్ రమణమ్మ జిల్లా కార్యవర్గం ఘనంగా నిర్వహించారు. ఈ దినోత్సవం సందర్భంగా అధ్యక్షులు బూడిదే చిట్టిబాబు మాట్లాడుతూ చట్టాలపై అవగాహన అవసరం అని, విద్యార్థి దశ నుండే అందరూ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ప్రధాన కార్యదర్శి రమేష్, వర్కింగ్ వైస్ ప్రెసిడెంట్ రమణమ్మ లు మాట్లాడుతూ విద్యార్థులు సైతం వినియోగ దారులేనని, ప్రతి వస్తు వినియోగంలో నాణ్యత, స్వచ్ఛత ప్రమాణాలు, తూనికలు, కొలతలు కోసం అవగాహణ కలిగివుండాలి అని ప్రతి వస్తువు వినియోగంలో రశీదు పొందాలని గుర్తుచేశారు, సమస్యలని నేరుగా పాఠశాల కన్స్యుమర్ క్లబ్ సభ్యులు ప్రశ్నించవచ్చు. అలాగే పరిష్కారం కోసం జిల్లా, రాష్ట్ర ఫోరమ్‌లో పిర్యాదు చేయవచ్చునని, సేవలో లోపం, అలసత్వం జరిగిన ఫోరమ్‌లో పరిష్కారం ఉంటుంది కాబట్టీ చట్టాల హక్కులు, పరిరక్షణకై ప్రతి ఒక్కరూ భాధ్యత కలిగి ఉండాలని అందరిచే ప్రమాణం చేయించారు. అనంతరం ఈ కామర్స్ మరియు డిజిటల్ వర్తకం శకంలో వినియోగదారు రక్షణ అంశంపై వ్యాసరచన పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు అధ్యక్షులు కార్యదర్శులు కార్యవర్గం సిబ్బంది చేతుల మీదుగా జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, తల్లి తండ్రులు, జిల్లా వినియోగ దారుల సంఘాల సమాఖ్య కార్యవర్గం పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ ఐటీడీఏ పీవో



పాడేరు,డిసెంబర్24, (ప్రభాతవార్త)
క్రిస్మస్ పండుగని పురస్కరించుకు జిల్లా ప్రజలకు జిల్లా కలెక్టర్ సుమీత్ కుమార్ ఐటిడిఎ పి.ఓ వి.అభిషేక్ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. యేసుక్రీస్తు గొప్ప మహనీయుడు, శాంతి దూత అని పేర్కొన్నారు. శాంతి మార్గంలో పయనించేలా ప్రేమను చూపారని, వారి మార్గం అందరికీ ఆదర్శనీయమని అన్నారు. జిల్లాలోని క్రిస్టియన్ సోదర, సోదరీమణులు అందరూ క్రిస్మస్ వేడుకలను ఘనంగా ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని కోరారు. అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

## క్రిస్మస్ పండుగకు విద్యుత్ దీపాలతో ముస్తాబైన చర్చిలు

పాడేరు,డిసెంబర్24, (ప్రభాతవార్త)



క్రిస్మస్ సంద్భంగా మన్యంలో ఉన్న చర్చి లన్నీ విద్యుత్ దీపాలు అలంకరణతో చర్చిలకు రంగులు వేయడంతో అందంగా ముస్తాబు అయ్యాయి. ఈనెల 25న క్రిస్మస్ సందర్భంగా క్రైస్తవ సోదరీ సోదరీమనులు చార్చిలకు వచ్చి ప్రత్యేక ప్రార్దనలు నిర్వహించి అనంతరం క్రిస్మస్ కేకును కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుంటు హ్యాపీ క్రిస్మస్, హ్యాపీ న్యూ ఇయర్ చెప్పుకుంటూ సరదాగా గడుపుతారు. అలాగే క్రిస్మస్ సందర్బంగా పాడేరు పట్టణంలో క్రిస్మస్ తాత వేషధారణతో క్రైస్తవులు ప్రత్యేక పాటలు పాడుతూ నగరంలో తిరిగారు.

## నాయీ బ్రాహ్మణ ఉద్యోగుల ఆదరాభిమానాలు అమోఘం

### అన్నవరం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్ సుందర్రావు

పాయకరావుపేట,డిసెంబర్ 24,(ప్రభాతవార్త)



నాయీ బ్రాహ్మణ ఉద్యోగులు, కళాకారుల సంక్షేమ సంఘాలు తనపై కనబరుస్తున్న ఆదరాభిమానాలు అమోఘమని అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్ దోమాడ సుందర్రావు అన్నారు. అనకాపల్లి జిల్లా శ్రీ సద్గురు త్యాగరాజ నాయీ బ్రాహ్మణ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు నరసింహా మూర్తి, ఉపాధ్యక్షులు వరలక్ష్మిల ఆధ్వర్యంలో బలిఘట్టంలో ఆదివారం జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆ సంఘం ప్రతినిధులు, సామాజిక వర్గీయులు సహా అభిమానగణం పలువురు అన్నవరం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్ సుందర్రావు గౌరీ పార్వతీ పుణ్య దంపతులకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సుందర రావు మాట్లాడుతూ నాయీ బ్రాహ్మణ సంక్షేమ సంఘంఅభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అనకాపల్లి జిల్లా శ్రీ సద్గురు త్యాగరాజ నాయీ బ్రాహ్మణ ఉద్యోగుల సంక్షేమ సంఘం తనపట్ల చూపిస్తున్న ఆదరాభిమానాలు ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా శ్రీ సద్గురు త్యాగరాజ నాయీ బ్రాహ్మణ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు నరసింహా మూర్తి, ఉపాధ్యక్షులు వరలక్ష్మి,రాష్ట్ర సమన్వయ కర్త పాతూరి సత్య కృష్ణ, నాయీ బ్రాహ్మణ ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రతినిధులు వేణు గోపాలరావు, గోవింద్, డి.సుబ్రహ్మణ్యం, జోగారావు, లోవరాజు, మల్లికార్జునరావు,అమ్మాజి, రాము తదితరులు పాల్గొన్నారులు పాల్గొన్నారు.

# శోభాయాత్రతో కాషాయమయమైన మాడుగుల

మాడుగుల, డిసెంబర్ 24, ప్రభాతవార్త



మాడుగుల గ్రామంలో ఆదివారం నిర్వహించిన అయోధ్య రాముని అక్షింతలు శోభయాత్ర కార్యక్రమంతో మాడుగుల గ్రామం కాషాయం మయంగా మారింది విశ్వాహిందుపర్షిత్ ఆర్ఎస్ఎస్, అయోధ్య రామ తీర్థ క్షేత్ర ట్రస్ట్ సమితి ఆధ్వర్యంలో ఈ స్వామి యాత్ర నిర్వహించారు. చీడికాడ మాడుల మండలాలు చెందిన వేలాది మంది హిందూ బంధువులు ఈ కార్యక్రమంలో పాల్గొని జైశ్రీరామ్ అంటూ నినాదాలు చేశారు. ప్రతి ఒక్కరూ రామనామ స్మరణతో చేస్తూ శోభయాత్రలో పాల్గొన్నారు. జనవరి 22న అయోధ్యలో రామాలయం ప్రారంభమవుతున్న నేపథ్యంలో అయోధ్య నుంచి వచ్చిన శ్రీ రాముని పూజ అక్షింతలు. ఫోటో అయోధ్య రాముని ఆలయ నమూనా చిత్రాలను మాడుగుల చీడికాడ మండల గల సుమారు 40000 కుటుంబాలకు అందజేయనున్నారు. జనవరి ఒకటి నుంచి ఏడో తేదీ వరకు ఈ కార్యక్రమం గ్రామ గ్రామాన నిర్వహించేందుకు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మాడుగుల శ్రీ సత్యసాయి సేవా సమితి కోదండరామ భజన బృందం సభ్యులతోపాటు ఆర్ఎస్ఎస్ ప్రాంత సంయోజక ప్రముఖ్ ఓలేటి సత్యనారాయణ, వాలంకి శ్రీనివాసరావు, ప్రభాకర్, పుట్టా గంగయ్య, పి.బలరాం, డి.సూర్యారావు, ఆర్.రామ కొండలరావు, పి.నానాజీ, పుట్టా మురళి తదితరులు పాల్గొన్నారు.

# గడప గడపకు వెళ్లండి- సంక్షేమ పథకాలు వివరించండి

## వైసీపీ నేతలకు అరుకు ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ కీలక ఆదేశాలు

అరకులోయ, డిసెంబర్ 24, ప్రభాతవార్త



వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాల్లో భాగంగా ఈనెల 29న అరకులోయ నియోజకవర్గంలో పరిధిలోకి వచ్చే హుకుంపేట మండలం కేంద్రంలో జరగబోయే సామాజిక సాధికార బస్సుయాత్రను సమన్వయం చేసేందుకుగాను ఆదివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద వైసిపి ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల చైర్మన్లు, డైరెక్టర్లు, మండల కమిటీలతో శాసన సభ్యులు చెట్టి పాల్గుణ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సామాజిక సాధికార బస్సుయాత్రను సమన్వయం చేసేందుకుగాను మండలాలు, గ్రామ పంచాయతీల వారిగా కమిటీలు నియమించడం జరుగుతుందని, గ్రామస్థాయిలో ప్రతి కార్యకర్త వైసీపీ అభిమానులు, ప్రజలు బస్సుయాత్రకు అధిక సంఖ్యలో తరలివచ్చే విధంగా పనిచేయాలన్నారు. వైసిపి పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పనిచేయాలని పిలుపునిచ్చారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త నాయకులు కంకణ బద్ధులై సమిష్టి తత్వంతో పని చేయాలని, రానున్న సార్వత్రిక ఎన్నికలలో ప్రతి కార్యకర్త వైసిపి పార్టీ భారీ మెజారిటీతో గెలుపొందే విధంగా పనిచేయాలని, ప్రతిపక్ష పార్టీ దుష్ప్రచారాలను తిప్పికొడుతూ ప్రతిపక్ష పార్టీ అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాలకు జరిగిన మంచిని క్షేత్రస్థాయికి వెళ్లి తెలియజెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల చైర్మన్లు మరియు డైరెక్టర్లు వైసీపీ పార్టీ జిల్లా, మండల కమిటీ సభ్యులు ఎంపీపీ వైస్ ఎంపీపీలు సర్పంచులు ఎంపీటీసీలు ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులు, కన్వీనర్లు, గృహసారథులు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

# ప్రముఖ వ్యాపారవేత్త కక్కిరాల అప్పారావుకు సతీ వియోగం... పలువురు పరామర్శ..

నక్కపల్లి, డిసెంబర్ 24, ప్రభాతవార్త



నక్కపల్లి ఆర్యవైశ్య సంఘం ప్రముఖుడు, టీడీపీ సీనియర్ నేత ప్రముఖ వ్యాపారవేత్త కక్కిరాల అప్పారావుకు ఆదివారం సతీవియోగం జరిగింది. ఆయన సతీమణి కక్కిరాల అనంతలక్ష్మీ(75) ఆదివారం మధ్యాహ్నం అనారోగ్యంతో నక్కపల్లిలో వున్న తన నివాస గృహంలో మరణించారు. ఈ విషయం తెలిసిన వెంటనే కుటుంబ సభ్యులు ఆర్య వైశ్య సంఘం సభ్యులు దిగ్భ్రాంతికి లోనయ్యారు. సంతాపంగా నక్కపల్లి లో వ్యాపారస్తులు షాపులు మూసి సంతాపం తెలిపారు. విషయం తెలిసిన వెంటనే రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, టీడీపీ మండలశాఖ అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేష్, ఉపమాక దేవస్థానం మాజీ చైర్మన్లు కొప్పిశెట్టి కొండబాబు, పెంకులరాజు, వైస్ ఎంపీపీ వీసం నానాజీ, జిల్లా కాంగ్రెస్ నాయకుడు మేడేటి శంకర్, మీగడ సత్తిబాబు, కేవీ సత్యనారాయణ, కొప్పిశెట్టి శ్రీను, బీజేపీ నాయకులు కోసూరి శ్రీని నానాజీ, ప్రెస్ క్లబ్ ప్రతినిధి కోరాడ చంద్రరావు తదితరులు ఆమె మృతి పట్ల ప్రగాఢ సంతాపం తెలిపి నివాళులర్పించారు. కక్కిరాల అప్పారావు, ఆయన కుమారుడు సురేశ్ను వీరంతా పరామర్శించారు. వీరితోపాటు పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో ఎల్లేటి సత్యనారాయణ, వీసం రాజు, దేవరపు కొండలరావు, కొత్త శ్రీను, కొత్త సత్యేంద్ర, సందీప్, భగవాన్, రాము, నున్న నర్సింహమూర్తి, గణేష్, పోలినాటి లోవ తదితరులు ఉన్నారు.

# ప్రముఖ న్యాయవాది అండిబోయిన లక్ష్మికి సత్కారం

గాజువాక డిసెంబర్24,ప్రభాతవార్త



యోగాలో నేషనల్ గోల్డ్ మెడల్ సాధించినందుకు, హైకోర్టు న్యాయవాదిగా ఎన్రోల్ అయిన సంధర్భంగా ప్రముఖ న్యాయవాది, జాతీయ వెటరన్ క్రీడాకారిణి, గోల్డ్‌మెడలిస్టు అండిబోయిన లక్ష్మిని ఘనంగా సత్కరించారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆమెను శాలువా కప్పి, పుష్పగుచ్ఛానిచ్చి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశాఖ బార్ అసోషియేషన్ అధ్యక్షులు చింతపల్లి రాంబాబు పాల్గొని అమె అభినందించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు సంపంగి బన్నీ, గుడిపూడి సుబ్బారావు, యాత శెట్టిబలిజి సంఘం నాయకులు అండిబోయిన అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# గీత సహకులాల సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం

గాజువాక డిసెంబర్24,ప్రభాతవార్త



విశాఖ స్టీల్‌ప్లాంట్ నెహ్రూపార్క్‌లో గాజువాక పారిశ్రామిక ప్రాంతంలోని యాత,శెట్టిబలిజి,గౌడ, శ్రీసైన, ఈడిగ సంఘం ఆధర్యంలో వనభోజనం, ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో అతిథిలు పాల్గొని మాట్లాడుతూ ఐక్యమత్యంగా ఉంటే హక్కులను సాధించుకోగలం అని అన్నారు. ప్రతీ సమస్యను మనమంతా కలిసి పరిష్కరించుకోవాలని, ఆర్థికంగా రాజకీయంగా అన్ని రంగాలలో రాణించాలని పిలుపు నిచ్చారు. అనంతరం నిర్వహించిన పోటీలలో విజేతలకు బహుమతులు ప్రధానం చేసారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర సర్దార్ గౌతలచ్చన్న గీత కులాలలు, యువజన సంఘం వ్యవస్థాపకులు ఏకుల వెంకటేష్‌గౌడ్, ఉత్తరాంధ్ర యాత సంక్షేమ సంఘం అధ్యక్షులు పిల్లి నూకరాజు, రాష్ట్ర యాత కార్పోరేషన్ చైర్మన్ పిల్లి సుజాత, యాత సామాజిక వర్గానికి చెందిన నేతలు కొల్లి సింహాచలం, సంపంగి శ్రీనివాసరావు, నెల్లి అప్పలరాజు, నెల్లి సాదురావు, చెల్లిబోయిన నాయుడు, సిరట్ల శ్రీనివాస్, గొద్దు కన్నారావు, తదితరులు పాల్గొన్నారు.

# ఆడుదాం ఆంధ్రను ఘనంగా నిర్వహించాలి : యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు



రాజవొమ్మంగి, డిసెంబరు 24, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలపరిషత్ మీటింగుహాలులో 23 తేదీన ఆడుదాం ఆంధ్రపై సమావేశం జరిగింది. ఈసందర్భంగా యంపిడిఓ యల్.యాద గిరేశ్వరరావు మాట్లాడుతూ ఈనెల 26 తేదీన ప్రారంభమయ్యే ఆడుదాం ఆంద్ర కార్యక్రమంలో ప్రజాప్రతి నిధులను అందరినీ ఆహ్వానించి ఘనంగా చేయాలని సూచించారు. బ్యానర్లు, టెంట్, త్రాగునీటిని క్రీడా ప్రాంగణ సమీపంలో ఉంచాలన్నారు. రిజిస్ట్రేషన్, ఆటస్థలం మ్యాపింగ్,ఆడటంతో బాటు అన్ని వివరాలను ఆన్‌లైన్ చేయాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు లాగిన్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. జనవరి 10 తేదీ నుండి 23 తేదీ వరకూ మండలస్థాయి పోటీలు ఉంటాయన్నారు. క్రీడలు అనంతరం మండలపరిషత్ నుండి తీసుకుని వెళ్ళి అన్ని క్రీడల కిట్లను అప్పగించాలన్నారు. ఈకిట్లను రంపచోడవరం పంపిస్తామన్నారు. ఈకార్యక్రమంలో యంపిడిప యల్.యాదగిరేశ్వరరావు, యంఇఓ.2 తూము సూరయ్యారెడ్డి, ఇఓపిఆర్డీ శ్రీనివాస సుబ్రమణ్యం, చెక్కా రమేష్, అన్ని పంచాయతీల కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, పిఇటీలు పాల్గొన్నారు.

# బారత్ గ్యాస్ వినియోగదారులు సబ్సిడీకి ఇకెవైసి చేయించుకోవాలి

## జిసిసి గ్యాస్ మేనేజర్ జి.చంద్రశేఖర్



రాజవొమ్మంగి, డిసెంబరు 24, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలంలో జిసిసి ద్వారా ఇచ్చే భారత్ గ్యాస్ వినియోగదారులు ప్రభుత్వ సబ్సిడీని పొందటానికి ఇ.కె.వై.సి తప్పనిసరిగా చేయించుకోవాలని అడ్డతీగల జిసిసి గ్యాస్ మేనేజర్ జి.చంద్రశేఖర్ తెలియజేస్తున్నారు. రాజవొమ్మంగి 99 క్వార్టర్లులో జిసిసి గోడౌన్ వద్ద తమ సిబ్బంది వెంకటేష్ ఇకెవైసి చేస్తున్నారన్నారు. 26 తేదీ నుండి కొనసాగనున్న కార్యక్రమానికి లబ్ధిదారులు గ్యాస్‌బుక్, ఆధార్ ఒరిజినల్ కార్డులను వెంట తీసుకుని వెళ్ళాలన్నారు. బయోమెట్రిక్ కాని వారికి ఐరిస్ (కంటి) ద్వారా చేయడం జరుగుతుందన్నారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చేవారు సిబ్బంది ఫోన్ నెంబర్లు 08865..294043, 9494652644కు సంప్రదించాలని చంద్రశేఖర్ అన్నారు. ఈకార్యక్రమంలో చంద్రశేఖర్, బ్రహ్మాజీ, వెంకటేష్, అప్కారావు, ముంగారి శ్రీనివాస్ (జడ్డంగి) పాల్గొన్నారు.

# టిడిపిలో చేరినవారు మండల నాయకులు ఆద్వర్యంలో పనిచేయాలి

## టిడిపి మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జి వంతల రాజేశ్వరి

రాజవొమ్మంగి, డిసెంబరు 24, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలానికి చెంది గత ఎన్నికల్లో టిడిపి పార్టీ అధికారం కోల్పోయిన తరువాత వైసిపి పార్టీ చేరిన వారు తిరిగి ఇటీవల నారా లోకేష్ సమక్షంలో 200 మంది టిడిపి పార్టీలోకి వారంతా చేరారని రంపచోడవరం నియోజకవర్గ టిడిపి పార్టీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి అన్నారు. ఆదివారం రాజవొమ్మంగిలో మండల టిడిపి అద్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు అద్యక్షతన పార్టీ సమావేశం జరిగింది. ఈసందర్భంగా వంతల రాజేశ్వరి మాట్లాడుతూ టిడిపి పార్టీలో తిరిగి చేరిన వారంతా మండల టిడిపి నాయకులు ఆద్వర్యంలో పనిచేయాలని సూచించారు. 2024సం.లో జరిగే ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలని వంతల రాజేశ్వరి అన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి, అరకు పార్లమెంట్ టిడిపి ఉపాద్యక్షులు దంతులూరి శివరామచంద్రరాజు, మండల జనసేన అద్యక్షులు బొదిరెడ్డి త్రిమూర్తులు, మండల టిడిపి పార్టీ అద్యక్షులు గొల్లపూడి పెద్ధిరాజు, మండల ప్రధాన కార్యదర్శి ముప్పన కేశవ్, మండల మహిళా అద్యక్షురాలు సావిత్రి, మాజీ సర్పంచ్ లోతా లక్ష్మణరావు, ఎంపిటిసి నల్లా సత్యనారాయణ, మండల టిడిపి ఉపాద్యక్షులు కనిగిరి వెంకటరమణమూర్తి, ముప్పన మోహన్, పెదిరెడ్ల సత్యనారాయణ, గణజాల తాతారావు, వాశంశెట్టి గంగాధర్, జెట్టి మధు, శ్రీను, చిన్నారావు, లోవరాజు, బుజ్జి, వీరబాబు, బాబూరావు పాల్గొన్నారు.

# రాజవొమ్మంగిలో కొవ్వొత్తులుతో నిరసన తెలిపిన అంగన్వాడీలు

రాజవొమ్మంగి, డిసెంబరు 24, ప్రభాతవార్త



తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలంటూ అల్లూరిజిల్లా రాజవొమ్మంగి మండల కేంద్రంలో అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్ల యూనియన్ అధ్యక్షురాలు చిన్ని కుమారి, మండల కార్యదర్శి కలింకోట వెంకటలక్ష్మి ఆద్వర్యంలో జరుగుతున్న నిరవదిక సమ్మె 13 రోజుకు చేరింది. ఆదివారం రాత్రి రాజవొమ్మంగిలో అంగన్వాడీలు కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. ఈసందర్భంగా సిఐటియు నాయకులు పుట్టా రామరాజు మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించకుంటే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో చిన్నికుమారి, కలింకోట వెంకటలక్ష్మి, పుట్టా రామరాజు, తాటితూరి శ్రీనివాస్, రత్నం, రమణి, రాజేశ్వరి, ఎర్రయ్యమ్మ, వీరలక్ష్మి, కన్నమ్మ, రాధ పాల్గొన్నారు.

# చలిగుప్పెట్లో మన్యం ప్రజలు

## వణుకుతున్న మన్య ప్రజలు -మన్యంలో పడిపోతున్న ఉష్ణోగ్రత

పాడేరు,డిసెంబర్24,ప్రభాతవార్త



అల్లూరిసీతారామరాజు జిల్లా పాడేరు ఏజెన్సీలో ఎముకలు కొరికే చలితో మన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు.ప్రతీ రోజూ ఉదయం నుంచే చల్లగాలులు దీస్తూ చలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో మన్య ప్రజలు ఇబ్బందులకు గురౌతున్నారు.చలి మంచు రాత్రి పన్నెండు గంటలు దాటిన నుంచి మంచు కురుస్తూ మన్యాన్ని కమ్మేస్తు ఉంది.దీంతో తెల్లవారు జామునుంచి ఉదయం 10 గంటల వరకూ ముంచు వీడక పోవడంతో వాహన చోదకులు ఎల్లో లైట్లు వేసుకుంటూ అప్రమత్తంగా వాహనాలను నడుపుతున్నారు.అజాగ్రత్తగా వాహనాలు నడిపితే ప్రమాదాలకు గురికాకతప్పదు,గడిచిన కొన్ని కోజుల్లో రహదారులు మంచు కురుస్తున్న కారణంగా రోడ్డు క్లీరెన్స్ లేకపోవడంతో మన్యంలో ఇటీవల వాహన ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి.రాత్రి పూల అయితే ఘాట్ రోడ్డుల్లో మంచు కురుస్తూ రహదారులను కమ్మేయడంతో దగ్గరకు వచ్చే వరకూ వాహనాలు కనిపించకుండా ఉంటున్నారు.లైట్లు వేసుకుంటూ వాహనాలు నడిపినా దగ్గరకు వస్తేనే గానీ కనిపించకుండా ఉంటున్నాయి.ఇక మంచు కారణంగా అయితే రోడ్లపై ఎదురెదురుగా వస్తున్న మనుషులు సైతం కనిపించకుండా ఉంటున్నారు.కొన్ని సందర్భంగా మంచు కారణంగా ఒకరికొకరు అనుకోకుండా గుద్దుకునే పరిస్థితులు మన్యంలో ఉన్నాయి.మాచౌంగ్ తుఫాన్ పోయిన తర్వాత మన్యం ప్రాంతం అంతా చల్లటి వాతావరణం నెలకొంది.మన్యంలో ఈదురుగాలులతో కూడిన చలిమంచుతో ప్రజలు చలి తీవ్రతకు గజగజ వణుకుతున్నారు.ఎముకలు కొరికే చలితో కాళ్లు,చేతులు తిమ్మిర్లు ఎక్కుతూ ఎక్కడో కశ్మీర్ కొండల్లో ఉన్నట్టుగా మన్యంలో నివసిస్తున్న ప్రజలు చలికి ఇబ్బందులకు గురౌతున్నారు.మన్యంలో ఉన్న ప్రజలు బయట తిరితే సమయంలో జర్కినీలు,స్వెట్టర్లు,మంకీ టోపీలు,శాలువాలు ధరిస్తూ వారివారి పనుల్లో నిమగ్నమై ఉన్నారు.తెల్లవారు జామున,రాత్రి పూట ప్రజలు చలిమంటలు వేసకుంటూ ఉపసమనం పొందుతున్నారు.చలిమంట వద్ద ఉన్న సమయంలో శరీశం వేడిగా మారినా మంట ప్రక్కకు వచ్చిన వెంటనే వస్త్రాలు, శరీరం అంతా చల్ల బడిపోతూ ఉంది.ఎన్నడూ లేని విధంగా మన్యంలో ఉష్ణోగ్రత తీవ్ర స్థాయిలో పడిపోయింది.బుధవారం పాడేరు ఏజెన్సీలో నమోదు అయిన ఉష్ణోగ్రత వివరాలు ఈ విధంగా ఉన్నాయి.పాడేరు పట్టణంలో 13 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కాగా,మినుములూరు వద్ద 12 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు అయింది.అలాగే చింతపల్లి మండలంలో 9 డిగ్రీలు ఉష్ణోగ్రత నమోదు కాగా అల్లూరి జిల్లా ఏజెన్సీ వ్యాప్తంగా ఎన్నడూ లేనివిధంగా ఉష్ణోగ్రత దారుణంగా పడిపోతుంది.ముందు ముందు రోజుల్లో కూడా ఉష్ణోగ్రత తగ్గిపోయి తచితీవ్రత చాలా ఎక్కువుగా ఉంటుందని శాస్త్రవేత్తలు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.ఏదిఏమైనా మన్యంలో నివసిస్తున్న ప్రజలు చలితీవ్రను తట్టుకోవడానికి జాగ్రత్తలు పాటిస్తూ ఉండాలని వృద్ధులైతే ఇళ్ల నుంచి బయటకు వస్తే ప్రమాదంలోకి అడుతుపెట్టినట్టేనని పలువురు పేర్కొంటున్నారు.

# మోతుగూడెం పంచాయితీ పరిధిలో వికసిత్ యాత్ర



చింతూరు డిశంబర్ 24 ప్రభాతవార్త

భారత్ సంకల్ప వికసిత్ యాత్ర ఆదివారం మోతుగూడెం పంచాయితీ పరిధిలో నిర్వహించారు.కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ఈ యాత్ర ద్వారా ప్రజలకు తెలియజేశారు.లక్కవరంలో ఎకలవయ్య మోడల్ పాఠశాల నిర్మాణం,తులసిపాక గ్రామములో జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి కుళాయి వంటి కార్యక్రమాలు నిర్వహించినట్టు బిజెపి మండల అధ్యక్షులు డివి రమణారెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమములో సోడె రమేష్,నోముల సత్యనారాయణ తదితరులు పాల్గోన్నారు.

# అంగన్‌వాడీలు సమస్యలు పరిష్కరించి సమ్మె విరమింపజేయాలి

## పాడేరులో అంగన్‌వాడీలు కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన



పాడేరు,డిసెంబర్24,ప్రభాతవార్త

అంగన్‌వాడీల సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించి సమ్మెను విరమింపజేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం రాత్రి పాడేరు పట్టణంలో అంగన్‌వాడీ కార్యకర్తలు కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ కొవ్వొత్తుల నిరసన ర్యాలీలో అంగన్‌వాడీ లబ్దిదారులతో కలిసి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.పాడేరు ఐసిడిఎస్ కార్యాలయనుం చి అంబేద్కర్ జంక్షన్ వరకూ కొవ్వొత్తుల ర్యాలీని అంగన్‌వాడీలు నిర్వహించారు.సిఐటియు,అంగన్‌వాడీ కార్యకర్తల సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# మన్యం పర్యాటక ప్రదేశాలకు పోటెత్తిన పర్యాటకులు

## వంజంగి మేఘాల కొండ,కొత్తపల్లి జలపాతం, చెరువులవేనం తదితర పర్యాటక ప్రదేశాలు

పాడేరు,డిసెంబర్24,ప్రభాతవార్త



అల్లూరిసీతారామరాజు జిల్లా పాడేరు ఏజెన్సీలో ఉన్న ప్రముఖ పర్యాటక ప్రదేశాలన్నీ పర్యాటకులతో కిక్కిరిసిపోయి పర్యాటకులతో పోటెత్తి ఉన్నాయి.క్రిస్మస్ సెలవులతోఎ పాటు ఆదివారం సెలవు రోజు కావడంతో అల్లూరి జిల్లా పాడేరు మన్యంలో బొర్రా గుహలు,పద్మాపురం గార్డెన్,రణ జిల్లెడు వాటర్‌పాల్స్,చాపరాయి గెడ్డ జలపాతం,అలాగే వంజంగిమేఘాల కొండలు,కొత్తపల్లి జలపాతం, చింతపల్లి-చెరవులవేనం ఇలా అనేక ప్రర్యాటక



ప్రదేశాలను తిలకించడానికి ఆంధ్రా-తెలంగాణరాష్ట్రాల నుంచే కాకుండా దేశం నలుమూల నుంచి వేలాది మంది మన్యంలో ఉన్న పర్యాటక ప్రదేశాలను తిలకించి ఎంజాయ్ చేయడానికి వచ్చారు.దీంతో మన్యంలో ఉన్నరహదారులన్నీ వాహనాలతో రద్దీగామారాయి.పాడేరు వంజంగి మేఘాల కొండకు శని,ఆదివారం తెల్లవారు జామునునే వంజంగి చేరుకుని మంచు మేఘాల నుంచి వచ్చే సూర్యకిరణాల ప్రకృత ప్రసాదించే అందమైన దృశ్యాలను తిలకించడానికి వేలాది మంది వంజంగి హిల్స్‌కు చేరుకోవడంతో పర్యాటకులతో కిక్కిరిసిపోయింది. ఎటుచూసినా పర్యటకులే వంజంగి హిల్స్ అందాలను సూర్యకాంతులతో అందాలను తమ తమ కెమెరాల్లో బంధిస్తూ సెల్ఫీలు తీసుకుంటూ ఎంతో ఎంజాయ్ చేసారు.దీంతో పాడేరు నుంచి వంజంగి రహదారి అంతా ట్రాఫిక్ రద్దీగా మారింది.ఉదయం నుంచి సాయంత్రం వరకూ పర్యాటకులు వస్తూ వెళుతునే ఉన్నారు.అలాగే కొత్తపల్లి జలపాతం తిలకించడానికి రికార్డు స్థాయిలో పర్యాటకులు వివిద ప్రాంతాల నుంచి వేలాదిగా తరలిరావడంతో కొత్తపల్లి జలపాతం అంతా సందడిగా మారింది.పర్యాటకులు ఆదివారం ఒక్క రోజులో 3.322 మంది పర్యాటకులు రావడంతో పార్కింగ్ ప్రదేశం వాహనాలతో నిండి పోగా పర్యాటకులు రద్దీతో వాటర్‌ఫాల్స్ గేటును కూడా పర్యాటకులు తొక్కేయడం జరిగిందని సూపర్‌వైజర్ వి.అభి విలేకరులకు తెలిపారు. ఇదిలా ఉండగా చింతపల్లి మండలం తాజంగి,చెరువులవేనం పాలసముద్రంగా ప్రవహించే మంచు దృశ్యాలను తిలకించడానికిఆదివారం తెల్లవారు జామునే చేరుకొని ఆ దృశ్యాలను తిలకిస్తూ పర్యాటలకు సెల్ఫీలీలు తీసుకుంటూ ఎంతో ఎంజాయ్ చేసారు.దీంతో బొర్రా గుహల నుంచి తాజంగి,లమ్మసింగి వరకూ పర్యాటకులు పోటెత్తడంతో మన్యం రహదారులన్నీ,ప్రర్యాలక ప్రదేశాలన్నీ కిక్కిరిసి ఉన్నాయి.



# అల్లూరి జిల్లా ప్రజలకు కలెక్టర్ సుమిత్ కుమార్ క్రిస్మస్ శుభాకాంక్షలు

పాడేరు,డిసెంబర్ 24,ప్రభాతవార్త

క్రిస్మస్ పండుగను పురష్కరించుకుని అల్లూరిసీతారామరాజు జిల్లాలో ఉన్న ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలను జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ తెలియజేసారు. యేసుక్రీస్తు గొప్పమహనీయుడు,శాంతి దూత అని కలెక్టర్ పేర్కొన్నారు.శాంతి మార్గంలో పయణించేలా ప్రేమను చూపారని వారి మార్గం అందరికీ ఆదర్శనీయమన్నారు. జిల్లాలో ఉన్న క్రిస్టియన్ సోదరులకు, సోదరీమణు లందరూ క్రిస్మస్ వేడుకలు ఆనందోత్స వాల మద్య జరుపుకోవాలని ఈ సందర్భంగా క్రిస్మస్ శుభాకాంక్షలు కలెక్టర్ సుమిత్ కుమార్ తెలియజేసారు.

# చింతూరులో ప్రారంభమైన సకీనా మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్



చింతూరు డిశంబర్ 24 ప్రభాతవార్త

చింతూరులో ఆదివారం సకీనా మెమోరి యల్ క్రికెట్ టోర్నమెంట్‌ను యంపిపి శ్యామల చేతుల మీదుగా ప్రారంభించారు. నాలుగు మండలాల నుంచి భారీ ఎత్తున ఈ క్రికెట్ పోటిల్లో జట్లు పాల్గోననున్నాయి. ఈ కార్యక్రమానికి చింతూరు యస్.ఐ. శ్రీనివాస్, ప్రముఖ ఆయుర్వేద వైద్యుడు డా॥జమాల్‌ఖాన్, వైసిపి నాయకులు రామలింగారెడ్డి, తెలుగుదేశం నాయకులు యండి జహంగీర్,కాంగ్రేస్ నాయకులు అహ్మదాలి,సిపిఎం నాయకులు వై.శ్రీనివాస్,బిజేపి నాయకులు నామాల శ్రీనివాస్,టిడిపి నాయకులు యం.వెంకటేశ్వరరావు,జనసేన నాయకులు మడివి రాజు,కోట్ల క్రిష్ణ,గణేష్‌లతో పాటు టోర్నీ నిర్వహక కుటుంబం అక్బర్ అలీ,హసన్‌అలీ,యూసఫ్, ఫోకత్,ఆయుబ్, అన్వర్ ప్రదీప్,సూరి పాల్గోన్నారు.

# యస్.కె.సి ట్రస్ట్ ఆధ్వర్యంలో కొండారెడ్లకు వితరణ

చింతూరు డిశంబర్ 24 ప్రభాతవార్త

భారత్ వికాస్ పరిషత్ విజయవాడ మరియు సేవాభారతి చింతూరు వారి ఆధ్వర్యంలోచింతూరు మండలంలోని ఎర్రగొండపాకలు,కూనవరం మండలంలోని టేకులోద్ది గ్రామాల్లో ఉన్న కొండారెడ్డి కుటుంబాలకు నిత్యం అవసరం అయ్యే వంట పాత్రలు,దుప్పట్లు,ఇతర అలంకరణ సామాగ్రి, విద్యార్థులకు పుస్తకాలు ,పెన్నులు అందజేశారు.ఈ కార్యక్రమములో యంవియస్‌యన్ ప్రసాద్, వెంకటరమణ,జగదీష్‌గుప్త,మాదవ్,రామయ్య,డా॥పిబిజి ప్రసాద్ తదితరులు పాల్గోన్నారు.



25-12Pg7exHMNWJQE:Layout 1 1/1/02 7:07 AM Page 1





# గ్యాస్ సబ్సిడీ ఎవరికిస్తారు! ఎంత?

**భారీ కసరత్తు జరుపుతున్న అధికారులు**
**అనేక ప్రతిపాదనల పరిశీలన..**
**గ్యాస్ ఏజెన్సీలకు జనం తాకిడి**
**ప్రభుత్వం నుంచి ఇంకా ఎలాంటి ఆదేశాలు రాలేదన్న గ్యాస్ ఏజెన్సీలు**

**హైదరాబాద్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గ్యాస్ సిలిండర్లపై 500 రూపాయల సబ్సిడి ఇస్తామని సర్కారు ఇచ్చిన హామీ అమలుకు పౌర సరఫరాల విభా గం అధికారులు భారీ కసరత్తులు చేయసాగారు. రాష్ట్రంలో అధికారంలో వున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలలో గ్యాస్ సిలిండర్లపై సబ్సిడి కూ డా ఒకటి అనేది తెలిసిందే. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని అమలు చేసిన సర్కారు గ్యాస్ సిలిండర్లపై సబ్సిడి విషయంలో ఇంకా ఒక నిర్ణయానికి రా లేదు. ఈ విషయమై సర్కారు వద్ద అనేక ప్రతిపాదనలు వుండగా మరోవైపు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు నిత్యం గ్యాస్ ఏజెన్సీల వద్దకు వస్తూ సిలిండర్లపై సబ్సిడి ఎప్పటి నుంచి అమలు చేస్తారని ఆరా తీయసాగారు. ఇలా వచ్చిన వారిని గ్యాస్ ఏజెన్సీల నిర్వాహకులు సముదాయించి పంపడంతో పాటు దీనిపై తమకు సర్కారు నుంచి ని ర్దిష్టమైన ఆదేశాలు రాలేదని, ఇవి వచ్చాక తామే అన్ని వివరాలు చెబుతామని, అప్పటి వరకు దళారుల మాటలు నమ్మవద్దని కోరుతున్నారు

రాష్ట్రంలో గ్యాస్ సిలిండర్లపై 500 రూపాయల సబ్సిడి ఎలా అమలు చేయాలనే దానిపై ఓవైపు సర్కారు మల్లగుల్లాలు పడుతుండగా ఇదే అంశమై గ్యాస్ ఏజెన్సీల వ ద్ద ప్రజల తాకిడి పెరుగుతోంది. రాష్ట్రంలో కోటి 20 లక్షల గ్యాస్ కనెక్షన్లు వుండగా వీటిలో రేషన్ కార్డులు కలిగిన వారు 89.98 లక్షల మంది వున్నారు. గ్యాస్ సిలిం డర్ ధర ప్రస్తుతం హైదరాబాద్‌లో 955 రూపాయలుండగా జిల్లాలలో దూరాన్నిబట్టి 975 రూపాయల వరకు వుంది. వీటిపై కేంద్రం ఇస్తున్న సబ్సిడీ 47 రూపాయ ల 38 పైసలు. ఇదే సమయంలో సబ్సిడిని రాష్ట్రంలో నాలుగు లక్షల 20 మంది స్వచ్ఛందంగా వదులుకున్నారు. దీంతో పాటు ప్రధాని మోది ప్రారంభించిన ఉజ్వల పథకం కింద రాష్ట్రంలో 11.58 గ్యాస్ కనెక్షన్లు వున్నాయి. ఈ పథకం కింద ప్రతీ సిలిండర్‌పై 340 రూపాయల సబ్సిడీ అందుతోంది. రాష్ట్రంలో ప్రతీనెల సిలిండర్ తీసుకుంటున్న వారు 44 శాతం మంది వుండగా మిగతా వారు రెండు నెలల నుంచి మూడు లేదా నాలుగు నెలలకు కొత్త సిలిండర్ తీసుకుంటున్నారు. రాష్ట్రంలో గ్యా స్ సిలిండర్ల వివరాలు ఇవి. గ్యాస్ సిలిండర్లపై 500 రూపాయల సబ్సిడి ఇస్తామన్న సర్కారు నిర్ణయం అనేక అంశాలతో ముడిపడి వుండడం గమనార్హం. ఏడాదికి ఆ రు సిలిండర్లకు సబ్సిడి ఇస్తారా...? లేదా 12 సిలిండర్లకు ఇస్తారా...? అనేదానిపై స్పష్టత లేదు. ఈ విషయంలో సర్కారు నుంచి స్పష్టత వస్తే ఖజానాపై పడే భారం ఎ ంత అనేది తేలుతుంది. ఇప్పటి వరకు వున్న అంచనా ప్రకారం గ్యాస్ సిలిండర్లపై సర్కారు 500 రూపాయల సబ్సిడి ఇస్తే ఖజానాపై రమారమి రెండు వేల కోట్ల రూ పాయల నుంచి నాలుగు వేల కోట్ల రూపాయల వరకు భారం పడే వీలుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం ప్రమేయం ఏమీ వుండదు. ఇదే సమయంలో సర్కారు ఇచ్చే సబ్సిడి ఇప్పుడున్నట్లుగా నేరుగా ఖాతాదారుల బ్యాంకు ఖాతాలలో పడుతుంది. అంటే సిలిండర్‌పై కేంద్రం ఇస్తున్న 47 రూ పాయల 38 పైసల సబ్సిడి ఎలాగైతే ఖాతాదారుల బ్యాంకు ఖాతాలలో పడుతుందో...అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే సబ్సిడి కూడా నేరుగా ఖాతాదారుల బ్యాంకు ఖాతాలలో పడుతుంది. ఇక గ్యాస్ సిలిండర్లను ఖాతాదారులు ఇప్పుడు మొత్తం డబ్బులు చెల్లించి తీసుకుంటున్నట్లుగానే కొనాల్సి వుంటుంది. మొత్తం డబ్బులు చెల్లించి గ్యాస్ సిలిండర్ కొన్న తరువాత గ్యాస్ ఎజెన్సీ నుంచి సమాచారం అందిన తరువాత నాలుగైదు రోజుల నుంచి పది రోజుల వ్యవధిలో సబ్సిడి డబ్బులు ఖాతాదారుల బ్యాంకు ఖాతాలలో జమా అవుతుంది. ఇప్పుడు రాష్ట్రం ఇచ్చే సబ్సిడి కూడా ఇదే విధంగా జమా అయ్యే వీలుంది. అయితే దీనిపై విధి విధానాలు ఇంకా ఖరారు కాలే దు. సిలిండర్‌పై రాష్ట్ర సర్కారు సబ్సిడి ఇస్తే ఖాతాదారులకు అందే సిలిండర్ ధర 455 రూపాయల నుంచి 475 రూపాయల వరకు తగ్గనుంది. అయితే సిలిండర్ ధర లను కేంద్రం పెంచితే మాత్రం దానికి అనుగుణంగా అధిక ధరలు చెల్లించాల్సి వుంటుంది. ధరలు తగ్గితే దానికి తగినట్లుగా తక్కువ ధరలకు సిలిండర్ల సరఫరా అవుతు ంది.

**దళారుల మాటలు నమ్మవద్దంటున్న నిర్వాహకులు**

ఇదిలావుండగా గ్యాస్ సిలిండర్లపై సర్కారు ఇస్తానన్న 500 రూపాయల సబ్సిడి ఎప్పటి నుంచి అమలవుతుందో...? తెలపాలని కోరుతూ నిత్యం రాష్ట్ర వ్యాప్తంగా అన్నిచోట్ల మహిళలు పెద్ద సంఖ్యలలో గ్యాస్ ఎజెన్సీల వద్దకు వస్తున్నారు. ఇదే సమయంలో గ్యాస్ సిలిండర్లను ఇళ్ల వద్దకు చేర్చే డెలివరి బాయ్స్‌ను ఆయా ప్రాంతాల మహిళలు అనేక ప్రశ్నలతో వేధించసాగారు. తమ వద్దకు వస్తున్న మహిళలను ఏజెన్సీల నిర్వాహకులు సముదాయించలేక పోతున్నారు. సిలిండర్లపై సబ్సిడి విషయం గురించి తమకు ఇప్పటి వరకు సర్కారు నుంచి ఎలాంటి సమాచారం లేదని, ఒకవేళ దీనిపై ఆదేశాలు అందితే ఎలా అమలు చేయాలనే దానిపై మేమే మీకు ఫోన్ దా ్వరా తెలియపరుస్తామని నిర్వాహకులు చెబుతున్నారు. ఒకవేళ అందరికి సమాచారం చెప్పలేక పోతే డెలివరి బాయ్స్‌లో అయినా వివరాలు తెలియపరుస్తామని నిర్వా హకులు అంటున్నారు. ఈ విషయంలో మహిళలతో సహా ఎవరూ దళారుల మాటలు నమ్మవద్దని, సబ్సిడి ఇప్పిస్తామని ఎవరైనా డబ్బులు అడిగితే ఇవ్వవద్దని నిర్వాహకులు కోరుతున్నారు.



సత్కార గ్రహీతలతో బండారు దత్తాత్రేయ తదితర సంస్థ కార్యవర్గ సభ్యులు

# తెలుగుభాష ఖ్యాతిని ఇనుమడింపజేయాలి

**హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ**

**హైదరాబాద్ (రవీంద్రభారతి), డిసెంబరు 24, ప్రభాతవార్త :** నానాటికీ వ్యాప్తిని కోల్పోతున్న తెలుగుభాషను కాపాడుకోవాల్సి న, ఖ్యాతిని విశ్వవ్యాప్తంగా ఇనుమడింపజేయాల్సి న అవస రం, బాధ్యత యావత్ తెలుగుజాతిపై ఉందని హర్యానా రాష్ట్ర గవర్నరు బండారు దత్తాత్రేయ అన్నారు.
దేశానికి స్వాతం త్ర్యం సిద్ధించి 2047నాటికి వందేళ్లు పూర్తికాబోతు న్నాయని, ఆ సమయానికి దేశాన్ని ప్రపంచంలోనే అగ్రగా మిగా తీర్చిదిద్దడానికి ప్రధాని నరేంద్రమోదీ అభ్యుదయ, పక్కా ప్రణాళికతో దేశాన్ని అన్నిరంగాల్లో ముందుకు తీసుకువెళుతున్నారని తెలిపారు. రవీంద్రభారతి ప్రధాన మందిరంలో తెలంగాణ అమెరికా తెలుగు సంఘం టిటిఏ గ్రాండ్ ఫినాలే కల్చరల్ ఈవెంట్ భారత కోఆర్డినేటర్ ద్వారకానాథ్ ఆధ్వర్యంలో జరుగగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బండారు దత్తా త్రేయ, విశిష్ట అతిథులుగా ఉత్స వాల సలహా మండలి వ్యవస్థాపకుడు డా. మల్లారెడ్డి, అధ్య క్షుడు వంశీరెడ్డి, అధ్యక్షుడు ఎలెక్ట్ ఎం.నవీన్‌రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఉపాధ్యక్షుడు డా. నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి కవితారెడ్డి, కోశాధికారి పెద్దిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. సభకుముందు వర్ధమాన గాయకుల సినీసంగీత విభావరి, ఇతర సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను ఎంతగానో అలరించి మంత్ర ముగ్ధులను చేశాయి, చివరిగా వివిధరంగాల్లో విశేషసేవలందించిన ప్రముఖులను అతిథుల చేతులమీదుగా ఘనంగా సత్కరించి వారి సేవలను కొనియాడుతూ మున్ముందు సమాజానికి మరిన్ని సేవలందించాలని సూచించారు.

# ఫార్మసీ ఎన్నికల అవకతవకలపై విచారణ జరిపించాలి

**ఫార్మసిస్టుల సంతకాలు వెరిఫై చేయాలి**

**ప్రభుత్వానికి తెలంగాణ ఫార్మా సొసైటీ విజ్ఞప్తి**

**హైదరాబాద్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జరిగిన మెడికల్ కౌన్సిల్ ఎన్నికల్లో అవకతవకలు జరిగాయని.. వాటిపై విచారణ జరిపిం చాలని తెలంగాణ ఫార్మా సొసైటీ డిమాండ్ చేసింది. తెలంగాణ రాష్ట్ర ఫార్మసీ కౌన్సిల్ ఎన్నికల నిర్వహణలో అవకతవకలకు పాల్పడుతూ .. ఎన్ని కల అధికారిగా విధులు నిర్వహించిన రిజిస్ట్రార్ యోగానందం, జూనియర్ క్లర్క్ గోపి కార్యాలయం సిబ్బంది అక్రమాలపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని తెలంగాణ ఫార్మా సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు ఆకుల సంజయ్ రెడ్డి డిమాండ్ చేశారు.
ఎన్నికల నిర్వహణపై ఎంక్వైరీ కమిషన్ వేసి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఫామ్ డి డిక్లరేషన్స్‌లో సీరియల్ నంబర్, బ్యాలెట్ పేపర్లో సీరియల్ నంబరన లేదని.. ఫామ్ డీపై పెట్టిన సిగ్నేచర్ ఫార్మసిస్ట్ కౌన్సిల్‌లో చేసిన సిగ్నేచర్ వెరిఫై చేయాలన్నారు. 53వేల ఫార్మసిస్టు ఓటర్లలో రిజిస్టర్ పోస్టులు ఎంత మందికి చేరాయని ప్రశ్నించారు. 20వేల ఓట్లు పోస్ట్ ద్వారా పోల్ అయితే 6500 ఎలా రిజెక్ట్ చేశారని ప్రశ్నించారు.
మొత్తం ఓట్లు 53వేలు అని వాటిలో అధికారులు లెక్క చూపింది కేవలం 29,594 ఓట్లేనని.. మిగిలిన 23,406 ఓట్లు ఎక్కడికి పోయాయని మండిపడ్డారు. ఫార్మసీ కౌన్సిల్ ఖజానా దాదాపు రూ. కోటి వరకు బూడిదపాలు చేసినట్టు అయిందని మండిపడ్డారు.

# ఎల్కతుర్తి బస్సు ప్రమాద ఘటనపై విచారణకు ఆదేశం

**టిఎస్ఆర్టీసి ఎండి సజ్జనార్**

**హైదరాబాద్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ డిపోకు చెందిన పల్లె వెలుగు అద్దె బస్సు ప్రమాదానికి గురైన ఘటనపై విచారణకు ఆదేశించినట్లు టీఎస్ఆర్టీసీ ఎండి విసి సజ్జన్నార్ తెలిపారు. ఆదివారం హుజూరాబాద్ హన్మకొండ రూట్‌లో వెళ్తున్న బస్సు ఎల్కతుర్తి సమీపంలోకి రాగానే వెన వైపున రెండు టైర్లు ఒక్కసారిగా ఊడిపోయాయి. ఈ ప్రమాదంలో బస్సు కొద్దిగా డ్యామేజ్ అయింది. బస్సును వెంటనే ఆపడం వల్ల ప్రయాణికులు ఎవరికీ ప్రమాదం జరగలేదు. ఈ ఘటనపై పూర్తి వివరాలతో సమగ్ర నివేదికను అందించాలని అధికారులను సజ్జన్నార్ ఆదేశించారు. హుజూరాబాద్ డిపోకు చెందిన బస్సు ఓవర్ లోడింగ్ వల్లే ప్రమాదానికి గురైనట్లు వస్తున్న వార్తల్లో నిజం లేదన్నారు. ప్రమాద సమయంలో బస్సులో 42 మంది ప్రయాణికులు ఉన్నారనీ, ప్రమాదం జరిగిన వెంటనే బస్సులోని 42 మందిని సురక్షితంగా మరొక బస్సులో టీఎస్ఆర్టీసీ అధికారులు మరొక బస్సులోకి తరలించినట్లు పేర్కొన్నారు. ప్రమాద సమయంలో బస్సులో 80 మంది ప్రయాణికులు ఉన్నారని జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని స్పష్టం చేశారు. అద్దె బస్సుల నిర్వహణ విషయంలో వాటి యజమానులు అప్రమత్తంగా ఉండాలనీ, తరచూ తనిఖీలు చేస్తూ తమ బస్సులను ఎప్పుడూ ఫిట్‌గా ఉంచుకోవాలని సూచించారు. బస్సుల నిర్వహణ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలనీ, సురక్షితమైన ప్రయాణానికి ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకుండా పూర్తి సామర్థ్యంతో బస్సులను నడపాలనీ, ఏమాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించినా ప్రమాదాలు సంభవిస్తాయని ఈ సందర్భంగా సజ్జన్నార్ హెచ్చరించారు.

**నిరుద్యోగులకు టోకరా..**

# నోయిడా మోసగాడి అరెస్టు


సిసిఎస్‌కు చిక్కిన మోసగాడు

**హైదరాబాద్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** బడా కంపెనీల్లో మంచి జీతాలతో ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మించి నిరుద్యోగులను నిండా ముంచుతున్న ఉత్తర ప్రదేశ్‌లోని నోయిడాకు చెందిన ఓ మోసగాడిని సిసిఎస్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఇతని వద్ద నుంచి లాప్‌టాప్‌లతో పాటు ఇంకొన్ని వస్తువులను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను సిసిఎస్ జాయింట్ సిపి ఎ.వి రంగనాథ్ ఆదివారం మీడియాకు వెల్లడించారు. నోయిడాకు చెందిన విజయ్‌కాంత్ (34) ఓ మోసగాడు. తానుండే ప్రాంతంలోనే ఓ కాల్ సెంటర్‌ను ఏర్పాటు చేసి దక్షిణాది నగరాలకు చెందిన నిరుద్యోగులను టార్గెట్ చేయసాగాడు. వెబ్‌సైట్లలో ఆకర్షణీయమైన ప్రకటనలను ఇవ్వడం, దీని ద్వారా నిరుద్యోగులను ఆకర్షించి వారి నుంచి దరఖాస్తులను వాటితో పాటు పలురకాల ఫీజుల పేరిట లక్షలాది రూపాయలు వసూలు చేసి, ఆనక ఫోన్ లు స్విచాఫ్ చేస్తుంటాడు. ఇందు కోసం పెద్ద ఎత్తున సిం కార్డులను కొని వాటి ద్వారా కాల్ సెంటర్‌లోని ఉద్యోగులతో ఫోన్లు చేయిస్తుంటాడు. కాగా ఇతని గోల్‌మాల్ కంపెనీని నమ్మి హైదరాబాద్‌లోని నాంపల్లికి చెందిన ఓ నిరుద్యోగి రెండు లక్షల 20 వేల 327 రూపాయలు చెల్లించి మోసపోయాడు. దీంతో బాధితుడు నేరుగా సైబర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా దీని ఆధారంగా కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడు విజయ్‌కాంత్ ఆచూకీ తెలుసుకుని నోయిడా వెళ్లి అతన్ని అరెస్టు చేశారు. ఈ సందర్భంగ అతని వద్ద ఆరు లాప్‌టాప్‌లతో పాటు 23 సెల్‌ఫోన్లు, 80 సిం కార్డులు, బ్యాంకు చెక్‌పోస్టులు, బ్యాంకు కార్డులు జప్తు చేశారు. నిందితుడిని రిమాండుకు తరలించారు.

# ప్రజాదర్బార్ పొమ్మంటే తెలంగాణ పార్టీ ఆదుకుంది

**ఇల్లందు అన్నపూర్ణకు అండగా నిలిచిన మాజీమంత్రి కెటిఆర్**

**హైదరాబాద్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** ప్రజల కష్టసుఖాలు వింటాము, అండగా నిలబడతామంటూ అధికారం అందిన వారో రోజులపాటు హడావుడి చేసిన ప్రజా దర్బార్ కేవలంప్రచారానికి మాత్రమే పరిమితమైనట్లు కనిపిస్తుందని మాజీ మంత్రి కెటిఆర్ అన్నారు. ఇల్లందు పట్టణం ఆజాద్‌నగర్‌కు చెందిన అన్నపూర్ణ వందల కిలోమీటర్లు ప్రయాణం చేసి హైదరాబాద్‌కు వచ్చింది. ప్రజదర్బార్ ప్రచారం ఆర్భాటాన్ని చూసి నాలుగుసార్లు దరఖాస్తు ఇచ్చానని తెలిపింది. దరఖాస్తు తీసుకోవడం మినహా ఇంకా మిగిలిన సమాచారం కానీ, స్పందన కానీ ఏ మాత్రం లేదని తెలిపింది. తన ఆర్థిక కష్టాలను, తన పిల్లల చదువుల ఇబ్బం దులను, తన దుర్భరమైన జీవితాన్ని వివరిం చినా, ప్రజా దర్బార్‌లో ఊరట దక్కులేదు అని పేర్కొంది. వందల కిలోమీటర్లు ప్రయాణం చేసి వచ్చి ప్రజార్భార్‌లో నాలుగుసార్లు దరఖాస్తులు పెట్టుకున్న దయతలచలేదు, అసెంబ్లీ వద్దకు వెళ్లి సిఎం రేవంత్‌రెడ్డిని కిలసేందుకు రోజంతా కాపలా కాస్తే పోలీసులు పొమ్మారని తెలిపింది. చివరకు తెలంగాణ భవన్‌కు వెళ్లి కెసిఆర్‌ను, కెటిఆర్‌ను కలిస్తే మీకు కొంత అండ దొరుకు తుందని చెబితే తెలంగాణ భవన్‌కు చేరుకు న్నానని, కెటిఆర్‌ను కలిసి వెంటనే తన బాధ విని వ్యక్తిగత స్థాయిలో రూ.లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించారని అన్నపూర్ణ సంతోషం వ్యక్తం చేసింది. అధికారంలో ఉన్నా, లేకున్నా ప్రజల కష్టసుఖాలు వినడానికి సాధ్యమైనంత వరకు సాయం చేయడానికి ముందుకు వచ్చిన కెటిఆర్‌కు అన్నపూర్ణ దన్యవాదాలు తెలిపింది. అన్నపూర్ణ బాధలు విన్న తరువాత, ఆమె కూతరు నర్సింగ్ చదువు కోసం లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని కెటి ఆర్ అందించారు. బంజారాహిల్స్‌లో ఉన్న తన ఇంటికి పిలిపించుకుని చెక్కును అందించారు.


తన కూతురు విద్యకోసం కుటుంబ ఆర్థిక సహాయం కోసం సహకారం అందించిన కెటిఆర్‌కు అన్నపూర్ణ దన్యవాదాలు తెలిపింది.

# ఉమ్మడి జిల్లాలకు ఇన్‌చార్జి మంత్రుల నియామకం

**హైదరాబాద్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రజలకు తన పాలన మరింత చేరువ చేసేందుకు ఉమ్మడి జిల్లాలకు ఇంచార్జీ మంత్రులను నియమించారు. జిల్లా అభివృద్ధి, సమీక్షకు ఇంచార్జీ మంత్రలు బాధ్యత తీసుకొంటారు. రంగారెడ్డి - శ్రీధర్ బాబు, హైదరాబాద్-పొన్నం ప్రభాకర్, మెదక్ -కొండా సురేఖ, ఆదిలా బాద్‌కు- సీతక్క, కరీంనగర్ - ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మహబూబ్‌నగర్- దామో దర రాజనర్సింహా, ఖమ్మం- కొమటిరెడ్డి వెంకటరెడ్డి, నిజామా బాద్-జూపల్లి కృష్ణారావు, నల్లగొండ -తుమ్మల నాగేశ్వరావు, వరంగల్ పొంగులేటి శ్రీనివాసరెడ్డిలను ఇన్‌చార్జి మం త్రులుగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నియ మించారు. ఇన్‌చార్జీ మంత్రులు గతంలో అసెంబ్లీ నియో జకవర్గాల నిధులతో చేపట్టాల్సి న అభివృద్ధి పనులు గుర్తించి మంజూరు ఇచ్చేవారు.

# పౌర సరఫరాల విభాగం అధిపతిగా డిఎస్ చౌహాన్

**రెండోసారి ఐపిఎస్ అధికారి ఏలుబడిలో సివిల్ సప్లై**


పౌర సరఫరాల విభాగం కమిషనర్‌గా నియమితులైన డిఎస్ చౌహాన్

**హైదరాబాద్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** రాష్ట్ర పౌర సరఫరాల విభాగం కమిషనర్‌గా సీనియర్ ఐపిఎస్ అధికారి అదనపు డిజి హోదాలో వున్న దేవేంద్ర సింగ్ చౌ హాన్ నియమితులయ్యారు. ఇంతకు ముందు ఆయన హైదరాబాద్ అదనపు పోలీసు కమిషనర్ (శాంతి భద్రతలు), రాచకొండ పోలీసు కమిషనర్‌గా పనిచేయడం తెలిసిందే. ఎన్నికల తరువాత జరిగిన బదిలీలలో డిఎస్ చౌహాన్‌కు స్థాన చలనం కలిగింది. కాగా ఆదివారం జరిగిన బ్యూరోక్రాట్ల బదిలీలలో డిఎస్ చౌహాన్‌కు పౌర సరఫరాల విభాగం కమిషనర్‌గా బాధ్యతలు అప్పగించారు. పౌర సరఫరాల విభాగం కమిషనర్‌గా ఐపిఎస్ అధికారి నియమితులవడం ఇది రెండవసారి. ఇంతకు ముందు 2019 లో బిఆర్ఎస్ సర్కారు హయాంలో సీనియర్ ఐపిఎస్ అధికారిగా వున్న సి.వి ఆనంద్ మూడేళ్ల పాటు పనిచేశారు. ఆనంద్ హయాంలోనే పౌర సరఫరాల విభాగంలో అనేక సంస్కరణలు అమలయ్యాయి. ఈ విభాగంలో జరిగే గోల్‌మాల్ వ్యవహారాలు కూడా తగ్గాయి. ఈ నేపథ్యంలోనే పౌర సరఫరాల విభాగం బాధ్యతలను మరోసారి ఐపిఎస్ అధికారికి సర్కారు అప్పగించినట్లు తెలిసింది.

# గురుకుల ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

**ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పిఆర్‌జిటిఎ విజ్ఞప్తి**

**హైదరాబాద్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని గురుకుల ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ప్రొగ్రెసివ్ రికగ్నైజ్ గురుకుల టీచర్స్ అసోసియేషన్(పీఆర్‌టీజీఏ) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆదివారం ఆయన నివాసంలో పీఆర్‌టీటీఏ రాష్ట్ర అధ్యక్షులు దిలీప్ కుమార్ రెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వివిధ గురుకులాల్లోని ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేలా చూడాలని కోరినట్టు దిలీప్ కుమార్ రెడ్డి చెప్పారు. అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దిలీప్ కుమార్ రెడ్డి నేతృత్వంలో సంఘం నేతలు ఉప్పు అశోక్, డాక్టర్ నిర్మలానందం, రామకృష్ణారెడ్డి, పానుగంటి విజయ్ కుమార్ తదితరులు సీఎంని కలిసినట్టు వారు తెలిపారు. గురుకులాల్లోని ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేలా చూడాలని కోరారు. మరోసారి సచివాలయంలో సమావేశం కావాలని సీఎం కోరినట్టు నేతలు చెప్పారు. సీఎంని కలిసిన తరువాత మాజీ మంత్రి షబ్బీర్ అలీని కూడా కూడా కలిసినట్టు వారు తెలిపారు.

# జిహెచ్ఎంసిలో నిధుల కొరత..

**పనులు నిలిపివేసిన కాంట్రాక్టర్లు**

**హైదరాబాద్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** జిహెచ్ఎంసిలో పనులు చేస్తున్న కాంట్రాక్టర్లకు గత యేడాది నుంచి జిహెచ్ఎంసి బిల్లులు చెల్లించకపోవడంతో వారు పనులు పూర్తిగా నిలిపివేశారు. ప్రభుత్వాలు, పాలకులు మారినా జిహెచ్ఎంసి పరిస్థితి మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అన్నట్లు మారాఇంది. జిహెచ్ఎంసి పరిధిలో ఆరు సర్కిళ్లలో 1100కోట్లకు పైగా కాంట్రాక్టర్లకు బకాయిలు ఉన్నాయి. గతంతో బకాయిల కోసం ధర్నాలు చేస్తే రూ.300కోట్లు విడుదల చేశారు. త్వరలో విడుదల చేస్తామని అధికారులు హామి ఇచ్చారు. ఆ నిధులు విడుదల కాకపోవడంతో మరోసారి కాంట్రాక్టర్లు పనులు ఆపివేశారు. కాలనీలలో పనులకు సంబంధించి రూ.700కోట్లు, డబుల్ బెడ్ రూం ఇండ్లకు సంబంధించి రూ.400కోట్లు బకాయిలు ఉన్నాయి. చార్మినర్, ఉప్పల్, ఎల్‌బినగర్, ఖైరతాబాద్, కాప్రా సర్కిళ్లలలో పనులు ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయినట్లు సమాచారం. నిధులు విడుదల అయితే తప్ప అభివృద్ధి పనులు ముందుకు సాగించలేమని కాంట్రాక్టరున తెగేసి చెప్తున్నట్లు తెలిసింది.

**తక్కువ ధరకు మహింద్రా ట్రాక్టర్ అమ్మే నెపంతో**

# అమాయకుడికి టోకరా.. సిసిఎస్‌కు చిక్కిన కేటుగాళ్లు

**హైదరాబాద్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** తక్కువ ధరకు మహింద్రా ట్రాక్టర్ ఇప్పిస్తామని చెప్పి ఓ అమాయకుడిని నిండా ముంచిన ముగ్గురు కేటుగాళ్లను సిసిఎస్ పోలీ సులు అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను సిసిఎస్ జాయింట్ సిపి ఎ.వి రంగనాథ్ ఆదివారం మీడియాకు వెల్లడించారు. ఎపిలోని రాజమండ్రికి చెందిన తాడి నవీన్ కుమార్ (45) ఓ చిన్నపాటి ఉద్యోగి. అయితే తనకున్న తెలివి తేటలతో అమాయకులను నిండా ముంచడంలో దిట్ట. ఇతను తనకు పరిచయం వున్న రాజ మండ్రికి చెందిన కంచర్ల మధు (41), శ్రీనివాస్ దుర్గా ప్రసాద్ (55)లు కలిసి తాము మహింద్రా కంపెనీకి అధీకృత డీలర్లుగా చెప్పుకుంటూ అమాయకులను ముంచసాగారు.
ఈ క్రమంలో హైదరా బాద్‌కు చెందిన దేని రత్నం అనే వ్యక్తి వీరికి పరిచయం అవ్వగా అతన్ని తెలివిగా బోల్తా కొట్టించి తక్కువ ధరకు మహింద్రా ట్రాక్టర్‌ను త క్కువ ధరకు ఇస్తామని నమ్మించి అతని వద్ద నుంచి మూడు లక్షల 54 వేల 236 రూపాయలను బ్యాంకు ద్వారా తీసుకుని ఆ తరువాత పత్తా లేకుండా పోయారు. దీనిపై బాధితుడు సిసిఎస్‌కు ఫిర్యాదు చేయగా దీని ఆధారంగా కేసు నమోదు చేసిన పోలీసులు ముగ్గురు నేరగాళ్లపై కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. నిందితులను రి మాండుకు తరలించారు. కాగా ఈ తరహా మోసాలపట్ల ప్రజలు జాగ్రత్తగా వుండాలని సిసిఎస్ జాయింట్ సిపి రంగనాథ్ కోరారు.


సిసిఎస్‌కు చిక్కిన కేటుగాళ్లు

# 150 వార్డుల వారీగా పటిష్ట కార్యాచరణ రూపొందించాలి

**జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్‌రోస్**

**హైదరాబాద్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** ప్రజాపాలనను సమర్థవంతంగా నిర్వహించడానికి జిహెచ్ఎంసి అదనపు కమిషనర్లు, జాయింట్ కమిషనర్లు, జోనల్ కమిషనర్లు 150 వార్డుల వారీగా పటిష్ట కార్యాచరణ రూపొందించాలని జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్‌రోస్ అధికారులను ఆదేశించారు. ఆదివారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చేల్, సంగారెడ్డి కలెక్టర్లు అనుదీప్ దురిశెట్టి, భారతి హోలికేరి, జోనల్ కమిషనర్లు అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిహెచ్ఎంసి కమిషనర్ మాట్లాడుతూ జిహెచ్ఎంసి వ్యాప్తంగా ప్రజా పాలన కార్యక్రమాన్ని 150 వార్డులలో డిసెంబరు 28వ తేది నుంచి జనవరి 6వ తేది వరకు వార్డుల వారీగా నిర్వహించేందుకు ప్రణాళికను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ప్రజా పాలన నేపథ్యంలో భాగంగా మహాలక్ష్మి రూపాయలు 500కే గ్యాస్ సిలిండర్ పథకాలను ప్రవేశపెట్టి ప్రజల నుంచి దరఖాస్తులను తీసుకుంటామన్నారు.
ప్రతి వార్డులో నాలుగు ప్రధాని కూడలి లోకేషన్‌ను గుర్తించి, నాలుగు టీంలను ఏర్పాటు చేయాలని ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు మధ్యాహ్నం రెండు గంటల నుంచి 6గంటల వరకు షిప్టుల వారీగా దరఖాస్తులను స్వీకరించాలన్నారు. దరఖాస్తు స్వీకరించాలని వారికి రిసిప్ట్ జారీ చేయబడుతుందన్నారు. నమూనా దరఖాస్తు అవసరమైనవి ప్రింట్ చేసి చేసి ఇవ్వాలని ప్రజలు దరఖాస్తులో పాటు తమ ఆధార్ కార్డును రేషన్‌కార్డులను జత చేయాలన్నారు. దరఖాస్తులను స్వీకరించినప్పుడు మహిళల కోసం ప్రత్యేక క్యూలైన్ పాటించాలన్నారు. ప్రజా పాలనపై ప్రజలకు స్వీకరించే లోకేషన్ సమాచారం ముందస్తుగా తెలియజేయాలన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులను సంబంధిత శాసనసభ్యులు ఆహ్వానించాలన్నారు. ముందస్తుగా ప్రజాపాలనపై ప్రత్యేక సమావేశాలు నిర్వహించి అవగాహన కార్యక్రమం నిర్వహించాలన్నారు. సంబంధిత వార్డులలో దరఖాస్తు ఫారాలను అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్లు శృతి ఓజా, స్నేహశబరీష్, ఉపేందర్‌రెడ్డి, జోనల్ కమిషనర్ వెంకటేష్ దోత్రే, మమత, శ్రీనివాస్‌రెడ్డి, రవికిరణ్, వెంకన్న, హైదరాబాద్ అదనపు కలెక్టర్, డిఆర్ఓ వెంటకటాచారి, జాయింట్ కమిషనర్ సంధ్యలు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు : జెడ్పీ చైర్మన్

విజయనగరం అర్బన్, డిసెంబర్ 24, ప్రభాతవార్త



విజయనగరం జిల్లా ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తూ జిల్లాపరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం క్రిస్మస్ పండుగ సందర్భంగా ప్రజల జీవితాల్లో సంతోషాన్ని నింపాలని ఆకాంక్షించారు. కరుణా, క్షమ, ఆనందంతో నిండిన ప్రేమను తోటివారికి అందించాలని యేసుక్రీస్తు చేసిన బోధనలో మానవాళి ఎంతగానో ప్రభావితం చేశాయని అన్నారు. యేసు పుట్టిన జన్మదినానికి గుర్తుగా క్రైస్తవ సోదర సోదరీమణులందరూ జరుపుకొనే ఈ క్రిస్మస్ పండుగ ఉమ్మడి విజయనగరం జిల్లా ప్రజల జీవితాల్లో సంతోషాన్ని నింపాలని, క్రైస్తవ సోదరుల ఇంట ఆనందపు కాంతులు వెదజల్లాలని మనసారా కోరుకుంటూ మజ్జి శ్రీనివాసరావు తమ మనోభావాలను వ్యక్తం చేశారు. జిల్లా ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, జిల్లా అధికారులకు మనస్ఫూర్తిగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## క్రిస్మస్ పండుగ సందర్భంగా వినతుల స్వీకరణ రద్దు : కలెక్టర్

విజయనగరం అర్బన్, డిసెంబర్ 24, ప్రభాతవార్త

సోమవారం క్రిస్మస్ పండుగ సందర్భంగా డిసెంబర్ 25న కలెక్టర్ కార్యాలయంలో ప్రజల వినతుల స్వీకరణ రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి తెలిపారు. జిల్లాస్థాయిలో ప్రజల వినతుల స్వీకరణ, జగనన్నకు చెబుదాం కార్యక్రమం కూడా లేదని ఆమె అన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గుర్తించాలన్నారు. క్రిస్మస్ ప్రజల అందరి జీవితాల్లో సంతోషాన్ని నింపాలని, ప్రతీ ఇంటి ఆనందం కాంతులు వెదజల్లాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఆకాంక్షించారు. జిల్లా ప్రజలందరికీ ఒక ప్రకటనలో క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. సాటిమానవులపట్ల ప్రేమ, దయ, కరుణ, క్షమాగుణం చూపడం యేసుక్రీస్తు బోధనలో అనుసరనీయమని పేర్కొన్నారు. ఈ లోకానికి మార్గదర్శి అయిన యేసు జన్మించిన దినమే ఈ క్రిస్మస్ పర్వదినం. అందరిలో నూతన ఉత్సాహాన్ని నింపాలని, ఆయురోగ్యాలు సిద్ధించాలని ఆకాంక్షించారు. శాంతి,సౌబాగ్యాలు వర్ధిల్లాలని ఆమె కోరారు.

## ప్రతీ ఒక్కరికి హక్కులపై అవగాహన కలిగి ఉండాలి : ప్రిన్సిపాల్

శృంగవరపుకోట, డిసెంబర్ 24, ప్రభాతవార్త



ప్రతి ఒక్కరూ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.హెచ్.కేశవరావు తెలిపారు. ఆదివారం జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా ఎస్.కోట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హక్కులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కేశవరావు పాల్గొని మాట్లాడుతూ ఏ వస్తువు కొనుగోలు చేసినా వినియోగదారులు ఖచ్చితంగా బిల్లులు తీసుకోవాలని దీని ద్వారా బ్లాక్ మార్కెట్‌ను అరికట్టవచ్చునని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జి.వీరన్న, వలీఖాన్, ఆర్.శ్రీలక్ష్మి, అప్పలరాజు, డి.హైమావతి, సురేష్, ప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

## యువజన సంఘం అధ్యక్షునిగా ఏకనాథ్



రామభద్రపురం, డిసెంబర్ 24, ప్రభాతవార్త

మండలంలో వైఎస్సార్‌సిపి పార్టీ యువజన అధ్యక్షునిగా ఏక్‌నాద్‌ను ఆదివారం ఎమ్మెల్యే శంబంగి అప్పలనాయుడు ఆశీసు స్సలతో ప్రకటించారు. రామభద్రపురం మండలంలో మంచి విధేయునిగా ఉంటూ పార్టీ కార్యక్రమాలు చురుకుగా పాల్గొనేవాడు. ఈ సందర్భంగా ఏక్‌నాద్ మాట్లాడుతూ నాకిచ్చిన బాధ్యత నేను రాబోయే ఎన్నికల్లో అందరినీ కలుపుకుని ఎమ్మెల్యే గెలుపునకు కృషి చేస్తామన్నారు. నాకు ఇచ్చిన ఈ పదవి కట్టబెట్టినందుకు ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడుకు ధన్యవాదాలు తెలిపారు.

## ప్రతిభావంతులకు ఫీజు భారం : లోకం మాధవి

భోగాపురం, డిసెంబర్ 24, ప్రభాతవార్త



నేటికి ఎంతోమంది ప్రతిభావంతులు ఫీజులు బారం కారణంగా చదువుకు దూరమవుతున్న పరిస్థితి నెలకొంటుందని నెల్లిమర్ల నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి లోకం మాధవి అన్నారు. ముఖ్యంగా పేద విద్యార్థులు ఆర్థిక పరిస్థితులు అనుకూలించక విద్యను మధ్యలోనే ఆపేస్తున్నారన్నారు. గత 20 ఏళ్ళుగా పేద విద్యార్థులను ప్రోత్సహించే విధంగా ఆమె సాల్కర్‌షిప్‌లు అందజేయడం జరుగుతుందన్నారు. అదే క్రమంలో ఈ సంవత్సరం కూడా స్కాలర్‌షిప్ కార్యక్రమంలో భాగంగా భోగాపురం జనసేన పార్టీ కార్యాలయంలో సుమారుగా రెండు లక్షల 61 వేల రూపాయలు తమ సొంత నిధుల నుంచి చేయూత అందజేయడం జరిగిందన్నారు. అలాగే పూసపాటిరేగ జనసేన నాయకుడు కోల శ్రీను ప్రమాదవశాత్తూ తన కాళ్లు పోగొట్టుకున్నారు. ఆయనకు జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం ఉన్నందున జనసేన పార్టీ తరపున రెండు వారాల క్రితమే జనసేన పార్టీ భోగాపురం పార్టీ కార్యాలయంలో మూడు లక్షల చెక్కును అందజేయడం జరిగిందని లోకం మాధవి తెలిపారు.

## గురుదేవా ఛారిటబుల్ ట్రస్టులో పలు సేవా కార్యక్రమాలు

కొత్తవలస, డిసెంబర్ 24, ప్రభాతవార్త



శ్రీ గురుదేవా చారిటబుల్ ట్రస్టు వారి ఆధ్వర్యంలో ఆదివారం ఒడిశాకు చెందిన బజ అనే గ్రామంలో మంగళ సంజీవరెడ్డి పౌండేషన్ వారి సహకారంతో సుమారు రెండు వేల మందికి పైగా ఉచితంగా దుప్పట్లు, కందువాలు పంపిణీ చేశారు. హరేరామ హరే కృష్ణ వారి ఆధ్వర్యంలో రెండు వేలు భగవద్గీత పుస్తకాలు, గాయత్రి మెడికల్ కాలేజి సెక్రటరీ సోమరాజు వారి సహకారంతో వెయ్యిమందికి పైగా ఉచితంగా వైద్య శిబిరం ఏర్పాటు చేసి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగింది. అంతేకాకుండా అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన ముంచినపుట్టు గ్రామంలో రమణమూర్తి వారి సహకారంతో సుమారు 800 మందికి పైగా ఉచితంగా దుప్పట్లు, కందువాలు పంపిణీ చేశారు. ట్రస్టు చైర్మన్ రాపర్తి జగదీష్‌కుమార్, సుబ్బారావు, డాక్టర్ అచ్యుతరామయ్య (ఆర్థో) డాక్టర రాఘవేంద్ర, (పిడియా) డాక్టర్ దిలీప్, డాక్టర్ సుప్రజ, ట్రస్టు బృందం తదితరులు పాల్గొన్నారు.

## అడ్డు అదుపులేని అక్రమ ఇసుక రవాణా

మక్కువ, డిసెంబర్ 24, ప్రభాతవార్త

మండలంలోని దేవరసిర్లాం సమీపాన మడతోట రేవు నుంచి సువర్ణముఖి నదీ నుంచి అక్రమంగా ఆదివారం ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుక యథేచ్ఛగా అక్రమ రవాణా కొనసాగుతున్న పట్టించుకునే వారే లేరని పలువురు ఆరోపిస్తున్నారు. ఇసుక రేవు నుంచి దారిలోకి నాటుబండ్ల ద్వారా తీసుకొచ్చి ట్రాక్టర్‌లో లోడ్ చేసుకుని అక్రమ రవాణా పార్వతీపురం వరకు కొనసాగుతుందని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు అనధికార రీచ్‌ల నుంచి అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని పలువురు కోరుకుంటున్నారు. ఓ ట్రాక్టర యజమాని ఈ వ్యవహారమంతా నడుపుతున్నారని, అధికారులు చేతులు తడుపుతూ ఈ తంతు కొనసాగిస్తున్నారని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

## జగన్ రాష్ట్రానికి సుపరిపాలన అందిస్తున్నారు : ఎమ్మెల్యే

శృంగవరపుకోట, డిసెంబర్ 24, ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ రాష్ట్రానికి సుపరిపాలన అందిస్తున్నారని ఎమ్మెల్యే కుడబండి శ్రీనివాసరావు తెలిపారు. ఆదివారం ఎస్.కోట సచివాలయం -1, పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కడుబండి పాల్గొని ప్రసంగించారు. గత టీడీపీ ప్రభుత్వానికి ప్రస్తుతం వైసిపి ప్రభుత్వానికి వ్యత్యాసాలను ఆయన ప్రజలకు వివరించారు. టీడీపీ ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం రెండూ ఆపార్టీ నాయకులు, కార కర్తలకే వర్తించాయన్నారు. వైసిపి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి జగన్ అమలు చేసిన ప్రతీ సంక్షేమ పథకం నేరుగా అర్హులైన లబ్ధిదారులకే చేరాయని తెలిపారు. అంతేకాకుండా వాలంటరీ, సచివాలయాల వ్యవస్థలను ఏర్పాటు చేసి నేరుగా ప్రజలు వద్దకే పరిపాలన అందించిన ఘనత సీఎం జగన్‌కే దక్కిందన్నారు. ఈ రోజు సీఎం జగన్ పాలనలో రాష్ట ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారని రానున్న ఎన్నికల్లో మళ్లీ వైసిపిపార్టీని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్ వాకాడ రాంబాబు, వైస్ఎంపిపి పినిశెట్టి వెంకటరమణ, మండల వైసిపి అధ్యక్షుడు మోపాడ కుమార్, వైసిపి నాయకులు వెంకటరావు, ఆవాల కృష్ణ, యలమంచిలి అప్పారావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పార్టీ కార్యాలయం ప్రారంభం

### పార్టీ ఆదేశమే శిరోధార్యం : విజయ్‌చంద్ర

పార్వతీపురం, డిసెంబర్ 24, ప్రభాతవార్త



పార్టీ ఆదేశమే శిరోధర్యమని, పార్టీ ఆదేశానుసారమే తాను నడుచుకుంటున్నానని తాను అందరినీ కలుపుకుపోయే వ్యక్తినని తాను చేసే ప్రతి పని పార్టీ బాగు కోసం, కార్యకర్తల మంచి కోసమేనని టీడీపీ ఇన్‌చార్జి బోనెల విజయచంద్ర అన్నారు. ఆదివారం స్థానిక బైపాస్ రోడ్‌లో టీడీపీ నూతన పార్టీ కార్యాలయాన్ని రాష్ట్ర నాయకులు పోలిట్‌బ్యూరో సభ్యుడుగా కళా వెంకట్రావు, బొబ్బిలి యువరాజు బేబినాయన తదితరులు పాల్గొనగా బోనెల విజయ్‌చంద్ర ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు విలేకర్లతో మాట్లాడుతూ పార్టీ అదిష్టానం ఆదేశాల మేరకు నూతనంగా పార్టీ కార్యాలయాన్నీ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అసలు వైకాపా పాలనలో అన్ని వర్గాల ప్రజలు నానా ఇబ్బందులకు గురవుతున్నారని సీఎం జగన్ ఏలికలో ప్రజాస్వామ్యం ఖూనీ అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్క అవకాశం అని నమ్మబలికి రాష్ట్ర ప్రజానీకానికి నట్టేట ముంచారని అప్పుల రాష్ట్రంగా మార్చారని ఆరోపించారు. సీఎంగా జగన్ అధికారం చేపట్టిన వెంటనే ప్రజావేదికను కూల్చడం ద్వారా విధ్వంసకర పాలనకు తెర తీశారని అది చివరకు రైతులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, యువత, శ్రామిక, వ్యాపార వర్గాలు ఇలా ఒకటేంటి అందరి పట్ల ఇదే పరిస్థితి కొనసాగుతుందని అన్నారు. టీడీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విజన్ ఉన్న నాయకుడని రామరాజ్య స్థాపనకు మరో మారు సీఎంగా ఆయన్ని గెలిపించుకోవాల్సిన బాధ్యత అవసరం మనకు ఉందన్నారు. పార్వతీపురం నుంచి అది శ్రీకారం చుట్టాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో ప్రజల ఉత్సాహం, ఆదరణ కార్యకర్తల పటిష్ట కార్యాచరణ చూస్తుంటే రానున్న ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ విజయదుందబి మోగించడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. టీడీపీ అరుకు పార్లమెంటు బాధ్యులు కిడారి శ్రావణ్‌కుమార్, సాలూరు, కురుపాం, పాలకొండ నియోకజవర్గం ఇన్‌చార్జిలు గుమ్మడి సంధ్యారాణి, తోయక జగదీశ్వరి, నిమ్మక జైకృష్ణలు మాట్లాడుతూ అదిష్టానం దిశా నిర్దేశంతో పార్వతీపురం నియోజకవర్గ కేంద్రంలో నూతన కార్యాలయం ఏర్పాటు జరిగిందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ, జనసేన మిత్రపక్షాలు ఎన్నికల్లో గెలవడం ఖాయమన్నారు. రానున్న రోజుల్లో ఆ కోటమిదే అధికారం అని దీమా వ్యక్తం చేశారు. మన్యం జిల్లా నుంచి నలుగురు అభ్యర్థులను గెలిపించుకుని చంద్రబాబుకు బహుమతిగా ఇవ్వాలని పిలుపునిచ్చారు. నియోజవకర్గ ఇన్‌చార్జి బోనెల విజయచంద్ర మాట్లాడుతూ నూతన కార్యాలయంలో అన్ని వేళలా అందరికీ అందుబాటులో ఉండి పార్టీ కార్యక్రమాలను ముందుకు తీసుకుపోతానని హామీ ఇచ్చారు. పార్టీలో ఎవరిని విడిచి పెట్టిది లేదని అందరినీ కలుపుకుని పోవడంపై దృష్టి సారిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని నాలుగు మండలాల నాయకులు పార్టీ పెద్దలు జిల్లారిధిలోని ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కిశోర్‌దేవ్‌ను కలిసిన కిడారి శ్రవణ్‌కుమార్



కురుపాం, డిసెంబర్ 24, ప్రభాతవార్త

మాజీ కేంద్రమంత్రి వైరిచర్ల కిశోర్‌చంద్రదేవ్‌ని తెలుగుదేశం అరుకు పార్లమెంటు ఇన్‌చార్జి కిడారి శ్రవన్‌కుమార్ మర్యాదపూర్వకంగా ఆదివారం కలిశారు. కురుపాంలో కిశోర్ చంద్రదేవ్ కోటలో కలిసిన ఇరువురు మధ్య పార్టీ విషయాలను సుదీర్ఘంగా చర్చించారు. పార్లమెంటు పరిధిలో అన్ని నియోజవర్గంలో పర్యటించినట్లు తెలిపారు. గెలుపు తధ్యమని అన్నారు. మొదటగా కిశోర్ చంద్రదేవ్‌కు శాలువా కప్పి సన్మానించారు.

## ఆడుదాం ఆంధ్ర టోర్నమెంటు ర్యాలీ : చైర్‌పర్సన్

సాలూరు, డిసెంబర్ 24, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కమిషనర్ టి.జయరామ్ ఆధ్వర యంలో ర్యాలీ నిర్వహించగా చైర్‌పర్సన్ పువ్వల ఈశ్వరమ్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆదివారం ఉదయం ఈ ర్యాలీ మున్సిపల్ కార్యాలయం నుంచి బయలుదేరి జాతీయ రహదారి గుండా బోసుబొమ్మ సెంటర్‌కు చేరుకుని ప్రజలకు ఆడుదామాఆంధ్ర ఉద్దేశ్యం అవగాహన కల్పించారు. చైర్‌పర్సన్ మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్రలో అందరూ పాల్గొని ఆరోగ్యంగా ఉండాలని ముఖ్యంగా యువతీ యువకులు ఆటలు ఆడి తమ ఆరోగ్యంతో పాటు యాక్టివ్‌గా ఉండాలని కోరారు. ఎంపిడిఒ గొల్లపల్లి పార్వతి, సచివాలయ సిబ్బంది తదతరులు పాల్గొన్నారు.

## మీ సెల్‌ఫోన్లకు ఓ దండం... అంగన్వాడీ వినూత్న నిరసన

గజపతినగరం, డిసెంబర్ 24, ప్రభాతవార్త



అంగన్వాడీ హెల్పర్స్ యూనియన్ నిరవధిక సమ్మెలో భాగంగా ఆదివారం వినూత్నంగా నిరసన చేపట్టారు. మీ సెల్‌ఫోన్‌కో దండం... మీ యాప్‌లకు మరో దండం... అంటూ ప్రభుత్వం అగన్వాడీలకు ఇచ్చిన సెఫోన్లన్నీ ఒక చోట చేర్చి పూజా కార్యక్రమం చేపట్టారు. పసుపు, కుంకుమలు సమర్పించిన కొబ్బరికాయ కొట్టి సెల్‌ఫోన్లకు అంగన్వాడీలు పూజలు చేశారు. ప్రభుత్వం ఇచ్చిన సెల్‌ఫోన్లు నాణ్యతలేవని, యాప్‌లు రద్దు చేయాలని, ఎక్కువ యాప్ పెట్టి మానసిక వత్తిడికి గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందువల్ల యాప్‌లన్నీ రద్దు చేసి, పెరిగిన ధరలకు అనుగుణంగా బతకడానికి కీనస వేతనం అమలు చేసే మిగిలిన అంగన్వాడీ సమస్యలన్నీ పరిష్కారం చేయాలని అంగన్వాడీల నాయకులు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ప్రాజెక్టు అధ్యక్షుడు ఎం.సుబాషిణి, యూనియన్ ఇతర విభాగాల నాయకులు వాణి, నాగమణి, పద్మ, సన్యాసమ్మ, అనురాధ, పార్వతి, సిఐటియు నాయకులు కాంతరావు, నాని, సంఘం జిల్లా కార్యదర్శి రాకోటి రాములు పాల్గొన్నారు.

## ఘనంగా కందికొత్తల ముగింపు వేడుకలు


### థింసా నృత్యాలు, డప్పు వాయిద్యాలతో అలరించిన గిరిజనులు

గుమ్మలక్ష్మీపురం, డిసెంబర్ 24, ప్రభాతవార్త



ఏజెన్సీ ప్రాంతంలోని అన్ని గిరిజన గ్రామాల్లో ఆదివాసీలు జరుపుకుంటున్న పండుగల్లో ముఖ్యమైన పండుగ అయిన కందికొత్తల పండుగను ఆదివారం ఆదివాసీలు ఆనందోత్సవాల మధ్య ముగింపు వేడుకను ఘనంగా జరుపుకున్నారు. ఆదివాసీలు ఆచార సాంప్రదాయ బద్ధంగా వస్తున్న ఈ పండుగను గత మూడు రోజులు పాటు ఆనందాన్ని పాలుపంచుకుంటూ జరుపుకున్నారు. ఈ పండుగలో ప్రదానంగా తమ విశ్వాసంగా కొలిచే గొడ్డలమ్మ దేవతను కొలుస్తూ పూజలు నిర్వహిస్తూ ఈ మూడు రోజులు పాటు ఆదివాసీల ఆధారంగా వస్తున్న దింస నృత్యాలు, సన్నాయి వాయిద్యాలతో చట్టుపక్కల గ్రామాల్లో గొడ్డలమ్మ దేవతను ఊరేగింపుగా నిర్వహిస్తారు. మూడు రోజులు పాటు జరిగే ఈ పండుగ ఆదివారంతో ముగియడంతో మండల కేంద్రమైన ఎల్విన్‌పేట క్రికెట్ మైదానంలో అన్ని గిరిజన గ్రామాలకు చెందిన ఆదివాసీలు చేరుకుని దింసా నృత్యాలతో దప్పువాయిద్యాలతో పోటాపోటీగా ప్రదర్శించారు. ఈ వేడుకల్లో చిన్నారుల నుంచి వృద్దుల వరకు పాల్గొని ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు.

## వైకాపా మండల యువజన అధ్యక్షుడిగా గేదెల సురేష్



గజపతినగరం, డిసెంబర్ 24, ప్రభాతవార్త

గజపతినగరం మండల వైకాపా యువజన విభాగం అధ్యక్షుడుగా గేదెల సురేష్ నియమితులయ్యారు. మండలంలోని కాలంరాజపేట గ్రామానికి చెందిన గేదెల సురేష్ నియామకాన్ని ధృవీకరిస్తూ రాష్ట్ర వైకాపా అధ్యక్షుడు ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా గేదెల సురేష్ మాట్లాడుతూ పార్టీ అదిష్టానం తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయనన్నారు. మండలంలో పార్టీ బలోపేతానికి తన వంతు కృషిచేస్తానన్నారు. ఈ పదవికి తన పేరు సిఫార్సు చేసిన నియోజకవర్గ ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య, జిల్లా పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసరావుకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years

## గనివాడ బీమాలిలో వికసిత్ భారత్ కార్యక్రమం

లక్కవరపుకోట, డిసెంబర్ 24, ప్రభాతవార్త



మండలంలోని గనివాడ బీమాలి గ్రామాలలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం గ్రామీణ పేదరిక నిర్మూలన కోసం ప్రవేశపెట్టిన పథకాలు ప్రజలకు చేరువ చేయడం కోసం ప్రచార రథం ద్వారా వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయా గ్రామాల సర్పంచ్‌లతో పాటు ఎంపిటిసిలు గ్రామ కార్యదర్శులు వైద్య సిబ్బంది బారీ ఎత్తున ప్రజలు, బిజెపి నాయకులు ఎస్‌కోట నియోజకవర్గ కన్వీనర్ ఎలమంచిలి ప్రసాద్, పార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర ఒబిసి మోర్చ మాజీ కార్యదర్శి దొడ్డి సూర్యరావు, ఈ కార్యక్రమం కోఆర్డినేటర్ లోక్‌నాద్ పాల్గొన్నారు. పార్టీ నాయకులు ఎలమంచిలి ప్రసాద్ మాట్లాడుతూ దేశంలో పేదరికం పోగొట్టడమే ప్రధాన లక్ష్యంగా నరేంద్ర మోడీ పని చేస్తున్నారని అన్నారు. డి సూర్యరావు మాట్లాడుతూ ఉజ్వ యోజన ఆయుష్మాన్ భారత యోజన జలజీవన్ మిషన్, విశ్వకర్మయోజన పేదల స్థితిగతుల మార్చే గొప్ప పథకాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉజ్వల పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్ ఉచితంగా మహిళకు అందించడం జరిగింది. అలాగే ఆయుష్మాన్‌భారత్ కార్డు, లబ్దిదారులు అందించడం జరిగింది.

## ఇళ్ల నిర్మాణం పూర్తిచేయకపోతే రద్దు తప్పదు

### జిల్లా గృహ నిర్మాణ శాఖ పిడి శ్రీనివాసరావు హెచ్చరిక

నెల్లిమర్ల,, డిసెంబర్ 24, ప్రభాతవార్త



జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలను ఇంకా ప్రారంభించని వారు, ప్రారంభించి సగంలో నిలిపి వేసిన వారు తక్షణం పనులను ప్రారంభించి పూర్తిచేయాలని, లేదంటే ఇళ్లను రద్దు చేసి వేరే లబ్దిదారులకు కేటాయించడంజరుగుతుందని జిలా గృహనిర్మాణ సంస్థ ప్రోజెక్టు డైరెక్టర్, నెల్లిమర్ల నగర పంచాయితీ ప్రత్యేక అధికారి వి.శ్రీనివాసరావు స్పష్టం చేశారు. జరజాపుపేటలోని నగరపంచాయతీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు ఇంటి వద్ద ఆదివారం నిర్వహించిన సమావేశంలో లబ్దిదారులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి నవ రత్నాల్లో భాగంగా పేదలందరికీ ఇళ్లు నినాదంతో అర్హులైన పేదలందరికి ఉచితంగా స్థలాలు ఇచ్చి , ఇంటి నిర్మాణానికి నిధులు మంజూరుచేస్తున్నారని అన్నారు. ఇంత కాలం ఇళ్లు కావాలని కోరిన వారే ఇప్పుడు ఇంటి నిర్మాణానికి వెనుకడుగు వేస్తుండడం ఆశ్చర్యంగా ఉందని అన్నారు. ఇంటి నిర్మాణంలో కాలయాపన చేస్తే మంజూరును రద్దుచేయడం తప్పదని శ్రీనివాసరావు హెచ్చరించారు. ఇంటి నిర్మాణం పూర్తి చేసిన వారికి బిల్లులు చెల్లించేందుకు నిధులు సిద్దంగా ఉన్నాయని, ఈ విషయాన్ని లబ్దిదారులు తెలుసుకోవాలని అన్నారు. ప్రభుత్వం ఇస్తున్న అవకాశాన్ని లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని శ్రీనివాసరావు సూచించారు. ఈ సమావేశంలో నగర పంచాయితీ వైస్ చైర్మన్ రామారావుతో పాటు రాష్ట్ర నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్ మద్దిల వాసు, గ్రామ పెద్దలు నల్లి శ్రీను, తుమ్మునారాయణమూర్తి, పాంద్రంకి సత్యనారాయణ, గృహ నిర్మాణ శాఖ మండల ఎఇ రొంగలి పవన్‌కుమార్, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

## 38 ఏళ్ల క్రితం కలిసి చదువుకుని...

### అదే పాఠశాలలో ఇప్పుడు కలుసుకుని ... కేరింతలు... ఆనంద భాష్పాలు...

### గజపతినగరంలో ఆనందంగా సాగిన పూర్వవిద్యార్థుల కలయిక

గజపతినగరం, డిసెంబర్ 24, ప్రభాతవార్త



వారంతా 38 ఏళ్ల కిందట ఒకే పాఠశాలలో విద్యనభ్యసించారు. ఉన్నతచదువుల కోసం విడిపోయి ఉద్యోగ రీత్యా రాష్ట్ర , రాష్ట్రేతర ప్రాంతాల్లో కుటుంబాలతో జీవిస్తున్నారు. ఇప్పుడు వారంతా అదే పాఠశాలలో కలిశారు. అంతే ...వారి ఆనందానికి అవధులు లేవు,ఒకరినొకరు కలుసుకుని కేరింతలు కొట్టారు.పాత సంఘటనలు గుర్తు చేసుకుంటూ ఆనంద బాష్పాలు రాల్చారు. ఆనందంతో ఉప్పొంగిపోయారు.ఒకరి యోగక్షేమాలు పరస్పరం తెలుసుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. గజపతినగరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1984-85 బ్యాచ్ పదో తరగతి విద్యార్దులు 38సంవత్సరాల తర్వాత మళ్లీ ఆదివారం అదే పాఠశాలలో కలిశారు. పూర్వవిద్యార్దుల ఆత్మీయ కలయిక పేరిట వారంతా అదే పాఠశాలను వేదికగా చేసుకుని కలుసుకున్నారు. సుమారు నాలుగు దశాబ్దాల తర్వాత అదే పాఠశాల వేదికగా కలుసుకోవడాన్ని వారికి మానసిక ఆనందాన్ని తెప్పించింది. అప్పటి గురువులను గుర్తు చేసుకుని మరీ ఈ వేడుకలకు ఆహ్వానించి మనస్ఫూర్తిగా ఘనంగా సత్కరంచారు.అప్పటి హెచ్ఎం అల్లు అప్పలస్వామిని ఉపాధ్యాయులు రామారావు,భాషా,పద్మావతి,దైవ కృపలను దుశ్శాలువ, పూలదండలతో ముంచెత్తారు. జ్ఞాపికలను అందజేశారు. అప్పటి సంగతులను, సంఘటనలను గుర్తు చేసుకుని ఆనంద డోలికల్లో మునిగి తేలారు. ఈ బ్యాచ్‌కు చెందిన వారు కొంత మంది సుదూర ప్రాంతం నుంచి సైతం హాజరు కావడం విశేషం. ఈ బ్యాచ్‌కు చెందిన విద్యార్థి త్రివిక్రమరావు పక్కనే ఉన్న మెంటాడ మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా పనిచేస్తుండడం గమనార్హం. అలాగే బెంగుళూరులో సాఫ్ట్‌వేర్ ఇంజీనీర్‌గా స్థిరపడిన అరసాడ రఘురామ్,బెంగళూరు నుంచి మరో పూర్వ విద్యార్థి అవసరాల శారద,హైదరాబాద్‌లో స్థిరపడిన విజయలక్ష్మి,చత్తీస్‌ఘడ్ రాజధాని రాయ్‌పూర్‌లో స్థిరపడిన సీతారామ్, చందక అప్పలనాయుడు తదితరులు కూడా ఈ వేడుకలకు హాజరు కావడంతో పూర్వవిద్యార్దులందరూ ఆనందించారు.

## వైసీపీ యూత్ మండల కమిటి అధ్యక్షునిగా అంబళ్ల కిరణ్‌కుమార్ నియామకం

నెల్లిమర్ల, డిసెంబర్ 24, ప్రభాతవార్త



వైసిపి యువజన విభాగం నెల్లిమర్ల మండల కమిటి అధ్యక్షుడుగా మండలంలోని బొప్పడాం గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు అంబళ్ల కిరణ్‌కుమార్‌ను పార్టీ అధిష్టానం నియమించింది.ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. కిరణ్‌కుమార్ ఇప్పటికే ఆ గ్రామ సర్పంచ్‌గా కూడా వ్యవహరిస్తున్నారు. పార్టీ కార్యక్రమాల పట్ల చురుగా వ్యవహరించే కిరణ్‌కుమార్‌ను యూత్ వింగ్ మండల కమిటి అధ్యక్షుడుగా నియమించడం పట్ల పార్టీ శ్రేణుల్లో సర్వత్రా హర్షం వ్యక్తమవుతున్నది. కిరణ్‌కుమార్ పదేళ్ల కు పైగా పార్టీకి సేవ చేస్తున్నారు. గ్రామంలో పార్టీ బలోపేతానికి కృషి చేయడంతో పాటు మండలస్థాయిలో కూడా అటు నాయకులతోనూ, ఇటు యువకులతోనే మంచి సంబంధాలు నెరపి పార్టీ కార్యక్రమాల విజయవంతానికి తన వంతు కృషి చేస్తున్నారు. తన తల్లి అంబళ్ల సుగుణవతి గతంలో గ్రామ సర్పంచ్‌గా కూడా వ్యవహరించారు. కిరణ్‌కుమార్‌కు పదవి రావడం పట్ల ఎంపీపీ అంబళ్ల సుధారాణి, జెడ్‌పిటిసి గదల సన్యాసినాయుడు, దక్షిణ మధ్య రైల్వే సలహా మండలి సభ్యుడు అంబళ్ల శ్రీరాములునాయుడు, డిసిసిబి వైస్‌చైర్మన్ చనమల్లు వెంకటరమణ, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్‌డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు,వైస్ ఎంపీపీలు పతివాడ సత్యనారాయణ, సారికి వైకుంఠంనాయుడు, పలువురు సర్పంచ్‌లు రేవళ్ల శ్రీనివాసరావు, మత్స శ్రీనివాస గోవిందనాయుడు, ఎంపీటీసీ బొంతు పురుషోత్తంనాయుడు, రెడ్డి సత్యనారాయణ, చనమల్లు స్వాతి, గోవిందనాయుడు తదితరులు కిరణ్‌కుమార్‌ను అభినందించారు.

## మృతి చెందిన స్నేహితుని కుటుంబానికి పదివేలు సహాయం



లక్కవరపుకోట, డిసెంబర్ 24, ప్రభాతవార్త

మండలంలోని జామి వీధికి చెందిన గంద్రేటి రామారావు 1997-98బ్యాచ్ పదోతరగతి ఎల్.కోట ఉననత పాఠశాలలో తమతో పాటు చదివిన మధ్యనే హఠాత్తుగా గుండెపోటుతో మరణించారని తెలుసుకున్న అతనితో పాటు పదోతరగతి చదువుకున్న పూర్వవిద్యార్థులు అందరూ కలిసి పది వేల రూపాయలు కుటుంబానికి ఆదివారం అందజేశారు. పూర్వ విద్యార్థులు అందరూ కలిసి సిల్వర్ జూబ్లీ ఉత్సవం గెట్‌టుగదర్ ఏర్పాటు చేసుకున్న సందర్భంగా మరణించిన తమ మిత్రుల కుటుంబాలకు తోచిన సహాయం చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ పిల్లా రమేష్, డిటి చొక్కాకుల శ్రీనివాసరావు, పసుపురెడ్డి జగదీష్, టి.రామకృష్ణ, ప్రసాద్, పూతిన శ్రీను తదితరులు పాల్గొన్నారు.

emptpy file:Layout 1 1/1/02 7:11 AM Page 1



## 'భక్త కన్నప్ప'లో యంగ్ బ్యూటీ

మంచు విష్ణు తాజా చిత్రం భక్త కన్నప్ప.. పాన్‌ఇండియా సినిమాగా రాబోతున్న ఈచిత్రం కోసం విష్ణు కఠినంగా కసరత్తు చేస్తున్నారు. ఈక్రమంలో ఈసినిమాలో మరో యంగ్ బ్యూటీ కూడ ఓ అతిథి పాత్రలో కన్పించనుంది.. హీరోయిన్ నభా నటేష్ ఈచిత్రంలో ఓ




కీలకపాత్రలో నటిస్తుననట్టు తెలుస్తోంది... ఆమె పాత్ర సెకండ్ హాఫ్‌లో ఉంటుందని తెలిసింది... అంతేకాదు నభానటేష్ ఓ స్పెషల్‌సాంగ్‌ను కూడ మేకర్స్ డిజైన్ చేశారని తెలుస్తోంది... ఓ ట్రైబల్ యువతిగా నభానటేష్ ఈచిత్రంలో నటిస్తోంది.. ఈచిత్రంలో మలయాళ స్టార్ హీరో మోహన్‌లాల్ కీలకపాత్రలో కన్పించనున్నారు... ఆదివాసీ తెగకు సంబంధించిన ఒక పాత్రలో మోహన్‌లాల్ అలరించనున్నారు... అలాగే ఈచిత్రంలో ప్రభాస్ మహా శివునిగా మరిన్ని సర్‌ప్రైజ్‌లు ఉంటాయని తెలిసింది..

## డిజిటల్ ప్రీమియర్‌కు రెడీ

లేడీ సూపర్‌స్టార్ నయనతార మైలురాయి 5వ చిత్రం, అన్నపూర్ణ డిసెంబర్1న తమిళంలో విడుదలైంది... నూతన దర్శకుడు నీలేష్ కృష్ణ దర్శకత్వం వహించిన ఈచిత్రం విమర్శకుల, ప్రేక్షకుల నుంచి మిశ్రమ స్పందన అందుకుంది.. ఈచిత్రం నెట్‌ఫ్లిక్స్‌లో ఓటిటి అరంగేట్రంకు రెడీ



అయ్యింది... అన్నపూర్ణ చిత్రం డిసెంబర్ 29న డిజిటల్ ప్రీమియర్‌గా మరోసారి ప్రేక్షకులను అలరించనుంది.. ఈ తమిళ చిత్రం తెలుగు, మలయాళ, కన్నడ, హిందీ డబ్బింగ్ వెర్షన్లను కూడ కలిగి ఉంటుంది. జీస్టూడియోస్, నాద్ స్టూడియోస్ , ట్రైడెంట్ ఆర్ట్స్‌పై జతిన్ సేథి , ఆర్.రవీంద్రన్ నిర్మించారు.. జై, సత్యరాజ్, కెఎస్ రవికుమార్, రెడిన్ కింగ్స్, అచ్యుత్ కుమార్, కుమారి సచ్చు, రేణుక, కార్తీక్ కుమార్, సురేష్ చక్రవర్తి తదితరులు మిగతా పాత్రల్లో కన్పించనున్నారు.

## గోపీచంద్ ' భీమా' షెడ్యూల్ ప్రారంభం

మ్యాచో స్టార్ గోపీచంద్ హీరోగా ప్రముఖ కన్నడ దర్శకుడు ఎ.హర్ష దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం భీమా..శ్రీ సత్యసాయి ఆర్ట్స్‌పై కెకె రాధామోహన్ ప్రతిష్టాత్మంగా నిర్మిస్తున్నారు. ఈసినిమా కొత్త షూటింగ్ షెడ్యూల్ ఆదివారం మంగళూరులో ప్రారంభమైంద.. గోపీచంద్‌తోపాటు ఇతర తారాగణంపాల్గొనే ఈ షెడ్యూల్‌లో మంగళూరులోని



దట్టమైన అడవుల్లో ఓ సాంఘ్ యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరించనున్నారు. పోస్ట్‌ప్రొడక్షన్ పనులు కూడా ఏకాలంలో జరుగుతున్నాయి.. మాస్, యాక్షన్‌తో కూడిన ఈసినిమాలో ఫ్యామిలీ ఆడియెన్స్‌ను మెప్పించే అంశాలుంటాయని మేకర్స్ తెలిపారు. భారీ ఎత్తున తెరకెక్కుతున్న ఈసినిమాలో గోపీచంద్ సరసన ప్రియా భవానీ శంకర్, మాళవిక శర్మ హీరోయిన్లుగా నటిస్తున్నారు.

## 'ఈగల్' నుంచి సెకండ్ సింగిల్

మాస్ మహారాజా రవితేజ తాజా చిత్రం ఈగల్... కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై తెరకెక్కిన ఈచిత్రం వచ్చేఏడాదిలో విడుదల కానుంది.ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చిందని మేకర్స్ తెలిపారు.. ఈగల్ ఫస్ట్ సింగిల్ ఊర మాస్ ఆంథమ్ ఆడు మచ్చా.. పాట చార్టబస్టర్ హిట్ అయ్యింది... ఇపుడు మేకర్స్ సెకండ్ సింగిల్ అప్‌డేట్ ఇచ్చారు.. గల్లంతే... పాటను డిసెంబర్ 27న విడుదల



చేస్తున్నట్టు మేకర్స్ ప్రకటించారు... సాంగ్ పోస్టర్‌లో రవితేజ, కావ్యాథాపర్ రొమాంటిక్ కెమిస్ట్రీ ఆకట్టుకుంది..ఫస్ట్ సింగిల్ మాస్ సాంగ్ అయితే సెకండ్ సింగిల్ మనసుని హత్తుకునే మెలోడీగా ఉంటుందని మేకర్స్ తెలిపారు.. ఈగల్‌లో రవితేజ మల్టిపుల్ షేడ్స్ ఉన్న పాత్రలో కన్పించ నున్నారు.. ఈచిత్రంలో అనుపమ పరమేశ్వరన్ మరో హీరోయిన్‌గా నటిస్తోంది.. నవదీప్, మధు బాల ఇతర పాత్రల్లో కన్పించనున్నారు.న కార్తీక్ ఘట్టమనేని ఎడిటింగ్, దర్శకత్వం వహిస్తున్నారు. టీజీ విశ్వప్రసాద్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. వివేక్ కూచిభొట్ల సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈచిత్రం 2024 సంక్రాంతి కానుకగా జనవరి 13న థియేటర్లలో విడుదల కానుంది.



ఈవెంట్ పిక్ : బబుల్ గమ్ మూవీ ప్రీబుకింగ్ ఈవెంట్‌లో యూనిట్



లేటెస్ట్ ఫొటో షూట్: స్రవంతి

## క్రేజీ ఎంటర్‌టైనర్‌లో...

యూత్‌స్టార్ హీరో నితిన్ హీరోగా మరోసినిమా రాబోతోంది.. ఈచిత్రానికి వెంకీ కుడుముల దర్శకత్వం వహిస్తున్నారు. కామెడీ యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో వస్తున్న ఈమూవీపై భారీ అంచానాలున్నాయి.. తాజాగా ఈసినిమా గురించి మరో ఆసక్తికరమైన రూమర్ విన్పిస్తోంది.. ఈసినిమా ఫ్లాష్‌బ్యాక్ కోసం ప్రస్తుతం రామోజీ ఫిల్మ్‌సిటీలో ఓ భారీ సెట్ వేస్తున్నారని తెలుస్తోంది... ఈ ఫ్లాష్‌బ్యాక్ లోని కామెడీ ట్రాక్ చాలా ఎంటర్‌టైన్‌గా ఉంటుందని, ముఖ్యంగా నితిన్ గెటప్ అండ్ సెటప్ చాలా ఫన్నీగా ఉంటుందని తెలుస్తోంది.



## చరణ్ సరసన బ్యూటీ

మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్ హీరోగా బుచ్చిబాబు సానాతో ఓ భారీ చిత్రం రానుంది.. ప్రీప్రొడక్షన్ పనుల్లో ఉన్న ఈచిత్రం తాజా సమాచారం కోసం అభిమానులు, ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.. ఈ ప్రాజెక్టులోఇద్దరు హీరోయిన్లు ఉన్నారని వారిలో బ్యూటీ కియారా అద్వానీ ఒక హీరోయిన్‌గా తీసుకోనున్నారని తెలిసింది.. ఈ పాత్ర, ఈసినిమాలో చాలా కీలకంగా ఉంటుందని తెలిసింది... దర్శకుడు శరత్ దర్శకత్వం వహిస్తున్న ఈచిత్రంలో ప్రస్తుతం రామ్‌చరణ్



హీరోగా గేమ్ ఛేంజర్ మూవీలో కూడా కియారా అద్వానీ నటిస్తున్న సంగతి తెలిసిందే... ఈసినిమాలో ఓ అతిథి పాత్ర కూడ ఉంటుందనే విషయం విదితమే... ఈ అతిథి పాత్రలో ఓ బాలీవుడ్ స్టార్‌ను తీసుకుంటారని తెలుస్తోంది..ఆ నటుడు ఎవరనేది తెలియాల్సి ఉంది.. ఈచిత్రానికి రెహమాన్ సంగీతం అందిస్తునాననరు..మైత్రీ మూవీ మేకర్స్‌తో నిరానమత వెంకట సతీష్ కిలారు నిర్మాణం వహిస్తున్నారు., ఈచిత్రం ఓ రంగస్థలం తరహా నాచురల్ అండ్ రస్టిక్ డ్రామాగా రాబోతోందనే టాక్ విన్పిస్తోంది.

**శాసనసభ చిత్రంతో హీరోగా గుర్తింపు తెచ్చుకున్న హీరో ఇంద్రసేన.. పాన్‌ఇండియా స్థాయిలో విడుదలైన ఆ చిత్రం తన కెరీర్‌కు టర్నింగ్ పాయింట్ గా నిలిచిందని శాసన సభ తర్వాత మంచి ఆఫర్లు వస్తున్నాయని చెబుతున్న ఇంద్రసేన నటించిన తాజా చిత్రం బద్మాష్ గాళ్లకి బంపర్ ఆఫర్ నిమాను విడుదల చేయాలని నిర్ణయించుకున్నారు. శాసన సభ న్యూఇయర్‌కు ముందే పలు కీలక సన్నివేశాల్లో నిమగ్నం అవుతున్నారు. ఈనెల 29 విడుదల కానుంది.. ఈసందర్భంగా ఇంద్రసేన మీడియాలో మాట్లాడారు. ఆయన మాటల్లోనే...**

## హీరోగా ఓ మెట్టు ఎక్కిస్తుంది:



శాసన సభ చిత్రం నటుడిగా ఎంతో గుర్తింపు తీసుకొచ్చింది.. ఈచిత్రం తర్వాత మంచి ఆఫర్లు వచ్చాయి... కానీ బాధ్యతగా సినిమాలు చేయాలని నిర్ణయించుకున్నా.. శాసన సభ సినిమా కంటే ముందే ఒకే చేసిన సినిమా బద్మాష్ గాళ్లకి .. బంఫర్ ఆఫర్ .. ఈచిత్రం కూడ నా కెరీర్‌ను మరో మెట్టు ఎక్కిస్తుందనే నమ్మకం ఉంది.. నేడు పమాజంలో జరుగుతున్న మోసాలు, బ్లాక్ మెయిలింగ్ చుట్టూ అల్లుకున్న కథ అన్నారు. పూర్తి ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది.. ప్రతిపాత్రలో సహజత్వం ఉంటుందని మేకర్స్ తెలిపారు. శాసన సభలో నా పాత్ర పూర్తి సీరియస్‌గా ఉంటుంది..కానీ చిత్రంలో నా పాత్ర అందుకు పూర్తివిరుద్ధంగా ఉంటోంది.. నా బాడీ లాంగ్వేజ్‌కు ఫర్ఫెక్‌నటకు తప్పులేకుండా చేశామన్నారు.. రవి చావలి దర్శకత్వం వహిస్తున్నారు..



## స్టన్నింగ్ లుక్‌తో యువత ఫిదా!

కావ్యా థాపర్.... టాలీవుడ్‌లో ఇపుడు ట్రెండ్ సంతరించుకున్న పేరు.. ఏక్ మినీ కథతో ఎంట్రీ ఇచ్చింది.. అనేక ప్రయోగాత్మక కంటెంట్ ఉన్న సినిమాల్లో నటించింది.. నటనకు ప్రాధాన్యత ఉన్న పాత్రల్లో నటిస్తోంది.. నటనతో పాటు ఆమె అందచందాలు, ప్రతిభాపాటలకు యువత ఫిదా అయ్యింది.. బాలీవుడ్‌లో రాజ్ అండ్ డీకే రూపొందించిన ఫర్జీలో నటించి దేశవ్యాప్తంగా మంచి గుర్తింపు పొందింది. సోషల్‌మీడియాలో సైతం అమ్మడు చాలా యాక్టివ్‌గా ఉంటుందనే విషయం తెలిసిందే.. తాజాగా ఫొటోషూట్లను ఇన్‌స్టా వేదికగా షేర్ చేసింది.. రీసెంట్‌గా ఓ ఫొటోగ్రాఫ్ ఇంటర్నెటల్‌లో వైరల్‌గా మారింది.. ఈభామ ఫ్లోరల్ డిజైనర్ టాప్‌లో ఎంతో అందంగా కన్పించిన ఫొటోను షేర్ చేసింది.. ఈ బ్యూటీ స్టన్నింగ్ లుక్ అందరి దృష్టిని ఆకర్షించింది. ప్రస్తుతం ఈ ఫొటో వైరల్‌గా మారింది. కెరీర్ పరంగా చూస్తే తెలుగు, తమిళ,. హిందీ చిత్రాల్లో నటిస్తోంది.. మహారాష్ట్రకుచెందిన ఈ భామ ఠాకూర్ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ కామర్స్‌లో చేరింది.. తత్కాల్ అనే హిందఈ లఘు చిత్రంలో నటించిన ఈ బ్యూటీ కొన్ని వాణిజ్య ప్రకటనల్లో కూడ మెరిసింది. తెలుగులో ఈ మాయ పేరేమిటో చిత్రంలో నటించింది.

## తూడి చర్చిలో ప్రార్ధనలు నిర్వహించిన జయకృష్ణ

వీరఘట్టం, డిసెంబర్ 24 ప్రభాతవార్త



మండలంలోని తూడి గ్రామంలోని ఆర్‌సిఎం కానుకల మాత విచారణ చర్చ్ వద్ద ఆదివారం పాలకొండ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ నిమ్మక జయకృష్ణ ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా అందరికీ మంచి జరగాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడే రావాలని ఆయన మోకాళ్లతో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని కేక్‌ను కూడా కట్ చేసి అక్కడి వారితో ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎఎంసి చైర్మన్ పొదిలాపు కృష్ణమూర్తినాయుడు, ప్రధాన కార్యదర్శి చింత ఉమా, టిఎన్‌టియుసి అధ్యక్షులు నివర్తి శశికుమార్, క్లస్టర్ ఇన్‌చార్జ్ జాడ శ్రీధర్, అలజింగి కృష్ణ, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు గొర్లె గౌరినాయుడు తదితరులు పాల్గొని ప్రార్ధనలు నిర్వహించారు.

## ఘనంగా క్రిస్మస్ పండుగ

ఆమదాలవలస, డిసెంబర్ 24 ప్రభాతవార్త

క్రిస్మస్ సందర్భంగా గాజుల కొల్లివలస చర్చిలో దళిత క్రైస్తవ అధ్యక్షులు రాధావిజయ్‌కుమార్ ఆధ్వర్యంలో మినీ క్రిస్మస్ ఘనంగా జరిగింది. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ లోకానికి మానవులకు క్రీస్తు బోధనలు ఆయన మాటలు ఆయన మార్గంలో ఎంతైనా అవసరం ఉందని అందుకో సమని ఈ లోక కళా ్యణార్ధం దేవుని కుమారుడిగా మానవులకు రక్షకుడుగా మనసవతారం ఎత్తిన దినమే క్రిస్మస్ సందేశాన్ని వినిపించారు. ఈ సందర్భంగా నిజమైన విశ్వాసం వృద్ధులకు సంఘస్తులకు పెద్దలకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు రాధా విజయ్‌కుమార్, రామారావు, గణపతి, ఉదయ్ శ్రీను ఇంకా అనేక మంది భక్తులు విశ్వాసులు పాల్గొన్నారు.

## పేదలకు దుస్తులు పంపిణీ చేసిన రాడ

ఆమదాలవలస, డిసెంబర్ 24 ప్రభాతవార్త



సమాజంలో క్రైస్తవులు ఎటువంటి తారతమ్యం లేకుండా సోదర భావంతో మెలగాలని రాష్ట్ర టీడీపీ మైనార్టీ విభాగ కార్యదర్శి దళిత క్రైస్తవ సంఘ అధ్యక్షులు రాడ విజయ్‌కుమార్ అన్నారు. క్రిస్మస్ వేడుకల్లో భాగంగా ఆదివారం మండలంలోని కొల్లివలస చర్చిలో విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో మినీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాడ మాట్లాడుతూ సమాజంలో శాంతి ప్రశాంతత సమకూర్చటానికి మానవ లోకానికి ఏసుక్రీస్తు బోధనలు ఎంతో అవసరమని ఆయన తెలిపారు. అలాగే సంగస్తులకు, వృద్ధులకు, పెద్దలకు దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంఘ సేవకులు రామారావు గణపతి ఉదయ్ శ్రీను పాల్గొన్నారు.

## క్రిస్మస్ శుభాకాంక్షలు : ఎమ్మెల్యే రెడ్డి శాంతి

పాతపట్నం/హిరమండలం, డిసెంబర్ 24 ప్రభాతవార్త



క్రిస్మస్ సందర్భంగా పాతపట్నం నియోజకవర్గ క్రైస్తవ సోదరులకు అందరికీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. దైవ కుమారుడు జీసస్ మానవుడిగా జన్మించిన మానవుడిగా జన్మించిన రోజును ప్రపంచమంతా క్రిస్మస్‌గా జరుపుకుంటున్నామని ఆమె అన్నారు. క్రిస్మస్ అనేది కేవలం ఒక పండుగ మాత్రమే కాదని, అది మనిషిని నిరంతరం సన్మార్గంలో నడిపించే దైనికమైన ఒక భావన అని అన్నారు. దుర్మార్గం నుంచి సన్మార్గానికి, అమానుషత్వం నుంచి మానవత్వానికి, చెడు నుంచి మంచికి, దురాశ నుంచి దాతృత్వం-త్యాగాలకు జీసస్ తన జీవితం ద్వారా బాటలు వేశారని ఎమ్మెల్యే చెప్పారు. సాటి మనుషుల పట్ల ప్రేమ, నిస్సహాయుల పట్ల కుణ, ఆకాశమంత సహనం, అవధులు లేని త్యాగం, శాంతియుత సహజీవనం, శత్రువుల పట్ల క్షమాగుణం కలిగి ఉండాలన్నారు.

## ఎస్సైగా ఎంపికైన నాగమణికి సత్కరించిన ఎంజీఆర్

పాతపట్నం, డిసెంబర్ 24 ప్రభాతవార్త



ఎల్.ఎన్.పేట మండలం పెద్దకోట గ్రామానికి చెందిన బొమ్మిడి నాగమణి ఎస్సై ఉద్యోగాన్ని సాధించిన సందర్భంగా పాతపట్నం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ సామాజికవేత్త మామిడి గోవిందరావు (ఎంజీఆర్) ఆమెకు పుష్పగుచ్ఛమిచ్చి దుశ్శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎంజీఆర్ మాట్లాడుతూ పేదింటి కుటుంబంలో పుట్టి ఉన్నతమైన ఉద్యోగాలు సాధించడం చాలా అభినందనీయమని తెలిపారు. కార్యక్రమంలో ఆయనతోపాటు ఎల్ఎన్‌పేట మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎంజీఆర్ శ్రేణులు పాల్గొన్నారు.

## డిగ్రీ 2వ సెమిస్టర్ ఫలితాల్లో స్వర్ణభారతి విద్యార్థుల విజయం

ఇచ్ఛాపురం, డిసెంబర్ 24 ప్రభాతవార్త



అంబేద్కర్ యూనివర్శిటీ డిగ్రీ 2వ సెమిస్టర్ ఫలితాలు విడుదలయ్యాయి. ఈ ఫలితాల్లో స్వర్ణభారతి డిగ్రీ కళాశాల విద్యార్థిని వలపల హర్షిత 9.4 గ్రేడ్ పాయింట్లు సాధించింది. మొదటి సెమిస్టర్‌లో కూడా 9.7 గ్రేడ్ పాయింట్లు సాధించడం విశేషం. కోవిడ్ సమయంలో తండ్రిని కోల్పోయిన శిరీష ఉన్నత విద్య లక్ష్యంగా ముందుకు సాగుతుండడంతో విద్యాసంస్థల చైర్మన్ చాట్ల తులసీదాస్‌రెడ్డి, ప్రిన్సిపాళ్లు సందీప్, జయప్రకాష్, ఇతర అధ్యాపక బృందం అభినందనలు తెలియజేసింది.

## రైల్వేస్టేషన్‌లో ఆటో పార్కింగ్‌కు అవకాశం కల్పించండి

ఇచ్ఛాపురం, డిసెంబర్ 24 ప్రభాతవార్త



స్థానిక రైల్వేస్టేషన్ ఆవరణలో ఆటో పార్కింగ్‌కు అవకాశం కల్పించాలని భగవతి స్వేచ్ఛావతి ఆటో యూనియన్ ప్రతినిధులు కోరారు. ఈ మేరకు శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు కు వినతిపత్రం అందజేశారు. గతంలో స్టేషన్‌లో ఆటోలు నిలుపుదల చేసేవారమని, ప్రస్తుతం ఆధునీకరణ పేరుతో అరకిలోమీటరు దూరంలో ఆటోలు నిలుపుదల చేయడం వల్ల ఇబ్బందులు పడుతున్నామని ప్రయాణీకులకు కూడా ఇబ్బందులు ఎదురౌతున్నా యని తెలిపారు. ఈ విషయాన్ని రైల్వే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బిసి సాధికార సమితి కన్వీనర్ కొండ శంకర్‌రెడ్డి, ఉలాసి ఎర్రయ్యరెడ్డి, బి.మోహనరావు, ముకుందరావు, తిరుమలరావు, గోపాల్, భాస్కర్, కాళి, తదితరులు పాల్గొన్నారు.

## ముస్తాబవుతున్న చర్చిలు

కోటబొమ్మాళి, డిసెంబర్ 24 ప్రభాతవార్త

నేడు సోమవారం క్రిస్మస్ పురస్కరించుకుని మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న చర్చిలు రంగురంగుల విద్యుద్దీపాలతో ముస్తాబవుతున్నాయి. క్రైస్తవ సోదరులు అత్యంత భక్తి శ్రద్ధలతో చర్చిలలో ప్రార్ధనలు చేస్తారు. ఈ మేరకు కోటబొమ్మాళి, పెద్దబమ్మిడి, చిన్నబమ్మిడి, దంత, దాసరిపేట, తదితర గ్రామాల్లో ఉన్న చర్చిలు ముస్తాబవుతున్నాయి.

## కోతుల దాడిలో గాయపడ్డ మహిళ

ఆముదాలవలస, డిసెంబర్ 24 ప్రభాతవార్త

కోతులు గుంపు దాడిలో మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. మండలంలోని చీమలవలస గ్రామానికి చెందిన బొడ్డేపల్లి అంజలి తమ కళ్లం వద్ద పనులు చేస్తుండగా కోతులు గుంపు ఒక్కసారిగా వచ్చి మీద పడి గాయాలు చేస్తున్న సమయంలో అది చూసిన స్థానికులు వెంటనే కేకలు వేయడంతో ఆ గుంపు అక్కడ నుంచి చెదిరిపోయింది. గాయపడ్డ అంజలిని 108 సహాయం ద్వారా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గ్రామంలో పనులకు బయటకు వెళ్లాలంటే కోతులు బెడద ఎక్కువగా ఉందంటూ గ్రామస్తులు వాపోయారు. ఇటీవల అదే గ్రామానికి చెందిన పశువుల గడ్డి మోపుతో వస్తున్న హనుమంత సన్యాసిరావును కూడా కోతులు వెంబడించి గాయపరిచాయి. పలువురు కోతులు బారిన పడి పొలం పనులు కూడా చేయడం మానేస్తున్నారు. ఊరికి ఆనుకుని ఉన్న తోటల్లో కోతుల స్వైరవిహారం ఎక్కువగా ఉంది. ఉదయం 10 గంటల సమయంలో గ్రామంలోకి చొరబడి ఇళ్లలో ఉన్న వస్తువులను చిందర వందర చేసి గ్రామస్తులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. కూరగాయల పంట పొలాల్లో చొరబడి చేనును పాడు చేస్తున్నాయని గ్రామస్తులు వాపోతున్నారు. అటవీ శాఖ అధికారులకు పలుమార్లు విన్నవించినప్పటికీ వాటిని నియంత్రించే చర్యలు చేటపట్టం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఏది ఏమైనా జిల్లా అటవీ శాఖ ఉన్నతాధికారులు చర్యలు తీసుకుని కోతులను నియంత్రించాలని ముక్తకంఠంతో కోరుతున్నారు.

## రోటరీ ఆధ్వర్యంలో కృత్రిమ అవయవాల పంపిణీ

ఇచ్ఛాపురం, డిసెంబర్ 24 ప్రభాతవార్త



స్థానిక రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఉచిత కృత్రిమ అవయవాలు పంపిణీ చేశారు. బరంపురం ఈస్ట్ రోటరీక్లబ్ ఇచ్ఛాపురంరోటరీక్లబ్ సంయుక్తంగా ఏడుగురుకి వీటిని అందజేశారు. రోటరీ జిల్లా గవర్నర్ రావురి సుబ్బారావు (దత్త) గుడ్‌విల్ విజేత సందర్భంగా రోటరీ హాలులో సమావేశం ఏర్పాటు చేశారు. బరంపురం అధ్యక్షులు జెన్నా, కార్యదర్శి లింగరాజు, ఇచ్ఛాపురం అధ్యక్షులు రోహిత్, కార్యదర్శి రాజ్‌కుమార్, అసిస్టెంట్‌గవర్నర్ దినేష్‌కుమార్, సభ్యులు రామారావు, రామకోటి, తులసీదాస్, అమీర్‌ఆలీ, నవీన్‌చౌదరి, కృష్ణమూర్తిరెడ్డి, డాక్టర్ త్రినాధ్‌రెడ్డి, గోపాల్, గోపి చౌదరి, లింగం చిరంజీవరావు, డాక్టర్ మోహన్ వెంకటేష్, వి.కె.ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## బ్లడ్‌క్యాన్సర్ బాధితురాలికి ఆర్థికసాయం

ఇచ్ఛాపురం, డిసెంబర్ 24 ప్రభాతవార్త



తులసిగాం గ్రామానికి చెందిన పొందర శిరీష అనే మహిళ బ్లడ్‌క్యాన్సర్ వ్యాధితో బాధ పడుతుంది. విషయం తెలుసుకున్న పలు సేవా సంఘాలు 74,840 రూపాయలు వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం చేశారు. తులసిగాం యువసేన ఫౌండేషన్ 57,840, సన్యాసిపుట్టుగ హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ 10వేలరూపాయలు, స్పెషల్ గైయ్ ఫౌండేషన్ 7వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేసింది.

## పురుషోత్తపురం పోలీస్ ఔట్ చెక్‌పోస్టును ఢీకొన్న ప్రైవేట్ ట్రావెల్ బస్

ఇచ్ఛాపురం, డిసెంబర్ 24 ప్రభాతవార్త



పురుషోత్తపురం జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన పోలీస్ ఔట్ చెక్‌పోస్టు వద్ద ప్రమాదం సంభవించింది. భువనేశ్వర్ నుంచి వైజాగ్ వెళ్తున్న కీర్తనసాయి ప్రైవేట్ ట్రావెల్ బస్సు డ్రైవర్ అతి వేగంగా నడిపి ఆగి ఉన్న కంటైనర్ లారీని ఢీకొంది. కంటైనర్ లారీ ముందుకి నెట్టడంతో పోలీస్ చెక్‌పోస్టు పూర్తిగా ధ్వంసమైంది. బస్ డ్రైవర్ మొగల్ల కిరణ్, క్లీనర్ గిరేందర్‌కుమార్ సాహు, మరియు విశాఖపట్నంకు చెందిన మద్దిల వాసుకు గాయాలయ్యాయి. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స నిర్వహించిన అనంతరం విశాఖపట్నం కెజిహెచ్‌కు తరలించారు. బస్సులో మిగిలిన ప్రయాణీకులకు ఎటువంటి గాయాలు కాలేదు. అదే సమయంలో రాత్రి వేళ తనిఖీ విధులకు వచ్చిన కవిటి ఎస్సై రాము కారు ఆగి ఉండడంతో కారు కూడాస్వల్పంగా ధ్వంసమైంది. టౌన్ హెచ్‌సి జగదీశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## జిల్లా క్రిస్టియన్ మైనార్టీ సెల్ కార్యదర్శిగా పుల్లెల నాగేశ్వరరావు

ఇచ్ఛాపురం, డిసెంబర్ 24 ప్రభాతవార్త



జిల్లా క్రిస్టియన్ మైనార్టీ సెల్ కార్యదర్శిగా పుల్లెల నాగేశ్వరరావు నియమితులైనట్లు జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ప్రత్తి అన్వేష్ చెప్పారు. కొర్లాం జెసి హోలీ చర్చ్ ఫాస్టర్‌గా హ్యూమన్‌రైట్స్ కమిషన్ జాతీయ అధ్యక్షునిగా బాధ్యతలు నిర్వహిస్తున్న జేడీని నియమించడం పట్ల ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులు ధర్మాన ప్రసాదరావు, సీదిరి అప్పలరాజు, జిల్లా పార్టీ అధ్యక్షులు కృష్ణదాసు, ఎంఎల్‌సి నర్తు రామారావు, సమన్వయకర్త పిరియా సాయిరాజ్, రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సంయుక్త కార్యదర్శి ప్రత్తి విజయ్‌కుమార్ తదితరులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## బిజెపి నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా సలాన

పాతపట్నం, డిసెంబర్ 24 ప్రభాతవార్త



పాతపట్నం నియోజకవర్గం భారతీయ జనతాపార్టీ ఇన్‌చార్జ్‌గా ప్రముఖ దంత వైద్య నిపుణులు డాక్టర్ సలాన శరత్‌కుమార్ నియామకం జరిగినట్లు బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, అధ్యక్షురాలు డాక్టర్ పురందేశ్వరి ప్రకటించారు. బిజెపి నియోజకవర్గపగ్గాలు చేపట్టిన డాక్టర్ సలాన శరత్‌కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతీయ జనతాపార్టీ రానున ్న ఎన్నికల్లో పార్టీ బలోపేతం, పార్టీ పటిష్టత, మండలాల వారీగా కార్యకర్తలతో సమావేశమై కమిటీల ఏర్పాటు ప్రజల్లో కేంద్ర ప్రభుత్వం ప్రజలకు చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు విస్తృతంగా తీసుకెళ్త రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి పాలనను ఎండగడుతూ అధిష్టాన నిర్ణయం మేరకు రానున్న ఎన్నికల్లో నడుచుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లాకు చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారుల సేవలకు గాను ఎ.వి.సురేష్‌కు మెమోంటో

హిరమండలం, డిసెంబర్ 24 ప్రభాతవార్త

జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా జిల్లా వినియోగదారుల కమిషన్ అధ్యక్షుడు మరియు జిల్లా వినియోగదారుల సంఘాల సమాఖ్య అధ్యక్షులు జిల్లా సివిల్ సప్లయ్ అధికారి చేతుల మీదుగా హిరమండలం వినియోగదారుల సంఘ అధ్యక్షులు అందవరపు వెంకట సురేష్‌కు ఆదివారం శ్రీకాకుళంలో మెమెంటోను అందజేశారు. వినియోగదారుల వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా మండలంలో వినియోగదారుడా మేల్కో మోసాలకు గురి కాకుండా అనే చైతన్య కార్యక్రమాలు దిగ్విజయంగా నిర్వహించినందుకు గాను గుర్తించి ఏ.వి.సురేష్‌కు ఈ మెమెంటోను అందజేశారని ఈ సందర్భంగా అందరికీ కృతజ్ఞతలు సురేష్ తెలిపారు. వస్తువులు ఆన్‌లైన్‌లో వినియోగదారులు కొనేటప్పుడు చాలా జాగ్రత్తలు పాటించాలని, మార్కెట్‌లో కళ్ల ముందు కొనే వస్తువులు కొనేటప్పుడు వస్తువు ఎదురుగా ఉంటుంది కాబట్టి అన్ని రకాలుగా చూసుకోవచ్చు గాని ఆన్‌లైన్‌లో ఎక్కువ మోసాలు జరుగుతాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వినియోగదారులు అధ్యక్షులు తదితరులు ఉన్నారు.

## పూర్ణాహుతి యాగంలో పాల్గొన్న అచ్చెన్నాయుడు

కోటబొమ్మాళి, డిసెంబర్ 24 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నివాసంలో మూడు రోజులుగా జరుగుతున్న చండీయాగం, సుద ర్శన, నారసింహ హోమం కార్యక్రమాలు ముగిసాయి. ఆదివారం మధ్యాహ్నం పూర్ణాహుతి యాగంలో టెక్కలి నియోజకవర్గం శాసనసభ్యుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు పాల్గొన్నారు.

## తూర్పు కాపుల భవన నిర్మాణానికి కోటి 65 లక్షలు

జలుమూరు/శ్రీకాకుళం, డిసెంబర్ 24 ప్రభాతవార్త



తూర్పుకాపు ఆత్మీయ సమ్మేళనం ఆదివారం కేశవరెడ్డి స్కూల్ పక్కన తోటలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం చాలా చక్కగా నిబద్ధతతో, క్రమశిక్షణగా, ఎటువంటి సమస్యలు లేకుండా నిర్వహించారని అన్నారు. తూర్పుకాపుల సమ్మేళనం వన సమారాధన కార్యక్రమంలో పాల్గొన్న ఎచ్చెర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ మాట్లాడుతూ కాపులు ఐక్యంగా ఉండాలని, ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆశిస్తున్నానని అన్నారు. జిల్లాలో నిర్మించబోతున్న తూర్పుకాపుల సంక్షేమ భవన నిర్మాణం నిమిత్తం ఒక లక్ష రూపాయలు వల్లభరావుపేట గ్రామం వారు సేకరించి తమ వంతు సహాయం అందించారని అదే విధంగా మిగతావారు ఆ గ్రామంలాగా ఆదర్శంగా చేసుకుని విరాళాలు అందించాలని పిలుపునిచ్చారు. తూర్పుకాపుల భవన నిర్మాణానికి అత్యధిక మొత్తంలో ఒక కోటి 65లక్షలు రూపాయలు విరాళంగా గేదెల శ్రీనుబాబు ప్రకటించారు. ఈనాటి మహాసమ్మేళనం ఒక చారిత్రాత్మకమైనది. ఇది తూర్పుకాపుల ఉప్పెన, సునామీ అన్నట్లు ప్రతి ఒక్కరు భాగస్వామ్యమయ్యారని ఈ కార్యక్రమం ఇంత విజయవంతం కావడానికి కారుకులైన డోల జగన్మోహనరావు, ఇజ్జాడ శ్రీనివాసరావులకు జాతి తరుపున అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం జిల్లా తూర్పుకాపుల అధ్యక్షులు సురంగి మోహనరావు అధ్యక్షతన జరిగింది. సంఘం తరపున వండాన మురళీ, రాంబాబు, రవి, కూర్మినాయుడులకు (ఎస్సై ఉద్యోగులు) వైద్యాధికారులు తాడేల శ్రీకాంత్, కోటేశ్వరరావు, పద్మావతి, వాకముల్లు శ్రీరామ్మూర్తి, లుకలాపు గోవిందలకు అధ్యక్షులు సురంగి మోహనరావుకు, డాక్టర్ గేదెల శ్రీనుబాబుకు, డోల జగన్‌కు తదితరులును ఘనంగా సన్మానం చేశారు. ఈ విధంగా జరగడానికి కారణం తూర్పుకాపుల ఉద్యోగ సంఘంగా ఏర్పడి కిలారి నారాయణరావు, రామజోగినాయుడు, నడిమింటి అప్పలనాయుడు తదితరులు అభివృద్ధికి కృషి చేశారన్నారు. ప్రత్యేకంగా కిమిడి కళా వెంకటరావుకు సిరిపురం తేజేశ్వరరావు, ఎంఎల్‌సి వేపాడ చిరంజీవికి ఘనంగా సంఘం తరపున సన్మానం చేశారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



## ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోండి!

రేగిడి, డిసెంబర్ 24 ప్రభాతవార్త



మండలం ఉంగరాడ గ్రామ సచివాలయ పరిధిలో గ్రామ సర్పంచ్ చల్ల భుజంగరావు శోభారాణిల ఆధ్వర్యంలో గ్రామసభ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంనకు ఎస్ఆర్‌పి ఎస్.మాధవరావు, డిఆర్‌పి కె.రామకృష్ణలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్ఆర్‌పి రామకృష్ణ మాట్లాడుతూ మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం పనుల్లో ఖచ్చితంగా రోజుకి 8 గంటలు ప్రతి ఒక్కరు ఉపాధిహామీ పనులు చేయాలని అన్నారు. జాబ్‌కార్డులు, పనిదినాలు కల్పించడం గూర్చి ఎవరైనా లంచం అడిగిన వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. చెరువు పనులే కాకుండా మొక్కల పెంపకం, కాలువలు పూడ్చివేత, ఇతర పనులు కూడా ఉన్నాయి కావున ఎవరికైనా జాబ్‌కార్డులు ఉన్న వారికి ఈ అవకాశం కూడా కల్పించడం జరుగుతుందని తెలిపారు. గ్రామ సర్పంచ్ భుజంగరావు శోభారాణిలు మాట్లాడుతూ గ్రామంలో సక్రమంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని సద్వినియగం చేసుకోవాలని పనులు బాగా చేసి గ్రామానికి మంచి పేరు తీసుకు వచ్చేలా ఉండాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. అలాగే సమావేశానికి హాజరైన అధికారులతో సర్పంచ్ భుజంగరావు, శోభారాణిలు మాట్లాడుతూ మేట్లు కొరకు ప్రభుత్వం చెప్పిన పేర్లు మాత్రమే రాసుకోవడం జరిగిందని ఆరుగురు పేర్లు కావాలని అడిగిన ఏ ఒక్కరు స్పందించడం లేదని సమస్యను తెలియపరిచారు. హాజరైన అధికారులు మాట్లాడుతూ పై అధికారుల దృష్టిలో పెట్టి న్యాయం జరిగేలా చూస్తామని తెలిపారు. గ్రామంలో గల చిక్కాల కోనేరు మోడల్ చెరువుగా మార్చాలని గ్రామ ప్రజలు, సర్పంచ్ కోరారు. ఈ విషయంపై కూడా పై అధికారుల దృష్టిలో పెట్టి ఖచ్చితంగా చేసే విధంగా చూస్తామని వారు హామీ ఇచ్చారు. పనులు లేక వలసలకు వెళ్లిన పరిస్థితి లేకుండా స్వగ్రామంలోని పనులు కల్పించిన మంచి పథకం మహాత్మాగాంధీ జాతీయ హామీ ఉపాధిహామీ పథకం అని ఈ పథకాన్ని సద్వినియోగం ప్రజలు చేసుకోవాలని సర్పంచ్ భుజంగరావు శోభారాణిలు అన్నారు. సక్రమంగా ఈ పథకాన్ని ఉపయోగించుకుని సమయానికి చేరుకుని ఇచ్చిన కొలతల ప్రకారం సక్రమంగా పనిచేయాలని బూరాడ గ్రామం ఉపాధి పనుల్లో మంచి పేరు వచ్చే విధంగా రాష్ట్రస్థాయిలోనే మంచి పేరు వచ్చే విధంగా పనులు చేయాలని ఏ ఒక్కరు గ్రామానికి అపకీర్తి తేకుండా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ ఏ.గౌరమ్మ, ఇంజనీరింగ్ అసిసె ంట్ ఎన్.రమేష్, టెక్నికల్ అసిస్టెంట్ భారతి, ఫీల్డ్ అసిస్టెంట్ పి.రామకృష్ణ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మద్యం దుఖాణాల్లో ముమ్మర తనిఖీలు



కోటబొమ్మాళి, డిసెంబర్ 24 ప్రభాతవార్త

మండలం కేంద్రంలోని మద్యం దుఖాణాల్లో ఆదివారం రాత్రి ఎక్సైజ్ విజిలెన్స్ అధికారులు ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. పలు రకాల బ్రాండ్‌లను నిశితంగా పరీక్షలు నిర్వహించారు. దుఖాణంలోని రికార్డులు పరిశీలించి నిల్వలను తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా విజిలెన్స్ ఎస్సై బి.అప్పారావు మాట్లాడుతూ ఇటీవల జిల్లాలో జరుగుతున్న మద్యం కల్తీ కారణంగా అన్ని దుఖాణాల్లో సాధారణ తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ తనిఖీల్లో ఈయన వెంట విజిలెన్స్ సిబ్బంది ఉన్నారు.

## గృహ ప్రవేశానికి నాయకులు హాజరు

కోటబొమ్మాళి, డిసెంబర్ 24 ప్రభాతవార్త



మండల కోఆప్షన్ సభ్యులు ఎస్.కె.రంజాన్ రాజుభాయ్ మండలం కొత్తపేట గ్రామంలో నిర్మించిన నూతన గృహ ప్రవేశం ఆదివారం జరిగింది. ఆయన ఆహ్వానం మేరకు పలువురునాయకులు హాజరయ్యా రు. మాజీ కేంద్రమంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి, జెడ్పీటీసీ దుబ్బ వెంకటరావు, మండల ఉపాధ్యక్షుడు దుక్క రోజారామకృష్ణారెడ్డి, కళింగ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు, వైసీపీ నాయకులు చింతాడ గణపతి, పేడాడ వెంకటరావు, న్యాయవాది లఖినేని శ్రీనివాసులు, శివారెడ్డి, దండాసి సింహాచలం, మండల కాంగ్రెస్ అధ్యక్షులు దాట్ల లింగమూర్తి, ముస్లీం సోదరులు హాజరయ్యారు. వీరందరికీ రాజుభాయ్ దుశ్శాలువలతో సత్కరించి పుష్పగుచ్ఛాలు అందజేశారు.

## మరిచిపోనివి మరల రానివి... ఆ జ్ఞాపకాలు

### బూర్జలో పూర్వపు విద్యార్థుల అపూర్వ కలయిక

బూర్జ, డిసెంబర్ 24 ప్రభాతవార్త



మండల కేంద్రమైన బూర్జ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1999-2000వ సంవత్సరంలో పదవ తరగతి చదువుకుని ఉపాధి రీత్యా ఎక్కడెక్కడో స్థిరపడిన పూర్వపు విద్యార్థులు ఆదివారం అదే పాఠశాలలో ఒక్కసారిగా కలుసుకున్నారు. 23 సంవత్సరాల తర్వాత పూర్వపు విద్యార్థులు అపురూప ఆత్మీయ కలయికతో పాఠశాల ఆవరణ ఆనందంతో దద్దరిల్లింది. గత మధుర స్మృతులను తలచుకుంటూ ఆనందంతో పొంగిపోయారు. ఒకరి ఇంటికి ఒకరు కుటుంబంతో సహా తప్పనిసరిగా రావాలంటూ సెల్ నెంబర్లు తీసుకుని ఆహ్వానించుకున్నారు.

**గురువులకు సన్మానం..**

పూర్వపు విద్యార్థులకు విద్యాబోధన చేసి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసి ఉన్నత స్థానంలో నిలిచిన గురువులకు అంగరంగ వైభవంగా మేళతాళాతో ఆహ్వానించి పూలమాలలు వేసి శాలువలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఉపాధ్యాయులతో బాల్యంలోని జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఆటపాటలు, నృత్యాలతో సందడి చేశారు. 2025వ సంవత్సరంలో మరోసారి అందరం కలుసుకుని పాఠశాల అభివృద్ధి చేసి నిరుపేద విద్యార్థులకు ప్రోత్సహించి చదువుకున్న పాఠశాల రుణం తీర్చుకోవాలని పూర్వపు విద్యార్థులు నిర్ణయించుకున్నారు. ముఖ్యులు వారాడ రాంబాబు, పైల సత్యన్నారాయణ, ఏనుగుతల శిరీష, భోగి హర్షవర్ధన్, సూరిబాబు, పిల్ల రమణ తదితరులు పాల్గొన్నారు.

## హనుమయ్యపేటలో వైద్య శిబిరం

బూర్జ, డిసెంబర్ 24 ప్రభాతవార్త



మండలంలోని కాలపర్తి పంచాయతీ పరిధిలోని ఉన హనుమయ్యపేట గ్రామంలో సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో ఆదివారం ఎంపీపీ కర్నేన దీప వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సత్యసాయి సేవా సంస్థలు ఆధ్వర్యంలో ఎన్నో బృహత్తరమైన సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు. మానవసేవయే మాధవసేవగా భావించి అనునిత్యం సేవాభావంతో కార్యక్రమాలు నిర్వహించడం గర్వించదగ్గ విషయం అన్నారు. ఈ సందర్భంగా పాలకొండ పట్టణంలోని శ్రీవిజయ హాస్పిటల్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో గ్రామంలోని 56 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు అభినయ్, స్రవంతి సందీప్ రవి మహేష్, శివ, హరిలతో పాటు జోనల్ కన్వీనర్ ఎం.జానర్ధనరావు, సంధి కన్వీనర్ సిహెచ్.సూర్యారావు, కోఆర్డినేటర్లు వెంకటరావు, జాడ షన్ముఖ, దేవుళ్ల భాస్కర్‌తేజ, చంద్రరావు, రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు గ్రామంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. అలాగే విద్యార్థులకు పుస్తకాలను అందజేశారు. అనంతరం మొక్కలు నాటారు.

## క్రీస్తు జన్మదిన వేడుకలకు మందిరాలు సిద్ధం

బూర్జ, డిసెంబర్ 24 ప్రభాతవార్త

యేసుక్రీస్తు జన్మదిన వేడుకల్లో భాగంగా మండలంలోని దాదాపు అన్ని గ్రామాల్లో కూడా ఆదివారం నాటికి క్రీస్తు మందిరాలు సిద్ధమయ్యాయి. ఈ మందిరాలకు రంగులు వేసి స్టార్లు, విద్యుత్ కాంతులతో అందంగా తీర్చిదిద్దారు.



25-12Pg10:Layout 1 1/1/02 6:45 AM Page 1



## టెస్ట్‌మ్యాచ్‌కోసం సఫారీ గడ్డపైకి కోహ్లీ

**సెంచూరియన్:** కుటుంబ అత్యవసర వైద్యప రిస్థితిపై స్వదేశానికి వచ్చిన విరాట్‌కోహ్లీ తొలి టెస్టుమ్యాచ్‌కోసం తిరిగి దక్షిణాఫ్రికా చేరుకున్నా డు. ఈనెల 26న సెంచూరియన్ వేదికగా మొదటి మ్యాచ్ జరుగుతుంది. విరాట్ భార త్‌కు రాకుండా లండన్ వెళ్లాడన్న కథనాలు



వచ్చాయి. తన ప్రయాణ వివరాలు బిసిసిఐకి వివరించాడని బిసిసిఐ వర్గాలుచెపుతున్నాయి. కోహ్లీ ప్రాక్టీస్ మ్యాచ్‌ల్లో ఆడటంలేదు. టీమ్ మేనేజ్‌మెంట్‌కు విరాట్‌కోహ్లీప్రణాళికలు షెడ్యూ లుపై పూర్తిస్థాయి అవగాహన ఉంది. అప్పటికప్పుడు అనుకుని ఆతడు లండన్‌కు వెళ్లలేదు. కోహ్లీ లండన్‌ట్రిప్‌కూడా ప్లాన్‌ప్రకా రమే జరిగింది. ఆతడుప్రతి విషయాన్ని బిసిసిఐకి తెలిపాడని సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. ఈనెల 15న దక్షిణాఫ్రికాకువెళ్లిన కోహ్లీ నాలుగు శిక్షణా సెషన్స్‌లో పాల్గొన్నాడు. 19న లండన్ వెళ్లాడు. అకనకడ కొన్ని రోజులున్న కోహ్లీ ఇపుడు దక్షిణాఫ్రికాకు తిరిగి వచ్చాడు. సెంచూరియన్ టెస్టు నేపథ్యంలో జట్టుతోపాటు మళ్లీప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొం టాడని ఆ అధికారి తెలిపాడు. ఇక వనేనడ సిరీస్‌లో గాయపడిన బ్యాటర్ రుతురాజ్‌గైక్వా డ్ స్థానంలో అభిమన్యు ఈశ్వరన్ ఎంపికయ్యా డు. భారత్ ఏజట్టుకు కెప్టెన్‌గా ఉన్న ఈశ్వరన్ రెండో టెస్టుకు అందుబాటులోకి వస్తాడు. 26న దక్షిణాఫ్రికా ఏజట్టుతో భారత్ ఏ జట్టు నాలుగురోజుల మానయచ్ ఆరంభం అవుతుంది. రజత్ పటీదార్, సర్ఫరాజ్‌ఖాన్, ఆవేశ్‌ఖాన్, రింకూసింగ్‌లను భారత్-ఏ జట్టులోకి తీసుకున్నారు. కుల్‌దీప్‌యాదవ్‌ను బిసిసిఐ విడుదలచేసింది.




ఆట

## ఆసీస్‌పై ఉమన్ ఇండియా టెస్ట్ విక్టరీ

### ఎనిమిది వికెట్ల తేడాతో గెలిచిన భారత్

**ముంబయి:** ఇంగ్లండ్‌ను భారీ తేడాతో ఇటీవలే ఓడించిన వుమన్ ఇండియా నరకికెటర్లు మళ్లీ ఆసీస్‌పై తొలిసారి టెస్టుల్లో గెలిచి సత్తా చూపించారు. ముంబయిలోని వాంఖడే స్టేడియంలో జరిగిన ఏకైక టెస్టు మానయచ్‌ను భారత్ ఎనిమిది వికెట్ల తేడాతో గెలుచుకుంది. ఆసీస్‌తో తలపడిన 11 టెస్టుల్లో టీమిండియాకిదే తొలి విజయం ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా స్నేహ్‌రాణా నిలిచింది. ఆసీస్‌తోజరిగినేకైక టెస్టులో ఓవర్‌నైట్ 233/5 స్కోరుతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆసీస్ 261 పరుగులకే ఆలౌట్ అయింది. దీనితో 75 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్ రెండు వికెట్ల నష్టంతోనే విజయాన్ని సాధించింది.

స్మృతి మంధాన 38, జెమీమారోడ్రిగ్స్ 12, క్రీజులో ఉండి గెలిపించారు. షఫాలీ వర్మ నాలుగు, రిచాఘోష్ 13 పరుగులుచేసారు. ఆసీస్ బౌలర్లు కిమ్ గార్త్, గార్డెన్ చెరో వికెట్ తీసారు. నాలుగోరోజు ఆటలో రెండో ఇన్నింగ్స్‌లో క్రీజులో పాతుకుపోయిన అన్నాబెల్ సదర్లాండ్‌ను 27 పరుగులవద్ద స్నేహ్‌రాణా ఔట్‌చేసి భారత్‌కు బ్రేక్‌త్రూ ఇచ్చింది. వెంటనే అలానాకింగ్‌ను డకౌట్‌చేసింది. తర్వాత వచ్చిన జొనాసెన్‌ను 42 బంతుల్లో తొమినమదిపరుగులేచేసి ఔట్ అయింది. చివరిగా రాజేశ్వరి గఔెక్వాడ్ 42 పరుగులిచ్చి రెండు వికెట్లు తీసింది. జొనాసెన్‌తోపాటు కిమ్‌గార్త్‌నున బౌల్డ్‌చేసి ఆసీస్ ఇన్నింగ్స్‌ను ముగించింది. స్నేహ్‌రాణా తొలి ఇన్నింగ్స్‌లో మూడు వికెట్లురెండో ఇన్నింగ్స్‌లో నాలుగు వికెట్లు తీసారు. విజయంపై హర్మన్‌ప్రీత్‌కౌర్ మాట్లాడుతూ జట్టులోని ప్రతిసభ్యులు శ్రమించారని, ఆసీస్ విజయంతో చరిత్ర సృష్టించామని, సానుకూల ధృక్పథంతో క్రికెట్‌ను ఆడటంవ ల్ల ఇలాంటి ప్రయోజనాలే వస్తాయని అన్నది. మరీ ఆత్మరక్షణధోరణిలోక్రికెట్ ఆడాలని అనుకోలేదని, మంచి భాగస్వామ్యాలను నిర్మించి స్కోరు బోర్డుపై భారీగా పరుగులు ఉంచాలని భావించామని, అలాగే సాధించామని, టెస్టుమ్యాచ్ అనేది ప్రతి ఒక్కరి కల అని దానిని నెరవేర్చినందుకు బిసిసిఐకి ధననయవాదాలనితెలిపింది. సెలక్టర్లుమాకు మద్దతుగా నిలిచారు. టెస్టు క్రికెట్ ఆదరించేందుకు వచ్చిన ప్రతి ఒకనకరికి ధన్యవాదాలు అనికెప్టెన్‌హర్మన్‌ప్రీత్ చెప్పింది.

## ఐఎస్‌పిఎల్ హైదరాబాద్ టీమ్ కొనుగోలుచేసిన రామ్‌చరణ్

**హైదరాబాద్:** స్టార్ హీరో రామ్‌చరణ్ క్రికెట్‌రంగంలోకి ప్రవేశించాడు. ఇండియన్‌స్ట్రీట్‌ప్రీమియర్ లీగ్‌లో హైదరాబాద్ జట్టును కొనుగోలుచేసాడు. టెన్నిస్ బంతితో ఆడే ఈ ఐఎస్‌పిఎల్ భారత క్రికెట్‌లో తొలి టి10 లీగ్. దీనిలో ఆరు ఫ్రాంచైజీలున్నాయి. ముంబయి, హైదరాబాద్, బెంగళూరు, కోల్‌కతానత, శ్రీనగర్, చెన్నై జట్లు తలపడుతున్నాయి. వచ్చే ఏడాదిమార్చి రెండునుంచి 9వరకూ ఐఎస్‌పిఎల్‌జరుగుతుంది. మొత్తం 19 మ్యాచ్‌లు ముంబయిలోనే జరుగుతాయి. హైదరాబాద్ జట్టును సొంతంచేసుకున్నట్లు రామ్‌చరణ్ ఎక్స్ వేదికగా వెల్లడించాడు. ఐఎస్‌పిఎల్ లో హైదరాబాద్ జట్టుకు యజమాని కావడం సంతోషంగా ఉందన్నాడు. ట్యాలెంట్‌నుప్రోతనసహించడంతోపాటు సమాజంలో స్ఫూర్తిని పెంపొందించడం స్ట్రీట్ క్రికెట్‌ను సెలబ్రేట్‌చేసుకోవడం కీలకమని అన్నాడు. లీగ్‌లో భాగం అయ్యేవారు రిజిస్టరుచేసుకోవాలని సూచించాడు. రిజిస్ట్రేషన్‌గడువు జనవరి 14వరకూ ఉంది. ఈ లీగ్‌లోఫ్రాంచైజీల యజమానులు అందరూ సినీ అగ్రహీరోలే. ముంబయి జట్టుకు అమితాబ్, బెంగళూరు జట్టుకు హృతిక్‌రోషన్; జమ్ముకాశ్మీర్ టీమ్‌కు అక్షయ్‌కుమార్‌లు ఉన్నారు. బిసిసిఐ కోశాధికారి ఆశిష్ షెలార్‌మాట్లాడుతూ ఐఎస్‌పిఎల్ లీగ్‌తో




డైనమిక్ వినోదాత్మకక్రికెట్‌ఫారానమట్‌ను తెరపైకి తీసుకురావడమేకాకుండా అసాధారణ ప్రతిభను వెలికితీస్తుందని అన్నాడు. టీమిండియా మాజీ కోచ్ రవిశాస్రినత మాట్లాడుతూ క్రికెటర్లుతమ కలలు నెరవేర్చుకోడానికి ఇది ఒక మంచి వేదిక అన్నాడు.

## ఆలీస్సా హీలీ క్రీడాస్ఫూర్తికి ఫ్యాన్స్ ఫిదా

**ముంబయి:** ఆస్ట్రేలియాతో జరిగిన ఏకైక టెస్టుమ్యాచ్‌లో భారతమహిళల జట్టు ఎనిమిది వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఆసీస్ జట్టుపై భారత మహిళా జట్టుకు మొట్టమొదటి టెస్టు గెలుపు ఇదే కావడం విశేషం. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌చేసిన ఆస్ట్రేలియా మొదటి ఇన్నింగ్స్‌లో 219 పరుగులకు ఆలౌట్ అయింది. తర్వాత టీమిండియా తన తొలి ఇన్నింగ్స్‌లో 406 చేసింది. దీనితో భారత్




187 పరుగుల కీలకమైన తొలతి ఇన్నింగ్స్ అధిక్యం లభించింది. 74 పరుగుల స్వల్పలక్ష్యంతో బరిలోకి దిగిన జట్టు రెండు వికెట్లు కోల్పోయి ఛేదించింది. టెస్టు మ్యాచ్‌లో ఆసీస్‌జట్టు ఓటమి పాలయినా ఆ జట్టు కెప్టెన్ ఆలీసా హీలీ మాత్రం తన చర్యలతో అభిమానుల మనసు దోచుకుంది. ట్రోఫీని అందుకున్న భారత జట్టు ఛాంపియన్స్ హోర్డింగ్‌వెనక ఉండి ఫోటోలకు ఫోజులిచినచంది. ఈ క్రమంలో ఆలిస్సా హీలీ ఫోటోగ్రాఫర్ అవతారం ఎత్తింది. భారత జట్టు విన్నింగ్ మూవ్‌మెంట్స్‌ను కెమేరాలో బంధించింది. ఇపుడు ఈ విడియో నెట్టింట వైరల్ అవుతోంది. ఓటమి చవిచూసినా ఆలిస్సా హీలీ క్రీడాస్ఫూర్తికి అభిమానులు ఫిదా అయిపోయారు. హీలీపై ప్రశంసలు కురిపిస్తున్నారు.

## ఇంగ్లండ్‌జట్టు అసిస్టెంట్ కోచ్‌గా కీరన్‌పోలార్డ్


**లండన్:** టి20 ప్రపంచకప్‌కు ముందు ఇంగ్లండ్ క్రికెట్‌బోర్డు కీలకనిర్ణయం ప్రకటించింది. తమ జట్టు అసిస్టెంట్ కోచ్‌గా వెస్టిండీస్ మాజీ కెప్టెన్ కీరన్‌పొలార్డ్‌ను నియమించింది. వచ్చే ఏడాది టి20 ప్రపంచకప్ అమెరికా, వెస్టిండీస్ వేదికలుగా జరుగుతున్న నేపథ్యంలో ఈసీబీ తాజా మార్పులుచేసింది. ఇంగ్లండ్ పురుషులజట్టు అసిస్టెంట్‌కోచ్‌గా వెస్టిండీస్‌మాజీ కెప్టెన్ కీరన్‌పొలార్డ్ నియమితులయ్యారని ప్రకటించింది. పొలార్డ్‌కు టి20ల్లో అపారమైన అనుభవం ఉంది. టి20 ప్రపంచకప్ 2012 విజయంలో కీరన్ కీలకంగా నిలిచాడు. టి20ల్లో 600 కంటే ఎక్కువ మ్యాచ్‌లు ఆడాడు. అటువంటి లెజెండరీ క్రికెటర్‌తో ఒప్పందం కుదుర్చుకోవడం చాలా సంతోషంగా ఉందని ఇంగ్లండ్




వేల్స్ క్రికెట్‌బోర్డు తెలిపింది. గత ఏడాది అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పిన పొలార్డ్‌ప్రస్తుతం ముంబయి ఇండియన్స్ బ్యాటింగ్ కోచ్‌గా పనిచేస్తున్నాడు. అంతర్జాతీయ స్థాయిలో కోచ్‌గా బాధ్యతలు రావడం ఇదే తొలిసారి. 2007లో దక్షిణానరఫికాతోజరిగిన వన్డే మ్యాచ్‌తో అరంగేట్రంచేసిన పొలార్డ్ 15 ఏళ్లపాటు విండీస్‌తో ఉన్నాడు. 123 వన్డేలు, 101 టి20లు ఆడిన పొలార్డ్ వరుసగా 2706 పరుగులు, 1569 పరుగులుచేసాడు. ఆతడి కెరీర్‌లో మూడు అంతర్జాతీయ సెంచరీలున్నాయి.

## మూడునెలలు రెస్ట్‌లో సూర్యభాయ్!

**న్యూఢిల్లీ:** టీమిండియా టి20 స్టార్ బ్యాటర్ సూర్యకుమార్‌యాదవ్ దక్షిణాఫ్రికాతో మ్యాచ్ సందర్భంగా గాయపడ్డాడు. చూడటానికి గాయం చిన్నగానే కనిపించినా స్కానింగ్‌లో గాయం తీవ్రత ఎక్కువ ఉన్నట్లు తేలింది. చీలమండలో చీలిక రావడంతో ఎక్కువ రోజులు రెస్ట్ తీసుకోవాలని వైద్యులు సూచించినట్లు సమాచారం. సూర్యకుమార్ కనీసం



రెండుమూడునెలలు క్రికెట్‌కు దూరం అవుతున్నట్లు తెలుస్తోంది. ఆతడి గాయం మళ్లీ భవిషనయత్తులో ఇబ్బందిపెట్టకుండా ఉండాలంటే కోలుకునేంతవరకూ రెస్ట్‌లో ఉండాలని వైద్యులు చెప్పారు. దీనితో వచ్చేనెలలో ఆఫ్ఘన్‌జట్టుతోజరిగే టి20 సిరీస్‌కు సూర్యకుమార్ దూరం అవుతాడు. వన్డేప్రపంచకప్ 2023 తర్వాత భారత జట్టు ఆసీస్‌తో టి20 సిరీస్ ఆడింది. టీమిండియాలోని సూర్యకుమార్‌యాదవ్ కెప్టెన్‌గా ఉన్నాడు. దక్షిణాఫ్రికా పరనయటనలోనూ పొట్టిఫారానమట్‌లో సూర్యనే కెప్టెన్.చాసీస్‌పై 4-1తో సిరీస్ గెలిచినభారత్ దక్షిణానరఫికాలోమాత్రం 1-1 తోటి 20 సిరీస్‌ను సమంచేసింది. కాలికి పట్టీవేసుకని చేతికర్ర సాయంతో నడక సాధనచేస్తున్న సూర్య విడియో ఇపుడు ఇన్‌స్టాలో వైరల్ అవుతున్నా. త్వరలోనే కోలుకుంటానని, మరింత బలంగా తిరిగొస్తానని తన ఇన్‌స్టాపోస్టులో రాసాడు.

## విద్యా రుణాలపై బహుపరాక్

**న్యూఢిల్లీ, డిసెంబరు 24:** మనదేశంలో ఉన్నత విద్య కలను సాకారం చేసుకునేందుకు విద్యా రుణాలు బాగా ఉపయోగపడుతున్నాయి. ఇట వల కాలంలో ఉన్నత విద్య అనేది చాలా ఖర్చు తో కూడుకున్నదిగా మారింది. ముఖ్యంగా విదేశాల్లో ఉన్నత విద్య అంటే శక్తి మించినదిగా పరిణమించింది. అలాంటి సమయంలో ప్రభుత్వ ప్రోత్సా హంతో పాటు పలు ఫైనాన్షియల్ సంస్థ లు అందించే విద్యా రుణాలు కూడా బాగా



ఉపకరిస్తున్నాయి. ఈ రుణాలు ఆర్థిక వారధిగా పనిచేస్తున్నాయి. ఈ లోన్లు సాధారణంగా ట్యూషన్ ఫీజులు 9, వసతి ఖర్చులు, స్టడీ మెటీరియల్‌లు, కోర్సు వ్యవధిలో అయ్యే ఇతర సంబంధిత ఖర్చులను కవర్ చేస్తాయి. అయితే ఇవి పలు నిబంధనలకు లోబడిఉంటాయి. అంత సులభంగా ఇవి మంజూరు కావు. అయితే అర్హత ఉండి, విద్యా సంస్థల నుంచి అవసరమైన పత్రాలు సంపాదించగలిగితే రుణం సులభంగా అందుతుంది. మీరు కనుక ఈ విద్యారుణాన్ని తీసుకోవాలి అని భావిస్తే తప్పనిసరిగా కొన్ని అంశాలను ముందుగా తెలుసుకోవాలి. విద్యా రుణాల ప్రాథమిక ప్రయోజనాల్లో ఒకటి వాటి ప్రాప్యత. వివిధ ఆర్థిక నేపథ్యాల విద్యార్థులు భారతదేశంలో లేదా విదేశాల్లో విద్యను అభ్యసించడానికి ఈ రుణాల కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. మంజూరైన లోన్‌మొత్తం కోర్సు ఫీజు, ఆ విద్యా సంస్థకు ఉన్న రేటింగ్స్, దరఖాస్తుదారు ఆర్థిక పరిస్థితుల ఆధా రంగా నిర్ణయిస్తారు. విద్యా రుణాలపై వడ్డీరేట్లు రుణదాత, రుణ మొత్తం, ప్రస్తుత మార్కెట్ పరిస్థితుల ఆధారంగా మారవచ్చు. అనేక బ్యాంకులు పోటీ వడ్డీరేట్లను అందిస్తాయి. కొన్ని పథకాలు విద్యార్థులకు సబ్సిడీ వడ్డీరేట్లను అందిస్తాయి. విద్యా రుణాల చెల్లింపు సాధారణంగా కోర్సు పూర్తయిన తర్వాత ప్రారంభమవుతుంది. కొంత మంది రుణదాతలు గ్రేస్ పీరియడ్‌ను అందిస్తారు. రుణ గ్రహీతలు తిరిగి చెల్లింపులు ప్రారంభించే ముందు ఉపాధిని పొందేందుకు వీలు కల్పిస్తారు. రీపేమెంట్ పదవీకాలం అనేక సంవత్సరాల పాటు పొడిగించవచ్చు. విద్యార్థుల విద్య తర్వాత వారి ఆర్థిక నిర్వహణలో సౌలభ్యాన్ని అందిస్తుంది. అలాగే కొంతకాలం మారటో రియం పీరియడ్ కూడా ఉంటుంది. సాధారణం గా విద్యా రుణాన్ని తిరిగిచెల్లించే వ్యవధి 15 యేళ్ల వరకూ ఇస్తారు. కోర్సు పూర్త యిన తర్వాత మరో 12నెలల పాటు మార టోరియం పీరియడ్ ఇస్తారు. ఒకవేళ మీరు కోర్సు పూర్తయిన తర్వాత కూడా సరైన ఉపాధి లభిం చకపోతే మారటోరియ వ్యవధిని కూడా పొడిగించే అవకాశం ఉంది. కేవలం విద్యార్థి అవసరాలు, ఆర్థిక అవసరాలకు మాత్రమే కాక విద్యా రుణంతో అనేక ప్రయో జనాలు ఉన్నాయి. మీరు మీ ఎడ్యుకేషన్ లోన్‌ని తిరిగి చెల్లించడం కోసం ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 80ఇ కింద మినహాయింపు పొందుతారు. మీ ఎడ్యు కేషన్ లోన్‌పై చెల్లించే వడ్డీపై పరిమితి లేకుండా మీరు తిరిగి చెల్లించడం ప్రారంభించిన ఎనిమిది సంవత్సరాల వరకు పన్ను ఆదా చేసుకోవచ్చు. విద్యార్థి తల్లిదండ్రులు రుణం తీసుకు న్నట్లయితే, వారు పన్ను మినహాయింపునకు అర్హులు. అయితే బ్యాంకు లేదా నాన్-బ్యాంకు సంస్థ వంటి ధ్రువీకరించబడిన రుణ సంస్థ నుంచి తీసుకున్నరుణాలపై మాత్రమే ఈ మినహా యింపు అందుబాటులో ఉంటుంది. కుటుంబం, స్నేహితులు లేదా కార్యాలయం నుంచి రుణం తీసుకున్నట్లయితే, ఎటువంటి మినహాయింపు ఉండదు.

## జిడిపితో పోలిస్తే అప్పుల్లో కూరుకుపోయిన చైనా!

**న్యూఢిల్లీ, డిసెంబరు 24:** అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా రూపాంతరం చెందిన చైనా క్రమంగా అప్పు ల్లో కూరుకుపోతోందా అంటే ఎకనమిక్స్ గణాంకాలు అవుననే చెబుతున్నాయి. ఇదే బాటలో పలు స్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. ఇక్కడ సంతో షించాల్సిన విషయం ఏంటంటే, వృద్ధి తిరిగి పుంజుకోవడంతో ప్రపంచవ్యాప్తంగా సగటు ప్రజారుణం కొంతమేర తగ్గింది. ఈ విషయంలో ద్రవ్యోల్బణం కూడా కీలక పాత్ర పోషించిందనే చెప్పాలి. కొన్ని పన్ను రాబడులను పెంచడం ద్వారా రుణం-జిడిపి మధ్య నిష్పత్తిని తగ్గించడంలో సాయ పడింది. అంతర్జాతీయద్రవ్యనిధి (ఐఎంఎఫ్), బ్రిటన్, ఇటలీ, స్పెయిన్ వంటి యూరప్‌లోని ప్రధాన ఆర్థిక వ్యవస్థలు 2021 నుంచి తమ రుణ-జిడిపి నిష్పత్తి లో 6 నుంచి 7శాతం క్షీణతను చూపుతున్నాయి. అధ్యయనం నిర్వ

అభివృద్ధి చెందిన దేశాలు కూడా ఉండడం విశేషం. కరోనా మహమ్మారి సంక్షోభం సమయంలో ఆర్థిక వ్యవస్థకు మద్దతుగా తీసుకున్న చర్యలు ప్రపంచం మొత్తాన్ని అప్పుల్లో పడేశాయి. ప్రభుత్వ రుణాల స్థాయి విపరీతంగా పెరిగింది. అంతేకా కుండా అభివృద్ధి చెందిన అనేక దేశాల ఆర్థిక వ్యవస్థలు 2021 నాటికి వాటి స్థూల జాతీయో త్పత్తిలో 100 శాతానికి పైగా ప్రభుత్వ రుణా లు కలిగి ఉండ దం పరి

ట్రేడింగ్ ఎకనమిక్స్ గణాంకాల ప్రకారం, 2021లో అమెరికాలో ప్రభుత్వ రుణాల




స్థాయి జిడిపిలో 128 శాతంగా ఉంది. ఈ యేడాది చివరి నాటికి అది 5శాతం పెరిగి జిడిపిలో 133 శాతంగా ఉంటుందని అంచనా. జర్మనీ,

హించిన కాలంలో చైనా, ఇండియా, అమెరికా, జపాన్‌లో రుణం-జిడిపి మధ్య నిష్పత్తి పెరిగినట్లు గుర్తించారు. సంక్షే మం, సాంకేతిక పురోగతి పర్యాయ పదంగా ఉండే జపాన్ అత్యంత రుణగ్రస్థ దేశమైన వెనిజులా తర్వా తి స్థానంలో నిలిచింది. ఈ యేడాది దాని జిడిపి 263 శాతానికి చేరుతుందని అం చనా. అంటే ఈ పెరు గుదల రెండేళ్లలో మూడు శాతమ న్న మాట.

## వాణిజ్యం

**ముంబై, డిసెంబరు 24:** సాంకేతికత విరివిగా అందుబాటులోకి వస్తున్న కొద్దీ, టెక్నాలజీని ఉపయోగించి మోసాలకు పాల్పడే వారి సంఖ్య కూడా పెరుగుతూ వస్తోంది. దేశంలోని పలు ప్రముఖ నగరాల్లో ఈ తరహా ఆర్థిక నేరాలు ఎక్కువగా నమోదవుతున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా మెట్రో సిటీల్లోని ప్రజలే టార్గెట్‌గా ఆయా ముఠాలు పుట్టుకొస్తున్నట్లు నివేదికలు చెబుతున్నాయి. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో నేరాల కేసుల్లో దాదాపు 5 వేలకుపైగా ఫోర్జరీ, చీటింగ్ వంటి విశ్వాస ఉల్లంఘనకు సంబంధించినవే

## ఆర్థిక, సైబర్ నేరాల్లో ఈ నగరాలే టాప్


ఫైనాన్షియల్ క్రైమ్స్ విపరీతంగా పెరిగిపోతు న్నట్లు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యం లోని నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (ఎన్‌సిఆర్‌బి) తెలిపింది. 2022లో మొత్తం 6,960 ఆర్థిక నేరాలతో ముంబైలో టాప్ ప్లేస్‌లో ఉన్నట్లు తాజాగా విడుదల చేసిన నివేదికలో పేర్కొంది. 2021లో 2,883గా నమోదైన సైబర్ నేరాలు, గతేడాది 4,724కి పెరిగినట్లు ప్రకటించింది. ఇక ముంబై తర్వాత 2022లో అత్యధిక ఆర్థిక నేరాల కేసులు హైదరా బాద్‌లో నమోదైనట్లు ఎన్‌సిఆర్‌బి వెల్లడించింది. 6వేల 15 కేసులతో భాగ్యనగరం రెండో స్థానంలో నిలవగా, 5,007తో దేశ రాజధాని ఢిల్లీ మూడో స్థానంలో ఉందని తెలిపింది. ముంబైలో నమోదైన ఆర్థిక అని నివేదిక స్పష్టం చేసింది. సైబర్ నేరాల విషయా నికి వస్తే మహారాష్ట్ర నాలుగో స్థానానికి




పరిమి తం కాగా, మన తెలుగు రాష్ట్రం తెలంగాణ అగ్రస్థానంలో నిలిచింది. ఒక్క ఆన్‌లైన్ సైబర్ క్రైమ్ విభాగంలోనే 15,297 కేసుల్లో ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. 12,556 కేసులతో కర్ణాటక, 10,117తో ఉత్తరప్రదేశ్ తదనంతర స్థానాల్లో ఉన్నాయి.

## ఆరేళ్లలో 40శాతం ఈవీలు

**ముంబై, డిసెంబరు 24:** దేశీయ ఎలక్ట్రిక్ వెహికల్ మార్కెట్ దిశ మార్చుకోవడానికి సిద్ధంగా ఉందని ఒక నివేదిక వెల్లడించింది. బ్లూమ్ వెంచర్స్ సహకారంతో బెయిన్ అండ్ కంపెనీ రూపొందించిన ఇండియా ఎలక్ట్రిక్ వెహికల్ రిపోర్టు 2023 ప్రకారం, ఎలక్ట్రిక్ వాహనాల పరిశ్రమ గణనీయ వృద్ధికి సిద్ధంగా ఉంది. ఈవీ వాటా ప్రస్తుతం 5శాతం నుంచి 2030 నాటికి 40శాతానికిపైగా చొచ్చుకుపోయే అవకాశం ఉంది. ద్విచక్ర, త్రిచక్ర వాహనాలు రెండింటిలోనూ 45శాతానికిపైగా బలమైన స్వీకరణ ద్వారా ఈవీ రంగం వృద్ధి చెందుతుంది. కార్ల విస్తృతి 20శాతానికిపైగా పెరుగుతుంది. ఈ అంచనాలను చేరుకోవడానికి కొత్త ఉత్పత్తుల అభివృద్ధి, పంపిణీ, కస్టమర్ల సెగ్మెంట్



ప్రాధాన్యత, సాఫ్ట్‌వేర్ అభివృద్ధి, ఛార్జింగ్ మౌలిక వసతుల అంశాల్లో అనేక నిర్మాణాత్మక సవాళ్లను పరిష్కరించాల్సిన అవసరం ఉంది' అని వివరించింది. ప్రస్తుతం ఉన్న 5శాతం నుంచి 2030 నాటికి 45శాతా నికిపైగా ఎలక్ట్రిక్ టూ వీలర్ మార్కెట్ చొచ్చుకుపోవచ్చు. ఈవీ తయారీ కంపెనీ లు మధ్యస్థాయి మోడళ్లను అభివృద్ధి చేయడం ద్వారా స్కూటర్ల విభాగంలో 50శాతానికిపైగా వాటా కైవసం చేసుకోవచ్చు. అలాగే అద్భుతమైన ఎంట్రీ-లెవల్ ఈ-మోటార్ సైకిళ్లను ప్రవేశపెట్టాలి. త్రిచక్ర వాహన మార్కెట్ ఈవీల వైపు స్థిరంగా మారుతున్న ఈ సమయంలో మోడళ్లు సిఎన్‌జి వాహనాలతో సరితూగాల్సి ఉంటుంది.

## సెకండరీ మార్కెట్ మోసాలకు సెబి చెక్..

**ముంబై, డిసెంబరు 24:** ఇన్వెస్టర్ల అనుభ వాన్ని మెరుగుపరచేందుకు మార్కెట్ నియంత్రణ సంస్థ సెబి ఎప్పుడూ ముందుం టుంది. మారుతున్న కాలానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు ఉన్న నిబంధనలను మారుస్తూ, కొత్త రూల్స్‌ను ప్రవేశపెడుతూ ఉంటుంది. తాజాగా ప్రైమరీ మార్కెట్లోని ఓ కీలక సదుపాయాన్ని సెకండరీ మార్కెట్‌కు కూడా వర్తింపచేసేందుకు సిద్ధమవుతోంది. పెట్టుబడిదారుల సొమ్ము దుర్వినియోగం కాకుండా కాపాడేందుకు సెకండరీ మార్కెట్లో ట్రేడింగ్ కోసం ఎఎస్‌బిఎ సదుపాయాన్ని కల్పించాలని సెబి భావిస్తోంది. జనవరి లేదా ఫిబ్రవరి నుంచి దీన్ని అమలు చేయనున్నట్లు సంస్థ చీఫ్ మధబి పూరీ బుచ్ తెలిపారు. తద్వారా స్టాక్స్ కేటాయింపు పూర్తయినప్పుడు మాత్రమే పెట్టుబడిదారుల ఫండ్ వారి ఖాతా నుంచి బదిలీ అవుతుందన్నారు. దీని ప్రకారం స్టాక్స్ అల్లకేషన్ జరిగే వరకు నిధులు క్లయింట్స్ ఖాతాలోనే ఉంటాయి. క్లియరింగ్ కార్పొరేషన్ సదరు అమౌంట్‌ను బ్లాక్ చేస్తుంది. ట్రాన్సాక్షన్



పూర్తియిన తర్వాతే వాటిని రిలీజ్ చేస్తుంది. తద్వారా నిధులను, సెక్యూరిటీలను క్లయింటే స్వయంగా నిర్వహించుకోవాల్సిన అవసరం ఉండదు. సెక్యూరిటీల మొత్తం క్లియరింగ్ కార్పొరేషన్ హ్యాండిల్ చేస్తుంది. దీంతో మోసాలకు కూడా అడ్డుకట్ట వేసే అవకాశం లభిస్తుంది. ఈ సదుపాయం అమలు వల్ల యేటా పెట్టుబడిదారులకు 3,500 కోట్ల వరకు ఆదా అవుతాయని సెబి చీఫ్ భావిస్తున్నట్లు చెప్పారు. దీంతో పాటు మార్చి 2024 నాటికి అదే రోజు ట్రేడ్ సెటిల్ మెంట్ విధానాన్ని ప్రవేశ పెట్టేందుకు రెగ్యులేటర్ సిద్ధంగా ఉన్నట్లు వెల్లడిం చారు. ఇప్పటికే టిప్లస్2 గా ఉన్న టైమ్ లైన్‌ను టిప్లస్ 1కు తగ్గించగా, రానున్న రోజుల్లో ట్రేడింగ్ రోజునే సెటిల్‌మెంట్ చేసే పద్ధతిని అమలుచేయనున్నట్లు స్పష్టంచేశారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.